శ్రీమతే రామానుజాయ నమః

పొదుత్తనియన్‌లు

(అళ్ళకియ మణవాళన్‌చే అనుగ్రహింపబడినది)

1. **శ్రీశైలేశదయాపాత్రం ధీభక్త్యాదిగుణార్ణవమ్ ।**
యతీన్ద్రప్రవణం వన్దే రమ్యజామాతరం మునిమ్ ॥

తిరుమలైయాళ్వార్ అనబడే తిరువాయ్‌మొళిప్పిళ్ళై అనుగ్రహానికి పాత్రమైన వారు, జ్ఞానభక్త్యాది కల్యాణగుణాలకు సముద్రంవంటివారు, భగవద్రామానుజుల పట్ల ప్రావణ్యాన్ని కలవారైన శ్రీవరవరమునులకు నమస్కరిస్తున్నాను.

(కూరత్తాళ్వాన్‌చే అనుగ్రహింపబడినది)

2. **లక్ష్మీనాథసమారమ్భాం నాథయామునమధ్యమామ్ ।**
అస్మదాచార్యపర్యన్తాం వన్దే గురుపరమ్పరామ్ ॥

శ్రియఃపతిని ప్రారంభంలో కల్గినది, శ్రీమన్నాథముని- యామునమునులను మధ్యలో కల్గినది, మనకు ఆచార్యులైన భగవద్రామానుజులను చివరలో కల్గినది అయిన ఆచార్యపరంపరకు నమస్కరిస్తున్నాను.

(కూరత్తాళ్వాన్‌చే అనుగ్రహింపబడినది)

3. **యో నిత్య మచ్యుతపదామ్బుజ యుగ్మరుక్మ -**
వ్యామోహత స్తదితరాణి తృణాయ మేనే ।
అస్మద్గురో ర్భగవతోఽస్య దయైకసిన్ధోః
రామానుజస్య చరణౌ శరణం ప్రపద్యే ॥

ఏభగవద్రామానుజులు నిత్యంగా భగవానుని శ్రీచరణపద్మయుగమనే బంగారంపట్ల కల గొప్ప వ్యామోహంవల్ల, ఆ పదపద్మాలకంటే వేఱయిన అన్ని విషయాలను గడ్డిపోచగా తలచి విడచి వేశారో, మాకు ఆచార్యులు, సమస్తకల్యాణ గుణపరిపూర్ణులు, కరుణాసముద్రులు అయిన ఈ భగవద్రామానుజుల శ్రీచరణాలను ఉపాయంగా ఆశ్రయిస్తున్నాను.

(ఆళవన్దార్‌చే అనుగ్రహింపబడినది)

4. మాతా పితా యువతయ స్తనయా విభూతిః
సర్వం యదేవ నియమేన మదన్వయానామ్ ।
ఆద్యస్య నః కులపతే ర్వకుళాభిరామం
శ్రీమత్తదంఘ్రియుగళం ప్రణమామి మూర్ధ్నా ॥

నా వంశంలోనివారికి ఎల్లప్పుడు తల్లి, తండ్రి, భార్య, సంతానం, సంపద- ఇంకా అన్నీ ఏ నమ్మాళ్వార్ల, శ్రీచరణాలే అవుతున్నవో, మన కులకూటస్థులు, అయిన నమ్మాళ్వార్ల, వకుళపూలచే అందమైన, నిత్యోజ్జ్వలమైన ఆ శ్రీచరణాలను శిరసా నమస్కరిస్తున్నాను.

(పరాశరభట్టర్‌చే అనుగ్రహింపబడినది)

5. భూతం సరశ్చ మహదాహ్వయభట్టనాథ -
శ్రీభక్తిసారకులశేఖర యోగివాహాన్ ।
భక్తాంఘ్రిరేణుపరకాల యతీన్ద్రమిశ్రాన్
శ్రీమత్పరాంకుశమునిం ప్రణతోఽస్మి నిత్యమ్ ॥

పూదత్తాళ్వార్లు, పొయ్‌కై ఆళ్వార్లు, పేయాళ్వార్లు, పెరియాళ్వార్లు, తిరుమళిశై ఆళ్వార్లు, కులశేఖరాళ్వార్లు, తిరుప్పాణ్ ఆళ్వార్లు, తొణ్డరడిప్పొడి ఆళ్వార్లు, తిరుమఙ్గైయాళ్వార్లు, భగవద్రామానుజులు- అనే వీరిని, నమ్మాళ్వార్లను నేను నమస్కరిస్తున్నాను.

శ్రీమతే రామానుజాయ నమః

తిరుప్పల్లాణ్డు తనియన్‌కళ్

నాథమునికళ్ అరుళిచ్చెయ్‌తతు

గురుముఖమనధీత్య ప్రాహ వేదానశేషాన్
నరపతిపరిక్లుప్తం శుల్కమాదాతుకామః ।
శ్వశురమమరవన్ద్యం రఙ్గనాథస్య సాక్షాత్
ద్విజకులతిలకం తం విష్ణుచిత్తం నమామి ॥

శ్రీపిళ్ళైలోకమ్‌జీయర్ అరుళిచ్చెయ్‌త వ్యాఖ్యానమ్- అవతారికై

ఇతుతాన్ తిరుప్పల్లాణ్డు త్తనియనాయిరుక్కుమ్. అన్ద త్తిరుప్పల్లాణ్డు పాడువైక్కడియాన పెరియాళ్వార్ వైభవత్తై ప్పెరుక్క ప్పేశి, అవరై ప్రణిపాత నమస్కారమ్ పణ్ణుమ్బడి శొల్లుకిఱతు.

శ్రీపిళ్ళైలోకమ్ జీయర్ అనుగ్రహించిన వ్యాఖ్యానం - అవతారిక ఆంధ్రానువాదం

ఈ శ్లోకం తిరుప్పల్లాణ్డు దివ్యప్రబంధానికి తనియన్ పాశురం. తిరుప్పల్లాణ్డు పాడడానికి (అనుగ్రహించడానికి) మూలమైన పెరియాళ్వార్ల వైభవాన్నిగూర్చి వివరంగా పల్కి, వారికి నమస్కరిస్తున్నట్లు ఇందులో తెలుపబడుతున్నది.

వ్యాఖ్యానమ్ - (గురుముఖమనధీత్య) స్వతస్సర్వజ్ఞానా సర్వేశ్వరనుమ్, "సాన్దీపనేః సకృత్ప్రోక్తాం బ్రహ్మవిద్యాం సవిస్తరామ్" ఎన్నుమ్బడి సాన్దీపనియిడత్తి లేయాయ్‌త్తు సకలవేదజ్ఞైయుమ్ అధికరిత్తతు. ఇవర్, అజ్గన్ ఒరు గురుకులవాసమ్ పణ్ణి తన్నుళ్ళేన. "నలజ్ఞాయ నఱ్కలైకళ్" నాలైయుమ్ అధికరియాతే, పుణ్డరీకరై ప్పోలే తుళవత్తొణ్డిలే మణ్డి, శ్రీమాలాకారరైప్పోలే "శూట్టు నన్మాలైకళై" త్తొడుత్తు, వడపెరుఙ్గో యిలుడైయానుక్కు చ్చూట్టి అడిమై శెయ్‌తు పోన్దార్. ఏవం విధదాస్యరసజ్ఞరాన ఇవర్,

(నరపతిపరిక్లుప్తం శుల్కమాదాతుకామః) ఎన్ఱు- శ్రీవల్లభదేవనెన్గిఱ రాజావాలే పరతత్త్వనిర్ణయపూర్వకమాక ప్పురుషార్థలాభత్తై లభిక్కైక్కాక అనేకమాన అర్థత్తై

విద్యాశుల్కమాక క్కల్పిత్తు కల్తోరణత్తిలే కట్టివైక్క; ఇప్పడి నిర్మితమాన అన్ద ధనత్తై వడపెరుభ్గోయిలుడైయానుడైయ ఆజ్ఞైయాలే అపహరిత్తుక్కొణ్డువరవేణు మెన్గిఱ అపేక్షైయై యుడైయరాయ్, విద్వద్గోష్ఠియిలే శెన్ఱు;

(అశేషాన్ వేదాన్ ప్రాహ) "వేణ్డియ వేతఙ్గళ్ ఓది విరైన్దు కిழ్ఴ్ యఱుత్తాన్" ఎన్ఱత్తై చ్చొల్లుకిఱతు. ఇవర్క్కు అప్పోతు, "వేతప్పిరానారాన" "పీతకవాడైప్పిరానార్ తామే పిరమకురువాయ్", "పొతిల్ కమల వన్నెఞ్చుమ్ పుకున్దు", "నావినుళానాయ్", "నానినుళ్ నిన్ఱ మలరుమ్ ఞానక్కలైకళై" ఇవర్ ముఖేన పేశువిత్తానిఱే. "ఎయిన్ఱినై మణ్ కొణ్డ ఎన్దైయాన" ఞానప్పిరానాయ్ఱు ఇవరై, ఞానక్కలైకళై యొతువిత్తతు. ఆకైయాలే నాట్టార్క్కు ఓతిన విడ మొழిన్దు ఓతాత విడమ్ తెరియాదిరుక్కుమ్. ఇవర్క్కు "మయర్వఱ మతినల మరు"ళుకైయాలే అశేషవేదఙ్గళుమ్ అరుళిచ్చెయ్యు మ్బడి విశదమాయ్ఱు. అత్తాలే "వేదాన్తవిழుప్పారుళిన్ మేలిరున్ద విళక్కై విట్టుశిత్తన్ విరిత్తనన్" ఎన్నుమ్బడి పరతత్త్వస్థాపనమ్ పణ్ణి, అన్ద వేదతాత్పర్యమాన తిరుప్పల్లాణ్డై అఙ్గానైమేల్ మఙ్గలవీతి వరుకైయిలే మఙ్గళాశాసనమాక అరుళిచ్చెయ్తార్. "వేదానశేషాన్" ఎన్గిఱతుక్కుళ్ళే ఇతువుమ్ అన్తర్భూతమ్. "వేదైశ్చ సర్వై రహమేవ వేద్యః" ఎన్నక్కడవతిలే.

(శ్వశురమ్) అనన్తరమ్, విద్వాన్కళై వెన్ఱు కిழ్ఴ్ యఱుత్తు, అన్ద ధనత్తై స్వామి సన్నిధియిలే సమర్పిత్తు, మీళవుమ్ తమ్ తుణైయాన "తుళవత్తొణ్డిలే" మూణ్డు నడత్తిక్కొణ్డుపోర; అక్కాలత్తిలే ఆణ్డాళ్ ఇవర్క్కు త్తిరుమకళాక త్తిరుత్తుழా యడియిలే అవతరిక్క; ఇవరుమ్ "తిరుమకళ్పోల" వళర్త్తు ప్పోర; అఞ్ఞుపిరాయత్తిలే తిరువాయ్ప్పాడియిల్ పఞ్చలక్షమ్ కుడియిల్ పెణ్గళై అనుకరిత్తు త్తిరుప్పావై పాడి, అతుక్కు మేలే, అవర్ "తొడుత్త తుழాయ్" మలరై "వియన్ తుழాయ్ క్కచ్చెన్ఱు శూడుమ్ కరుఙ్కుழల్మేల్" ఎన్గిఱపడియే శూడిక్కొడుత్తవళాయ్, పిన్ఱు ప్రాప్తయౌవనైయాయ్, "మానిడవర్క్కెన్ఱు పేచ్చు ప్పడిల్ వాழ్ఴాత తన్మై" యళాయ్, "తిరుముకత్తు నాకణైమేల్ శేరుమ్ తిరువరఙ్గర్" ఎన్ఱుమ్, "పణమాడరవణై ప్పుఱ్ఱుల కాలముమ్ పళ్ళికొళ్ మణవాళర్" ఎన్ఱుమ్ శొల్లప్పడుకిఱ అழకియమణవాళ ప్పెరుమాళై ప్రార్థిత్తు త్తిరుమణమ్ పుణరుకైయాలే అవర్ మణవాళప్పిళ్ళైయానార్. "మఱై నాన్గు మున్ ఓతియ పట్ట"నుక్కిఱే పట్టర్ పిరాన్ కోయిలై క్కొడుత్తతు. ఆకైయాలే, ఔపచారికమాకవన్నిక్కే, యథావాక రఙ్గనాథనుక్కు భట్టనాథర్ మామ నారానార్. అత్తాలే (అమరవన్ద్యమ్) ఎన్గిఱతు. అతావతు- "వడివుడై వానోర్ తలైవ"నాన తన్నై, అవర్కళ్ అడి వణఙ్గి యేత్తుమాపోలే, ఇవర్తమ్మైయుమ్ అమరర్

వన్దిక్కుమ్బడి యాన వరిశై కొడుత్తపడి. తమ్మైయేయొక్క అరుళ్శెయ్వరిజే. భట్టనాథరాన మాత్రమన్టిక్కే, దేవర్కళాలుమ్ స్తుత్యరాయిరుక్కు మవరెన్గిఱతు. "విరుమ్బువర్ అమరర్ మొయ్త్తు" ఎన్నక్కడవతిజే. అస్థానే భయశఙ్కికళా నవర్కళైయుమ్ ఇవర్ మఙ్గళాశాసనమ్ పణ్ణుమవరాకైయాలే, అవర్కళుమ్ ఇవర్క్కు స్తుత్యభివాదనఙ్గళై ప్పణ్ణువర్కళ్. "పరస్పరనీచభావైः" ఎన్నక్కడవతిజే.

ఇని, రఙ్గనాథనోడే సమ్బన్ధిక్కైక్కు ఈడాన భట్టనాథకులత్తై చ్చొల్లుకిఱతు (ద్విజకులతిలకమ్)ఎన్ఱు. "వేయర్తఙ్గళ్ కులత్తుతిత్త విట్టుశిత్త"రాకైయాలే, "అన్దణనైయాన్ కణ్డతు అణినీర్ త్తెన్నరఙ్గత్తే" ఎన్నుమ్బడి కణ్డు కొడుత్తార్. ద్విజకుల తిలకరాకైయావతు- బ్రాహ్మణకులత్తుక్కెల్లామ్ ముఖ్యరాయ్, శిరసా వాహ్యరాయ్, శ్రేష్ఠరాయిరుక్కై - ఎన్ఱపడి.

(తం విష్ణుచిత్తమ్) అప్పడి శ్రేష్ఠరాయ్, విష్ణువై ఎప్పోతుమ్ చిత్తత్తిలే యుడైయరానవరై -ఎన్గిఱతు. "విల్లాణ్డాన్తన్నై విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ విరుమ్బియ శొల్" ఎన్ఱు అడియిలే తమక్కు నిరూపకమాక ఆళ్వార్తామే అరుళిచ్చెయ్తారిజే. "విష్ణుచిత్తమ్" ఎన్నైయాలే, "మిన్నునూల్ విట్టుశిత్తన్ విరిత్త" ఎన్ఱు పెరియాళ్వార్ తిరుమొళియడియిలుమ్, "విట్టుశిత్తన్మనత్తే కోయిల్ కొణ్డ కోవలనై" ఎన్ఱు ముడివిలుమ్ అరుళిచ్చెయ్కైయాల్, ఇన్ద త్తిరునామత్తాలే అన్ద ప్రబన్ధప్రవక్తా ఎన్నుమతువుమ్ సూచితమ్. అతుక్కుమ్ తనియన్ ఇతువేయిజే. "అనన్దన్బిలుమ్ కరుడన్బిలుమ్ ఐతు నొయ్తాక వైత్తు ఎన్ మనన్దనుళ్ళే వన్దు వైకి వాళచ్చెయ్తాయ్ ఎమ్బిరాన్" ఎన్నుమ్బడి ఇవర్ తిరువుళ్ళత్తిలే అత్యభినివిష్టనాయిరుక్కు మాయ్త్తు.

(విష్ణుచిత్తమ్) "విష్ణునా వ్యపదేష్టవ్య" రాయిరుక్కిఱపడి. "నిన్ కోయిలిల్ వాళుమ్ వైట్టణవన్" ఎన్ఱారిజే. అవనుమ్ వైష్ణవసమ్బన్ధత్తై అపేక్షిత్తు క్కైప్పఱ్ఱినాన్

(తం విష్ణుచిత్తం నమామి) అన్ద విష్ణుచిత్తరై "కిళ యఱుత్తాన్ పాతఙ్గళ్ యాముడైయ పఱ్ఱు" ఎన్నుమ్బడి సేవిక్కిఱేనెన్గిఱతు. నమస్కారముమ్, సేవైయుమ్ పర్యాయమ్. "ఓం నమో విష్ణవే" ఎన్నుమతు విష్ణుచిత్తవిషయత్తిలే యాయ్త్తు. విశేషజ్ఞర్క్కు భగవద్విషయత్తిలే అరై వయిఱాయ్, ఇజ్జేయిజే ఎల్లామ్ పూర్ణమావతు. "నమ్బి విట్టుశిత్త"రిజే. ఇత్తాల్- ప్రథమప్రబన్ధానుసన్ధానదశైయిల్ తద్వక్తావాన ఆళ్వారై "తం పూర్వమభి వాదయేత్" ఎన్ఱు ప్రథమమ్. తిరువడి తొళుమ్బడియై చ్చొల్లిఱ్ఱాయ్త్తు.

వ్యాఖ్యానమ్ - (గురుముఖమ్ అనధీత్య) - సహజంగానే అన్నిటిని తెలిసిన వాడైన (సర్వజ్ఞుడైన) భగవానుడుకూడా **"సాందీపనేః సకృత్ ప్రోక్తాం బ్రహ్మవిద్యాం సవిస్తరామ్"** (సాందీపనిమునిచేత ఒక్క పర్యాయం చెప్పబడ్డ విస్తృతమైన బ్రహ్మ విద్యను శ్రీకృష్ణుడు అభ్యసించాడు)- అని పల్కిన రీతిలో సాందీపనిమునివద్ద అన్ని వేదాలను అభ్యసించాడు. పెరియాళ్వార్లు ఆ విధంగా గురుకులవాసం చేసి, ఆ గురువుద్వారా **"నలఙ్గళాయ నఱ్కలైకళ్"** (తిరుచ్చందవిరుత్తమ్-90) అని చెప్పబడే వేదాలను నాల్గింటిని అభ్యసించకుండానే, పుండరీకమునివలె **"తుళవతొణ్డు"**లో (తిరుమాలై-45) (తులసీమాలాసమర్పణ కైంకర్యంలో) అభినివేశాన్ని పొంది, శ్రీమాలాకారునివలె **"శూట్టు నన్మాలైకళ్"** (అలంకరించుకొనే పరిశుద్ధమైన మాలికలను) (తిరువిరుత్తం-21) కూర్చి శ్రీవిల్లిపుత్తూర్‌లోని వటపత్రశాయి స్వామికి కైంకర్యాన్ని చేస్తూ వచ్చారు. ఈ విధంగా కైంకర్యం చేయడంలోని రసాన్ని (ఆనందాన్ని) తెలిసినవారైన ఈ ఆళ్వార్లు-

(నరపతిపరిక్లుప్తం శుల్కమాదాతుకామః) - వల్లభదేవుడనే ప్రభువు, పరతత్త్వ నిర్ణయపూర్వకంగా (నిజమైన పరతత్త్వం ఎవరు? అని తెలిసికోవడంద్వారా) పురుషార్థలాభాన్ని పొందడంకోసం గొప్ప ధనాన్ని విద్యాశుల్కంగా ఏర్పాటు చేసి, దానిని రాతితోరణానికి కట్టించాడు. ఈ విధంగా నిర్మితమైన విద్యాశుల్కధనాన్ని వటపత్రశాయిస్వామి ఆజ్ఞవల్ల సంపాదించి తీసికొనిరావాలనే అపేక్షను (కోరికను) కలవారై, పెరియాళ్వార్లు విద్వాంసులు చేరి ఉండే గోష్ఠికి వేంచేశారు.

(అశేషాన్ వేదాన్ ప్రాహ) -"వేఙ్కటేశ్వర వేదజ్ఞోఽపి విరైన్దు కిళ్ఱి యఱుత్తాన్" (తిరుప్పల్లాణ్డు తనియన్) (ఆవశ్యకమైన వేదాలను అనుసంధించి, వేగంగా ఆ బంగారుమయమైన విద్యాశుల్కాన్ని ఖండించి పొందారు)- అనే సూక్తియొక్క అర్థాన్ని ఇది తెల్పుతున్నది. అపుడు వీరికి **"వేదప్పిరానార్"** (వేదనాయకుడు) (పెరియాళ్వార్‌తిరు-తనియన్) **"పీతకవాడై పిరానార్ పిరమకురువాకి వన్దు"** (పీతాంబరధారి తానే పరమగురువై) (పెరియా-5-2-1) **"పోదిఱ్కమల వన్నెఞ్జమ్ పుకున్దు"**, (జ్ఞానాశ్రయమైనది, అంతర్యామి తెలియనీయకుండా చేసే దార్ఢ్యాన్ని కల్గినది అయిన హృదయకమలంలో) (పెరియా-తిరు-5-2-8) ఆళ్వార్ల జిహ్వాగ్రవర్తియై (తిరువాయ్-1-9-7) **"నావినుళ్నిన్ఱ మలరుమ్ ఞానక్కలైకళ్"** (జిహ్వాలో నిలచి వికసించే జ్ఞానాన్ని కల్గించే శాస్త్రాలు) (తిరువాయ్ 1-9-8) అయిన వేదాలను ఈ ఆళ్వార్లద్వారా పలికించాడు కదా. **"ఎయిఱ్ఱిల్ మణ్‌కొణ్డ ఎన్దై"** (దంతాగ్రంతో భూమిని ఉద్ధరించిన స్వామి) (పెరియా.తిరు.5-2-5) అయిన

"ఞానప్పిరాన్" (తిరువిరు-99) వరాహస్వామికదా వీరికి **"ఞానక్కైకళ్"** నేర్పించాడు. **"ఎయిన్ఱిల్ మణ్కొణ్ణ ఎన్తై ఇరాప్పకల్ ఓదువిత్తు ఎన్నై ప్పయిన్ఱిప్ పణిశెయ్య కొణ్డాన్"** (దంతంతో భూమిని ఉద్ధరించిన తండ్రి నాకు రాత్రి పగలు బోధించి, నాకే నేర్పించి, నన్ను సేవకునిగా చేసికొన్నాడు) (పెరి.తిరు.5-2-3) అని పెరియాళ్వార్లు (5-2-5) స్వయంగా పలికారుకదా) అందువల్ల లోకంలోనివారికి తాము అభ్యసించిన భాగంమాత్రం తెలిసి, అభ్యసించని భాగం తెలియకుండా ఉంటుంది. వీరికి భగవానుడు **"మయర్వఱ మదినలమ్"** (తిరువాయ్ 1-1-1) (భ్రమవిప్రలంభాది దోషరహితమైన భక్తి రూపాపన్నజ్ఞానాన్ని) అనుగ్రహించి నందువల్ల సకలవేదాలనుగూర్చి పలికేటట్లుగా అన్నీ చక్కగా తెలిసి ఉంటాయి. అందువల్ల- **"వేదాన్తవిళుప్పొరుళిన్ మేలిరున్ద విళక్కై విట్టుశిత్తన్ విరిత్తవన్"** (వేదాంతాలలో ప్రతిపాదింపబడిన మహనీయాలైన అర్థాలలో గొప్ప అర్థమైన, స్వయంప్రకాశకమైన దీపంవంటివాడైన పరమాత్మను విష్ణుచిత్తులు వివరించారు.) (పెరియాళ్వార్- తిరు- 4-3-11) అని వారే పల్కిన రీతిలో పరతత్త్వాన్ని సుస్థాపించి, ఆ వేదతాత్పర్యమైన తిరుప్పల్లాణ్డును ఆ సందర్భంలో భద్రగజంపై **"మఙ్గలవీది వలమ్"** (మంగళకరంగా వీధిలో ఊరేగింపుగా) (నాచ్చి.తిరు-) వచ్చేటపుడు మంగళాశాసనంగా అనుగ్రహించారు. **"వేదాన్ అశేషాన్"** (అన్ని వేదాలను) పెరియాళ్వార్లు అభ్యసించారనే విషయంలో ఈ తిరుప్పల్లాణ్డు ప్రబంధంకూడా అంతర్భూతం (తిరుప్పల్లాణ్డు ప్రబంధాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని చెప్పిన మాట ఇది). **"వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః"** (భగవద్గీత -15-15) (వేదాలన్నిటి ద్వారా నేనే పరతత్త్వంగా తెలియదగినవాడను) అని భగవానుడే అన్నాడు కదా !

(శ్వశురమ్) - తరువాత, విద్వాంసులను జయించి, బంగారుమయమైన శుల్కద్రవ్యం ఉండే మూటను (**"కిళి"** అంటే పందెంలో గెలిచినవానికి బహూకరించే డబ్బు మూట) ఖండించి, ఆ సంపదను వటపత్రశాయిస్వామి కోవెలలో సమర్పించి, తరువాత స్వామికి అభీష్టకైంకర్యమైన తులసీమాలను కట్టి సమర్పించడమనే కైంకర్యంలో నిమగ్నులై కాలాన్ని గడుపుతూ ఉన్నారు. ఆ కాలంలో వీరికి కుమార్తెగా తులసీవృక్షమూలంలో గోదాదేవి (ఆణ్డాళ్) అవతరించింది. పెరియాళ్వార్లు ఆమెను లక్ష్మీదేవినివలె పెంచారు. అయిదు ఏండ్ల వయస్సులో రేపల్లెలోని అయిదు లక్షలమంది గోపకన్యలను అనుకరించి, ఆమె తిరుప్పావై ప్రబంధాన్ని పాడింది. ఆ తరువాత, పెరియాళ్వార్లు కూర్చిపెట్టిన మాలికను **"వియన్ తుళాయ్ కట్పెస్టు శూడుమ్ కరుమ్ కుళల్ మేల్"** (గొప్పదైన తులసియే పాతివ్రత్యానికి తగినది అని నల్లని కురులలో అలంకరించుకుంటుంది) (మూన్డామ్

తిరు - 69) అనే రీతిలో తాను అలంకరించుకొని, పిమ్మట తీసి ఇచ్చింది. తరువాత యౌవనప్రాయాన్ని పొంది, **"మానిడవర్క్కెన్ను పేచ్చు ప్పడిల్"** (మానవులకోసం అనేమాట వినబడితే) (నాచ్చి.తి.1-5) జీవించలేని స్వభావాన్ని కల్గినదై, **"తీముకత్తు నాకణైమేల్ శేరుమ్ తిరువరఙ్గర్ ఆముకత్తై నోక్కారేల్"** (అగ్నిని నోటిలో కల ఆదిశేషునిపై శయనించే శ్రీరంగనాథుడు నాముఖాన్ని చూడకపోతే) (11-1) అని, **"పణమాడరవణై ప్పళ్ళల కాలముమ్ పళ్ళికొళ్ మణవాళర్"** (ఆడే పడగలనుకల ఆదిశేషునిపై కాలం ఉన్నంతవరకు శయనించే పెండ్లికుమారుడు) (10-6) అని పలు పాశురాలలో శ్రీరంగం పెరియ కోయిల్‌లో వేంచేసి ఉండే శ్రీరంగనాథునే కోరి ప్రార్థించి, పరిణయమాడినందువల్ల, ఆ శ్రీరంగనాథుడే పెళ్ళికుమారుడయ్యాడు. **"మఱై నాన్గు మున్నోదియు"** (పెరి.తిరు.7-3-7) (పూర్వం నాల్గు వేదాలను పల్కిన) భట్టశబ్దంతో వ్యవహరింపదగినవానికి కదా భట్టనాథులైన పెరియాళ్వార్లు తమ కూతురును ఇచ్చారు. అందువల్ల కేవలం ఔపచారికంగా పల్కడం కాకుండా వాస్తవంగానే పెరియాళ్వార్లు శ్రీరంగనాథునకు మామగారు అయ్యారు. కనుక **"అమరవంద్యమ్"** (అమరులకుకూడా నమస్కరించదగినవాడు) అని చెప్పబడింది. అంటే- **"పడివుడై వానోర్తలైవన్"** (గొప్ప రూపాన్ని కల దేవతలకు ప్రభువు) (తిరువాయ్ 7-2-10) అని చెప్పబడే రీతిలోని అమరులు భగవానుని పాదసమాశ్రయణాన్ని చేసి, కీర్తించేటట్లే, వీరినికూడా అమరులు నమస్కరించే రీతిలోని గొప్పతనాన్ని వీరికి స్వామి అనుగ్రహించిన క్రమం (ఈప్రయోగంద్వారా) తెలుపబడింది. **"తమ్మైయే నాళుమ్ వణఙ్గి త్తొళువార్క్కు తమ్మైయేయొక్క అరుళ్శెయ్వర్"** (తమనే నిత్యం నమస్కరించి కొలిచేవారికి తమతో సామ్యాన్ని అనుగ్రహిస్తారు) (పెరి.తిరు.11-3-5) కదా భగవానుడు. భట్టనాథులు కావడం మాత్రమే కాకుండా, అమరులచేతకూడా నమస్కరింపబడేవారు - అనే విషయం ఇక్కడ తెలుపబడింది. భగవానుని దాసుల గొప్పతనాన్ని గూర్చి **"విరుమ్బువర్ అమరర్ మొయ్త్తు"** (తిరువాయ్ 3-4-11) (నిత్యసూరులు గుంపులుగా చేరి అభిలషిస్తారు) అని అంటూ చెప్పబడింది కదా (భగవానునకు ఏమి ఆపద కల్గుతుందో ! ఏమో! అనే అస్థానే భయశంక కలిగే ఆవశ్యకత లేని) పరమపదంలోకూడా అస్థానే భయశంకను పొందే నిత్యసూరులను వీరు (భట్టనాథులు) మంగళాశాసనం చేస్తారు కనుక, వారు కూడా (నిత్యసూరులు కూడా) వీరికి (భట్టనాథులకు) స్తుతి - అభివాదనలను చేస్తారు. **"నిత్యాభివాంఛిత పరస్పరనీచభావైః"** (నిత్యసూరులు పరస్పరం తమను ఇతరులకంటే తక్కువవారినిగా భావిస్తారు) (శ్రీవైకుంఠస్తవం-77) అని

చెప్పబడుతున్నది కదా!

ఇక, శ్రీరంగనాథునకు తన కుమార్తెను ఇచ్చి సంబంధాన్ని పొందడానికి అనుగుణమైన పెరియాళ్వార్లకు కల ఆభిజాత్యాన్నిగూర్చి తెలుపబడుతున్నది. **(ద్విజకులతిలకమ్)** అని అంటూ. **"వేయర్‌తఙ్గళ్ కులత్తుదిత్త విట్టుశిత్తన్"** (వేయర్‌కులంలో అవతరించిన విష్ణుచిత్తులు) (5-4-11) అని తామే తెల్పిన రీతిలో బ్రాహ్మణోత్తములైన పెరియాళ్వార్లు **"అన్దణనై యాన్ కణ్డతు తెన్నరఙ్గత్తే"** (బ్రాహ్మణోత్తముని నేను దర్శించినది శ్రీరంగంలో) (పెరి. తిరు- 5-6-7) అని పల్కిన రీతిలో బ్రాహ్మణుడైన శ్రీరంగనాథుని వెదకి కనుగొని తమ కుమార్తెను ఇచ్చారు. బ్రాహ్మణకులతిలకులుగా ఉండడం అంటే- బ్రాహ్మణకులానికి అంతటికి ముఖ్యులై, వారికి శిరోధార్యులై, శ్రేష్ఠులై ఉండడం - అని భావం.

(తం విష్ణుచిత్తమ్) -ఆ విధంగా గొప్పవారై, విష్ణువును ఎల్లప్పుడు తమ చిత్తంలో కలవారై- అని అర్థం. **"విల్లాణ్డాన్‌తన్నై విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ విరుమ్బియ శొల్"** (వింటిని ఏలిన భగవానుని గూర్చి విల్లిపుత్తూర్‌లోని విష్ణుచిత్తులు ఆశపడి పల్కిన సూక్తి) (తిరుప్పల్లాణ్డు-12) అని ప్రారంభంలోనే ఆళ్వార్లే స్వయంగా తమకు నిరూపకంగా **"విష్ణుచిత్తులు"** అనే పేరును నిర్దేశించుకొన్నారు కదా ! **"విష్ణుచిత్తమ్"** అని అన్నందువల్ల **"మిన్నునూల్ విట్టుశిత్తన్ విరిత్త"** (విష్ణుచిత్తులు వివరించిన ప్రకాశించే శాస్త్రం) (1-1-10) అని చివరలో **"విట్టుశిత్తన్‌మనత్తే కోయిల్ కొణ్డ"** (విష్ణుచిత్తుల మనస్సునే నివాసంగా చేసికొన్న) (5-4-11) అని అనుగ్రహించిన రీతిలో ఈ తిరునామంతోనే ఆ ప్రబంధాన్ని (పెరియాళ్వార్ తిరుమొళిని) అనుగ్రహించారు. అనే విషయం సూచింపబడింది. పెరియాళ్వార్ తిరుమొళికి కూడా ఇదే కదా తనియన్. **"అనన్దన్ పాలుమ్ కరుడన్ పాలుమ్ ఐదునాయ్‌తాక వైత్తు ఎన్ మనన్దన్నుళ్ళే వన్దు వైకి వాళ్వుచ్చెయ్‌దాయ్ ఎమ్బిరాన్"** (అనంతునిపట్ల, గరుడునిపట్ల అత్యల్పమైన ఆదరాన్ని కల్గి నామనస్సులోకి వచ్చి నిలచి నన్ను ఉజ్జీవింపజేశావు) (5-4-8) అని పల్కిన రీతిలో వీరి మనస్సులో చాలా ఆదరంతో భగవానుడు వేంచేసి ఉంటాడు. కదా !

(విష్ణుచిత్తమ్) - **"విష్ణునా వ్యపదేష్టవ్యః"** (విష్వక్సేనసంహిత) - (ఏకాంతి గ్రామకులాదులతో వ్యవహరింపబడకూడదు. విష్ణువు పురస్కరించుకొనే వ్యవహరింపబడాలి) అనే సూక్తికి తగినట్లు వీరి నామం వ్యవహరింపబడుతున్నది. ఈ ఆళ్వార్లు కూడా **"నిన్ కోయిలిల్ వాళ్వుమ్ వైట్టణవన్"** (నీ కోవెలలో నివసించే వైష్ణవుడు) (5-1-3) అని తమను నిర్దేశించుకొన్నారు. భగవానుడు కూడా వీరికి

తనతో గల సంబంధం కారణంగానే వీరిని అనుగ్రహించాడు.

(తమ్ విష్ణుచిత్తం నమామి) - ఆ విష్ణుచిత్తులను -అని అర్థం. **"కిழ్ యుఱు త్తాన్ పాదఙ్గళ్ యాముడైయ పణ్బిన్రు"** (తిరుప్పల్లాణ్డు తనియన్) అనే రీతిలో ఆ విష్ణుచిత్తులను సేవిస్తున్నాను- అని అంటున్నారు. నమస్కారం, సేవ- అనే ఈ రెండు ఒకే అర్థాన్ని కల్గిన పదాలు. **"ఓమ్ నమో విష్ణవే"** అనే షడక్షరి ఇపుడు విష్ణుచిత్తుల విషయంలో అనుసంధింపబడింది. విశేషమైన జ్ఞానాన్ని కలవారికి భగవానుని సేవించేటపుడు సగం కడుపే నిండుతుంది. భాగవతులను సేవించే టపుడే వారి కడుపు పూర్తిగా నిండుతుంది. ఎందుకు? అంటే, **"నమ్బి విట్టుశిత్తర్"** (పూర్ణులైన విష్ణుచిత్తులు) అని (నాచ్చియార్ తిరు-13-10) అని పల్కిన రీతిలో వీరుకూడా ఒక నంబి (పూర్ణులు). ఈ శ్లోకంలో ప్రథమ ప్రబంధమైన తిరుప్పల్లాణ్డును అనుసంధించేటపుడు దానిని అనుగ్రహించిన ఆழ్వార్లను **"తమ్ పూర్వమభివాదయేత్"** (ప్రబంధాన్ని అనుగ్రహించినవారిని ముందుగా నమస్కరించాలి) అని పల్కినట్లుగా మొదట వారిని నమస్కరించే క్రమం తెలుపబడింది.

భట్టరర్ అరుళిచ్చెయ్తతు

మిన్నార్ తడమతిళ్ శూழ్ విల్లిపుత్తూరెన్ఱు ఒరుకాల్
శొన్నార్కழల్ఱుమలమ్ శూడినోమ్-మున్నాళ్
కిழ్ యఱుత్తాన్ ఎన్ఱురైత్తోమ్ కీழ్మైయినిల్ శేరుమ్
పழ్ియఱుత్తోమ్ నెఞ్జమే! వన్ను.

అవ : (మిన్నార్ తడమతిళ్ ఇత్యాది) ఇతిల్, శ్రీవిల్లిపుత్తూర్ పట్టర్పిరానాన పెరియాழ్వార్ అవతరణస్థలత్తై అనుసన్ధిప్పార్ తిరువడికళై త్తాழుకైయాల్ ఉణ్డాన ప్రీతియైయుమ్, అవర్ శెయలై చ్చొల్లుకైయాలుణ్డాన విరోధినివృత్త్యాదికళిలే తృప్తియైయుమ్ మనస్సోడే శొల్లి ఉలావుకిఱతాయిరుక్కిఱతు.

అవతారిక :- (మిన్నార్ తడ మదిళ్) ఇత్యాది. ఈ పాశురంలో- శ్రీవిల్లి పుత్తూర్‌లోని భట్టనాథులైన పెరియాழ్వార్లు అవతరించిన స్థలాన్ని అనుసంధించిన వారి శ్రీచరణాలను నమస్కరించడంవల్ల కలిగిన ఆనందాన్ని గూర్చి, వారు చేసే పనులను గూర్చి పల్కడంవల్ల కలిగే విరోధినివృత్తి మొదలైనవానిద్వారా తృప్తినిగూర్చి మనస్సును ఉద్దేశించి పల్కుతూ ఆనందంగా విహరించే రీతి తెలుపబడుతున్నది.

వ్యాఖ్యానమ్ : (మిన్నార్ తడమతిళ్ శూழ్) తేజఃప్రచురమాన పెరియ తిరుమతి కళాలే శూழప్పట్ట విల్లిపుత్తూర్. ఇత్తాల్ -"శెమ్ పొన్ ఏయ్న్ద మతిళాయిరుక్కై.

ప్రతికూలర్క్కు క్కిట్టవొణ్ణాతపడియాయ్, అనుకూలర్క్కు క్కణ్డు వాళుమ్బడి యాయిరుక్కై.. కల్‌మతిళ్‌పోలే అత్తలైక్కు అరణాయ్, మజ్గళాశాసనపరరాన పెరియాళ్వార్ ఇరుక్కుమూరిల్ మతిళిలే. ఏవంవిధమాన మతిళాలే శూళప్పట్ట.

(విల్లిపుత్తూరెన్ఱ ఒరు కాల్ శొన్నార్కళుక్కుమలమ్ శూడినోమ్) ఒరు కాలాకిలుమ్ శ్రీవిల్లిపుత్తూరై ఉచ్చరిత్త శ్రీవైష్ణవర్కళుడైయ శ్రీపాదకమలజ్గళై "పైజ్గమలత్తణ్డెరియలాక" త్తలైయిలే శూడినోమ్. "కోవిన్దన్ఱన్ అడియార్కళాకి ఎణ్డిశైక్కుమ్ విళక్కాకి నిఱ్పారిణైయడి ఎన్ తలైమేలవే" ఎన్ఱిలే ఆళ్వారుమ్ అరుళిచ్చెయ్తతు. శ్రీవిల్లిపుత్తూర్‌తాన్, వడపెరుబ్భోయిలుడైయానుక్కుమ్, ఆళ్వారుక్కుమ్, ఆణ్డాళుక్కుమ్ నిరూపకమాన దేశమాయ్త్తు. "విల్లిపుత్తూర ుతైవాన్", "విల్లిపుత్తూర్ ప్పట్టర్ పిరాన్", "అన్నవయల్ పుతువై యాణ్డాళ్", "కోతై పిఱన్ద వూర్ - విల్లిపుత్తూర్" ఎన్నక్కడవతిలే. ప్రణవమ్బోలే మూవరుమ్ కూడలా యిరుక్కై. ఇప్పడి ఉద్దేశ్యమాన వూరై ఒరుకాల్ అనుసన్ధిప్పార్ ఎప్పోతుమ్ ఉద్దేశ్యరాతైయాలే, అవర్‌కళ్ శ్రీపాదజ్గళ్ శిరోభూషణమాక ధార్యమెన్గిఱతు; "అరశమర్న్దాన్ అడిశూడు మరశు" ఎన్నుమాపోలే.

పిన్నై విరోధికళ్ శెయ్తతు ఎన్? ఎన్నిల్, (మున్నాళ్ కిళి యఱుత్తా నెన్ఱు రైత్తోమ్ కీళ్‌మైయినిల్ శేరుమ్ వళి యఱుత్తోమ్) మున్నాళ్ కిళి యఱుక్కై యావతు- ముఱ్కాలత్తిలే పాణ్డియన్ విద్యాశుల్కమాక క్కట్టిన ద్రవ్యక్కిళియై, అజ్గే శెన్ఱు, వేదాన్తార్థముళ్ళేన "విష్ణువే పరతత్వమ్" ఎన్ఱు విష్ణుచిత్తరాన తామ్ విద్వజ్జనజ్గళై వెన్ఱు, ద్రవ్యక్కిళియై అఱుత్త ఆళ్వారుడైయ ఇన్ద అత్యద్భుతకర్మత్తై అనుసన్ధిత్తోమ్; అత్తాలే కీళ్‌మైయినిల్ శేరుమ్ వళి యఱుత్తోమ్. "జన్మ కర్మ చ మే దివ్యమేవం యో వేత్తి తత్వతః; త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽ ర్జున !" ఎన్ఱు కృష్ణవిషయత్తిల్ జన్మకర్మజ్గళ్ జన్మసంసారబన్ధత్తై యఱుక్కుమాపోలే యాయ్త్తు, విష్ణుచిత్తర్ జన్మకర్మజ్గళుమ్. ఇఱ్గుమ్, శ్రీవిల్లిపుత్తూర్ జన్మముమ్, కిళి యఱుక్కై కర్మముమాయిరుక్కుమ్. కీళ్‌మైయినిల్ శేరుమ్ వళి యఱుక్కై యావతు - నిహీనకృత్యత్తాలే ప్రాపిక్కుమ్ ప్రతిబన్ధకమాన మార్గత్తై ఛేదిత్తోమ్. "పుఱనెటికళై కట్టు" అవైదికమార్గత్తై యడైకై పాపఫలమిదే. "మెయ్‌మ్మై పెరు వార్‌త్తై విట్టుశిత్తర్ కేట్టిరుప్పర్" ఎన్ఱు ఇవర్‌తామ్ సన్మార్గవర్తికళిదే. అన్తిక్కే, "కీళ్‌మైయినిల్ శేరుమ్ వళి" ఎన్ఱు అధఃపతనత్తిలే ప్రాప్తమాన మార్గమెన్ఱు- అర్చిరాదిమార్గత్తుక్కు కీళాయ్, పునరావృత్తిలక్షణహేతువాన ధూమాదిమార్గత్రయత్తై యుమ్ నిరోధిత్తోమ్.

(నెఞ్జమే వన్ద) "నెఱి నిన్ఱ నెఞ్జాయ్" నీ అనుకూలిక్కైయాలే ఇన్ద లాభత్తై లభిత్తోమ్.

(వన్ద) ఇవ్వళవుమ్ వన్ద, ఆళ్వారళవుమ్ వన్ద. విల్లిపుత్తూర్- ఎన్ఱ ఒరుకాల్ శొన్నార్కళ్ఱుమలమ్ శూడినోమ్. కీళ్మైయినిల్ శేరుమ్ వళ్ళి యఱుత్తోమ్. ఇతువన్ఱో నీ యనుకూలిత్తత్తాల్ పెఱ్ఱ పేఱు. నీ ఎన్ వళ్ళి వరుకైయాలే ఇవై ఎల్లామ్ పెఱ్ఱోమ్. ఇష్టప్రాప్తియోపాతి అనిష్టనివారణముమ్ ఫలమిదే.

(నెఞ్జమే వన్ద) "నెఞ్జమే నల్లై నల్లై ఉన్నై ప్పెఱ్ఱాల్ ఎన్ శెయ్యోమ్ ఇని యెన్న కుఱైవినమ్" ఎన్ఱాప్పోలే పెఱ్ఱ పేఱ్ఱై ప్పేశి నెఞ్జోడే హర్షిక్కుమ్బడియై చ్చొల్లుకిఱతు. "విల్లిపుత్తూరెన్ఱు ఒరు కాల్ శొన్నార్" ఎన్ఱతు- "ఇన్నిశైక్కుమ్ విల్లిపుత్తూర్" ఎన్ఱుమ్, "మెన్నడై యన్నమ్ పరన్ద విళైయాడుమ్ విల్లిపుత్తూర్" ఎన్ఱుమ్ భగవద్విషయత్తిలే తమప్పనారుమ్, మకళారుమ్ ఒరు కాల్ శొన్నాఱ్పోలే, భాగవత విషయమాక ఒరు కాల్ శొన్నార్ - ఎన్ఱపడి. సమ్బన్ధానుసన్ధానమ్ సక్రుత్తు -ఎన్ఱపడి.

వ్యాఖ్యానం : (మిన్నార్ తడ మదిళ్ శూళ్) - మిక్కిలి కాంతిని కల గొప్ప కోటలతో చుట్టబడిన శ్రీవిల్లిపుత్తూర్- అని అర్థం. దీనివల్ల స్పృహణీయమైన బంగారంతో నిర్మింపబడిన కోటలని తెలుపబడింది. శత్రువులకు దరిచేరడానికి వీలుకాని రీతిలో, భక్తులు దర్శించి ఉజ్జీవించే రీతిలోని కోటలుండే తీరు చెప్పబడింది. రాతి కోటలను నిర్మించినట్లుగా భగవానునకు రక్షణగా ఎల్లప్పుడు మంగళాశాసనాన్ని చేయడమే స్వభావంగా కలవారైన పెరియాళ్వార్లు నివసించే ఊరిలో ఉండే కోట కదా. ఇటువంటి కోటలతో పరివేష్టింపబడిన-

(విల్లిపుత్తూర్ ఎన్ఱ ఒరు కాల్ శొన్నార్ కళ్ఱుమలమ్ శూడినోమ్) - ఒకే ఒక్క పర్యాయం అయినా "శ్రీవిల్లిపుత్తూర్" అని ఉచ్చరించిన శ్రీవైష్ణవుల శ్రీచరణపద్మాలను శిరసా వహించాము. ఇటువంటి భక్తుల శ్రీచరణాలను తలపై అలంకరించుకోవాలి- అనే దానిని - "కోవిన్దన్ తన్ అడియార్కళాకి ఎణ్తిశైక్కుమ్ విలక్కాకి నిఱ్పార్ ఇణైయడి ఎన్ తలైమేలవే" (గోవిందునకు దాసులై ఎనిమిది దిక్కులకు దీపంగా నిలచిఉండేవారి పాదద్వయి నా తలపై ఉంటుంది) (2-9-11) అని అంటూ ఈ పెరియాళ్వార్లే అన్నారు కదా ! శ్రీవిల్లిపుత్తూర్ - అనే ఊరు శ్రీవటపత్రశాయి, పెరియాళ్వార్, ఆణ్డాళ్ - అనే ముగ్గురికే నిరూపకమైన దేశమై ఉన్నది. శ్రీవటపత్రశాయి "విల్లిపుత్తూర్ ఉళైవాన్" (శ్రీవిల్లిపుత్తూర్‌లో నివసించేవాడు) (నాచ్చియార్ తిరు- 5-5) అని, పెరియాళ్వార్ "విల్లిపుత్తూర్

పట్టర్ పిరాన్" (విల్లిపుత్తూర్‌లోని భట్టనాథులు) (పెరియాళ్వార్ తిరు-2-2-11) అని, ఆణ్డాళ్ **"అన్నవయల్‌పుదువై ఆణ్డాళ్"** (హంసలు సంచరించే క్షేత్రాలను కల విల్లిపుత్తూర్‌లోని గోదాదేవి) (తిరుప్పావై తనియన్) అని, **"కోదై పిఱన్దవూర్.. విల్లిపుత్తూర్"** అని చెప్పబడుతున్నాయికదా ! ప్రణవంవలె ముగ్గురు కలసి ఉన్న చోటు ఇది. అకారంచేత భగవానుడు, ఉకారంచేత పిరాట్టి, మకారం చేత జీవాత్మ చెప్పబడేటట్లే ఇక్కడకూడా వటపత్రశాయి, గోదాదేవి, పెరియాళ్వార్లు - అనే ముగ్గురు కూడి ఉన్నారు. ఇటువంటి ఊరినిగూర్చి ఒకసారి పలికేవారుకూడా ఎల్లప్పుడు ఉద్దేశ్యభూతులు (ఆదరణీయులు) కనుక, వారి శ్రీచరణాలను తలపై అలంకారంగా ధరించడం చాలా ఉచితం- అనే విషయం ఇక్కడ తెలుపబడుతున్నది. **"అరశమర్న్దాన్ అడిశూడుమ్ అరశు"** (తన పరత్వం తెలిసేటట్లుగా వేంచేసి ఉండే శ్రీరాముని శ్రీచరణాలను తలపై భూషణంగా ధరించడం అనే ప్రభుత్వం -అధికారం) (పెరుమాళ్ తిరు- 10-7) అని (ఈ విషయం) చెప్పబడింది కదా !

అయితే మఱి, దీనికి కల్గిన ఆటంకాలు ఏమి అయినవి ? అని అంటే, **(మున్నాళ్ కిళ్ఴి యఱుత్తాన్ ఎన్ఱైత్తోమ్ కీళ్మైయినిఱ్పేరుమ్ వళ్ఴి యఱుత్తోమ్)** పూర్వకాలంలో పాండ్యప్రభువు పరతత్త్వాన్ని నిర్ణయించి సుస్థాపించే విద్వాంసునకు బహుమానంగా సమర్పించడంకోసం కట్టిపెట్టిన బంగారు మూటను, రాజసభకు వేంచేసి, వేదాంతాల మూలంగా "విష్ణువే పరతత్త్వం" అని స్థాపించి, మిగిలిన విద్వాంసులను జయించి, బంగారు విద్యాశుల్కమయమైన మూటను ఖండించిన ఆళ్వార్ల ఈ అద్భుతమైన కృత్యాన్నిగూర్చి పలికాము. అందువల్ల అధోగతికి చేరే దారిని ఖండించాము. **"జన్మ కర్మ చ మే దివ్యమ్ ఏవం యో వేత్తి తత్త్వతః, త్యక్త్వా దేహం పునర్జన్మ నైతి మామేతి సోఽర్జున !"** (భగవద్గీత -4-98) (ఓ అర్జునా ! నా దివ్యమైన జన్మలు, లీలలు అనే వీటిని యథాతథంగా ఎవడు తెలిసికొంటున్నాడో, అతడు తిరిగి జన్మను పొందడంలేదు. నన్నే పొందుతున్నాడు) అని అతడే పల్కినట్లుగా శ్రీకృష్ణుని జన్మనుగూర్చి, అవతారాలనుగూర్చి యథాతథంగా తెలిసినవాడు జన్మల పరంపరను ఛేదించుకొనేటట్లే, పెరియాళ్వార్ల శ్రీవిల్లిపుత్తూర్‌లోని అవతారాన్ని వారు విద్యాశుల్కరూపమైన మూటను ఖండించిన కృత్యాన్నిగూర్చి పలికేవారు అధమమైన చోట్లకు చేర్చే దారిని ఖండించినవారు కాగలరు. అధమమైన చోట్లకు చేర్చే మార్గాన్ని ఖండించడం అంటే- **"పుఱనెఱికళై కట్టి"** (బాహ్యమతాలను నిరసించి) (తిరువాయ్ 1-3-5) అని పల్కినట్లుగా వేదాలకు

బాహ్యమైన మార్గాలలోకి పోవడం పాపఫలమే కదా ! **"మెయ్‌మ్మై పెరువార్‌త్తై విట్టుశిత్తర్ కేట్టిరుప్పర్"** (వాస్తవమైన గొప్ప సూక్తిని విష్ణుచిత్తులు విని మనస్సులో ధరించారు) (నాచ్చియార్ తిరు-11-10) అని గోదాదేవి అనుగ్రహించిన రీతిలో ఉన్నత మార్గంలో పయనించేవారు పెరియాళ్వార్లు. (అందువల్ల వారి కృత్యాన్ని అనుసంధించిన మనంకూడా అధమమార్గాన్ని ఛేదించి, గొప్ప మార్గంలోకి వచ్చాము) లేక- **"కీళ్‌మైయినిఱ్పేరుమ్"** అనే ప్రయోగం కిందకుపడే దారిని తెల్పుతున్నదనికూడా చెప్పవచ్చు. పరమపదాన్ని పొందించే అర్చిరాదిగతిని తెల్పుతున్నదని కూడా చెప్పవచ్చు. పరమపదాన్ని పొందించే అర్చిరాది గతికి కింద ఉన్నది, మళ్ళీ ఈ లోకానికి తిరిగి చేర్చే లక్షణాన్ని కల్గినది అయిన ధూమాదిమార్గాన్ని చేరకుండా తప్పుకున్నాము- అని భావం.

(నెఞ్జమే! వన్దు) - "నెఱినిన్ఱ నెఞ్జాయ్" (ముదల్‌తిరు-85) "సన్మార్గంలో నిలచిన మనసా! నీవు సహకరించి నందు వల్లనేకదా ఈ లాభాన్ని పొందాము'' అని అంటూ తమ మనస్సును ఆళ్వార్లు కొనియాడు తున్నారు.

(వన్దు) - ఇంతదూరం వచ్చి- అని అర్థం. అంటే- భగవద్భక్తులైన పెరియాళ్వార్ల కృత్యాన్ని పొగడే పర్యంతం వచ్చి -అని భావం. వారి ఊరు అయిన శ్రీవిల్లిపుత్తూర్‌నుగూర్చి ఒకమారు పల్కుతున్న భక్తుల పాదాలను తలపై అలంకరించుకొనే పర్యంతం వచ్చి, అధోగతిని చేర్చే దారిని ఛేదించాము. ఓ మనసా! ఇదికదా నీవు సహకరించినందువల్ల లభించిన ఫలం ! నీవు నా దారికి వచ్చినందువల్ల దీనిని అంతటిని పొందాము- అని అంటూ ఆళ్వార్లు మనస్సును పొగడుతున్నారు. అభీష్టాన్ని పొందడంవలె (ఇష్టప్రాప్తివలె) ఇష్టం లేనివానినుండి (అధోగతిని చేర్చే దారులనుండి) నివృత్తిని పొందడంకూడా ఫలమే కదా !

(నెఞ్జమే వన్దు) - "నెఞ్జమే ! నల్ల నలై ఉన్నై పెఱ్ఱాల్ ఎన్ శెయ్యోమ్ ! ఇని యెన్న కుఱైవినమ్ ?" (ఓ మనసా ! మంచిది ! మంచిది ! నిన్ను పొందితే ఇక ఏమి చేయలేము ? ఇక ఏమి కొఱత ?) (తిరువాయ్ -1-10-4) అని అంటూ నమ్మాళ్వార్లు తమ మనస్సును ప్రశంసించినట్లే, ఇక్కడ కూడా పొందిన ఫలాన్నిగూర్చి పల్కి, మనస్సుతో కలసి ఆనందించే రీతి తెలుపబడుతున్నది. **"విల్లిపుత్తూర్ ఎన్ఱు ఒరు కాల్ శొన్నార్"** అనే ప్రయోగం **"వణ్ణు ఇన్నిశైక్కుమ్ విల్లిపుత్తూర్"** (తుమ్మెదలు మధురంగా ధ్వనించే విల్లిపుత్తూర్) (పెరియా. తిరు-2-2-8) అని పెరియాళ్వార్లు ఒకమాఱు, **"మెన్నడై యన్నమ్ పరన్దు విళైయాడుమ్ విల్లిపుత్తూర్"** (మందగమనాలను కల హంసలు మెండుగా సంచరించే విల్లిపుత్తూర్)

(నాచ్చి. తిరు-5-5) అని గోదాదేవి ఒకమాఱు భగవానునిగూర్చి పలికేటట్లే, భాగవతులైన పెరియాళ్వార్ల విషయంగా శ్రీవిల్లిపుత్తూర్- అని ఒకమాఱు పలికేవారినిగూర్చి తెల్పుతున్నది. భాగవతులతో గల సంబంధాన్నిగూర్చి ఒక మాఱు పల్కినా చాలు- అని ఇక్కడ సూచింపబడింది.

పాణ్డియన్ కొణ్డాడ ప్పట్టర్ పిరాన్ వన్దానెన్ఱు
ఈణ్డియ శబ్దమెడుత్తోత- వేణ్డియ
వేతబ్దళోతి విరైన్దు కిళ్ళి యఱుత్తాన్
పాతబ్దళ్ యాముడైయ పఱ్ఱు.

అవ :- (పాణ్డియన్ కొణ్డాడ) ఇతిల్, ప్రబన్ధవక్తావాన పెరియాళ్వార్ తిరువడి కళిల్ ఉపాయస్వీకారత్తై చ్చొల్లుకిఱతు.

అవతారిక :- (పాణ్డియన్ కొణ్డాడ) - ఈ పాశురంలో, తిరుప్పల్లాణ్డును అనుగ్రహించిన పెరియాళ్వార్ల శ్రీచరణాలను శరణంగా ఆశ్రయించడాన్నిగూర్చి చెప్పబడుతున్నది.

వ్యా :- (పాణ్డియన్ కొణ్డాడ) "తెన్నన్ కొణ్డాడుమ్" ఎన్నుమాపోలే నమక్కు పరతత్వనిర్ణయమ్ పణ్ణి త్తరుమ్బుడి పట్టర్ పిరాన్ వన్దానెన్ఱు పాణ్డియనాన శ్రీవల్లభదేవన్ శొల్లి క్కొణ్డాడ. అద్దశైయిలే.

(ఈణ్డియ శబ్దమెడుత్తోత) తిరణ్డిరుక్కిఱ విద్వత్సజ్ఞమానతు, ఓరో ప్రదేశ జ్ఞళిళే ఓతిక్కిడక్కిఱ ప్రశంసాపరవాక్యజ్ఞళై ఎడుత్తు బ్రహ్మరుద్రాదికళై ప్పోరప్పాలియ చ్చొల్లి ఉపన్యసిక్క - ఎన్నుతల్;

(ఈణ్డియ శబ్దమ్ మడుత్తోత) ఎన్ఱు- జయశబ్దజ్ఞళ్ పలవఱ్ఱైయుమ్ వాయిలే మడుత్తు ఊత- ఎన్నుతల్. "పూబ్గొళ్ తిరుముకత్తు మడుత్తోతియ శబ్గొలి" ఎన్నక్కడవతిఱే.

(ఎడుత్తోత) ఎన్టపోతు- శబ్దత్తై ఎడుత్తు వాయాలే ఊత -ఎన్టపడి. (అడుత్తోత) ఎన్టపోతు - కిట్టి ఊత -ఎన్టపడి. అధిక్షేపిత్త విద్వాన్గళ్ వాయడైక్కుమ్బడి.

(వేణ్డియ వేతబ్దళోతి) "సర్వే వేదా యత్పద మామనన్తి", "వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః" ఎన్గిఱపడియే వేదజ్ఞళ్ ఎల్లావఱ్ఱాలుమ్ ఆరాధనప్రకారత్తైయుమ్ ఆరాధ్యవస్తువైయుమ్ శొల్లుకిఱతెన్ఱు అఱుతియిట్టు, భగవత్పరత్వత్తై సాధిత్తు, ఇని త్తాళ్ళుకైక్కు హేతువెన్? ఎన్ఱు తిరువడి కళిలే తాళ్ణ్ణ కిళ్ళియై త్వరిత్తు అఱుత్తవరుడైయ - ద్రవ్యగ్రన్థియై యఱుత్తవరుడైయ.

(పాతఙ్గళ్) కిళ్ళి యఱుత్త పట్టర్పిరాన్ పాతఙ్గళ్.

(యాముడైయ పఱ్ఱు) "పట్టర్ పిరానడియేన్" ఎన్నుమ్బడి అవర్క్కు శేషభూతరాయిరుక్కిఱ నమ్ముడైయ రక్షై, "తకైయాన్ శరణమ్ తమర్కట్కోర్ పఱ్ఱు" ఎన్గిఱ పాతువానవనుడైయ తిరువడికళన్ఱు; అవనై ప్పల్లాణ్డెన్ఱు కాప్పిదుమ్ పాన్మైయన్ఱాళ్.

(యాముడైయ పఱ్ఱు) నమ్ముడైయ అరణ్-పుకల్, ఉపాయమ్; శరణ్యమెన్ఱపడి.

(యాముడైయ పఱ్ఱు) పఱ్ఱఱ్ఱ నమ్ముడై పఱ్ఱు. "పఱ్ఱిలార్ పఱ్ఱ నిన్ఱాన్" ఎన్నక్కడవతిఱే.

తనియన్కళ్ వ్యాఖ్యానమ్ ముఱ్ఱిఱ్ఱు

"తెన్నన్ కొణ్డాడుమ్" (పెరియాళ్వార్ తిరు 4-2-7) (పాండ్యరాజు కీర్తించే) అనే రీతిలో మనకు పరతత్త్వాన్ని సుస్థాపించి అనుగ్రహించే రీతిలోని గొప్పతనాన్ని పొందిన భట్టనాథులు వేంచేశారు- అని పాండ్యప్రభువైన శ్రీవల్లభదేవుడు పల్కి పొగడగా- అని అర్థం. అపుడు-

(ఈణ్డియ శఙ్గమ్ ఎడుత్తాద) - అక్కడ గుమిగూడి ఉండే విద్వాంసుల సమూహం, వేదాలలో కొన్నిచోట్ల పొగడ్తకోసం చెప్పబడ్డ వాక్యాలను ప్రస్తావించి, బ్రహ్మ - రుద్రుడు మొదలైనవారిని పరతత్త్వంగా పల్కగా - అని అర్థం. లేక,

(ఈణ్డియ శఙ్గమ్ మడుత్తాద) - అని విజయశంఖాలను నోటిలో పెట్టుకొని ఊదగా- అని దీని అర్థం. **"పూఙ్గొళ్ తిరుముకత్తు మడుత్తు ఊదియ శఙ్గొలి"** (పూవువంటి ముఖంలో పెట్టుకొని ఊదిన శంఖంయొక్క ధ్వని) (నాచ్చి తిరు 9-9) అని చెప్పబడిందికదా!

(ఎడుత్తు ఊద) - అంటే- శంఖాలను పైకెత్తి ఊదగా అని అర్థం. **(అడుత్తాద)** - అంటే సమీపించి ఊదగా -అని అర్థం. ఎదిరించి వాదించిన విద్వాంసులు నోరు మూసికొనేటట్లు -అని తాత్పర్యం.

(వేణ్డియ వేదఙ్గళోతి) - "సర్వే వేదా యత్పద మామనంతి" (కఠవల్లి- 2-15) (వేదాలన్నీ ఎవని స్థానాన్ని గూర్చి పల్కుతున్నాయో) అని, **"వేదైశ్చ సర్వైరహమేవ వేద్యః"** (భగవద్గీత -15-15) (వేదాలు అన్నిటిచేత నేనే తెలియదగినవాడను) అని చెప్పబడ్డ రీతిలో అన్ని వేదాలు పరతత్త్వం అయిన నారాయణుని గూర్చి,

అతనిని ఆశ్రయించే మార్గాన్నిగూర్చి తెలుపుతున్నవని నిశ్చయించి వేదాల భగవత్పరత్వాన్ని నిరూపించారు. ఇక కిందకు వాలడంలో ఆలస్యం చేయడం ఎందుకోసం? అని తమ శ్రీచరణాలలో వాలిన వాదశుల్కగ్రంథిని వేగంగా ఛేదించినవారియొక్క-

(పాదజ్గళ్) -వాదశుల్కపు మూటను ఛేదించిన భట్టనాథుని శ్రీచరణాలు-

(యాముడైయ పన్ఱు) - **"పట్టర్పిరానడియేన్"** అని పలికేటట్లు వారికి దాసుడనై ఉండే మనకు రక్షకం- **"తనైయాన్ శరణమ్ తమర్కట్కోర్ పన్ఱు"** (సర్వసమానుడైన భగవానుని శ్రీచరణాలు భక్తులకు అద్వితీయమైన ఆశ్రయం) (తిరువాయ్- 10-4-10) అని నమ్మాళ్వార్లు అనుగ్రహించిన రీతిలో అందఱికి సమానుడైన భగవానుని శ్రీచరణాలు కావు; **"అవనై ప్పల్లాణ్డు పాడుమ్ పాన్మైయన్ తాళ్"** (అతనికి పల్లాండు పాడే స్వభావాన్ని కల పెరియాళ్వార్ల శ్రీచరణాలు) (ఇరామానుశ. నూఱ్ఱన్దాది -15) అని అముదనార్ అనుగ్రహించిన రీతిలో భగవానునకు మంగళాశాసనం చేసేవారైన పెరియాళ్వార్ల శ్రీచరణాలు.

(యాముడైయ పన్ఱు) - మన ఆశ్రయం, ఉపాయం, శరణ్యం- అని భావం.

(యాముడైయ పన్ఱు) -వేఱు ఆశ్రయం లేని మనకు ఆశ్రయం. **'పన్ఱిలార్ పన్ఱి నిన్ఱాన్"** ఏ ఆశ్రయం లేని వారికి ఆశ్రయంగా నిలచి ఉన్నాడు) (తిరువాయ్ -7-2-7) అని నమ్మాళ్వార్ భగవానుని గూర్చి పల్కినట్లే పెరియాళ్వార్లుకూడా "నిరాశ్రయులమైన మనకు ఆశ్రయం" అని అంటున్నారు.

తనియన్ వ్యాఖ్యానం ఆంధ్రానువాదం ముగిసింది

శ్రీ పిళ్ళైలోకమ్ జీయర్ తిరువడికళే శరణమ్

శ్రీ పిళ్ళైలోకమ్ జీయర్ తిరువడికళే శరణమ్

శ్రీమతే రామానుజాయ నమః

పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్త

తిరుప్పల్లాణ్డు వ్యాఖ్యానావతారికై

"పతిం విశ్వస్యాత్మేశ్వరమ్" ఎన్నుమ్, "తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్" ఎన్నుమ్ సర్వస్వామియాకవుమ్, సర్వనియన్తావాకవుమ్ సర్వేశ్వరన్ స్వరూపత్తై నిర్ణయిత్తు, చేతనస్వరూపత్తై "యస్యాస్మి" ఎన్నుమ్, "పరవానస్మి" ఎన్నుమ్, "దాసోఽహం వాసుదేవస్య" ఎన్నుమ్, "దాసభూతా స్స్వతస్సర్వే" ఎన్నుమ్ నిరూపిత్తు, ఇన్ద స్వరూపానురూపమాన జ్ఞానముమ్, జ్ఞానానురూపమాన వృత్తముమ్ ప్రాప్తమాయిరుక్క, అయఃపిణ్డత్తుక్కు అగ్నిసంసర్గత్తాల్ వన్ద తాదాత్మ్యమ్పోలే, చేతనర్ అచిత్ప్రత్యాసత్తియాలే "దేవోఽహమ్", "మనుష్యోఽహమ్" ఎన్ను అహఙ్కరిత్తు, పుత్రమిత్రాదికళ్ పక్కలిలే మమతాబుద్ధియై ప్పణ్ణి- ఇప్పడి ప్రవాహరూపేణ నిత్యమాన అహఙ్కార -మమకారఙ్గళాలే సర్వేశ్వరగతమాన స్వామిత్వనియన్తృత్వఙ్గళై త్తఙ్గళ్ పక్కలిలే అధ్యవసిత్తు, స్వతఃప్రాప్తమాన పారతన్త్ర్యత్తిల్ విముఖరాయ్, అత ఏవ శబ్దాదివిషయప్రవణరాయ్, అత్తాల్ వన్ద రాగద్వేషాదికళాలే అభిభూతరాయ్ ప్పడుకిఱ దుఃఖపరమ్పరైకళై అనుసన్ధిత్తు, నిరుపాధికశేషియాన సర్వేశ్వరన్, "శాసనాచ్ఛాస్త్రమ్" ఎన్గిఱపడియే తత్త్వహితఙ్గళై యఱిన్దు నల్వళి పోకైక్కుడలాక శాస్త్రత్తై ప్రకాశిప్పిత్తరుళినాన్. "హర్తుం తమ స్సదసతీ చ వివేక్తుమీశో మానం ప్రదీపమివ కారుణికో దదాతి" ఎన్నక్కడవతిఱే.

ఇన్ద శాస్త్రప్రదానముమ్ వాసనాదూషితమాకైయాలే అకిఞ్చిత్కరమాక, ఓరై ప్పుఱత్తిల్ శెల్లాత దేశత్తిలే ఎడుత్తువిడుమ్ రాజాక్కళైప్పోలే, రామకృష్ణాదిరూపేణ వన్దవతరిత్తు, "పితుర్వచననిర్దేశాత్", "భరద్వాజస్య శాసనాత్" ఎన్ను పితృవచన పరిపాలనాదికళై ఆచరిత్తరుళియుమ్, ఇళైయపెరుమాళై యిడువిత్తు "వకుత్త విషయత్తిల్ శేషవృత్తియే ఇవ్వాత్మావుక్కు స్వరూపమ్" ఎన్నుమిడత్తై ప్రకాశిప్పిత్తరుళియుమ్, "రాజ్యఞ్చాహఞ్చ రామస్య" ఎన్నుకొణ్డు ఇన్ద వృత్తిక్కడియాన పారతన్త్ర్యత్తై శ్రీభరతాళ్వానై యిట్టు ప్రకాశిప్పిత్తరుళియుమ్, ఇప్పారతన్త్ర్యకాష్ఠైయై, "గచ్ఛతా మాతులకులం భరతేన... నీతః" ఎన్నుకొణ్డు శ్రీశత్రుఘ్నాళ్వానైయిట్టు ప్రకాశిప్పిత్తరుళియుమ్, కృష్ణనాయ్ వన్దవతరిత్తు దూత్యసారథ్యఙ్గళై ఆచరిత్తరుళియుమ్, "యద్యదాచరతి శ్రేష్ఠః" ఎన్ను శ్రేష్ఠసమాచారమ్ కర్తవ్యమ్ ఎన్ను ఉపదేశిత్తరుళియుమ్-

ఇప్పడి బహుప్రకారత్తాలే ఆత్మాక్కళుడైయ పారతంత్ర్యత్తై ప్రకాశిప్పిత్తరుళిన విడత్తిలుమ్, పెరియవన్ తాళ్గనిస్టు ఆచరిత్త ఇమ్మహాగుణత్తిలే "అవజానన్తి మాం మూఢాः" ఎన్గిఱపడియే అనీశ్వరత్వమాకిఱ దోషత్తై ఆవిష్కరిత్తు క్కాఱ్ఱుడై క్కొళ్ళు కైయాలే అవైయుమ్ కార్యకరమాయ్త్తిత్తై. "ఇని, నామ్ పార్వై వైత్తు మృగమ్ పిడిప్పారైప్పోలే, సజాతీయసుఖత్తాలే చేతనరై వశీకరిక్కవేణుమ్" ఎన్ఱు పార్త్తరుళి, పెరియాళ్వారై అవతరిప్పిత్తరుళినాన్. ఇవ్వాళ్వార్, సహజదాస్యత్తైయుడైయరాకైయాలే భగవద్విషయత్తిలే కిఞ్చిత్కరిత్తు కాలక్షేపమ్ పణ్ణవేణుమ్ ఎన్ఱు పార్త్తరుళి, అతు శెయ్యుమిడత్తిల్ "అవనుకన్ద అడిమైయే కర్తవ్యమ్" ఎన్ఱు అనుసన్ధిత్తు అవతారఙ్గళై ఆరాయ్న్దవిడత్తిల్, కంసనుక్కు ప్పణి శెయ్తు పోన్ద మాలాకారర్గృహత్తిలే ఎళున్దరుళి ప్పూవై యిరున్దు, అవన్తాన్ "ప్రసాదపరమా నాథా మమ గేహముపాగతా, ధన్యోఽహ మర్చ యిష్యామీత్యాహ మాల్యోపజీవనः" ఎన్ఱు ఉకన్దు శూట్ట చ్చూడినపడియై అనుసన్ధిక్కై యాలే "ఇవ్విషయత్తుక్కు ప్పూవిడుకై యెళ్గియ వేఱు కర్తవ్యమిల్లై నమక్కు" ఎన్ఱు తిరునన్దనవనమ్ శెయ్కైయిలే ఉద్యోగిత్తార్ ఒరువరిత్తే. ఇన్నముమ్, మఱ్ఱై ఆళ్వార్కళిఱ్కాట్టిల్ ఇవర్క్కు నెడు వాశి యుణ్డు. అవర్కళ్, తన్దాముడైయ సమృద్ధికళై ఎమ్బెరుమానాలే పెఱ నినైత్తిరుప్పర్కళ్. ఇవర్, తమ్మై అళ్గియమాఱి వరుమ్ భగవత్సమృద్ధియైయే తమక్కు ప్పురుషార్థమాక నినైత్తిరుప్పర్. అవర్కళ్, ఈశ్వరనై క్కడక్కాక ప్పఱ్ఱి త్తన్దాముడైయ భయనివృత్తియై ప్పణ్ణినిఱ్పర్కళ్, ఇవర్, తామ్ కడకాక నిన్ఱు "అవనుక్కు ఎన్ వరుకిఱతో?" ఎన్ఱు భయప్పట్టు అన్ద భయనివృత్తియిలే యత్నమ్ పణ్ణినిఱ్పర్.

ఇప్పడి మఱ్ఱై ఆళ్వార్కళిఱ్కాట్టిల్ ఇవర్క్కుణ్డాన నెడు వాశి పోలే, మఱ్ఱై ప్రబన్ధఙ్గళిఱ్కాట్టిల్ తిరుప్పల్లాణ్డుక్కు నెడు వాశి యుణ్డు. వేదమెన్న, తదుప బృంహణమాన ఇతిహాసపురాణఙ్గళెన్న- ఇవైపోలే అధికృతాధికారమాయిరాతు. సర్వాధికారమాన తిరువాయ్మొళ్గియిలుణ్డాన అరుమైయుమ్ ఇతుక్కు ఇల్లై. "అరియయ నరనెన్ను మివరై", "ఒట్టనుమ్ మనత్తు వైత్తు" ఎన్ఱుమ్, "మునియే నాన్ముకనే ముక్కణ్ణప్పా" ఎన్ఱుమ్ ఉపక్రమమ్ తుడఙ్గి ఉపసంహారత్తళవుమ్ శెల్ల త్రిమూర్తిసామ్యత్తై యరుళిచ్చెయ్కైయాలే, "మధ్యే విరిఞ్చిగిరిశం ప్రథమావతారः" ఎన్ఱు రఘుకులసజాతీయనాయుమ్, యదుకులసజాతీయనాయుమ్ అవతరిత్తా ఱ్పోలే, బ్రహ్మరుద్రర్ కళ్నడువే వన్దవతరిక్కైయాలే వన్ద సామ్య మెన్ఱు నిర్వహిక్క వేణ్డుమ్ అరుమైయాతల్, "నీరాయ్ నిలనాయ్" ఎన్ఱు తుడఙ్గి, "శివనాయయ్ అనాయ్" ఎన్ఱు చేతనాచేతన వాచిశబ్దఙ్గళోడే సమానాధికరిక్కైయాలే, సామానాధి

కరణ్యత్తుక్కు నిబన్ధనమ్ ఈశ్వరనోడు చేతనాచేతనజ్గళుక్కుణ్డాన పృథక్ స్థిత్యుప లబ్ధియిల్లాత సమ్బన్ధమెన్దే నిర్వహిక్కవేణ్డు మరుమైయాతల్ ఇల్లై ఇప్పబన్ధత్తుక్కు.

ఇన్నముమ్, మహాభారతమ్బాలే పెరుమ్ పరప్పాయ్, "ఇన్నతు శొల్లిన్ఱ్రు" ఎన్ఱు నిర్ణయిక్కవొణ్ణాతాయిరుక్కుమ్ కుఱైయుమిన్ఱిక్కే, ప్రణవమ్బాలే శబ్దమ్ అత్యల్పమాయ్, సకలవేదార్థముమ్ అతుక్కుళ్ళే కాణవేణ్డి, అతు తెరియాతే తేడవేణ్డి వరుమ్ అన్ద క్కుఱైయుమిన్ఱిక్కే, పన్నిరణ్డు పాట్టాయ్, ఐశ్వర్య - కైవల్యజ్గళై నీక్కి, ఉత్తమపురుషార్థమాన భగవత్కైఙ్కర్యత్తై సుగ్రహమాక ప్రతిపాదిక్కైయాలే ఇతుక్కు నెడువాశి యుణ్డు. ఇన్నముమ్, ఇప్పబన్ధమ్తన్నై అధికరిత్తవన్కైయిలే పరతత్త్వ త్తైక్కొప్పుత్తవల్ల శక్తియై యుడైత్తాకైయాలే వన్ద ఏఱ్ఱమముణ్డు. "పరమాత్మనై చ్చూழ్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డు" ఎన్ఱితే ఇతుక్కు ఫలమ్.

ఇప్పబన్ధమవతరిత్తపడి ఎన్? ఎన్నిల్ - శ్రీవల్లభదేవనెన్ఱిఱ రాజా, ధార్మికనా కైయాలే, పురోహితరాన శెల్వనమ్బియై, "పురుషార్థనిర్ణయపూర్వకమాక అదృష్టసిద్ధిక్కు విరకెన్?" ఎన్న, "ధర్మజ్ఞసమయః ప్రమాణమ్" ఎన్ఱిఱపడియే విద్వాన్కళై త్తిరట్టి వేదార్థనిర్ణయత్తై ప్పణ్ణి అవ్వழియాలే పురుషార్థమ్ పెఱవేణుమ్" ఎన్ఱు శొల్ల, అవనుమ్ అప్పడియే బహుద్రవ్యత్తై విద్యాశుల్కమాక క్కట్టి, విద్వాన్కళై ఆహ్వానమ్ పణ్ణి చ్చెల్లుకిఱవళవిలే, వడపెరుఙ్గోయిలుడైయాన్, ఆழ్వారై యిడువిత్తు లోకత్తిలే వేదతాత్పర్యత్తై ప్రకాశిప్పిక్కైక్కాక, "నీర్ పోయ్ క్కழైయై యఱుత్తు క్కొణ్డువారుమ్" ఎన్ఱు అరుళిచ్చెయ్య, "అతు విద్యాశుల్కమాక నిర్మిత్తు ఒన్టన్టో! కైయిల్ కొట్టు త్తழుమ్బై క్కాట్టి క్కழైయై అఱుక్కలామో?" ఎన్న; "అతు ఉమక్కు భరమో? నామన్టో వేదార్థప్రతిపాదనత్తుక్కు క్కడవోమ్" ఎన్ఱు ఆழ్వారై నిర్బన్ధిత్తరుళ; ఆழ్వారుమ్, పాణ్డ్యవిద్వద్గోష్ఠియిలే ఎழున్దరుళినవళవిలే శెల్వనమ్బియుమ్, రాజావుమ్ అభ్యుత్థాన ప్రణామపూర్వకమాక బహుమానమ్ పణ్ణ; అత్తై క్కణ్ణ విద్వాన్గళ్, రాజావై అధిక్షేపిక్క; అవ్వళవిలే, శెల్వనమ్బి ఆழ్వారై త్తెణ్ణ నిట్టు, "వేదాన్తతాత్పర్య మానపురుషార్థత్తై అరుళిచ్చెయ్యలాకాతో!" ఎన్న; ఆழ్వారుమ్, "తత్పర్వం ధర్మవీర్యేణ యథావత్సం ప్రపశ్యతి" ఎన్ఱు శ్రీవాల్మీకిభగవాన్ సర్వార్థజ్ఞళైయుమ్ సాక్షాత్కరిత్తాఱ్పోలేయుమ్, శ్రీపాఞ్చజన్యప్పరుత్తాలే ధ్రువన్ సర్వజ్ఞనానాఱ్పోలేయుమ్, భగవత్ప్రసాదత్తాలే సకలవేదార్థజ్ఞళైయుమ్ సాక్షాత్కరిత్తు, వేదాన్తతాత్పర్యమాన అర్థత్తై ప్రతిపాదిత్తరుళ, అధిక్షేపిత్త విద్వాన్గళోడు, అనువర్తిత్తరాజావోడు వాశియఱ సర్వరుమ్ విస్మితరాయ్; అనన్తరమ్, ఇవరై ఆనైయిలే యేఱ్ఱి, రాజా సపరికరనాయ్ సేవిత్తుక్కొణ్డు నగరవలమ్ వరుకిఱ మహోత్సవత్తై

క్కాణ్గైక్కాక, పుత్రర్కళై బ్రహ్మరథమ్ పణ్ణుమ్ సమయత్తిలే, మాతాపితాక్కళ్ కాణ ఆదరిత్తు వరుమాపోలే, పిరాట్టియోడేకూడ సపరికరనాయ్క్కొణ్డు ఈశ్వరన్ సన్నిహితనాక; తత్పరికరభూతరాన బ్రహ్మాదిదేవతై కళుమ్ ఆకాశత్తిలే నెరుఙ్గి నిఱ్కిఱ ఇత్తై సాక్షాత్కరిత్త ఆళ్వార్. స్వసమృద్ధియైక్కణ్డు ఇఱుమావాతే, భగవత్ప్రసాదత్తాలే నిరవధిక భక్తియైప్పెర్ఱు, అవనుడైయ సర్వజ్ఞత్వ- సర్వశక్తిత్వ - సర్వరక్షకత్వాదికళై అనుసన్ధిప్పతఱ్కుమున్నే, ముకప్పిలుణ్డాన సౌన్దర్య -సౌకుమార్యఙ్గళై క్కణ్డు, "కాలాతీతమాన దేశత్తిలే యిరుక్కిఱ వస్తు, కాలమ్ సామ్రాజ్యమ్ పణ్ణుకిఱ దేశత్తిలే చక్షుర్విషయమావతే! ఇవ్వస్తువుక్కు ఎన్న తీఙ్గు వరుకిఱతో?" ఎన్నుమ్ అతిశయిక్కియాలే, ఆనై మేలే కిడన్ద మణికళై త్తాళమాక క్కొణ్డు, "ఇన్ద సౌన్దర్య సౌకుమార్యఙ్గళుక్కు త్తీఙ్గు వారాతే నిత్యమాయ్ చ్చెల్లవేణుమ్" ఎన్ఱు తిరుప్పల్లాణ్డు పాడుకిఱార్.

అవాప్తసమస్తకామనాకైయాలే ఒన్ఱాల్ ఒరు కుఱైయిన్ఱిక్కే సర్వనియన్తావుమాన ఈశ్వరనై క్కణ్డాల్ తమ్ముడైయ మఙ్గళఙ్గళై అవన్ పక్కలిలే ప్రార్థిక్క ప్రాప్తమా యిరుక్క, తామ్ అవనుక్కు మఙ్గళఙ్గళై ఆశాసిక్కై అసఙ్గతమన్ఱో? ఎన్నిల్; ముకప్పిలే చక్షుర్విషయమాన సౌన్దర్యాదికళిలే భగవత్ప్రసాదలబ్ధమాన భక్తిపరవశరాయ్క్కొణ్డు అళున్ది, అవనుడైయ సర్వరక్షకత్వ, సర్వశక్తిత్వత్తైయుమ్, స్వసమృద్ధియైయుమ్ మఱన్దైక్కియాలే, భగవత్సమృద్ధియే తమక్కు సమృద్ధియాకక్కొణ్డు మఙ్గళాశాసనమ్ పణ్ణుకై సఙ్గతమ్.

భగవత్ప్రేమన్దాన్, తత్ప్రాప్తిక్కు హేతువాతల్, తదనుభవపరికరమాత లాకైయెళ్ళియ, అజీవు కేట్టై ప్పుణ్ణుమెన్నుమిడత్తిల్ ప్రమాణమెన్? ఎన్నిల్; అతు శిష్టాచారసిద్ధమ్. "స్త్రియో వృద్ధా స్తరుణ్యశ్చ సాయంప్రాత స్సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యన్తి రామస్యార్థే యశస్వినః" ఎన్ఱు దివారాత్రవిభాగమఱ, దేవతైకళై రక్షిత్తు ప్పుకళ్ పడైత్తుప్పోన్ర చక్రవర్తి త్తిరుమకనుడైయ సౌన్దర్యాదిగుణఙ్గళుక్కు రక్షకమాక అయోధ్యావాసిజనఙ్గళ్, పెరుమాళాల్ తఙ్గళుక్కు వరుమ్ సమృద్ధియై మఱన్దు, దేవతైకళిన్ కాలిలే విళున్దార్కళిదే. పిరాట్టియై త్తిరుమణమ్ పుణర్న్దు మీణ్డెళున్దరుళానిఱ్ఱు, శ్రీపరశురామాళ్వాన్ వన్దు తోన్ఱినవళవిలే, తాటకాతాటకేయ రుడైయ నిరసనఙ్గళై క్కేట్టిరుక్కచ్చెయ్తేయుమ్ అఞ్జి, "క్షత్రరోషాత్ ప్రశాన్తస్త్వం బ్రాహ్మణశ్చ మహాయశాః, బాలానాం మమ పుత్రాణా మభయం దాతుమర్హసి" ఎన్ఱు శరణమ్ పుక్కు, "అవన్ తోర్ఱు మీణ్డుపోనాన్" ఎన్ఱు కేట్ట పిన్బు, "పునర్జాతం తదా మేనే సుతానాత్మానమేవ చ" ఎన్గిఱపడియే- తానుమ్, పిళ్ళైకళుమ్ మఱుపిఱవి

పిఱన్దతాక నినైత్తిరున్దానిఱే, చక్రవర్తియుమ్. శ్రీకౌసలైయారుమ్, "యన్మఙ్గళం సుపర్ణస్య వినతా కల్పయత్పురా, అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మఙ్గళమ్" ఎన్ఱ విశ్వామిత్రాధ్వరత్రాణాదికళాల్ వన్ద ఆణ్బిళ్ళైత్తనతై విస్మరిత్తు మఙ్గళాశాసనమ్ పణ్ణినాళిఱే. శ్రీదణ్డకారణ్యవాసికళాన ఋషికళుమ్. "తే తం సోమమివోద్యన్తం దృష్ట్వా వై ధర్మచారిణః, మఙ్గళాని ప్రయుఞ్జానాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః" ఎన్ఱ తఙ్గళ్ ఆపన్నివృత్తిక్కుమ్, అభిమత సిద్ధిక్కుమ్ ఇవరే రక్షకరెన్ఱ సాధనానుష్ఠానమ్ పణ్ణుకిఱవర్కళ్, ఇవర్ సన్నిహితరానవాఱే అవ*ర్*నై మఱన్దు, ఇవర్ వడివ*ழ*కిలే తువక్కుణ్డు, మఙ్గళాశాసనమ్ పణ్ణినార్కళిఱే. కర్మస్పర్శమిన్ఱిక్కే తలైనీర్ ప్పాట్టిలే ఇవరే*ర్*ఱ మెల్ల మఱియుమ్ పిరాట్టి, ఇవర*ழ*కిలే తో*ర్*ఱు, "పతిసమ్మానితా సీతా భర్తారమసితేక్షణా, ఆద్వారమనువవ్రాజ మఙ్గళాన్యభిదధ్యుషీ" ఎన్ఱ తుడఙ్గి, "పూర్వాం దిశం వజ్రధరః" ఎన్ఱ దిక్పాలకర్కళై ఇవర్క్కు రక్షకరాక అపేక్షిత్తాళిఱే.

ఇన్నముమ్, "జాతోఽసి దేవదేవేశ! శఙ్ఖచక్రగదాధర!, దివ్యరూపమిదం దేవ! ప్రసాదేనోపసంహర" ఎన్ఱు - "అయర్వఱుమమరర్కళతిపతి" అవ్వడివోడే వన్దవతరిత్తాన్" ఎన్ఱ ఇవనుడైయ పెరుమైయై అఱిన్దిరుక్కిఱ దశైయిలేయుమ్, కంసభయత్తాలే "ఇవ్వడివై ఉపసంహరిక్కవేణుమ్" ఎన్ఱారిఱే శ్రీవసుదేవర్. "ఉపసంహర సర్వాత్మన్. రూపమేతచ్చతుర్భుజమ్, జానాతు మావతారన్తే కంసోఽయం దితిజన్మజః" ఎన్ఱు, "సర్వాత్మన్" ఎన్ఱు- సర్వాన్తర్యామి ఎన్ఱుమ్, "ఏతచ్చతుర్భుజమ్" ఎన్ఱ అవనుడైయ అసాధారణవిగ్రహ మెన్ఱ మఱిన్దిరుక్కచ్చెయ్తేయుమ్, కంసభయత్తాలే "ఇవ్వడివై ఉపసంహరిక్కవేణుమ్" ఎన్ఱాళిఱే దేవకిప్పిరాట్టియుమ్.

ఇవ్వర్థమ్ లోకప్రసిద్ధముమ్. అనేకకాలమ్ తపస్సు పణ్ణి పె*ర్*ఱు, ప్రథమ జనాయ్ అతిసున్దరనాన పుత్రనళవిలే ఒరు విరోధమిన్ఱిక్కే యిరుక్కచ్చెయ్తేయుమ్, శెల్ల నిన్ఱతుమ్ వారా నిన్ఱతుమ్ ప్రేమాన్ధ్యత్తాలే భయహేతువాక క్కడవతిఱే, మాతావుక్కు. తన్ కైక్కడఙ్గాత విఱ్పిడి మాణిక్కత్తై పె*ర్*ఱవన్, అతు సురక్షిత మాయిరుక్కచ్చెయ్తేయుమ్, "అతుక్కు ఎన్న విరోధమ్ వరుకిఱతో?" ఎన్ఱు కా*ర్*ఱశఙ్గిలుమ్ భయప్పడానిఱ్కుమిఱే. అల్పతేజస్సుక్కాన చన్ద్రాదిత్యర్కళుడైయ సన్నిధియిలే అచిత్తాన పాషాణఙ్గళ్ ఉరుకానిన్ఱన. "పరఞ్జ్యోతిరుపసమ్పద్య" ఎన్ఱుమ్, "పరఞ్జోతి నీ పరమాయ్" ఎన్ఱుమ్ శొల్లుకిఱపడియే నిరతిశయసౌన్దర్యయుక్తనాయ్ నిరవధికతేజోరూపనాన ఎమ్బెరుమానై క్కణ్డాల్, పరమచేతనరాన ఆ*ழ*్వార్ కలఙ్గిచ్చొల్లవేణుమో?

ఆకైయాలే, రావణాదిరాక్షస దుర్వర్గమయమాయ్, కాలమ్ సామ్రాజ్యమ్

పణ్ణుకిఱ దేశత్తిలే ఇవ్విలక్షణవిషయత్తై క్కణ్డారుళి, "ఇవ్విషయత్తుక్కు ఎవ్వళ్ళియాలే తీఙ్గు వరుకిఱతో ?" ఎన్ఱు భయప్పట్టు, తత్పరిహారార్థమాక త్తిరుప్పల్లాణ్డు పాడుకిఱార్.

స్వస్వరూప -పరస్వరూపఙ్గళై ఉళ్ళప్పడి అఱిన్దిరుక్కిఱ ఇవర్, రక్ష్యరక్షకభావత్తై మాఱాడిప్రపత్తిపణ్ణుగై విపరీతజ్ఞానమన్ఱో? ఎన్నిల్; కర్మనిబన్ధనమాన విపరీతజ్ఞాన మాయ్త్తు త్యాజ్యమ్; విషయవైలక్షణ్యమడియాక వన్దతాలేయాలే అవ్వైలక్షణ్యమ్ ఉళ్ళవళవు మనువర్తిక్కైయాలే స్వరూపప్రాప్తమాకక్కడవతు.

ఇన్నముమ్, శేషశేషిభావజ్ఞానసమనన్తరమ్ శేషిక్కు అతిశయత్తై విళైక్కై శేషభూతనుక్కు స్వరూపమాగైయాలే, తద్విషయమాక మఙ్గళాశాసనమ్ పణ్ణుగై చైతన్యకృత్యమ్. అన్ద శేషత్వకాష్ఠైయావతు - తన్నై అళ్ళియుమాఱియేయాకిలుమ్ స్వామిక్కు సమృద్ధియై ఆశాసిక్కైయిఱే. వేదాన్తతాత్పర్యమిఱే ఇత్తిరుప్పల్లాణ్డిల్ ప్రతిపాదిక్కప్పడుకిఱతు.

ఇప్పబన్ధత్తిల్ మున్నిరణ్డు పాట్టాలే తామ్ మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్. అత్తాల్ తమక్కు ప్పర్యాప్తి పిఱవామైయాలే, మేల్ మూన్ఱు పాట్టాలే మఙ్గళాశాసనమ్ పణ్ణుగైక్కు, భగవచ్చరణార్థికళైయుమ్, కేవలరైయుమ్, ఐశ్వర్యార్థికళైయుమళైక్కిఱార్. అతుక్కు మేల్ మూన్ఱు పాట్టాలే అవర్కళోడే తిరుప్పల్లాణ్డు పాడి యరుళుకిఱార్. మేలిఱ్ఱాట్టు ఫలశ్రుతి.

అవతారికై ముఱ్ఱిఱ్ఱు

పెరియవాచ్చాన్‌పిళ్ళై అనుగ్రహించిన తిరుప్పల్లాణ్డు వ్యాఖ్యానమ్ - ఆంధ్రానువాదం.

అవతారిక

"పతిం విశ్వస్యాత్మేశ్వరమ్" (తైత్తి-నారా) (లోకానికి పతి, తనకు తానే ఈశ్వరుడు అయినవానిని) అని, **"తమీశ్వరాణాం పరమం మహేశ్వరమ్, తం దేవతానాం పరమం చ దైవతమ్"** (శ్వేత -6-7) (ఈశ్వరులకు అందఱికి గొప్ప మహేశ్వరుడు అయిన అతనిని, దైవంలో గొప్ప దైవం అయిన అతనిని) అని చెప్పబడిన ప్రమాణాలనుబట్టి సర్వస్వామిగా (అందఱిని సొత్తుగా కల్గినవాడుగా), అందఱిని నియమించేవానినిగా సర్వేశ్వరుని స్వరూపాన్ని నిర్ణయించాలి. చేతనస్వరూపాన్ని, **"యస్యాస్మి న తమంతరేమి"** (నేను ఎవనికి శేషభూతుడనై

ఉన్నానో ఆ భగవానుని విడచి ఉండను) అని, **"పరవానస్మి కాకుత్స్థ! త్వయి వర్షశతం స్థితే, స్వయంతు రుచిరే దేశే క్రియతామితి మాం వద"** (రామా.ఆర-15-7) (ఓ కాకుత్స్థా! ఎల్లప్పుడు నీకు నేను పరతంత్రునిగానే- దాసునిగానే- ఉంటాను. నీవే నీకు ఇష్టమైన చోట పర్ణశాలను నిర్మించమని నన్ను ఆజ్ఞాపించు) అని, **"దాసోఽహం వాసుదేవస్య దేవదేవస్య శార్ఙ్గిణః, శంఖచక్రగదాపాణేః త్రైలోక్య స్యైకచక్షుషః"** (పుండరీకసంవాదం - నారదవచనం). (దేవదేవుడు, శార్ఙ్గమనే వింటిని కలవాడు, శంఖం, చక్రం, గద- అనే వీటిని శ్రీహస్తంలో కల వాడు, ముల్లోకాలకు అద్వితీయ నేత్రం అయిన వాసుదేవునకు నేను శేషభూతు డను.) **"దాసభూతాः స్వత స్సర్వే హ్యాత్మానः పరమాత్మనः", (హారీతస్మృతి- ఈశ్వర సంహిత - శివవచనమ్)** అని చెప్పబడిన ప్రమాణాలవల్ల జీవాత్మ సర్వేశ్వరునకు శేషభూతుడు- అని తెలిసికోవాలి. ఈ విధంగా పరమాత్మ అయిన భగవానుడే అందఱికి నాథుడు; అతనికి కైంకర్యం చేయడమే జీవాత్మకు తగినది- అనే జ్ఞానం, ఆ జ్ఞానానికి తగిన అనుష్ఠానం అందఱికి కలగాలి. అయితే, చిరకాలం నిప్పులో వేయబడిన ఇనుపముక్క, నిప్పుతో అది కలిగి ఉండే చిరకాల సంబంధంవల్ల, నిప్పువలె మాఱిపోయే రీతిలో, జీవులు, అనాది అయిన అచిత్తుతో చిరకాలంగా కల్గిఉండే సంబంధం కారణంగా "దేహమే ఆత్మ" అని భావిస్తున్నారు. అందువల్ల తాము నిత్యం చేరి ఉండే శరీరాన్నే మనస్సులో భావించి, "నేను దేవుడను, నేను మానవుడను" అనే అహంకారాన్ని, పుత్రమిత్రాదులపట్ల "వీరు నావారు" అనే మమకారాన్ని కల్గినవారవుతున్నారు. ఈ విధంగా ప్రవాహరూపమై కొనసాగే అహంకారమమకారాలచేత భగవానుని స్వరూపమైన (సర్వేశ్వరునకు చెందిన) స్వామిత్వ- నియంతృత్వాలను తమలో ఉన్నవి -అని ఆరోపించుకొని భావించి, సహజంగా ప్రాప్తమైన పారతంత్ర్యంలో విముఖులై, అందువల్లనే శబ్దాది లౌకికవిషయాలలో ఆసక్తిని కలవారై, అందువల్ల కల్గిన రాగద్వేషాదులచేత అభిభూతులై, వారు నిరంతరంగా అనుభవిస్తున్న దుఃఖపరంపరలను తలచి, నిరుపాధిక శేషి అయిన (సహజంగా శేషి అయిన) సర్వేశ్వరుడు **"శాసనాత్ శాస్త్రమ్"** (శాసిస్తున్నందున శాస్త్రమనబడుతున్నది) అనే రీతిలో జీవులు తత్త్వ-హితాలనుగూర్చి తెలిసి సన్మార్గంలో ప్రవర్తించడానికి వీలుగా శాస్త్రాన్ని ప్రకాశింపజేశాడు. **"హర్తుం తమः సదసతీ చ వివేక్తుమీశో మానం ప్రదీపమివ కారుణికో దదాతి, తేనావలోక్య కృతినः పరిభుంజతే తం తత్రైవ కేఽపి చపలా శ్చలభీభవంతి"** (శ్రీరంగరాజస్తవం-ఉత్తరశతకం-2) (సహజంగానే కరుణను కలవాడైన భగవానుడు అజ్ఞానమనే చీకటిని పోగొట్టడంకోసం, మంచి చెడ్డలను విభాగించి తెలిసికోవడంకోసం గొప్ప

దీపంవంటి వేదశాస్త్రాన్ని ఇచ్చాడు. అదృష్టవంతులు ఆ దీపంతో ఆ స్వామిని దర్శించి అనుభవిస్తున్నారు. కొందఱు చపలులు మాత్రం ఆ దీపంలోనే మిడతలవలెపడి (అపార్థాలను పల్కి నశించిపోతున్నారు). అని ఈ విషయం గూర్చి పరాశరభట్టర్ కూడా అనుగ్రహించారు.

ఈ శాస్త్రప్రదానంకూడా, చిరకాలం అచిత్తుతో చేతనులు కల్గి ఉన్న నిరంతర సంబంధంచేత వారికి ఉపయోగపడకుండానే పోయింది. తన ఆజ్ఞాపత్రంలో వ్రాయబడిన శాసనం చెల్లని దేశంపైకి స్వయంగా బలాన్ని తీసికొని దండయాత్రను చేసి తన ఆజ్ఞను సుస్థిరం చేసికొనే ప్రభువువలె, భగవానుడుకూడా తానే స్వయంగా శ్రీరాముడు, శ్రీకృష్ణుడువంటి అవతారాలను ఎత్తి, శాస్త్రాలలో చెప్పినవానిని తానే ఆచరించి చూపించాడు. **"స జగామ వనం వీరః ప్రతిజ్ఞా మనుపాలయన్, పితుర్వచననిర్దేశాత్ కైకేయ్యాః ప్రియకారణాత్"** (రామా-బాల-1-24) (వీరుడైన ఆ రాముడు తన ప్రతిజ్ఞావచనాన్ని కాపాడుతూ, తండ్రి ఆజ్ఞవల్ల, కైకేయికు ఇష్టమైనందువల్ల వనానికి వెళ్ళాడు) అని, **"చిత్రకూట మనుప్రాప్య భరద్వాజస్య శాసనాత్, రమ్యమావసథం కృత్వా రమమాణా వనే త్రయః"** (భరద్వాజుని శాసనం వల్ల చిత్రకూటాన్ని చేరి, అక్కడ అందమైన వర్ణశాలను నిర్మించుకొని, ఆ ముగ్గురు వనంలో ఆనందించారు.) అని పల్కిన రీతిలో తండ్రి మొదలైన పెద్దల ఆజ్ఞకు లోబడడం- అనే సాధారణధర్మాన్ని ఆచరించి చూపించాడు. లక్ష్మణునిద్వారా ప్రాప్తశేషి అయిన భగవానునకు కైంకర్యం చేయడమే జీవాత్మకు తగినది- అని వ్యక్తం చేశాడు. **"కథం దశరథాజ్జాతో భవేద్రాజ్యాపహారకః, రాజ్యం చాహం చ రామస్య ధర్మం వక్తుమిహార్హసి"** (రామా- అయో-82-12) (దశరథునకు పుట్టిన నేను ఏవిధంగా రాజ్యాన్ని అపహరిస్తాను? రాజ్యం, నేను అనే ఈ రెండూ శ్రీరామునకు శేషమైనవే. మీరు ఈ విషయంలో ధర్మాన్ని చెప్పాలి) అని పల్కినట్లుగా ఈ శేషవృత్తికి అనురూపమైన పారతంత్ర్యాన్ని భరతునిద్వారా ప్రకాశింపజేశాడు. **"గచ్ఛతా మాతులకులం భరతేన తదాఽనఘః, శత్రుఘ్నో నిత్యశత్రుఘ్నో నీతః ప్రీతిపురస్కృతః"** (రామా-అయో-1-1) (పాపం లేనివాడు, నిత్యశత్రువైన ఇంద్రియాలను జయించినవాడు, ప్రీతితో వెంటబెట్టుకొనబడినవాడు అయిన శత్రుఘ్నుడు మేనమామ ఇంటికి పోయే భరతునిచేత వెంట తీసికొని పోబడ్డాడు) అని పల్కినట్లుగా పారతంత్ర్యంయొక్క పరమావధిని శత్రుఘ్నునిద్వారా ప్రకాశింపజేశాడు. శ్రీకృష్ణుడై అవతరించి దూతగా పోవడం, సారథ్యం చేయడం వంటి నీచమైన కృత్యాలను చేసి తన సౌలభ్యాన్ని ప్రదర్శించాడు. **"యద్యదాచరతి**

శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః, స యత్ప్రమాణం కురుతే లోకస్తదనువర్తతే" (గీత-3-21) (జ్ఞాని అయినవాడు ఏయే కార్యాలను చేస్తున్నాడో, సామాన్యుడైన ఇతరుడు కూడా ఆయా కార్యాలను చేస్తున్నాడు. ఆ జ్ఞాని కర్మలను ఎంతవరకు చేస్తున్నాడో, సామాన్యుడుకూడా దానినే అనుసరిస్తున్నాడు) అని మహనీయుని ఆచరణను అనుసరించాలి- అని ఉపదేశించాడు. ఈ విధంగా పలు రీతులలో ఆత్మల పారతంత్ర్యాన్ని ప్రకాశింపజేసినా గొప్పవాడైన సర్వేశ్వరుడు తాను మానవునిగా అవతరించి, పెద్దల మాటలను వినడం, దూత్యం చేయడంవంటి కార్యాలను తాను తక్కువవాడై ఉండి చేసినా, దానిని చేతనులు గ్రహించలేదు. **"అవజానంతి మాం మూఢాః మానుషీం తనుమాశ్రితమ్, పరం భావమజానంతో మమ భూతమహేశ్వరమ్"** (గీ-9) (భూతాలకు-ప్రాణులకు - గొప్ప ఈశ్వరుడను, మానవరూపాన్ని పరిగ్రహించినవాడను అయిన నా పరత్వాన్ని తెలియని మూఢులు నన్ను అవమానిస్తున్నారు) అని అతడే పల్కిన రీతిలో అతని కార్యాలను యథాతథంగా తెలిసికోలేకుండా, ఈ విధంగా తక్కువ స్థితిలో ఉన్నవాడు ఈశ్వరుడై ఉండే అవకాశం లేదు- అని దోషాన్ని ఉద్భావించి, అతనిని అవమానించారు. అందువల్ల భగవానుని ఆ కార్యాలుకూడా (అవతారాలుకూడా) నిష్ఫలాలు అయ్యాయి. ఆ విధంగాకూడా జీవుల చేయి విడువడం అతనికి ఇష్టం లేదు. "నేను వీరికంటే విలక్షణుడను అయినందువల్ల నాకు వీరిని సంస్కరించడం సాధ్యం కాదు. అందుచేత, అలవాటుపడిన సజాతీయ మృగాలను పురస్కరించుకొనే మిగిలిన మృగాలను పట్టుకొనేటట్లుగా, వీరివంటివారిని ముందుంచుకొని, వీరిని సంస్కరించాలి" అని భావించి పెరియాళ్వార్లను అవతరింపజేశాడు.

ఈ ఆళ్వార్లు సహజమైన దాస్యాన్ని కలవారు కనుక "భగవానునకు గొప్ప కైంకర్యాన్ని చేసి కాలక్షేపాన్ని చేయాలి"- అని భావించి, అతని అవతారాలలో ఆ విధంగా దాస్యాన్ని చేసినవారినిగూర్చి విచారించారు. ఆవిధంగా పరిశీలించినపుడు, కంసునకు ప్రతిదినం పూమాలికలను కట్టి ఇచ్చిన మాలాకారునిగూర్చి భావించారు. ధనుర్యాగంకోసం కంసునిచే పిలువబడి మధురానగరానికి వచ్చిన శ్రీకృష్ణుడు స్వయంగా మాలాకారుని ఇంటికి విచ్చేసి, పూలను అడుగగా, ఆ మాలాకారుడు కూడా కంసునికోసం కట్టి పెట్టిన మాలికలను శ్రీకృష్ణునకు సమర్పించాడు. **"ప్రసాదపరమౌ నాథౌ మమ గేహముపాగతౌ, ధన్యోఽహ మర్చయిష్యామీత్యాహ మాల్యోపజీవనః"** (విష్ణు.పు.5-19-21) (గొప్ప దయను కలవారు, స్వామియైనవారు అయిన ఈ శ్రీకృష్ణబలరాములు నా ఇంటికి విచ్చేశారు. నేను ధన్యుడను. వారిని

అర్చిస్తాను అని మాలాకారుడు అన్నాడు) అని అంటూ మాలాకారుడు చేసిన కైంకర్యంవలెనే, ప్రయోజనాన్ని ఆశించకుండా భగవానునకు పూమాలికలను కట్టి సమర్పించడం తప్ప వేఱు గొప్ప సేవ లేదు- అని నిశ్చయించుకొని, ఒక తిరునందనవనాన్ని నిర్మించడంలో ప్రయత్నించినవారు కదా ! ఇంతేకాక, మిగిలిన ఆళ్వార్ల కంటే వీరికి చాలా వైలక్షణ్యం ఉన్నది. మిగిలిన ఆళ్వార్లు తమ హితాలను భగవానునివల్ల పొందాలని తలుస్తారు. కాని వీరు (ఆళ్వార్లు) తమను మార్చుకొని - అంటే భగవానునిచే తాము రక్షింపబడు తున్నాము- అనే తమ స్వభావాన్ని మార్చుకొని, భగవానుని రక్షించేవారు తామే -అని భావించి, భగవానుని రక్షణే తమకు ప్రయోజనంగా భావించినవారు. మిగిలిన ఆళ్వార్లు భగవానుని రక్షకునిగా, తమను రక్షింపబడేవారుగా తలచి, తమ భయాలను తీర్చుకొంటారు. అయితే, పెరియాళ్వార్లు భగవానుని రక్షించేవారిగా తమను భావించి, ఆ స్వామికి ఎవరివల్ల ఏమి కీడు కల్గుతుందో ! ఏమో ! అని భయపడి, ఆ భయాన్ని పోగొట్టడంకోసం ప్రయత్నిస్తారు.

ఈ రీతిలో మిగిలిన ఆళ్వార్లకంటే పెరియాళ్వార్లకు ఉండే వైలక్షణ్యంవలెనే, మిగిలిన ప్రబంధాలకంటే తిరుప్పల్లాణ్డుకు గొప్ప ప్రత్యేకత ఉన్నది. వేదాలు, వాటి ఉపబృంహణాలైన ఇతిహాసపురాణాలు మొదలైనవానివలె, అధికృతాధికారం- అంటే- కొన్ని యోగ్యతలను కలవారు మాత్రమే అధ్యయనం చేసేటట్లుగా ఉండేది కాదు, తిరుప్పల్లాణ్డు ప్రబంధం. అందఱు అధ్యయనం చేయదగినది అయిన తిరువాయ్మొళ్ళికి గల దౌర్లభ్యం దీనికి లేదు. తిరువాయ్మొళ్ళిలో **"అరి అయన్ అరన్ ఎన్నుమివరై"** (హర, అజుడు, హరుడు- అనే వీరిని) **(1-3-6)** అని, **"ఒన్టనుమ్ మనత్తు వైత్తు"** (బ్రహ్మ, హరి హరుడు అనే వీరిలో పరుడైన హరిని మనస్సులో నిలిపి) **(1-3-7)** అని, **"మునియే నాన్ముకనే ముక్కణ్ణప్పా"** (జగద్రక్షణనుగూర్చి మననశీలుడైనవాడా ! చతుర్ముఖునకు, ముక్కంటికి అంతర్యామియైనవాడా !) **(10-10-1)** అని ప్రారంభంనుండి చివరివరకు త్రిమూర్తి సామ్యాన్ని (శ్రియఃపతి, బ్రహ్మ, రుద్రుడు- అనే ముగ్గురి సామ్యాన్ని) అనుగ్రహించారు, నమ్మాళ్వార్లు, **"మధ్యే విరించగిరిశం ప్రథమావతారః తత్ సామ్యతః స్థగయితుం తవ చేత్ స్వరూపమ్, కిం తే పరత్వపిశునైరిహ రంగధామన్! సత్త్వప్రవర్తనకృపాపరిపాలనాద్యైః "** (శ్రీరంగరాజస్తవం పూర్వశతకం -51) (శ్రీరంగనాథా ! బ్రహ్మ, శివుల మధ్య నీకు సంభవించిన మొదటి అవతారం, ఆ ఇద్దరిలో నీవు ఒకడవుగా (సమానుడవుగా) ఉండడాన్ని చూపి, నీ స్వభావాన్ని మఱుగుపరచుకోవడంకోసమే అయితే,

సత్త్వగుణాన్ని కల్గి ఉండడం, కృపతో బ్రహ్మ, రుద్రుడు అనే వీరిని రక్షించడం మొదలైన పరత్వాన్ని చూపే కార్యాలతో నీకు ఏమి పని?) అని పల్కిన రీతిలో బ్రహ్మ, శివుల నడుమ వారికి సమంగా మొట్టమొదట శ్రియఃపతి ఎత్తిన అవతారాన్నే ఈ విధంగా ప్రస్తావించినట్లు, యదుకులానికి చెందినవారితో సమానుడై శ్రీకృష్ణుడుగా అవతరించినట్లును, బ్రహ్మ,శివుడు, అనే వీరిమధ్య వారితో సమంగా అవతరించినందువల్ల కల్గిన సామ్యాన్నే ఆళ్వార్లు ఈ రీతిలో అనుగ్రహించారు- అని చాలా శ్రమపడి తెలియదగిన రీతిలో వివరించవలసి ఉన్నది. లేక, **"నీరాయ్ నిలనాయ్ త్తీయాయ్ క్కాలాయ్ నెడువానాయ్"** (నీరుగా, భూమిగా, అగ్నిగా, వాయువుగా, ఆకాశంగా అయినవాడా) (6-9-1) అని ప్రారంభించి, **"శివనాయ్ అయనానాయ్"** అని నమ్మాళ్వార్లు భగవానుని చేతనులతో, అచేతనంతో కలిపి సమంగా పల్కినందువల్ల వాటికి అన్నిటికి అంతర్యామిగా ఉండే భగవానుని విడచి ఆచేతనాచేతనాలకు పృథక్ స్థితిగాని, కార్యాలుగాని లేవు; అందువల్ల అన్ని శబ్దాలతో నిర్దేశింపబడేవాడు భగవానుడే- అనే కారణంచేత ఈ విధంగా నమ్మాళ్వార్లు అనుగ్రహించారు- అని చాలా చాలా శ్రమపడి తెలియదగిన రీతిలో వివరింప బడింది. ఈ రీతిలో చాలా శ్రమపడి తెలియనక్కరలేని రీతిలో తిరుప్పల్లాణ్డు ఉన్నది.

ఇంతేకాక, మహాభారతంవలె ఒక లక్ష ఇరవై అయిదు శ్లోకాలను కల్గి విస్తృతమైనదై, "అందులో చెప్పబడిన విషయం ఇది" అని నిర్ణయించడానికి సాధ్యం కాకుండా ఉండే రీతిలోని కొఱత లేకుండా, ప్రణవంలో అన్ని అర్థాలు ఉన్నవి- అని పల్కినా, అన్ని అర్థాలను అందులో అన్వేషించవలసిన రీతిలో, అది చాలా సంగ్రహంగా ఉండే రీతిలోని కొఱత లేకుండా- ఈవిధంగా చాలా విస్తృతంగా లేకుండా, చాలా సంగ్రహంగా లేకుండా, పన్నెండు పాశురాలను కల్గినదై ఈ తిరుప్పల్లాణ్డు ఉన్నది. ఇంతేకాక, అల్పఫలమైన ఐశ్వర్యం, తనను తానే అనుభవించడమనే కైవల్యం మొదలైనవానిని నిషేధించి, భగవానునకు కైంకర్యం చేయడమనే గొప్ప ఫలాన్నే చక్కగా తెలియజేసినందువల్ల తిరుప్పల్లాణ్డుకు ఒక ప్రత్యేకత ఉన్నది. అంతేకాక, తనను అభ్యసించినవారికి పరమపురుషార్థభూతుడైన భగవానుని అనుగ్రహించగల్గిన శక్తిని కల్గి ఉండే వైలక్షణ్యంకూడా దీనికి ఉన్నది. **"పరమాత్మనై శూழ்న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే"** అని కదా దీని ఫలాన్నిగూర్చి పెరియాళ్వార్లు పలికారు.

ఈ ప్రబంధం అవతరించిన రీతి ఏది ? అని అంటే- శ్రీవల్లభదేవుడనే రాజు ధార్మికుడైనందువల్ల, తన పురోహితుడైన శెల్వనంబిని పిలచి-"పురుషార్థాన్ని గూర్చి

తెలిసికొని, మోక్షాన్ని పొందడానికి తగిన దారి ఏది ? అని ప్రశ్నించగా, అతడు **"ధర్మజ్ఞసమయః ప్రమాణమ్"-** (ధర్మం తెలిసినవారి ఆచారమే ప్రమాణం) అనే రీతిలో విద్వాంసులను సమావేశపరచి, వేదార్థనిర్ణయాన్ని చేసి, తద్ద్వారా పురుషార్థాన్ని పొందాలి'' అని బదులు పలికాడు. ప్రభువు కూడా అదే రీతిలో అధికమైన అర్థాన్ని బహుమానశుల్కంగా కట్టి, విద్వాంసులను ఆహ్వానించి, నిజమైన పరతత్త్వం ఏది? అనే దానిని నిరూపించాలని, ఆ విధంగా నిరూపించే విద్వాంసునకు బహుమానంగా సమర్పింపబడుతుందని ప్రకటించాడు. అపుడు వటపత్రశాయి పెరుమాళ్ళు పెరియాళ్వార్లను పురస్కరించుకొని లోకంలో వేదార్థతత్త్వాన్ని వ్యక్తంచేయాలని తలచాడు. అందుకోసం వారివద్ద ''మీరు రాజసభకు పోయి ''నేనే (శ్రీమన్నారాయణుడే) పరతత్త్వం'' అనే సత్యాన్ని నిరూపించి, బహుమానశుల్కాన్ని పొంది రండి'' అని అన్నాడు. పెరియాళ్వార్లు "ఆది శాస్త్రజ్ఞానంతో జయించదగిన శుల్కం కదా ! ఉద్యానవనాన్ని పెంచడంలోని కళను తప్ప వేఱేమీ తెలియని నేను, చెట్లను పాతినందువల్ల ఏర్పడిన కాయలను చూపి బహుమాన శుల్కాన్ని జయించడం సాధ్యమా ?'' అని అన్నారు. అపుడు భగవానుడు "అది మీ బాధ్యత అని భావిస్తున్నారా ! నేను కదా వేదంలోని అంతరార్థాన్ని సుస్థాపించవలసినవాడను. మీ ద్వారా నేనేకదా పరతత్త్వనిర్ణయాన్ని చేయబో తున్నాను. ఏ ఆందోళన లేకుండా వెళ్ళి రండి'' అని పెరియాళ్వార్లను నిర్బంధించగా, ఆళ్వార్లు కూడా విద్వాంసులు పలువురు కూడి ఉండే పాండ్యరాజు సభలో వేంచేశారు. అపుడు శెల్వనంబి కూడా ఆళ్వార్లకు నమస్కరించి "వేదాంతతాత్పర్యమైన పురుషార్థాన్ని అనుగ్రహించండి?'' అని ప్రార్థించాడు. **"హసితం భాషితం చైవ గతిర్యా యచ్చ చేష్టితమ్, తత్సర్వం ధర్మవీర్యేణ యథావత్ సంప్రపశ్యతి"** (శ్రీరామా-బాల-3-4) (రాముడు, లక్ష్మణుడు మొదలైనవారియొక్క చిఱునవ్వు, మాటలు, నడక, కార్యాలు- వీటిని అన్నిటిని వాల్మీకి మహర్షి ధర్మమనే వీర్యంతో యథాతథంగా దర్శించాడు) అని పల్కిన రీతిలో శ్రీవాల్మీకి భగవానుడు శ్రీరాముని చరిత్రను మొత్తం బ్రహ్మయొక్క అనుగ్రహంతో తెలిసికొన్నట్లే, భగవానుని శంఖమైన పాంచజన్యంయొక్క స్పర్శ సోకగానే ధ్రువుడు అన్నిటిని తెలిసినవాడైనట్లే, ఆళ్వార్లుకూడా భగవానుని అనుగ్రహంచేత సకల వేదాంతార్థాలను సాక్షాత్కరించుకొని, వేదాంతతాత్పర్యమైన అర్థాన్ని సభలో ప్రతిపాదించగా, అంతకుముందు అధిక్షేపించిన విద్వాంసులతో పాటు, అనువర్తించిన (గౌరవించిన) ప్రభువుతోపాటు, ఏతేడా లేకుండా అందఱు ఆశ్చర్యపడ్డారు. తరువాత ప్రభువు ఆళ్వార్లను పట్టపుటేనుగుపైకి ఎక్కించి, ఊరేగింపు జరిపి తన పరివారంతో పాటు సేవిస్తూ, వీథులలో ప్రదక్షిణంగా

వేంచేసేటట్లు చేసి గౌరవించాడు. తన పుత్రునకు బ్రహ్మరథోత్సవాన్ని (పల్లకిలో ఊరేగింపును) చేసే సమయంలో తల్లిదండ్రులు దానిని చూడాలని ఆదరంతో వచ్చేటట్లే, లక్ష్మీదేవితో, పరివారంతో కూడినవాడై భగవానుడు సన్నిహితుడు కాగా, ఆ భగవానుని పరివారంలో చేరిన బ్రహ్మాదిదేవతలుకూడా ఆకాశంలో గుమిగూడి నిలిచారు. దీనిని చూచిన ఆళ్వార్లు, తమ వైభవాన్ని చూచి తన్మయులు కాకుండా, భగవదనుగ్రహంవల్ల అంతు లేని భక్తిని పొంది, ఆ భగవానుని సర్వజ్ఞత్వ- సర్వశక్తిత్వ- సర్వరక్షకత్వాదులను అనుసంధించడానికంటే ముందుగా కంటిముందు సాక్షాత్కరించిన అతని సౌందర్య- సౌకుమార్యాలను దర్శించి, "కాలానికి అధీనంలో లేని దేశంలో ఉండే వస్తువు (భగవానుడు) కాలం సామ్రాజ్యం చేసే దేశంలో కంటికి సాక్షాత్కరిస్తున్నదే ! ఈ వస్తువునకు ఏమి కీడు వస్తుందో ?" అనే అతిశంకతో ఏనుగుపై ఉండే గంటలనే చేతి తాళాలుగా చేసికొని, "ఈ సౌందర్యసౌకుమార్యాలకు ఏ కీడు కలుగకుండా ఇవి నిత్యమై ఉండాలి" అని తిరుప్పల్లాణ్డును పాడుతున్నారు.

"అవాప్తసమస్తకాముడైనందువల్ల ఏవిధమైన లోటు లేకుండా ఉండేవాడు, సర్వనియంత అయిన ఈశ్వరుని (భగవానుని) దర్శిస్తే అతనివల్ల తమకు మంగళాలు కలగాలని అతనివద్ద ప్రార్థించవలసి ఉండగా, తామే అతనికి మంగళాలు కలగాలని ఆశాసించడం అసంగతం కదా !" అని అంటే, భగవానుని అనుగ్రహంవల్ల లభించిన భక్తితో కంటిముందు సాక్షాత్కరించిన అతడు సర్వరక్షకుడు, సర్వశక్తి- అనే విషయాన్ని తమ సమృద్ధిని ఆళ్వార్లు మఱచిపోయారు. భగవానుని సమృద్ధియే తమ సమృద్ధిగా తలచి మంగళాశాసనం చేశారు. కనుక ఇది సంగతమే.

భగవానునిపై గల ప్రేమ అతనిని పొందడానికి కారణం కాకుండా, అతనిని అనుభవించడానికి సాధనం కాకుండా, అజ్ఞానాన్ని కల్గిస్తుంది- అనేదానికి ప్రమాణం ఏమి ? అని అంటే, అది శిష్టాచారసిద్ధం. **"స్త్రియో వృద్ధాస్తరుణ్యశ్చ సాయం ప్రాత స్సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యంతి రామస్యార్థే యశస్వినః"** (స్త్రీలు, వృద్ధులు, యువతులు, సాయంకాలం, ఉదయం అందఱు కలసి కీర్తిన కల శ్రీరామునికొఱకు అందఱు దేవతలను నమస్కరిస్తున్నారు) (రామా-అయో- 2-52) అని పల్కిన రీతిలో దేవతాంతరాలను రక్షించి, యశస్వి అయిన శ్రీరాముని సౌందర్యాది గుణాలకు రక్షకంగా, అయోధ్యావాసులైన జనులు శ్రీరామునివల్ల తమకు కలిగే మంగళాలనుగూర్చి మఱచి, అతనిచే కాపాడబడే ఇతరదేవతలను రాత్రి-పగలు

అనే భేదం లేకుండా నమస్కరించి, అతనికి మంగళాలను ఆశాసించారుకదా! సీతాదేవిని శ్రీరాముడు వివాహం చేసికొని అయోధ్యానగరానికి తిరిగి వచ్చేటపుడు దారిలో శ్రీరాముని పరశురాముడు ఎదిరించిన సమయంలో, దశరథచక్రవర్తి శ్రీరాముని వీర్యాన్ని తెలిసినవాడైనా, అంటే- తాటక, సుబాహు- చిన్నవయస్సులోనే అతడు వధించిన విషయాన్ని విన్నా, పరశురామునివల్ల భయాన్ని పొంది, **"క్షత్రరోషాత్ ప్రశాంతస్త్వం బ్రాహ్మణశ్చ మహాయశాః, బాలానాం మమ పుత్రాణామభయం దాతు మర్హసి"** (రామా-బాల-75-6) (గొప్ప కీర్తిని కల్గిన బ్రాహ్మణుడవైన నీవు క్షత్రియ స్వభావమైన కోపంనుండి శాంతిని పొందినవాడవై (కోపగుణాన్ని లేనివాడవై) చిన్నవారైన నా కుమారులకు అభయాన్ని ఇవ్వాలి) అని శరణు పొంది, మోహాన్ని పొందాడు. తరువాత, "పరశురాముడు ఓడిపోయాడు" అని వినిన **"గతో రామ ఇతి శ్రుత్వా హృష్టః ప్రముదితో నృపః, పునర్జాతం తదా మేనే సుతానాత్మానమేవ చ"** (రామా-బాల-77-5) (పరశురాముడు వెళ్ళిపోయాడు- అని విని సంతోషించి ఆనందించిన దశరథుడు, అపుడు తనను, పుత్రులను తిరిగి జన్మించినవారినిగా తలచాడు) అని పల్కిన రీతిలో, తాను, తన పుత్రులు పరశురాముని వద్దనుండి తప్పించుకొని పునర్జన్మను పొందినట్లుగానే భావించాడు. కౌసల్యకూడా, శ్రీరాముడు విశ్వామిత్రుని యాగాన్ని కాపాడిన వీరుడనే విషయాన్ని మఱచి, **"యన్మంగళం సుపర్ణస్య వినతాఽకల్పయత్పురా, అమృతం ప్రార్థయానస్య తత్తే భవతు మంగళమ్"** (రామా-అయో-25-33) (పూర్వం అమృతాన్ని అన్వేషించే గరుడునకు అతని తల్లి అయిన వినత ఏమంగళాన్ని కోరినదో, ఆ మంగళం నీకు కలగాలి) అని మంగళాశాసనం చేసింది. శ్రీదండకారణ్యంలో నివసించే మునులు, తమ ఆపదను పోవడానికి, తమను రక్షించడానికి అతడే తగినవాడు- అని తెలిసి తపస్సు చేసినవారైనా, అతనిని కంటిముందే దర్శించినపుడు వాటిని మఱచి, **"తే తం సోమమివోద్యంతం దృష్ట్వా వై ధర్మచారిణః, మంగళాని ప్రయుంజనాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః"** (రామా-అయో-1-11) (ధర్మాన్ని తప్పకుండా ఆచరించేవారు, స్థిరమైన వ్రతాన్ని కలవారైన ఆ మునులు, ఉదయించే చంద్రునివంటి ఆ శ్రీరాముని దర్శించి మంగళాశాసనం చేయడం ఆరంభించారు) అని పల్కినట్లుగా అతని రూపసౌందర్యంలో మేను మఱచి మంగళాశాసనాన్ని చేశారు. కర్మల సంబంధం ఏమాత్రం లేనిది. శ్రీరామునకు అత్యంతం సన్నిహితంగా ఉండేది, అతని మహిమలను అన్నిటిని తెలిసిన సీతాదేవి కూడా శ్రీరాముని అందంలో వ్యామోహాన్ని పొంది, **"పతిసమ్మానితా సీతా భర్తారమసితేక్షణా, ఆద్వారమనువవ్రాజ మంగళాన్యభిదధ్యుషీ"** (రామా-ఆయో-

16-21) (భర్త అయిన శ్రీరామునిచే గౌరవింపబడినది, నల్లని అందమైన నేత్రాలను కల్గినది అయిన సీతాదేవి, మంగళాశాసనం చేస్తూ భర్తను వాకిటివరకు వెంబడించింది) అని పల్కిన రీతిలో అతనిని వెంబడించి, **"పూర్వాం దిశం వజ్రధరో దక్షిణాం పాతు తే యమః, వరుణః పశ్చిమామాశాం ధనేశస్తు ఉత్తరాం దిశమ్"** (రామా.అయో-16-24) (నిన్ను తూర్పు దిక్కులో ఇంద్రుడు, దక్షిణ దిశలో యముడు, పడమటి దిశలో వరుణుడు, ఉత్తరదిశలో కుబేరుడు కాపాడుగాక) అని పల్కి (ఇతనిచే రక్షింపబడుతున్న) దిక్పాలకులను శ్రీరామునకు రక్షకులు కావాలి అని వేడినది కదా!

ఇంతేకాక, శ్రీకృష్ణుడు అవతరించేటపుడే శంఖచక్రాలతో జన్మించగా, దానిని చూచిన వసుదేవుడు **"జాతోఽసి దేవదేవేశ ! శంఖచక్రగదాధర !, దివ్యరూపమిదం దేవ ! ప్రసాదేనోపసంహర"** (వి.పు.5-3-10) (దేవతలను, నిత్యసూరులను పాలించే వాడా ! శంఖం, చక్రం, గదలను ధరించినవాడా ! దేవా ! నీ ఈ దివ్యరూపాన్ని దయతో మఱుగుపరచుకో) అని అన్నాడు. భ్రమవిప్రలంభాది దోషాలను లేని జ్ఞానాన్ని కల నిత్యసూరులకు నాయకుడు ఆ రూపంతో వచ్చి అవతరించాడు-అని అతని గొప్పతనాన్ని తెలిసినా, అంతు లేని ప్రేమవల్ల దానిని మఱచిపోయి, కంసునివల్ల ఏమి ఆపద కల్గుతుందో ? అనే భయంవల్ల శంఖచక్రాలను మఱుగుపరచుకోవాలని వసుదేవుడు ప్రార్థించాడు. అదేరీతిలో, దేవకికూడా **"ఉపసంహర సర్వాత్మన్ ! రూపమేతత్ చతుర్భుజమ్, జానాతు మావతారం తే కంసోఽయం దితిజన్మజః"** (సర్వాంతర్యామివైన స్వామీ ! నాల్గు బాహువులను కల ఈ రూపాన్ని మఱుగుపఱచుకో. అసురుడైన కంసుడు నీ అవతారాన్ని గ్రహించకూడదు) అని అన్నది. **"సర్వాత్మన్"** అని పల్కినందువల్ల సర్వాంతర్యామి అని, **'ఏతచ్చతుర్భుజమ్"** అని అన్నందువల్ల అతనికే తగిన నాల్గు బాహువులతో కూడిన తిరుమేని-అని తెలిసినా, కంసునివల్ల ఆపద కల్గుతుందేమో ? అని భయపడి ఆ రూపాన్ని దాచుకోవాలని దేవకీదేవి ప్రార్థించింది.

ఇది లోకప్రసిద్ధమైన విషయం. చిరకాలం తపస్సు చేసి ఒక బిడ్డను ప్రసవించింది, ఒక తల్లి. చాలా మంచివాడు, అందమైనవాడు అయిన ఉండే అతనికి విరోధులెవ్వరూ లేకపోయినా, అతడు బయటకు పోయి కొంచెంసేపు గడిపివస్తే, అతని రాకపోకలను చూచి అతనిపై ఉండే ప్రేమచేత అతనికి ఏమి ఆపద వస్తుందో ! ఏమో ! అని ఆ తల్లి చాలా భయపడుతుంది. తాను కాపాడలేని గొప్ప మాణిక్యాన్ని కలవాడొకడు, అది తనవద్ద సురక్షితంగా ఉన్నప్పటికీ, "దానికి ఏమి హాని కల్గుతుందో

! ఏమో ! అని గాలి వీచినా భయపడతాడు. అంతు లేని కాంతిని కల చంద్రుడు, సూర్యుడు మొదలైన అల్పతేజస్సును కలవారి కిరణాలు సోకి అచేతనద్రవ్యాలైన చంద్రకాంత -సూర్యకాంతశిలలవంటివి ద్రవిస్తున్నాయి. **"ఏష సంప్రసాదోఽస్మాచ్ఛరీరాత్ సముత్థాయ పరంజ్యోతిరుప సంపద్య స్వేన రూపేణాభినిష్పద్యతే".** (ఛాందో-8-12-2) (ఈ జీవుడు ఈ శరీరంనుండి వెలువడి, పరంజ్యోతి అయిన భగవానుని పొంది, స్వరూపావిర్భావాన్ని పొందుతున్నాడు) అని, **"పరఞ్జోతి నీ పరమాయ్"** (తిరువాయ్-3-1-3) అని పరంజ్యోతిగా, అంతు లేని అందాన్ని కలవాడుగా, అంతు లేని కాంతిని కలవాడుగాను చెప్పబడే భగవానుని దర్శిస్తే గొప్ప జ్ఞానాన్ని కల్గిన ఆళ్వార్లు కలత పొందుతారని చెప్పాలా ?

అందువల్ల, రావణుడు మొదలైన రాక్షసుల సమూహాలతో నిండినది, కాలకృతపరిణామాన్ని కల్గినది అయిన ఈ లోకంలో ఆ భగవానుని దర్శించిన ఆళ్వార్లు "ఇతనికి ఏ దారిలో ఏ కీడు మూడుతుందో!" అని భయపడి, దాని పరిహారంకోసం తిరుప్పల్లాణ్డును పాడుతున్నారు.

స్వస్వరూప-పరస్వరూపాలను యథాతథంగా తెలిసిన ఈ ఆళ్వార్లు రక్ష్యరక్షకభావాన్ని, అంటే - భగవానుడు రక్షకుడు, తాము రక్షింపబడేవారు- అనే భావాన్ని తాఱుమాఱు చేసి, తమను రక్షకులుగా భగవానుని రక్ష్యభూతునిగా తలచి, మంగళాశాసనం చేయడం అజ్ఞానకార్యమే కదా ! - అని అంటే, కర్మనిబంధనమైన- అంటే- కర్మవల్ల కలిగే అజ్ఞానం త్యాజ్యం (విడువదగినది) తప్ప, భగవానుని గొప్పతనం కారణంగా కల్గిన అజ్ఞానం ఆ గొప్పతనం ఉన్నంత వరకు అనువర్తిస్తుంది. కనుక, అది చాలా తగినదే.

ఇంతేకాక, "అతడు శేషి, మనం శేషభూతులం" అనే జ్ఞానం కల్గిన తరువాత, శేషికి అతిశయాన్ని కల్గించడం (సంతోషాన్ని కల్గించడం) శేషభూతుని కర్తవ్యం. కనుక, శేషిని ఉద్దేశించి మంగళాశాసనం చేయడం చైతన్యకార్యం. తనను తాఱుమాఱు చేసికొని అయినా- తమను రక్షకునిగా భావించి అయినా) అతనికి మంగళాన్ని ఆశాసించడం జ్ఞానం యొక్క పర్యంతసీమ అవుతుంది. వేదాంతంలోని తాత్పర్యమే కదా ఈ తిరుప్పల్లాణ్డులో తెలుపబడింది.

ఈ ప్రబంధంలోని మొదటి రెండు పాశురాలలో పెరియాళ్వార్లు భగవానునకు మంగళాశాసనం చేస్తున్నారు. తావన్మాత్రంతో తమకు తృప్తి కలుగనందువల్ల తరువాత మూడు పాశురాలతో భగవానుని కోరి శరణు పొందిన అనన్య

ప్రయోజనులను, ఆత్మానుభావాన్ని కోరేవారిని, లౌకికసంపదను కోరేవారిని మంగళాశాసనం చేయడానికి పిలుస్తున్నారు. తరువాత మూడు పాశురాలలో ఆహ్వానింపబడిన ముగ్గురు వీరితో కలువడం తెలుపబడింది. తరువాత మూడు పాశురాలలో వీరిచే ఆహ్వానింపబడ్డవారు వీరితో కలసి భగవన్మంగళాశాసనం చేయడం తెలుపబడింది. తరువాత పాశురంలో ఈ తిరుప్పల్లాణ్డు ప్రబంధం అధ్యయనం చేసేవారికి కలిగే ఫలం తెలుపబడింది.

అవతారిక ఆంధ్రానువాదం ముగిసింది.

,,,,,,,,,,

శ్రీమతే రామానుజాయ నమః

పెరియాళ్వార్లు అనుగ్రహించిన

తిరుప్పల్లాణ్డు

పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు పలకోడి నూఱాయిరమ్
మల్లాణ్ట తిణ్తోళ్ మణివణ్ణా! ఉన్ శెవ్వడి శెవ్వి తిరుక్కాప్పు. 1

పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్త

తిరుప్పల్లాణ్డు వ్యాఖ్యానమ్

అవ : ముతఱ్ఱాట్టు - సౌన్దర్యాదికల్యాణగుణోపేతమాన విగ్రహత్తోడే వకుత్త శేషియానవనై క్కాలాధీనమాన దేశత్తిలే కాణ్బియాలే "ఇత్తాల్ ఇవనుక్కు ఎన్న తీఙ్గు వరుకిఱతో!" ఎన్ఱు అతిశఙ్కై పణ్ణి, "అనాదిర్భగవాన్ కాలో నాన్తోఽస్య ద్విజ! విద్యతే" ఎన్గిఱపడియే కాలతత్త్వముళ్ళతనైయుమ్ ఇచ్చెవ్వి మాఱాతే నిత్యమాయ్ చ్చెల్ల వేణు మెన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్.

ఆంధ్రానువాదం.

అవతారిక :- మొదటి పాశురం : పెరియాళ్వార్లు, సౌందర్యం, మార్దవం మొదలైన కల్యాణగుణాలతో కూడిన తిరుమేనిని కల, ప్రాప్తశేషి అయిన భగవానుని, కాలం సామ్రాజ్యం చేసే ఈ లోకంలో దర్శించారు. ఇందువల్ల "ఇతనికి ఏమి హాని కల్గుతుందో''అని భయపడి, **"అనాదిర్భగవాన్ కాలో నాంతోఽస్య ద్విజ! విద్యతే"** (శ్రీవిష్ణు 1-2-25) (బ్రాహ్మణా! భగవత్స్వరూపమైన కాలం అనాది,దీనికి ప్రారంభం, చివర లేదు) అని పల్కిన రీతిలో కాలమనే తత్త్వం ఉన్నంతవరకు భగవానుని సౌందర్యం మొదలైనవి మార్పు లేకుండా నిలుకడగా నిలచి ఉండాలి- అనే మంగళా శాసనాన్ని చేస్తున్నారు.

వ్యా :- (పల్లాణ్డు) అల్లాత అవచ్ఛేదకజ్ఞళై యొళ్ళియ ఆయుస్సుక్కు ప్పర్యాయ మాన ఆణ్టై క్కొణ్డు కాలత్తై ప్పెరుక్కుకిఱార్; ఆయుస్సై ప్రార్థిక్కిఱవరాయాలే. "యామోషధిమివాయుష్మన్!" ఎన్ఱు ఆయుస్సై ప్రార్థిత్తారిఱే పెరియవుడైయార్.

"వేతనూల్ పిరాయమ్ నూఱు" ఎన్ఱ - ఆయుఃపర్యాయమాక చ్చొల్లిన్ఱ్ఱిజే వత్సరత్తై. ఇన్ద బహువచనత్తుక్కు అసఙ్ఖ్యాతత్వమే ముఖ్యార్థమాకైయాలే, అసఙ్ఖ్యాతమాన వర్షఙ్గళ్ ఇవ్వళ్లకోడే నిత్యమాయ్ చ్చెల్లవేణు మెన్గిఱార్.

"పల్లాణ్డు" ఎన్గిఱ శబ్దమ్ స్వరూపవాచియాయు మిరుక్కిఱతు; ఉత్కృష్ట నాయిరుప్పానొరువనై అపకృష్టనాయిరుప్పానొరువన్ కణ్డాల్, అవనుడైయ ఉత్కర్షానుభవత్తుక్కు అవధి యిల్లామైయాలుమ్, ఇన్ద ఉత్కర్షాపకర్షరూపవైషమ్యమ్ స్వరూపప్రయుక్తమాకైయాలే, "పల్లాణ్డు" ఎన్గిఱ శబ్దమ్ స్వరూపవాచియాకిఱతు. మేల్ పణ్ణుకిఱ మఙ్గళాశాసనమ్ స్వరూపప్రయుక్తమెన్ఱెక్కాక చ్చొల్లిన్ఱ్ఱు. "జితమ్" ఎన్ఱుమ్, నమః, ఎన్ఱుమ్, "తోన్ఱ్ఱోమ్" ఎన్ఱుమ్, "పోన్ఱ్ఱి" ఎన్ఱుమ్, "పల్లాణ్డు" ఎన్ఱుమ్- ఇవై పర్యాయమ్.

ఇశ్శబ్దఙ్గళుక్కు అర్థభేదమిల్లైయో? ఎన్నిల్; ప్రవృత్తి నిమిత్తభేదత్తాలే వరుమ్ విశేషముణ్డానాలుమ్ విళుక్కాట్టిల్ ఆత్మస్పర్శియాయ్ త్తలైక్కట్టుకైయాలే పర్యాయమాకిఱతు. "జితమ్" ఎన్ఱు- అవనాలే తన్నభిమానమ్ పోనపడియై ఇశైన్దు, అత్తలైయిల్ వెన్ఱ్ఱిక్కు మేలెళుత్తిడువన్ వ్యవహారమ్. ఇత్తాల్ - స్వరూప ప్రకాశత్తాలల్లతు అభిమానమ్ పోకామైయాలే, ఇశ్శబ్దముమ్ విళుక్కాట్టాల్ స్వరూప వాచియాకిఱతు. "నమః" ఎన్ఱు - ఎనక్కురియేనల్లేన్ - ఎన్ఱపడి. ఇతు నివృత్త స్వాతన్త్ర్యనుడైయ వ్యవహారమ్. ఇతువుమ్ స్వరూపప్రకాశత్తాలల్లతు కూడామైయాలే స్వరూపస్పర్శి యాకిఱతు. "తోన్ఱ్ఱోమ్" ఎన్గిఱతు- అత్తలైయిల్ వెన్ఱ్ఱియే తనక్కు ప్రయోజన మెన్ఱిరుక్కుమవనుడైయ వ్యవహారమ్. ఇతువుమ్, అహఙ్కారనివృత్తియిలే యల్లతు సమ్భవియామైయాలే స్వరూపస్పర్శియాకిఱతు. "పోన్ఱ్ఱి" ఎన్ఱు- తన్నై ప్పేణాతే అత్తలైయిల్ సమృద్ధియైయే పేణుమవన్ వ్యవహారమ్; ఇతువుమ్ స్వరూపానురూపమిఱే. "పల్లాణ్డు" ఎన్ఱతు- తన్నై ప్పారాతే "అత్తలైయిల్ సమృద్ధియే నిత్యమాయ్ చ్చెల్లవేణుమ్" ఎన్ఱిరుక్కువన్ వ్యవహారమ్. ఆక ఇశ్శబ్దఙ్గళ్ స్వరూపత్తైయుమ్, స్వరూపానురూపమానపృత్తియైయుమ్ ప్రకాశిప్పిక్కైయాలే స్వరూపానుబన్ధియే యాకిఱతు.

(పల్లాణ్డు) మఱిత్తు "పల్లాణ్డు" ఎన్గిఱతు ఎన్? ఎన్నిల్; ఆకవాయ్ అఱియాతవనుక్కు త్తెరియామైయాలే పలకాల్ శొల్లవేణ్డియిరుక్కుమ్. స్వతస్సర్వజ్ఞనాయ్ ఎతిర్శూళల్ పుక్కు త్తిరికిఱవనుక్కు ఇరు కాల్ శొల్లవేణ్డా. ఇప్పువరుక్తిక్కు ప్పొరుళెన్? ఎన్నిల్, అవనుడైయ సర్వజ్ఞత్వత్తిల్ కుఱైయాలల్ల; "ఒరుకాల్ శొన్నోమ్" ఎన్ఱ ఆఱియిరుక్కుమాట్టాత తమ్ముడైయ ఆదరాతిశయత్తాలుమ్, పలకాల్ శొల్ల

మత్తాలుమ్ పర్యాప్తి పిఱవాత విషయవైలక్షణ్యత్తాలుమ్ అరుళిచ్చెయ్‌కిఱార్. తృషార్తనానవన్ తణ్ణీర్ పెఱుమళవుమ్ "తణ్ణీర్, తణ్ణీర్" ఎన్నుమాపోలే, తమ్ముడైయ భయమ్ శమిక్కుమళవుమ్ "పల్లాణ్డు, పల్లాణ్డు" ఎన్న ప్రాప్తమిఱే.

(పల్లాయిరత్తాణ్డు) కీழ్‌శిల్ బహువచనత్తిలే - వర్షఙ్గళినుడైయ అసఙ్ఖ్యాతత్వమ్ శొల్లియిరుక్క, ఇతుక్కు ఉదయమిల్లైయే? ఎన్నిల్, అవచ్ఛేదకఙ్గళుక్కు సఙ్ఖ్యైయిల్లామైయాలే కాలావచ్ఛేద్యత్తుక్కు త్తొకైయిల్లై; ఆకైయాలే అరుళిచ్చెయ్‌కిఱార్. అవచ్ఛేదకఙ్గళావన - సూర్యపరిస్పన్దాదికళ్; అవచ్ఛేద్యఙ్గళావన- క్షణలవాదికళ్. వర్షత్తుక్కు అవచ్ఛేదకర్- దేవర్కళ్; అత్తై ప్పற்ற చ్చొన్నార్ కీழ்; పలవర్షత్తుక్కు అవచ్ఛేదకన్- బ్రహ్మా; అత్తై ప్పற்ற అరుళిచ్చెయ్‌కిఱార్ (పల్లాయిరత్తాణ్డు) ఎన్ఱు.

(పలకోడి నూఱాయిరమ్) ఎన్ఱు బ్రహ్మాకళుక్కు త్తొకైయిల్లామైయాలే అరుళిచ్చెయ్‌కిఱార్. కాలకృతపరిణామ మిల్లాత దేశత్తిలుళ్ళార్‌క్కుమ్ స్వసత్తైయుళ్ళ వళవుమ్ విషయవైలక్షణ్యత్తైప్పற்ற అతిశయ్‌క్కైయుమ్, మఙ్గళాశాసనముమ్ నిత్యమాయ్ చ్చెల్లానిన్ఱతు. కాలకృతపరిణామముళ్ళ దేశత్తిలే యిరుక్కిఱవర్‌క్కు అతిశయ్‌క్కైయుమ్, అత్తాల్ వన్ద భయముమ్, భయనివృత్తిక్కాక కాలత్తై ప్పెరుక్కి, ఇక్కాలముళ్ళతనైయుమ్ ఇప్పడి మఙ్గళాశాసనమ్ పణ్ణ చ్చొల్లవేణుమో?

ఇప్పడి మాఱి మాఱి భయత్తై విళైత్తు క్కాలత్తై ప్పెరుక్కి, ఇతువే తమక్కు యాత్తైయాయ్ చ్చెల్లప్పుక్కవాఱే, అవన్, "ఇవరుడైయ భయత్తై ప్పరిహరిక్కవేణుమ్" ఎన్ఱు పార్త్తు. "పులి కిడన్ద తూற்றுక్కఱ్ఱి క్కావల్ తేడువారైప్పోలే, నీర్ నమక్కు అఱ్ఱక్కడవీరో? మల్లవర్గత్తై నిరసిత్త తోళిరుక్కిఱపడి పారీర్" ఎన్ఱు తోళ్ వలియై క్కాట్టినాన్. రావణానుజనై క్కుఱిత్తు మహారాజర్‌క్కు ప్పిఱన్ద భయత్తై ప్పోక్కుకైక్కాక త్తమ్ముడుక్కై క్కాట్ట అవర్ భయమ్ శమిక్క క్కాణ్గైయాలే, "ఇవ్విషయత్తిలుమ్ ఫలిక్కుమ్" ఎన్ఱు మిడుక్కై క్కాట్ట, ఇవర్‌క్కు ఇతుతానే భయహేతువాయ్త్తు. మహారాజర్ భయత్తై త్తీర్త్త పడి ఎఱ్ఱనే? ఎన్నిల్;

(పిశాచాన్ దానవాన్ యక్షాన్) కళ్వర్, పళ్ళికళ్, వలైయర్ - ఎన్నుమాపోలే హింసకరుడైయ అవాన్తరభిదై యిరుక్కిఱపడి. (పృథివ్యాం చైవ రాక్షసాన్) లఙ్కైయిలుళ్ళ రాక్షసరళవట్టిక్కే, పఞ్చాశత్కోటివిస్తీర్ణైయాస భూమియిలుళ్ళ రాక్షసర్ ఎల్లారుమ్ ఎతిరికళానాలుమ్. (అఙ్గుల్యగ్రేణ తాన్ హన్యామ్) ఆక, శత్రువర్గఙ్గళెల్లామ్ ఒరు కలత్తిలే యుణ్డు ఎతిరిట్టాలుమ్ ఇవற்ற்றినుడైయ నిరసనత్తుక్కు అస్త్రశస్త్రఙ్గళ్ వేణుమో? క్షుద్రక్రిమికళై నిరసిక్కుమోపాతి అఙ్గుల్యగ్రత్తాలే నిరసిక్క వల్లోమ్

కాణుమ్- ఎన్నార్. ఆనాల్, నమ్మై నలిన్ద ప్రతిపక్షమ్ నశియాతే కిడక్కిఱతెన్? ఎన్నిల్, "అళిప్పోమ్" ఎన్నుమ్ ఇచ్చై యిల్లామై; ఇచ్చై యుణ్డానాల్ అళిక్కైయిల్ అరుమైయిల్లై. అతు తనక్కు అడియెన్? ఎన్నిల్, ఉయిరోడే తలై శాయ్క్కుమానాల్, అళిక్కిఱతెన్? ఎన్నుమిరక్కత్తాలే. ఇవ్వారై రామభాగ్యత్తాలే మహారాజర్ నెఞ్జిల్ పట్టు భయనివృత్తిక్కు ఉడలాయ్త్తు; ఇవర్క్కు ఇతుతానే భయహేతువాయ్త్తు.

(మల్లాణ్డ తిణ్తోళ్) మల్లవర్గళై స్వాధీనమాక ప్పణ్ణిన తిణ్మైయ తోళ్. పిఱ్పాడరాన కంసాదికళై అనాయాసేన కొల్లుకైయాలే తిణ్మైయ తోళ్ ఎన్గిఱతు. "మల్" ఎన్ఱ-మిడుక్కాయ్, అత్తై అడిమైకొణ్ణ తిణ్మైయ తోళ్ - ఎన్గిఱతాకవుమామ్. ఇమ్మిడుక్కు ఇవర్క్కు భయహేతువావాన్ ఎన్? ఎన్నిల్; శూరనాన పుత్రనై క్కణ్డాల్, పెఱ్ఱతాయ్, "ఇవన్ మతియాతే యుద్ధత్తిలే పుకుమ్; ఎన్ వరుకిఱతో!" ఎన్ఱ భయప్పడుమాపోలే భయప్పడునై యుక్తమ్. "మల్లరై యళియచ్చెయ్త తోళ్" ఎన్ఱ ఇవర్ అఱిన్దపడి ఎన్? ఎన్నిల్; కాతిల్ తోడు వాఙ్గినాలుమ్ "తోడిట్ట కాతు" ఎన్ఱ అఱియుమాపోలే.

(మణివణ్ణా) నీలమణిపోలే యిరుక్కిఱ తిరునిఱత్తై యుడైయవనే! అతి రమణీయమాయ్, అత్యుజ్జ్వలమాయ్, అతిసులభముమాయిరున్దుళ్ళ వడివైక్కొణ్డు మురట్టు అశురర్కళుడైయ సకాశత్తిలే శెల్లువతే! "క్వ యౌవనోన్మృభీభూతసుకుమార తనుర్హరిః, క్వ వజ్రకఠినాభోగశరీరోఽయం మహాసురః" ఎన్ఱ - వెణ్ణె యముతు శెయ్తు వళర్న్ద శిఱుపిళ్ళైయై, మురట్టు వడివైయుడైయ మల్లరోడే ఒక్క ప్పోర విడువతే! "న సమం యుద్ధమిత్యాహుః" ఎన్ఱ కూప్పిట్టార్కళిడే శ్రీమధురైయిల్ పెణ్గళ్. సాకుమార్యమ్ భయహేతువాకిఱతు; సౌలభ్యమ్ భయహేతువో? ఎన్నిల్, అసురనిరసనార్థమాక దేవతైకళ్ శరణాగతియై ప్పణ్ణినమాత్రత్తిలే, సులభనాయ్ అసురర్కళాస్యత్తిలే పుకుమ్ ఎన్నుమత్తాలే భయప్పడుకిఱార్.

ఆశ్రితర్క్కు త్తఞ్జమాన సౌలభ్యత్తైయుమ్, మిడుక్కైయుమ్ కణ్డాల్ నీరిజ్గనే అఞ్జక్కడవీరో? ఎన్న;

(ఉన్ శెవ్వడి) అతు ఎన్నాల్ వరుకిఱ తన్ఱు, ఉన్ వడివిన్ వైలక్షణ్యత్తాలే వరుకిఱతు. నీతాన్ ఉన్నై క్కణ్ణాడిప్పుఱత్తిలే కణ్డాల్, స్వతస్సర్వజ్ఞనాన నీయుమ్ కలజ్గి ప్పరియవేణ్డుమ్బడియన్ఱో ఉన్ వడివిరుప్పతు.

(శెవ్వడి) శెవ్వియ అడి - ఎన్నుతల్; శివన్ద అడి - ఎన్నుతల్. కుటిలహృదయర్ క్కుమ్ శెవ్వితాకైయుమ్, తిరుమేనిక్కు ప్పరభాగమాకైయుమ్ - ఇరణ్డుమ్ ఇవర్క్కు భయస్థానమాకిఱతిఱే. శేషభూతన్ శేషివడివై క్కణ్డాల్ "తిరువడికళ్" ఎన్ఱిఱే

వ్యవహరిప్పతు. ఆశ్రయణవేళైయోడు, భోగవేళైయోడు, మఙ్గళాశాసన వేళైయోడు వాశియఱ ఆశ్రితర్ ఇழ్పియుమ్ తిరువడికళిత్తే.

(శెవ్వి) "అరుమ్బినై యలరై" ఎన్నుమాపోలే నిత్యయౌవనమాయిరుక్కై.

(తిరుక్కాప్పు) కుఱైవఱ్ఱ రక్షై. ఉణ్డాన అమఙ్గళఙ్గళ్ పోకైక్కుమ్, ఇల్లాత మఙ్గళఙ్గళుణ్డాకైక్కుమ్ పణ్ణిన రక్షై ఎన్గై. ఒరు క్రియైయిన్మిక్కే కుఱైన్దిరుప్పానెన్? ఎన్నిల్; తాழ్న్దారై క్కుఱిత్తు "రక్షై యుణ్డాయిడుక" ఎన్ఱుమ్, సమరై క్కుఱిత్తుమ్, పరిచ్ఛిన్నమాన ఉత్కర్షముడైయారై క్కుఱిత్తుమ్ "రక్షైయుణ్డాక వేణుమ్" ఎన్ఱుమ్ శొల్లక్కడవతు; తమక్కుమ్ ఈశ్వరనుక్కు ముణ్డాన నిరవధికమాన ఉత్కర్షాప కర్షత్తిల్ పాశురమిల్లామైయాలే కుఱైన్దు క్కిడక్కిఱతు. వేదాన్తత్తాలే నాట్టై యడైయ ఎన్ఱిరుక్కిఱ ఇవర్ లక్షణత్తిల్విழ క్కవిపాడ మాట్టామైయన్ఱిత్తే.

ఇన్నముమ్, ఇవ్విషయత్తిలే మఙ్గళాశాసనమ్ పణ్ణ ఇழిన్దార్క్కు "మఙ్గళా శాసనమ్ పణ్ణినోమ్" ఎన్ఱు కైవఙ్గవొణ్ణాత అపర్యాప్తిక్కు సూచకమాయిరుక్కిఱతు. ఎల్లా ప్పాట్టుక్కుమ్ ఇతుతాన్ ముకవురైపోలే యిరుక్కిఱతు.

(మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా! పల్లాణ్డు, పల్లాణ్డు, పల్లాయిత్తాణ్డు, పలకోడి నూఱాయిరమ్ - ఉన్ శెవ్వడి శెవ్వి తిరుక్కాప్పు) ఎన్ఱ అన్వయమ్.

వ్యాఖ్యానం - (పల్లాణ్డు) - కాలంలోని మిగిలిన విభాగాలైన దినాలు, వారాలు, పక్షాలు, మాసాలు మొదలైనవానిని విడచి పెట్టి ఆయుస్సును సూచించే సంవత్సరా లను మాత్రం పురస్కరించుకొని కాలాన్ని నిర్దేశిస్తున్నారు. ఎందుకు? అంటే, భగ వానునకు దీర్ఘమైన ఆయుస్సును ప్రార్థిస్తున్నారు కనుక. **"యా మోషధిమి వాయుష్మన్! అన్విష్యపి మహావనే!, సా దేవీ మమ చ ప్రాణాः రావణేనోభయం హృతా"** (రామా-ఆర-67-14) (ఆయుష్మంతుడా! ఏ సీతాదేవిని మహారణ్యంలో నీవు వెదకు తున్నావో, ఆమె, నా ప్రాణాలు రావణుని చేత అపహరింపబడ్డాయి) అని పలికే టపుడు శ్రీరామునకు దీర్ఘమైన ఆయుస్సును ఆశాసించాడు. జటాయుమహారాజు (పెరియ-తిరువుడైయార్). **"వేదనూట్రిరాయమ్ నూఱు"** (వేదంలో తెలుపబడిన మానవుని పూర్ణాయుస్సు నూరేండ్లు) (తిరుమాలై-3) అని, సంవత్సరం అనేది ఆయుస్సుకు పర్యాయవాచకంగా నిర్దేశింపబడుతున్నదికదా! పలు సంవత్సరాలు అనే బహువచనానికి లెక్కపెట్టలేనన్ని సంవత్సరాలు -అనేదే ముఖ్యమైన అర్థం కనుక, లెక్కపెట్టలేనన్ని సంవత్సరాలపాటు ఈ అందంతో స్థిరంగా నిలచి ఉండాలి- అని అంటున్నారు పెరియழ్వార్లు.

"పల్లాణ్డు" అనే పదం ఒకని స్వభావాన్ని తెలిపే రీతిలో కూడా ఉన్నది.

పరత్వాన్ని కల (ఉత్కృష్టుడై ఉండే) ఒకనిని తక్కువ దశలో ఉన్నవాడు ఒకడు చూస్తే, అతని గొప్పతనానికి తగిన రీతిలో అపకృష్టుడు (తక్కువదశలో ఉన్నవాడు) మంగళాశాసనం చేయడం సహజం. సర్వేశ్వరుని గొప్పతనానికి అంతు లేదు కనుక, తమ (జీవుల) నైచ్యానికి ఎల్లలేదు కనుక, ఆ ఉత్కృష్టత, అపకృష్టత సహజమైన స్వభావాలు కనుక, వాటికి తగినట్లుగా **"పల్లాణ్డు"** అనే పదం స్వరూపాన్ని (సహజగుణాన్ని) తెలిపే పదంగాకూడా ఉన్నది. పైన చేయబోయే మంగళాశాసనం వీరి స్వరూపానికి తగినది- అనికూడా తెలుపబడింది. **"జితమ్"**, **"నమః"**, **"తోన్‌ఱోమ్"**, **"పోన్‌ఱి"**, **"పల్లాణ్డు"** -ఇవి అన్నీ ఒకే అర్థాన్ని కల్గిన పలు శబ్దాలు.

ఈ పదాలకు అర్థంలో కొంచెం భేదం లేదా ? అని అంటే, కొంచెం వ్యత్యాసం ఉన్నా, చివరలో అవి ఒకే అర్థాన్ని సూచిస్తున్నవి తప్ప భేదం లేదు. **"జితమ్"** ఇది, భగవానునివల్ల తనకు అహంకారం తొలగినది - అనే విషయాన్ని అంగీకరించి, అతని విజయానికి తాను చేతులెత్తి జోడించేవాడు పలికే పదం. తన స్వరూపాన్ని యథాతథంగా దర్శిస్తే తప్ప అహంకారం తొలగదు కనుక, ఈ పదం చివరకు జీవాత్మయొక్క స్వరూపాన్ని తెలుపుతున్నదే అవుతున్నది. **"నమః"** అనే పదం "నేను నాకు చెందినవాడను కాను" (భగవానునకు మాత్రమే చెందినవాడను) అనే అర్థాన్ని కల్గినది. ఇది స్వస్వాతంత్ర్యం తొలగినవాని వ్యవహారం (పలికేమాట). ఇది కూడా తనయొక్క స్వరూపాన్ని యథాతథంగా తెలిస్తే తప్ప ఏర్పడదు కనుక, జీవుని స్వరూపాన్నే తెల్పుతున్నది. **"తోన్‌ఱోమ్"** అనే పదం "భగవానుని విజయమే తనకు ప్రయోజనం" అని భావించేవాడు పలికే మాట ఇదికూడా. అహంకార నివృత్తి కల్గితే తప్ప సంభవించదు కనుక, స్వరూపాన్ని తెలుపుతున్నది. **"పోన్‌ఱి"** అనే పదం తనను లెక్కించకుండా, భగవానుని సమృద్ధినే కోరేవారి మాట. ఇదికూడా స్వరూపానికి తగినదే కదా. **"పల్లాణ్డు"** అనే పదం తనను గమనించకుండా "భగవానుని సమృద్ధి నత్యంగా కొనసాగారి" అనే భావించేవాని వ్యవహారం. అందువల్ల ఈ పదాలు అన్నీ జీవాత్మయొక్క స్వరూపాన్ని, ఆ స్వరూపానికి తగిన వృత్తిని (ప్రవర్తనను) తెలిపేవి కనుక, ఇవి జీవాత్మయొక్క స్వరూపానికి సంబం ధించినవే.

(పల్లాణ్డు) ఒక పర్యాయం **"పల్లాణ్డు"** అని పల్కిన ఆళ్వార్లు, మళ్ళీ మళ్ళీ **"పల్లాణ్డు"** అని పల్కడం ఎందుకు ? తన మనస్సులో ఉన్న విషయాన్ని తెలియని వానికి పలుమార్లు చెప్పవలసి ఉన్నది. సహజంగానే అన్నిటిని తెలిసినవాడు, మనలను పొందడంకోసం ఎదురుగా వచ్చి పలు ప్రయత్నాలను చేసేవాడైన

భగవానునకు రెండు మార్లు చెప్పనక్కరలేదు కదా ! ఈ విధంగా పల్కిన పదాన్నే మళ్ళీ మళ్ళీ పల్కడంలో ఏమి ఉద్దేశ్యం ? అని అంటే- అది అతని సర్వజ్ఞత్వంలోని లోటు కాదు. "ఒకసారి పలికాము, చాలు" అని అనిపించని తమ (ఆళ్వార్ల) అభినివేశాతి శయంవల్ల, పలుమార్లు పల్కినా తృప్తి కలుగనంత అవధిలో అతని గొప్పతనం అతిశయించి ఉన్నందువల్ల ఆ విధంగా ఆళ్వార్లు పలుమార్లు పల్కుతున్నారు. దాహంతో బాధపడేవాడు చన్నీళ్ళను పొందేవరకు "మంచినీళ్ళు! మంచినీళ్ళు!" అని అనేటట్లుగా, తమ భయం తీరేవరకు **"పల్లాణ్డు పల్లాణ్డు'** అని ఆళ్వార్లు పల్కడం తగినదే కదా!

(పల్లాయిరత్తాణ్డు) - పూర్వం **"పల్లాణ్డు"** అనే పదంలోని బహువచనంతో సంవత్సరాల అసంఖ్యాతత్వం (లెక్క లేకపోవడం) చెప్పబడగా, మళ్ళీ **"పల్లాయిర త్తాణ్డు"** అని పల్కడం ఎందుకు? అని అంటే, కాలంలోని విభాగాలకు అంతు లేనందువల్ల ఈ విధంగా పల్కుతున్నారు. కాలంలోని విభాగాలకు కారణమైనవి (అవచ్ఛేదకాలు). సూర్యుని చలనం మొదలైనవి. త్రుటి, నిముషం, గంట మొదలైనవి విభాగాలు. (అవచ్ఛేద్యాలు) మానవుల లెక్కలో ఒక సంవత్సరం దేవతలకు ఒక దినం. దానిని భావించి పూర్వం పలికారు. దేవతల పలు సంవత్సరాలు కలిస్తే బ్రహ్మకు ఒక దినం అవుతుంది. దానిని మనస్సులో ఉంచుకొని **"పల్లాయిరత్తాణ్డు"** అని అంటున్నారు.

(పలకోటి నూఱాయిరమ్) - అని బ్రహ్మలకు లెక్కలేనందువల్ల అంటున్నారు. కాలానికి కట్టుబడని పరమపదంలో ఉండే నిత్యులకు, ముక్తులకు కూడ భగవానుని గొప్పతనాలన్ని దర్శించినపుడు "ఇతనికి ఎవరివల్ల ఏమి కీడు మూడుతుందో?" అనే భయం, దానికి తగినట్లు ఇతనికి మంగళాశాసనం చేసే ప్రేమ తమ సత్త ఉన్నంతవరకు కల్గుతాయి. కాలానికి అనుగుణమైన పరిణామం కలిగే ఈ విభూతిలో ఉండేవారికి అతిశంక, అందువల్ల కలిగే భయం, ఆ భయనివృత్తి కల్గడం కోసం కాలాన్ని పొడిగించి, కాలం అనే తత్త్వం ఉన్నంతవరకు భగవానునకు ఏ కొఱత కలుగకుండా ఉండాలి- అనే మంగళాశాసనం చేస్తారు- అనే వేఱే చెప్పాలా?

ఈ విధంగా మాటి మాటికి భయాన్ని కల్గిస్తున్న కాలాన్ని పొడిగించి, **"పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు పలకోటి నూఱాయిరమ్"** (వర్షాల తరబడి భగవానునకు ఏ కొఱత రాకుండా ఉండాలి.) అని పల్కుతూ మంగళాశాసనం చేయడమే పనిగా ఆళ్వార్లు కొనసాగడాన్ని చూచిన భగవానుడు, "ఆళ్వార్ల భయాన్ని పోగొట్టాలి".

అని భావించాడు "పులి నివసించే గుహకు కావలి వెదకేవారున్నారా ? (పులి బలమే ఎవరినీ గుహ దగ్గరకు రానీయకుండా చేయడానికి చాలుకదా !) కంసునిచే ప్రేరేపింపబడ్డ మల్లులను వధించిన నా బాహుబలిమిని చూడండి. ఇటువంటి బాహుబలాన్ని కల నాకు ఎవరు ఏమి హాని చేయగలరు ?" అని తన బాహుబలాన్ని భగవానుడు ఆళ్వార్లకు చూపించాడు. రావణుని తమ్ముడైన విభీషణునివల్ల ఏమి ఆపద కల్గుతుందో ? అని భయపడిన సుగ్రీవ మహారాజుకు తన బాహుబలాన్ని చూపించగానే అతడు భయం తీరినవాడు కావడం భగవానుడు గమనించాడు కదా. అదే రీతిలో ఇక్కడ కూడా "తన బాహుబలాన్ని చూపిస్తే ఆళ్వార్ల భయం కూడా తీరుతుంది" అని తలచి తన బాహుబలాన్ని ఆళ్వార్లకు చూపించగా, అది ఆళ్వార్ల భయాన్ని తీర్చడానికి బదులుగా, అదే వారి భయాన్ని ఎక్కువ చేయడానికి కారణమైనది. సుగ్రీవమహారాజు భయాన్ని తీర్చినది ఏవిధంగా? అని అంటే-

(పిశాచాన్ దానవాన్ యక్షాన్) (పిశాచాలను, దానవులను, యక్షులను) దొంగలు, అనాగరికులు, మోసగాళ్ళు అనే రీతిలోని క్రూరుల విభాగం ఇది. **(పృథివ్యాం చైవ రాక్షసాన్)** (భూమిలో ఉండే రాక్షసులు అందటిని) లంకలో ఉండే రాక్షసులు మాత్రమే కాక, యాభైకోట్ల చదరపుమైళ్ళ విస్తీర్ణాన్ని కల భూమిలో ఉండే రాక్షసులు అందఱు ప్రత్యర్థులైనా, **(అంగుళ్యగ్రేణ తాన్ హవ్యాన్)** (వేలి చివరి భాగంతో వారిని అందటిని వధిస్తాను) అందువల్ల విరోధులు అందఱు ఒకే కంచంలో భుజించేవారై, చాలా కూడికతో కలసి వచ్చి నన్ను ఎదిరించినా, వారిని వధించడానికి నాకు అస్త్రాలు, ఆయుధాలు కావాలా? క్షుద్రకృమిలను వధించేటట్లుగా వేలి చివరి భాగంతో వారిని నిరసించగలనుసుమా !" అని అన్నారు. అయితే, మమ్ములను బాధించే (రావణుడు మొదలైన) శత్రువులు ఇంకా చావకుండా ఉండడానికి ఏమి కారణం. అని అంటే, **(ఇచ్ఛన్)**- వధించాలనే ఉద్దేశ్యం లేనందువల్లనే. ఉద్దేశ్యం ఉంటే వధించడంలో ఏక్లేశం లేదు. ఆ విధంగా భావించకపోవడానికి ఏమి కారణం ? అని అంటే, ఆ విరోధులుకూడా ప్రాణాలతో వచ్చి శ్రీచరణాలతో నమస్కరించినట్లయితే, వారిని వధించడం ఎందుకోసం? అనే ఉద్దేశ్యంతోనే. శ్రీరాముడు ఈవిధంగా పల్కడం అతని భాగ్యంవల్ల సుగ్రీవ మహారాజు మనస్సులో పడి అతని భయం తీరడానికి కారణమైనది. ఇదే రీతిలో తన బాహుబలాన్ని భగవానుడు ఆళ్వార్లకు చూపించగా అదే ఆళ్వార్ల భయానికి హేతువైనది.

(మల్లాణ్డ తిణ్తోళ్) - మల్లుల సమూహాన్ని తన వశం చేసికొన్న బలిమిని కల బాహువులు -అని అర్థం. మల్లులను వధించిన తరువాత, కంసుడు మొదలైనవారిని చాలా సులభంగా చంపినందువల్ల "బలిమిని కల బాహువులు" **(తిణ్తోళ్)** అని అనబడ్డాయి. **"మల్"** అనే పదం బలిమిని లక్షిస్తున్నదని, బలిమిని వశం చేసికొన్న బాహువులు అనే అర్థాన్ని ఇస్తున్నది- అనికూడా చెప్పవచ్చు. భగవానుని బలిమి ఆళ్వార్ల భయానికి హేతువు కావడం ఏవిధంగా ? అని అంటే- శూరుడైన కుమారుని ఒకనిని పొందిన తల్లి, "ఇతడు తన బాహుబలం కారణంగా ఎవరినీ లెక్క పెట్టకుండా అందఱి దగ్గరకు తగవులాటకు పోతున్నాడే. ఇతనికి ఏమి ఆపద ఎవరివల్ల వస్తుందో! ఏమో!" అని ఎల్లప్పుడు భయపడుతుంది కదా! అదేరీతిలో ఇక్కడకూడా ఆళ్వార్లు భగవానుని బలిమినిగూర్చి భయాన్ని పొందడం పొసగుతుంది. "ఇవి మల్లులను వధించిన బాహువులు"- అని ఆళ్వార్లు ఏవిధంగా గ్రహించారు ! అని అంటే, ఒకడు తన చెవులలో అలంకరించుకొన్న కుండలాలను తీసివేసినా, "ఇవి కుండలాలు పెట్టుకొన్న చెవులు" అనే గుర్తు స్పష్టంగా గోచరించే టట్లే, ముల్లులను వధించిన తరువాతకూడా భగవానుని బాహువులలో గల బలిమియొక్క గుర్తులు, అవి మల్లులను వధించిన బాహువులని సూచిస్తాయి.

(మణివణ్ణా) - నీలమణివలె ఉండే వర్ణాన్ని కలవాడా ! అని అర్థం చాలా అందంగా, చాలా తేజస్సును కల్గినదై, చాలా గొప్పతనాన్ని కల్గినదై, చాలా సులభమైనదై ఉండే తిరుమేనితో మొరటువారైన అసురుల దగ్గరకు పోవడమా ! **"క్వ యౌవనోన్మేషీభూతసుకుమారతనుర్హరిః, క్వ వజ్రకఠినాభోగశరీరోఽయం మహాసురః"** (విష్ణు-పు-5-20-60) (యౌవనప్రాదుర్భావాన్ని సూచించే సౌకుమార్యాన్ని కల్గిన తిరుమేనిని కల హరి ఎక్కడ? వజ్రంవలె కఠినమైనది, విశాలమైనది అయిన మేనిని కల ఈ మహాసురులు ఎక్కడ?) అని పల్కిన రీతిలో వెన్నను ఆరగించి పెరిగిన చిన్న కుర్రవాడైన శ్రీకృష్ణుడు మొరటు శరీరాన్ని కల్గిన మల్లులతో సమంగా మల్లయుద్ధాన్ని చేయడానికి ఉద్యుక్తుడు కావడమా ! **"న సమం యుద్ధమిత్యాహుః"** (రామా-యుద్ధ-103-5) (ఇది సమానమైన యుద్ధం కాదని అంటారు) అని మధురానగరవాసినులైన స్త్రీలు. గగ్గోలు పెట్టారు- "భగవానుని సౌకుమార్యం ఆళ్వార్ల భయానికి కారణం కావడం సరే. అతని సౌలభ్యంకూడా ఆళ్వార్ల భయానికి హేతువు అవుతుందా?" అని అంటే, "అసురులను వధించాలని దేవతలు శరణాగతి చేసిన వెంటనే, అతడు చాలా సులభుడై (అవతరించి) అసురుల నోటిలో పడతాడు"- అని భయపడ్డారు ఆళ్వార్లు.

"భక్తులకు రక్షకమైన సౌలభ్యాన్ని, బలిమిని దర్శిస్తే ఈవిధంగా భయపడు తున్నారేమి ?" అని భగవానుడు ప్రశ్నించగా-

(ఉన్ శెవ్వడి)- అది నావల్ల వచ్చేది కాదు. నీ రూపంలోని గొప్పతనంవల్ల కల్గుతున్నది. నిన్ను నీవు అద్దం ముందు చూస్తే సర్వజ్ఞుడవైన నీవే కలత చెంది, "ఈ అందానికి ఏమి కొఱతవస్తుందో! ఏ కొఱత కలుగకుండా ఉండాలి" అని నీవే అస్థానే భయశంకను పొందే రీతిలో కదా నీ రూపసౌందర్యం ఉన్నది.

(శెవ్వడి) - ఋజువైన శ్రీచరణాలు- అని, ఎట్టని శ్రీచరణాలు- అని అర్థం. కఠినమైన మనస్సును కలవారిపట్లకూడా ఋజువుగా ఉండడం, భగవానుని నల్లని తిరుమేనికి పరభాగశోభను కల్గించేటట్లు ఎట్టగా ఉండడం- అనే ఈ రెండు వీరి (ఆళ్వార్ల) భయానికి కారణమవుతున్నవి. దాసుడు (శేషభూతుడు) శేషి తిరుమేనిని చూస్తే- **"తిరువడికళ్"** అని కదా అంటాడు. భగవానుని ఆశ్రయించే సమయం తోను, ఆ విధంగా ఆశ్రయించిన భగవానుని అనుభవించే సమయంలోను ఆభగవానునకు మంగళాశాసనం చేసే సమయంలోను తేడా లేకుండా శేషభూతులు దిగే రేవు (ఆశ్రయించే చోటు) శ్రీచరణాలే కదా !

(శెవ్వి) - "అరుమ్బువై అలరై" (పెరియ తిరు-4-10-1) అని పల్కినట్లు భగవానుడు ఎల్లప్పుడు యౌవనాన్ని కల్గి ఉండడం ఈ పదం ద్వారా తెలుపబడింది.

(తిరుక్కొప్పు) - ఏ కొఱత లేని రక్షణ- అని అర్థం. కలిగే అమంగళాలు తొలగడంకోసం, ఇంతవరకు లేని మంగళాలు కలుగడంకోసం చేసిన రక్ష- అని అర్థం. "రక్ష కలగాలి" అనే క్రియాపదం ఇక్కడ లేక పోవడానికి ఏమి కారణం? అని అంటే, చిన్నవారికి మంగళాశాసనం చేసేటపుడు "రక్షణ కల్గుగాక !" (మంగళం కలగాలి) అని, సమానులను, అవధిని కల గొప్పతనాన్ని కలవారిని మంగళాశాసనం చేసినపుడు "రక్షణ కలగాలి" అని పల్కాలి. కాని, తమ అపకృష్టతకు, భగవానుని గొప్పతనానికి తగిన మాటలు లేనందువల్ల, ఇక్కడ క్రియాపదం లేకుండా పోయింది. వేదాంతార్థాలను సుస్థాపించి, లోకం అంతటిని జయించే ఆళ్వార్లకు లక్షణ శాస్త్రక్రమానుసారం కవిత్వాన్ని చెప్పలేకపోవడం అనేది లేదుకదా!

ఇంతేకాక, భగవానుని మంగళాశాసనం చేయగోరేవారు "మంగళాశాసనాన్ని చేశాం, చాలు" అని తృప్తితో విరమించడానికి వీలు కాదు- అనే విషయాన్ని కూడా ఇది సూచిస్తున్నది.

తరువాత గల పాశురాలకు అన్నిటికి ఈ పాశురం అవతారికవలె అమరి ఉన్నది.

"మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా ! పల్లాణ్డు పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డు పలకోటి నూఱాయిరమ్ ఉన్ శెవ్వడి శెవ్వి తిరుకాప్పు" -అని అన్వయం.

అడియోమోడుమ్ నిన్నోడుమ్ పిఱివిన్ఱి యాయిరమ్ పల్లాణ్డు
వడివాయ్ నిన్ వలమార్ఱినిల్ వాழ్కిన్ఱ మజ్ఞైయుమ్ పల్లాణ్డు
వడివార్శోతి వలత్తుఱైయుమ్ శుడరాழియుమ్ పల్లాణ్డు
పడై పోర్ పుక్కు ముழఙ్గు మప్పాఞ్చశన్నియముమ్ పల్లాణ్డే. 2

అవ : ఇరణ్డామ్బాట్టు. కీழ్ - విగ్రహయోగత్తైయుమ్, గుణయోగత్తైయుమ్ కుఱిత్తు మఙ్గళాశాసనమ్ పణ్ణినార్. ఇతిల్ - ఉభయవిభూతియోగత్తై క్కుఱిత్తు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్.

అవతారిక :- రెండవ పాశురం- గడచిన పాశురంలో "శెవ్వడి"అని భగవానుని తిరుమేనిని, "మణివణ్ణా" అని గుణాన్ని ఉద్దేశించి పెరియాழ్వార్లు మంగళాశాసనం చేశారు. ఈ రెండవ పాశురంలో, లీలావిభూతి అనే ఈ లోకంలో ఉండే తమను "అడియోమ్" అని, నిత్యవిభూతి అనే పరమపదంలో ఉన్నవారిని "మజ్ఞై", "ఆழి", 'పాఞ్చశన్నియమ్" అని నిర్దేశించి మంగళాశాసనం చేసినందువల్ల విభూతి ద్వయంతో కూడిన భగవానునకు మంగళాశాసనం చేస్తున్నారు.

వ్యా :- (అడియోమోడుమ్ నిన్నోడుమ్ పిఱివిన్ఱి యాయిరమ్ పల్లాణ్డు) (అడియోమోడుమ్) తమ్మై ప్పేణాతే మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱ ఇవర్, తమ్ముడైయ నిత్యతైయై ప్రార్తిప్పానెన్? ఎన్నిల్, ఒరు సాధ్యత్తై క్కుఱిత్తు సాధనానుష్ఠానమ్ పణ్ణుమవర్కళ్ "ఆయురాశాస్తే" ఎన్ఱ - ఆయుస్సై తదఙ్గమాక ప్రార్థియానిన్ఱార్ కళితే; అతు పోలే, "మఙ్గళాశాసనత్తుక్కు ప్పరికైక్కు త్తామల్లతు ఇల్లామైయాలే; తామిల్లాతపోతు అత్తలైక్కు అపాయమ్ సిద్ధ మెన్ఱిరుక్కిఱారితే. ఆనాల్, "ఎన్నోడుమ్" ఎన్నాతే,"అడియోమోడుమ్"ఎన్బానెన్? ఎన్నిల్; దేహోత్మాభిమాని, దేహత్తిల్ ఆత్మబుద్ధి పణ్ణుమ్; మాయావాది, అహఙ్కారత్తిల్ ఆత్మబుద్ధి పణ్ణుమ్; సాఞ్జ్యన్, "అహమర్థం ప్రకృతేః పరం స్వయంప్రకాశం స్వతన్త్రమ్" ఎన్ఱిరుక్కుమ్; అఙ్గన్ కలఙ్గినవరన్ఱితే ఇవర్; ముత్తై యఱియు మవరాకైయాలే "అడియోమోడుమ్" ఎన్గిఱార్. "కర్మోపాధిక మాక వన్ద అవస్థైకళెల్లామ్ మత్తైన్దాలుమ్ మత్తైయాత స్వభావమ్ దాస్యమ్" ఎన్ఱిరుక్కుమవరితే యివర్. ఆనాల్, "అడియోమ్" ఎన్గిఱ బహువచనత్తుక్కు క్కరుత్తెన్? ఎన్నిల్; తామ్ తమియరాయ్ నిన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుమత్తాల్ పర్యాప్తి పిఱవామైయాలుమ్, సర్వాత్మాక్కళుక్కుమ్ శేషత్వమ్ అవిశిష్టమాకైయా

లుమ్, ఇప్పతిపత్తి అవర్కళుక్కిన్దిక్కే యిరుక్కచ్చెయ్తేయుమ్ స్వాభిప్రాయత్తాలే అరుళిచ్చెయ్కిఱార్.

(నిన్రోడుమ్) వ్యావృత్తమాన శేషిత్వమ్ మఙ్గళావహమాకైయాలే, సర్వరుమ్ కూడి ప్పరిన్దాలుమ్ పోరాతపడియాయిఱే ఇరుప్పతు. ఇత్తాల్ - దివ్యాత్మస్వరూపత్తై ప్పఱ్ఱి మఙ్గళాశాసనమ్పణ్ణుకిఱార్.

(పిరివిన్ఱి) ఇరణ్డు తలైయుమ్ నిత్యమానవోపాది, సమ్బన్ధముమ్ నిత్యమాయిఱే యిరుప్పతు. అతువుమ్ తమ్ముడైయ మఙ్గళాశాసనత్తాలే యుణ్డావతాక నినైత్తిరుక్కిఱార్.

(ఆయిరమ్ పల్లాణ్డు) కాలతత్త్వముళ్ళత నైయుమ్ ఇస్సమ్బన్ధమ్ నిత్యమాయ్ చ్చెల్లవేణు మెన్గిఱార్.

(వడివాయిత్యాది) "ఉణ్డాన అమఙ్గళఙ్గళ్ పోకైక్కుమ్, ఇల్లాత మఙ్గళఙ్గళుణ్డాకైక్కుమ్ తన్ కటాక్షమే అమైన్దిరుక్కిఱ ఇవళ్, "అకలకిల్లేన్ ఇఱైయుమ్" ఎన్ఱు నమ్మై ప్పిరియమాట్టాతే యిరుక్క, నమక్కు వరువతొరు అమఙ్గళముణ్డో! ఎన్ఱియ పడుకిఱీర్?" ఎన్న, "దేవరీరుమ్, పిరాట్టియుమాన శేర్త్తి నిత్యమాయ్ చ్చెల్లవేణుమ్" ఎన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్.

(వడివాయ్) "వడివు" ఎన్ఱు - నిఱమాయ్, ఇవళోట్టై చ్చేర్త్తి యాలే తిరుమేనిక్కుణ్డాన పుకరై చ్చొల్లుకిఱతు. "అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా" ఎన్ఱు - శ్రీజనకరాజన్తిరుమకళై ఎనక్కెన్న ఇట్టుప్పిఱన్ద తత్త్వత్తోడే ఎతిరిట్టు వెల్ల నినైక్కిఱాయో? ఎన్ఱానిఱే మారీచన్. "శ్రద్ధయా దేవో దేవత్వ మశ్నుతే" ఎన్నక్కడవతిఱే. ఆనాల్, ఇవళాలే అవనుక్కు ఉత్కర్షమాకిల్, అవనుడైయ శేషిత్వమ్ కులైయాతో? ఎన్నిల్; మాణిక్కమ్ ఒళియాలే పెరు విలైయనాఙ్గాట్టిల్ మాణిక్కత్తినుడైయ ప్రాధాన్య మ*ఴి*యుమో? పూమణత్తాలే పెరువిలైయనాఙ్గాట్టిల్ పూవుక్కు ప్రాధాన్యమ*ఴి*యుమో?

(వడివాయ్) శ్రీకౌస్తుభాదికళ్పోలే ఆభరణభూతైయాయ్, అత్తాల్ వన్ద అ*ఴ*కై చ్చొల్లవుమామ్.

(నిన్ వలమార్బినిల్) సర్వాధికనాన ఉన్నుడైయ వలమార్బినిల్. సర్వయజ్ఞమమమాయ్, యోగిచిన్హమాయిఱే వడివిరుప్పతు.

(వలమార్బిల్) అణైక్కైక్కుక్కు అణిత్తా యిరుక్కై.

(వాళ్గిక్కిన్ఱ) మార్విలిరుప్పుత్తానే నిత్యమాయ్, భోగరూపమాయిరుక్కై. అమ్మార్విలే యిరుక్కచ్చెయ్తేయుమ్, "ఇత్తెయుమ్ - అకలకిల్లేన్" ఎన్ఱ అతిశబ్ది ప్పణ్ణుమ్బడియిత్తే భోగ్యత్తై యిరుప్పతు.

(మత్తెయుమ్) "యువతిశ్చ కుమారిణీ" ఎన్గిఱ పరువత్తై చ్చొల్లుకిఱతు. "యువా కుమారః"ఎన్ఱ ఇరణ్డు అవస్థైయుముణ్డే అవనుక్కు; ఇవళుక్కు కౌమారావస్థైయాల్ వన్ద మౌగ్ధ్యమేయుళ్ళతు, యువతియుమాకక్కడవళ్. ఎఙ్గనే? ఎన్నిల్, భోగస్రోతస్సిల్ వన్దాల్ ఇవళ్తళర్ త్తిక్కు అవన్ కైకొడుక్కవేణ్డుమ్బడియాన మౌగ్ధ్యత్తై చ్చొల్లుతల్, మఙ్గళావహైయాన ఇవళుమ్ ఆశాస్యై- ఎన్ఱుతల్.

(పల్లాణ్డు) కాలతత్త్వముళ్ళతనైయుమ్ ఇచ్చేర్త్తి నిత్యమాయ్ చ్చెల్లవేణుమ్.

(వడివార్ శోతియిత్యాది) "ఇచ్చేర్త్తిక్కు ఒరు తీఙ్గు వారాతపడి కల్మతిళ్ ఇట్టాఙ్గోలే యిరుక్కిఱ ఆళ్వార్కళై ప్పారీర్" ఎన్ఱ; అవర్కళోట్టై చ్చేర్త్తిక్కు ఎన్ఱ తీఙ్గు వరుకిఱతో! ఎన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్.

(వడివార్ శోతి) కాళమేఘనిభశ్యామమాన తిరుమేని, స్వతేజస్సాలే వ్యాప్తమా మ్బడియిరుక్కై. "పురుషం కృష్ణపిఙ్గళమ్" ఎన్ఱుమ్బడియాయిత్తేయిరుప్పతు. తేజోరాశియాయిరుక్కుమ్ వడివై యుడైయవన్ - ఎన్ఱపుమామ్

(వలత్తుత్తైయుమ్ శుడరాళ్గియుమ్ పల్లాణ్డు) వలవరుకే నిత్యవాసమ్ పణ్ణుమననాయ్, పిఱర్క్కు అనభిభవనీయనాయిరుక్కిఱ ఆళ్వానోట్టై చ్చేర్త్తి నిత్యమాయ్ చ్చెల్లవేణుమెన్గిఱార్. "ఆళ్గియుమ్" ఎన్గిఱ "చ" శబ్దత్తాలే- ఆయుధాకారత్తాలే రక్షకమాక క్కాట్ట, ఆభరణబుద్ధియాలే అవనైయుమ్ కుఱిత్తు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్ - ఎన్గై.

(పడైపోరిత్యాది) "నమ్ కైయై విడాతే, ధ్వనియాలే ఎతిరికళై యళ్గిక్కుమివనై ప్పారీర్" ఎన్ఱ.

(పడైపోర్ పుక్కు ముళ్గఙ్గుమ్) సేనైయై యుడైయ యుద్ధత్తిలే పుక్కు ముళ్గఙ్గు మెన్ఱుతల్; యుద్ధత్తిలే ఆయుధమాయ్ ప్పుక్కుముళఙ్గుమెన్ఱుతల్.

(ముళ్గఙ్గుమ్) "న ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్" ఎన్ఱుమ్, "యస్య నాదేన దైత్యానాం బలాని రజాయత" ఎన్ఱుమ్, ప్రతికూలర్ మణ్ణుణ్ణుమ్బడియుమ్, అనుకూలర్ వాళ్గుమ్బడియుమాయిత్తే ధ్వని యిరుప్పతు. ఇద్ధ్వని ఇవర్క్కు భయస్థానమానపడి ఎన్? ఎన్నిల్, ధ్వనివళ్గియే నిన్ఱ ఇడఙ్గాట్టి క్కొడుక్కుమెన్ఱు భయప్పడుకిఱార్.

(అప్పాళ్జశన్నియముమ్) మున్నిలైయాయిరుక్క పరోక్షనిర్దేశమ్ పణ్ణువానెన్? ఎన్నిల్; పుత్రనై అలఱ్కరిత్త తాయ్ తన్ కణ్‌పడిలుమ్ కణ్ణిచ్చిలామ్ - ఎన్ట పార్క్క క్కూశుమాపోలే, మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱ తమ్ముడైయ కణ్ణెయుమ్ శెఱిత్తు ముళుత్తై మూఱువైత్తు చ్చొల్లుకిఱార్. అన్ట యుద్ధత్తిల్ పిఱన్ద ప్రమాదత్తుక్క ఇన్ట మఙ్గళా శాసనమ్ పణ్ణుకిఱార్ - ఎన్టుమామ్.

ఇవ్విరణ్డు పాట్టుమ్ - తిరుమన్త్రార్థమాయిరుక్కిఱతు. "అడియోమోడుమ్" ఎన్గిఱవిడత్తాలే - ప్రణవార్థత్తై చ్చొల్లిన్ఱ్ఱు. ముతఱ్పాట్టిల్ "పల్లాణ్డు" ఎన్గిఱ ప్రథమపదత్తాలే - నమశ్శబ్దార్థమ్ శొల్లిన్ఱ్ఱు. "మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా" ఎన్ట-అప్పాట్టిల్ విగ్రహయోగత్తైయుమ్, శౌర్యవీర్యాది గుణయోగత్తైయుమ్, ఇరణ్డామ్బాట్టిల్ విభూతియోగత్తైయుమ్ శొల్లుకైయాలే- నారాయణశబ్దార్థమ్ శొల్లిన్ఱ్ఱు. "ఉన్ శెవ్వడి శెవ్వి తిరుక్కాప్పు" ఎన్నైయాలే - చతుర్థియిల్ ప్రార్థిక్కిఱ అర్థత్తై చ్చొల్లిన్ఱ్ఱాయ్త్తు.

వ్యాఖ్యానమ్ :- (అడియోమోడుమ్ నిన్నోడుమ్ పిరివిన్ఱి ఆయిరమ్ పల్లాణ్డు)- దాసులమైన మేము, నీవు ఏ విశ్లేషం లేకుండా పలు వేల ఏండ్లు ఉండాలి- అని అర్థం. (అడియోమోడుమ్) - తమకు మంగళాన్ని కోరకుండా భగవానునకు మంగళాన్నికోరే ఆళ్వార్లు, ఇపుడు "అడియోమోడుమ్" అని అంటూ తాము కూడా నిత్యంగా ఉండాలని వేడడానికి ఏమి కారణం? అని అంటే, ఒక ప్రయోజనాన్ని ఆశించి ఒక పనిని చేసేవాడు దానికి అంగంగా వేఱు ప్రయోజనా లను ఆశించడం సహజం. ఉదాహరణకు- సంపదను పొందడంకోసం యాగాన్ని చేసేవాడు "ఆయురాశాస్తే" (యజు-3ప్ర-5) అని ఆ సంపదను అనుభవించడానికి తగిన దీర్ఘాయువును అంగంగా ఆశించడం సహజం. అదే రీతిలో భగవానుడు నిత్యంగా వేంచేసి ఉండాలంటే, అందుకోసం మంగళాశాసనం చేయడానికి తాము కూడా నిత్యంగా ఉండాలి- అని ఆళ్వార్లు తమను కూడా కలుపుకొని పల్కుతున్నారు. భగవానునిపై ప్రేమను కల్గి, మంగళాశాసనం చేయడానికి తాము తప్ప ఇక ఎవరూ లేనందువల్ల, తాము లేనపుడు (మంగళాశాసనాన్ని చేసేవారు ఉండరు కనుక) భగవానునకు హాని కల్గడం నిశ్చయం - అని కదా ఆళ్వార్లు విన్నపిస్తున్నారు. అయితే, "ఎన్నోడుమ్" అని అనకుండా "అడియోమోడుమ్" అని అనడంలో ఏమి కారణం? అని అంటే, జీవాత్మ భగవానునకు శేషభూతుడు-అనే యథార్థాన్ని తెలిసిన వారుకనుక "అడియోమోడుమ్" అని అంటున్నారు. దేహాత్మాభిమాని "దేహమే ఆత్మ" అని తప్పుగా భావిస్తాడు. మాయావాది అంతఃకరణాన్ని ఆత్మగా భావిస్తాడు. సాంఖ్యుడు, "అహమర్థం ప్రకృతేః పరం స్వయం

ప్రకాశం స్వతంత్రమ్" - (ఆత్మ అనేది ప్రకృతికంటే విలక్షణమైనది, స్వయం ప్రకాశమైనది, స్వతంత్రమైనది) - అని భావిస్తున్నాడు. అయితే, ఆళ్వార్లు వారివలె జ్ఞానంలో కాలుష్యాన్ని పొందేవారు కారు. ఆత్మ భగవానునకు శేషం- అనే క్రమాన్ని తెలిసినవారైనందువల్ల **"అడియోమోడుమ్"** అని అంటున్నారు. కర్మఫలం కారణంగా సంభవించేవి ఆత్మను విడిచిపోయినా, విడిచిపోనిది దాస్యమే - అనే దానిని బాగా తెలిసినవారు ఆళ్వార్లు. అయితే, **"అడియేన్'** అని తమను మాత్రమే ఏకవచనంలో నిర్దేశించుకోకుండా **"అడియోమ్"** అనే బహువచనంలో పల్కడానికి ఏమి కారణం? అని అంటే, తాముమాత్రం ప్రత్యేకంగా ఉండి మంగళాశాసనం చేస్తే తమకు తృప్తి కలుగదు కనుక, ఆత్మలన్నిటికి దాస్యమనేది సాధారణం కనుక, మిగిలినవారికి ఈ భావన (అంటే- భగవానునకు తాము దాసులమనే భావన) లేకపోయినా, అందఱు భగవానునకు మంగళాశాసనం చేయవలసినవారు- అనే తమ అభి ప్రాయానుసారంగా మిగిలినవారినికూడా తమతో కలుపుకొని **"అడియోమ్"** అని బహు వచనంలో పల్కుతున్నారు, ఆళ్వార్లు.

(నిన్నోడుమ్) శేషత్వంకంటే భిన్నమైన శేషిత్వం మంగళాశాసనం చేయదగినది. కనుక, అందఱు కూడి ప్రేమతో మంగళాశాసనం చేసినా చాలని రీతిలో ఉంటుంది. (అందువల్ల దాసులమైన మావలె నీవు కూడా నీపట్ల మేము ప్రేమను కల్గి ఉండడానికి నిత్యంగా ఉండాలి- అని అంటున్నారు) **"నిన్నోడుమ్"** అనే పదం ద్వారా భగవానుని దివ్యాత్మస్వరూపాన్ని ఉద్దేశించి మంగళాశాసనం చేస్తున్నారు.

(పిరివిన్ఱి) - పరమాత్మ, జీవాత్మ- అనే రెండు నిత్యంగా ఉండేవి అయినట్లే ఆ ఇద్దఱికి మధ్యలో ఉండే సంబంధంకూడా నిత్యమే. అదికూడా తమ మంగళాశాసనంవల్లనే నిలుస్తుందని తలచి, **"పిరివిన్ఱి"** అని మంగళాశాసనం చేస్తున్నారు.

(ఆయిరమ్ పల్లాణ్డు)- కాలమనే తత్త్వం ఉన్నంతవరకు ఈ సంబంధం నిత్యంగా కొనసాగాలి- అని అంటున్నారు.

(వడివాయ్ ఇత్యాది)- "ఉండే అమంగళాలు పోవడంకోసం, లేని శుభాలు కలుగడంకోసం తన దయయే కారణంగా ఉండే లక్ష్మీదేవి (పిరాట్టి) **'అకలకిల్లేన్ ఇఱైయుమ్"** (క్షణం కూడా విడిచి ఉండలేను) (తిరువాయ్-6-10-10) అని ఒక్కక్షణం అయినా నన్ను విడచి ఉండలేనపుడు నాకు ఏ ఆపద అయినా కల్గుతుందా? ఎందుకోసం మీరు ఈవిధంగా భయపడుతున్నారు?" అని ఆళ్వార్లను

భగవానుడు ప్రశ్నించగా, "నీవు, లక్ష్మీదేవి కలసి ఉండే చేరిక ఏ లోటు లేకుండా నిత్యంగా కొనసాగాలి" అని మంగళాశాసనం చేస్తున్నారు.

(వడివాయ్) - "వడివు" అనే పదం వర్ణాన్ని లక్షిస్తుంది. లక్ష్మీదేవితో చేరి ఉన్నందువల్ల భగవానుని తిరుమేనిని కలిగే శోభ ఈ పదంచేత లక్షింపబడు తున్నది. **"అప్రమేయం హి తత్తేజో యస్య సా జనకాత్మజా"** (ఏ శ్రీరామునకు జనకరాజపుత్రి చెందినదో, ఆ శ్రీరాముని తేజస్సు అంతు లేనిది) (శ్రీరామా-ఆర-37-18) అని మారీచుడు పలికాడుకదా! "జనకమహారాజు పుత్రిక అయిన సీతాదేవిని తన కోసమే కల్గిఉండే తత్త్వమైన రామునితో యుద్ధం చేసి జయించాలని కోరుతున్నావా?" అని రావణునితో మారీచుడు పలికాడు కదా! **"శ్రద్ధయా దేవో దేవత్వమశ్నుతే"** (శ్రద్ధా- అనే పేరును కల సీతాదేవివల్లనే దేవుడైన భగవానుడు దేవత్వాన్ని పొందుతున్నాడు) (కాఠకమ్ -3-11) అని చెప్పబడింది కదా! అయితే, ఈమె వల్ల భగవానునకు ఉత్కర్ష కల్గితే, అతని శేషిత్వానికి భంగం కలుగదా! అని అంటే, కలుగదు. మాణిక్యం కాంతిచేత విలువగల్గినది అవుతున్నది- అని అంటే, ఆ కాంతికే విలువ; మాణిక్యానికి గొప్పతనం లేదు- అని చెప్పగలమా? పూవు సువాసనవల్లనే విలువ కల్గినది అవుతున్నది- అని అంటే, పూవుకు ప్రాధాన్యం లేకుండా పోతుందా? (మాణిక్యానికి కాంతివలె, పూవుకు సౌరభంవలె, భగవానునకు గొప్పతనాన్ని కల్గించే విశేషణమై లక్ష్మీదేవి అమరి ఉన్నది)

(వడివాయ్)- (భగవానునకు శోభను కల్గించే) కౌస్తుభమణి మొదలైన ఆభరణాలవంటిదై, అందువల్ల కల్గిన శోభ దీనివల్ల చెప్పబడుతున్నదని చెప్పవచ్చు.

(నిన్ వలమార్బినిల్) -సర్వాధికుడవైన నీ వక్షస్సులో కుడివైపు- అని అర్థం. సర్వయజ్ఞమయమై, యోగులచే ధ్యానింపదగినదై భగవానుని రూపం ఉంటుంది కదా!

(వలమార్బినిల్) - ఆలింగనం చేసికోవడానికి వీలుగా సమీపంలో ఉన్నదని భావం.

(వాழ్‌కిన్ఱ) -వక్షస్సులో ఉండడమే నిత్యమైన, భోగ్యమైన జీవనం - అనే విషయం తెలుపబడుతున్నది. ఆ వక్షస్సులో నిత్యనివాసం చేస్తూ ఉన్నా, **"ఇత్తైయుమ్ అకలకిల్లేన్"** అని భయపడే రీతిలోకదా ఆచోటుయొక్క (వక్షస్సు యొక్క) భోగ్యత ఉంటుంది.

(మఙ్గైయుమ్) -"యువతిశ్చ కుమారిణీ" (యౌవనపరువాన్ని కల్గినది, కౌమారవయస్సును కల్గినది) (బుక్.అష్ట-2-8-25) అని పల్కిన రీతిలో లక్ష్మీదేవి

యొక్క పరువాన్ని ఈ పదం తెల్పుతున్నది. **"యువా కుమారః"** (యువకుడు, కుమారుడు) అని అన్నట్లు రెండు విధాలైన అవస్థలు భగవానుకు ఉన్నాయి. ఈమెకు కౌమారదశవల్ల కలిగిన ముగ్ధత్వమే ప్రధానంగా ఉన్నది. అయితే, ఈమె యువతిగాకూడా ఎపుడైనా ఒక సమయంలో అవుతుంది. ఏవిధంగా ? అంటే, ఆ భగవానునితో కలిగే భోగప్రోతస్సులో (భగవానునితో కలిసి ఉండేటపుడు) ఈమెకు కలిగే అలసటకు అతడు చేయూత నివ్వవలసిన ఈమె ముగ్ధత్వాన్ని ఈ పదం తెల్పుతున్నది. **"మఱ్ఱైయుమ్"** (లక్ష్మీదేవికూడా) అనే పదంలోని సముచ్చయంవల్ల (చకారం చేత) మిగిలిన దివ్యదేవేరులు సూచింపబడుతున్నారని చెప్పవచ్చు. లేక, మంగళాలకు స్థానం అయిన లక్ష్మీదేవికూడా మంగళాశాసనం చేయదగినది- అనే విషయం తెలుపబడింది.

(పల్లాణ్డు) కాలమనే తత్త్వం ఉన్నంతవరకు భగవానుడు, పిరాట్టి- అనే ఇద్దరి కలయిక నిత్యంగా కొనసాగాలి- అని (ఈ పదంలో) ప్రార్థిస్తున్నారు.

(వడివార్ శోది వలత్తుత్తైయుమ్ శుడరాళ్యుమ్ పల్లాణ్డు) "ఈ కలయికకు ఏ హాని రాకుండా కాపాడడానికి రాతికోట కట్టినట్లుగా ఉండే శ్రీసుదర్శనం, పాంచజన్యాలను చూడండి!" అని భగవానుడు పలుకగా, "ఆ సుదర్శన పాంచజన్యాదులతో కూడిన చేరికకు ఏమి కీడు కల్గుతుందో!" అనే భయంతో వారికి మంగళాశాసనాన్ని చేస్తున్నారు.

(వడివార్శోది) - నల్లని మేఘంవంటి భగవానుని తిరుమేనిని శ్రీసుదర్శనం తన కాంతితో వ్యాపించే రీతి తెలుపబడుతున్నది. **"పురుషం కృష్ణపింగళమ్"** (పురుషుడనే పేరును కలవానిని, నల్లని పసుపుపచ్చని వర్ణాలు కలసిన పింగళ వర్ణాన్ని కలవానిని) (తైత్తి-నారా-12) అని చెప్పబడిన రీతిలో కదా అతని వర్ణం ఉంటుంది. (భగవానుని నీలవర్ణంతో శ్రీసుదర్శనంయొక్క కాంతిలోని పీతవర్ణం కలసి ఉన్నదని భావం) లేక, **"వడివార్శోది"** అనేదానికి తేజస్సుమూహాలుగా ఉండే రూపాన్ని కలవాడు (శ్రీసుదర్శనుడు)- అని కూడా అర్థాన్ని చెప్పవచ్చు.

(వలత్తుత్తైయుమ్ శుడరాళ్యుమ్ పల్లాణ్డు) - కుడివైపున ఎల్లప్పుడు వాసం చేసేవాడై, ఇతరులచే జయించడానికి సాధ్యం కానివాడై ఉండే శ్రీసుదర్శనంతో చేరి ఉండే కలయిక కొనసాగాలి- అని మంగళాశాసనం చేస్తున్నారు. భగవానుడు ఆళ్వార్ల భయాన్ని పోగొట్టడం కోసం ఆయుధమైన శ్రీసుదర్శనాన్ని రక్షగా దర్శింపజేయగా, ఆళ్వార్లు ఆ శ్రీసుదర్శనం యొక్క సౌందర్యాన్ని, కాంతిని చూచి

ఆభరణంగా భావించి, ఆ సుదర్శనానికి మంగళాశాసనం చేస్తున్నారు- అనేది **"ఆழியும்"** (సుదర్శనం కూడా) అనే సముచ్చయంచేత (**"ఉమ్"** అనే పదంచేత) తెలుపబడుతున్నది.

(పడైపోర్ పుక్కు ముழఙ్గుమ్ అప్పాఞ్చన్నియముమ్ పల్లాణ్డు) - "నా చేతిని ఏ సమయంలోను విడువకుండా ఉంటూ, తన కాంతితో శత్రువులను వధించే ఇతనిని చూడండి" అని భగవానుడు పాంచజన్యాన్ని చూపగా,

(పడైపోర్ పుక్కు ముழఙ్గుమ్) - సేనను కల యుద్ధంలో ప్రవేశించి ధ్వనించే- అని కాని, లేక, యుద్ధంలో ఆయుధంగా ప్రవేశించి ధ్వనించే- అని కాని అర్థాన్ని గ్రహించవచ్చు.

(ముழఙ్గుమ్) - **"స ఘోషో ధార్తరాష్ట్రాణాం హృదయాని వ్యదారయత్"** (ఆ పాంచజన్యధ్వని ధృతరాష్ట్రపుత్రుల హృదయాలను బ్రద్దలుచేసింది) (గీత-1-19), **"యస్య నాదేన మహతా బలహానిరజాయత"** (గొప్పదైన ఏ పాంచజన్యం యొక్క ధ్వనిచేత రాక్షసులకు బలహాని కల్గిందో) (వి.పు.5-21-29) అని పల్కిన రీతిలో శత్రువులు మట్టి కఱచేటట్లు, భక్తులు ఉజ్జీవించేటట్లుకదా శంఖంయొక్క ధ్వని ఉంటుంది. ఇటువంటి ధ్వని ఆழ్వార్లకు భయాన్ని కల్గించి, మంగళాశాసనం చేసేటట్లు ప్రేరేపించడానికి ఏమి కారణం ?" అని అంటే, "భగవానుని విరోధులకు, అతడు ఉండే చోటును చూపించేది ఈ ధ్వనియే కదా ! అందువల్ల భగవానునకు ఏ హాని కలుగకుండా ఉండాలి" - అని భయపడుతున్నారు.

(అప్పాఞ్చన్నియముమ్)- గడచిన పాశురంలో **"నిన్"** అని (ప్రత్యక్షంగా) మధ్యమపురుషలో పలుకగా, ఇక్కడ **"అప్పాఞ్చన్నియమ్"** అని పరోక్షంగా పల్కడంలో ఏమి కారణం? అని అంటే, తల్లి తన కుమారునకు చక్కగా అలంకారం చేసిన తరువాత, తనకంటి చూపు సోకినా దృష్టిదోషం తగులుతుందో! ఏమో ! అని తలచి, తన కుమారుని నిశితంగా గమనించి చూడడానికి కూడా జంకే రీతిలోనే, ఆழ్వార్లు కూడా భగవానుడు, పాంచజన్యం కలసి ఉండే చేరికలోని అందాన్ని తమ కన్నులతో చూస్తే ఎక్కడ తమ దృష్టి దోషం సోకుతుందో ! అని కళ్ళను మూసికొని, ముఖాన్ని తిప్పుకొని, **"అప్పాఞ్చన్నియమ్"** అని అంటున్నారు. లేక, ఆనాడు భారతసంగ్రామంలో ఏర్పడిన ఆపదకు ఇపుడు మంగళాశాసనం చేయాలని తలచి, **"అప్పాఞ్చన్నియముమ్ పల్లాణ్డు"** అని అంటున్నారని కూడా చెప్పవచ్చు.

ఈ రెండు పాశురాలు- **"ఓమ్ నమో నారాయణాయ"** అనే తిరుమంత్రం యొక్క అర్థాన్ని తెలుపుతున్నాయి. **"అడియోమోడుమ్"** అనేచోట **"ఓమ్"** అనే ప్రణవం యొక్క అర్థమైన జీవాత్మయొక్క శేషత్వం తెలుపబడింది. **"పల్లాణ్డు"** అనే మొదటి పదంతో **"నమః"** అనే పదంయొక్క అర్థం తెలుపబడింది. **"మల్లాణ్డ తిణ్తోళ్ మణివణ్ణా ! ఉన్ శేవడి"** అనే చోట భగవానుని వీర్యాది గుణాలు, తిరుమేని తెలుపబడినందువల్ల **"అడియోమోడుమ్, ఆళి, పాఞ్చశన్నియమ్"** అనే చోట్ల భగవానుని ఉభయవిభూతులు తెలుపబడినందువల్ల అక్కడ నారాయణపదంలోని అర్థం తెలుపబడింది. **"ఉన్ శేవడి శెవ్వి తిరుక్కాప్పు"** అనే పదం **"ఆయ"** అనే చతుర్థీవిభక్తి ద్వారా ప్రార్థించే కైంకర్యాన్ని తెల్పుతున్నది.

వాళాట్పట్టు నిన్నీరుళ్వీరేల్ వన్ద మణ్ణుమ్ మణముమ్ కొణ్మిన్
కూళాట్పట్టు నిన్నీర్కళై ఎఙ్గళ్ కుళువినిల్ పుకుతలొట్టోమ్
ఏళాట్కాలుమ్ పళిప్పిలోమ్ నాఙ్గళ్ ఇరాక్కతర్ వాళ్ ఇలఙ్గై
పాళాళాక ప్పడై పొరుతానుక్కు ప్పల్లాణ్డు కూఱుతుమే. 3

అవ : మూన్నామ్బాట్టు. **(వాళాళిత్యాది)** కీళ్నిరణ్డుప్పాట్టాలే - తామ్ తిరుప్పల్లాణ్డు పాడినార్; ఇనిమేల్, తమ్ముడైయ మఙ్గళాశాసనత్తాలే తమక్కు పర్యాప్తి పిఱవామైయాలే, **"చతుర్విధా భజన్తే మామ్"** ఎన్గిఱపడియే ఐశ్వర్యకైవల్య భగవచ్చరణార్థికళ్ మూవరైయుమ్ కూట్టిక్కొళ్వారాక నినైత్తు, అతిల్ మఙ్గళా శాసనత్తుక్కు భగవత్ప్రాప్తికామర్ ప్రత్యాసన్నరాకైయాలే అవర్కళై యుళ్ళైక్కిఱార్. **"ఏక స్స్వాదు నభు ఞ్జీత"** ఎన్గిఱ న్యాయత్తాలే - ఇమ్మఙ్గళాశాసనరసమ్ ఎల్లారుమ్ భుజిక్క వేణుమ్ ఎన్నుమ్ నినైవాలే అళైక్కిఱారెన్నుమామ్;- అవర్కళోడేకూడ మఙ్గళాశాసనమ్ పణ్ణుకై తమక్కు ధారకమాకైయాలే - ఎన్నుమామ్. **"అడియార్తఙ్గళ్ ఇన్బమికు పెరుఙ్గుళవు కణ్డు"** ఎన్నుమ్, **"అడియార్కళ్ కుళాఙ్గళై - ఉడన్ కూడువతు ఎన్నుకొలో!"** ఎన్నుమ్ కణ్ణాలే కాణ్గైయుమ్, అత్తిరళిలే పుకురుకైయుమ్ - ఇవై యెల్లామ్ ఉద్దేశ్యమాయిత్తే యిరుప్పతు.

మూడవపాశురం - అవతారిక :- **(వాళాళిత్యాది)** మొదటి రెండు పాశురాలతో పెరియాళ్వార్లు భగవానునకు తాము మంగళాశాసనం చేశారు. ఆళ్వార్లు. తాము మాత్రం మంగళాశాసనం చేస్తే తృప్తి చెందరు కనుక, మిగిలినవారినికూడా మంగళాశాసనం చేయాలని ఆహ్వానిస్తున్నారు. ఇక, రాబోయే పాశురాలలో. **"చతుర్విధా భజంతే మాం జనాస్సుకృతినోఽర్జున!, ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ**

పురుషర్షభ!" (అర్జునా! కోల్పోయిన సంపదను తిరిగి పొందగోరేవారు, తన ఆత్మనే అనుభవించాలని కోరేవారు- అంటే- కేవలులు, భగవానుడైన నన్నే పొందాలని కోరేవారు- అని నాల్గు విధాలుగా పుణ్యం చేసినవారు నన్ను అర్థిస్తున్నారు) (గీత-7-16) అని శ్రీకృష్ణుడు పలికాడు. అందువల్ల భగవానుని ప్రార్థించే ఐశ్వర్యార్థులు, ఆత్మానుభవాన్ని కోరే కేవలులు, భగవానుని పొందగోరే భగవత్ప్రాప్తి కాములు- అనే మూడు విధాలైనవారిని భగవన్మంగళాశాసనాన్ని చేయడంకోసం పిలువగోరిన పెరియా*ళ్వా*ర్లు, మిగిలినవారికంటే, భగవానుని పొందగోరే భగవత్ప్రాప్తికాములు భగవానునకు చాలా దగ్గరివారు కనుక, వారిని ముందుగా పిలుస్తున్నారు. **"ఏకః స్వాదు న భుంజీత"** (భోగ్యమైన వస్తువును ఒంటరిగా భుజించరాదు) (మహా భారతమ్- విదురనీతి) అని చెప్పబడినందువల్ల, ఈ మంగళాశాసనంలోని భోగ్యతను అందఱు అనుభవించాలి- అనే ఉద్దేశ్యంతో మిగిలినవారినికూడా ఆహ్వానిస్తున్నారు- అని కూడా గ్రహించవచ్చు. వారితో కూడా కలసి మంగళాశాసనం చేయడం తమకు ధారకం కనుక (తమకు సత్తను కల్గించేది కనుక) వారిని కూడా పిలుస్తున్నారని చెప్పవచ్చు. **"అడియార్తఙ్గళ్ ఇన్బమిగు పెరుమ్ కు*ళా*ము కణ్డు"** (భక్తుల ఆనందంతో నిండిన గొప్ప సమూహాన్ని చూచి) (పెరుమాళ్ తిరు-1-10) అని కులశేఖరా*ళ్వా*ర్లు పల్కిన రీతిలో, **"అడియార్కళ్ కు*ళా*ఙ్గళ్ ఉడన్ కూడువతు ఎన్నుకొలో!"** (భక్తుల సమూహంతో ఏనాడో కదా చేరడం) (తిరువాయ్ మొ*ళి*-2-3-10) అని నమ్మా*ళ్వా*ర్లు పల్కిన రీతిలో, భక్తులను కళ్ళార దర్శించడం, వారి సమూహంలో చేరడం- కోరదగినవై కదా ఉంటాయి.

వ్యా : (వా*ళా*ళ్) ఎన్ఱ - నిరతిశయసుఖరూపమానవృత్తియై చ్చొల్లుకిఱతు. వ్యతిరిక్తవిషయఙ్గళ్ అడిమై దురారాధమాకైయాయ్, దుశ్శకమాకైయాలుమ్, అత్యల్పఫలమాకైయాలుమ్, దుఃఖరూపమాయిఱే యిరుప్పతు. "సర్వం పరవశం దుఃఖమ్", "సేవా శ్వవృత్తిః" ఎన్నక్కడవతిఱే. ఇవ్విషయన్దన్నిలుమ్ ప్రయోజనాన్తరపరరాయి*ళా*ర్ందాల్ ఫలమ్ బన్ధకమాకైయాలుమ్, అనన్యప్రయోజనరోపాతి అనవరత భావనైయుమ్ అన్తిమప్రత్యయముమ్ వేణ్డుకైయాలుమ్ దుఃఖప్రాయమాయిరుక్కుమ్; సాధనాన్తరనిష్ఠనుక్కుమ్ కర్తవ్యబుద్ధియాలే రసమిల్లై. ఇక్కుఱైకళ్ ఒన్ఱు మిన్ఱిక్కే, ప్రాప్తవిషయత్తిలే తన్నై ప్పేణాతే పరసమృద్ధియై ఆశాసిక్క, సర్వనిరపేక్షనాన ఈశ్వరన్ ఇత్తై క్కణ్డు "ఇతొరు ప్రేమస్వభావమిరున్దపడి యెన్!" ఎన్ఱ ప్రీతనాక, ఇవనుక్కు అన్ద ప్రీతియే పురుషార్థమాయిఱే యిరుప్పతు.

(పట్టు) ఎన్ఱతు- "ఉవర్ క్కడలిల్ ముత్తు ప్పట్టతు"ఎన్నుమాపోలే. "నాన్,

ఎనక్కు" ఎన్టిరుక్కిఱ సంసారత్తిలే భగవత్సమృద్ధియై ఆశాసిక్కుమ్బడి కైయుళ్ళిన్దిరు ప్పార్ శిలరై ప్పెఱుకైయావతు అలభ్యలాభమెన్నుమిడమ్ తోన్ఱ్ఱ అరుళిచ్చెయ్ కిఱార్.

(నిన్టీర్) వాయుపరవశమాయ్ త్తిరికిఱ తృణమ్బోలే, కర్మపరతన్త్రనాయ్ త్తిరికిఱ సంసారిచేతననుక్కు భగవత్ జ్ఞానపూర్వకమాక తత్సమృద్ధియై ఆశాసిక్క ప్పెన్ఱ్ఱాలిలే స్థితియుణ్డావతు.

(ఉళ్ళీరేల్) "స మహాత్మా సుదుర్లభః" ఎన్ఱు- అనన్యప్రయోజనరై క్కిడైయా తెన్ఱు సర్వేశ్వరన్ కైవిట్ట సంసారమాకైయాలే మఱ్ఱళాశాసనత్తుక్కు ఆళ్ తేట్టమాయిలే యిరుప్పతు. నాగపాశత్తినన్ఱు అడైయ మోహిత్తుక్కిడక్క, తిరువడియుమ్, శ్రీవిభీషణాళ్వానుమ్ "ప్రాణనుడైయారుణ్డో!" ఎన్ఱు తేడినాళ్వోలే, సంసారత్తిల్ స్వరూపజ్ఞానముడైయార్ తేట్టమాయిలే యిరుప్పతు. ఇన్ద యది శబ్దత్తాలే- సంసారత్తిల్ వైష్ణవత్వమ్ దుర్లభమెన్ఱతాయ్త్తు.

అనన్యప్రయోజనరాన వైష్ణవర్కళుమ్ "నమ్మై విరుమ్బువార్ శిలరుణ్డావతే!" ఎన్ఱు సన్నిహితరాక;

(వన్ద) అవర్కళుడైయ స్వరూప స్వభావమ్ ఆరాయ్వతఱ్కు మున్బే అవర్క ళోడే కలన్ద కొడునిఱ్ఱవేణ్డుమ్బడియాన త్వరై శొల్లుకిఱతు.

(మణ్ణుమ్ మణముమ్ కొణ్మిన్) ఎన్గిఱార్. మణ్ణుక్కుమ్, మణత్తుక్కుమ్ ఉరియార్ అన్తరఙ్గరాన అడియారిత్తే. అడిమైవిలైయోలై ఎళుతుమ్బోతుమ్ "మణ్ణుక్కుమ్ మణత్తుక్కుమ్ ఉరియనాక వేణుమ్" ఎన్టిత్తే ఎళుతువతు. మణ్ణావతు- స్వామిక్కు ఒరు మఱ్ఱళముణ్డానాల్ అఱ్ఱుకారవ్రణత్తుక్కు ప్పుళుతి మణ్ శుమక్కై; అన్ద న్యాయత్తాలేయిత్తే నమ్ ఆళ్వార్కళుక్కు ఇతు కృత్యమాకిఱతు. మణమావతు - అన్ద క్కల్యాణత్తుక్కు త్తాన్ అభిమానియాయిరుక్కై. ఇవ్విరణ్డుమ్- సర్వశైఱ్కర్యత్తుక్కుమ్ ఉపలక్షణమ్. "కొణ్మిన్"ఎన్ఱత్తాల్ - అడిమై శెయ్యుమిడత్తిల్ కిడన్దాయి కణ్డేఱుకై యన్టిక్కై శిలర్ తరక్కొళ్ళవేణుమ్ - ఎన్తైయుమ్; తరుమవర్కళుమ్ "ఉఱ్ఱళతాన అడిమైయై నీఱ్ఱళ్ స్వీకరియుఱ్ఱోళ్" ఎన్ఱు శిరియతాక క్కొడుక్కక్కడవర్ కళ్ ఎన్తైయుమాకిఱ శాస్త్రార్థత్తైయుమ్ వెళియిడుకిఱతు.

(కూళాళిత్యాది) ఇవర్ అళైత్త వాశి యఱియాతే ప్రయోజనాన్తరపరర్ అడైయ ప్పుకుర త్తొడఙ్గిన్ఱనర్. అవర్కళై నిషేధిక్కిఱార్. "కూళాళ్" ఎన్ఱు - శోన్ఱనుక్కాక ఆరేనుక్కుమ్ తన్నై ఎళుతిక్కొడుక్కై; ఇతు ప్రయోజనాన్తరపరర్క్కుమ్ ఉపలక్షణమ్.

తన్నై "భగవద్దాస్యైకభోగన్" ఎన్నుమిడమఱియాతే, ప్రయోజనాన్తరజ్ఞళై క్కుఱిత్తు అవన్తన్నైయే ఆశ్రయిక్కిఱార్కళిత్తే. "కూఴాళ్" ఎన్ఱు అనన్యప్రయోజనరాయిళ్ళిన్ఱు, ప్రయోజనాన్తరజ్ఞళై వేణ్డిక్కొళ్ళుమ్ ఇరుకరైయరై చ్చొల్లుకిఱతెన్ఱుమామ్. "పట్టు" ఎన్గిఱతు-అకప్పట్టు-ఎన్ఱపడి. అతావతు-బన్ధకమాకైయాలే స్వరూపవిరోధియాయ్ అనర్థత్తై ప్పణ్ణుమెన్ఱుమత్తాలే శొల్లుకిఱతు.

(నిన్ఱీర్కళై) బహువచనత్తాలే - "ఉళ్ళీరేల్" ఎన్ఱ తేడవేణ్డాతే, పార్త్త పార్త్త విడ మెఱ్ఱుమ్ ప్రయోజనాన్తరపరరాయిరుక్కై. "ఎఱ్ఱళ్ కుఴూ" ఎన్ఱు - ఇత్తిరళుక్కుణ్డాన వ్యావృత్తి తోన్ఱ్ఱ అరుళిచ్చెయ్కిఱార్. దేహాత్మాభిమానికళ్, దేవతాన్తరప్రవణర్, ఇవ్విషయన్దన్నిల్ పుకున్ద ప్రయోజనాన్తరజ్ఞళై అపేక్షిప్పార్, అనన్యప్రయోజనరాయ్, సాధనాన్తరజ్ఞళిలే అన్యపరరాయిరుప్పారార్ - ఆకిఱ తిరళ్కళ్ ఎల్లావన్ఱ్ఱిలుమ్ వ్యావృత్తమాయున్నో ఎఱ్ఱళ్ తిరళిరుప్పతు - ఎన్గిఱార్

(పుకుతలొట్టోమ్) "ఆరే పుకువార్!" ఎన్ఱు ప్రార్థిక్కిఱ ఇవర్, నిర్దయరైప్పోలే "పుకురవొట్టోమ్" ఎన్బానేన్? ఎన్గిల్; వసిష్ఠన్ పరమదయాళువానాలుమ్, చణ్డాళనై అగ్నికార్యత్తిలే కూట్టిక్కొళ్ళానిఱే. ఇత్తాల్ - అనన్యప్రయోజనర్క్కు ప్రయోజనాన్తర పరరోట్టై సహవాసమ్ అసహ్యమాయిరుక్కు మెన్ఱతాయ్త్తు.

ఎఱ్ఱళ్ తిరళిఱ్ఱాట్టిలుమ్ ఉఱ్ఱళ్ తిరళుక్కు వాశిఎన్? ఎన్గిల్,

(ఏఴాట్కాలుమ్ పఴ్ఱిప్పిలోమ్ నాఱ్ఱళ్) ఎన్గిఱార్. "ఏఴాళ్" ఎన్ఱు- తమక్కు క్కీఴే ఒరు మూన్ఱుమ్, మేలే ఒరు మూన్ఱుమ్, తాముమాక ఏఴు పడియై చ్చొల్లుకిఱతు. ఇస్సముదాయత్తై ప్పన్ఱ్ఱి, శాస్త్రజ్ఞళ్ "సప్త సప్త చ సప్త చ" ఎన్ఱు - ఇన్ద ఏఴైయుమ్, ఇతుక్కు క్కీఴే ఓరేఴైయుమ్, ఇతుక్కు మేలే ఓరేఴైయుమ్, ఆక - ఇరుపత్తొరుపడికాలై చ్చొల్లుకిఱతు. "దశ పూర్వాన్ దశాపరాన్ ఆత్మానఞ్చైక వింశతిం పఙ్క్తిఞ్చ పునాతి" ఎన్ఱు ముఖభేదేన శాస్త్రమ్ శొల్లిన్ఱ్ఱు. "ఏఴాట్కాలుమ్" ఎన్గిఱ శబ్దమ్ ఇవ్వళవై నినైనిక్కిఱతు. ఇత్తాల్- ఒరు సన్తానత్తిలే ఒరువన్ అనన్యప్రయోజననానాల్, అవనై ప్పన్ఱ్ఱి, భగవత్ప్రభావమ్ సమ్బన్ధిసమ్బన్ధికళళవుమ్ శెల్ల క్కీఴుమ్ మేలుమ్ వెళ్ళమిడుమెన్గిఱతు.

(పఴ్ఱిప్పిలోమ్) విషయాన్తరప్రావణ్యమెన్న, దేవతాన్తరభజనమెన్న - ఇవై దూరతో నిరస్తమాకైయాలే, పతర్కూట్టి త్తూన్ఱ్ఱ వేణ్డా; ఇని అనన్యప్రయోజనరాయ్ అనన్యసాధనరాయిరుప్పార్క్కు ప్పఴ్ప్పావతు- ప్రయోజనాన్తరపరతైయుమ్, సాధనాన్తరపరతైయుమిఱే; అవన్ఱై యుడైయోమల్లోమ్ - ఎన్గిఱార్.

(నాఙ్గళ్) "ఎఙ్గళ్ కుழు" ఎన్నపోతై చ్చెరుక్కుప్పోలే, భగవద్విషయీకారత్తాల్ వన్ద శెరుక్కు త్తోన్ఱ చ్చొల్లుకిఱారిఱే.

ఉఙ్గళ్ స్వరూపమ్ నీఙ్గళ్ శొన్నవళవిలే విశ్వపిత్తిరుక్కుమత్తాల్ యళవుడైయో మల్లోమ్; ఉఙ్గళ్ వృత్తివిశేషత్తైక్కొణ్డు ఉఙ్గళై యఱియవేణుమెన్న; అతు నీఙ్గళఱియుమ్ పుడైయల్ల. ఎఙ్గనే? యెన్నిల్, ఒరు కార్యప్పాడాక ఉళ్ళ అమఙ్గళఙ్గళ్ పోక మఙ్గళాశాసనమ్ పణ్ణుమ్బడియాతల్, ఇల్లాత మఙ్గళఙ్గళ్ ఉణ్డాక వేణుమెన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణుతల్ శెయ్యుమళవిఱే నీఙ్గళఱివతు. మున్బు వృత్తమాయ్ క్కழిన్ద శెయలుక్కు ఇట్టిరున్ద వయిఱు పిడిక్కుమ్ తిరళ్కాణ్ ఎఙ్గళతు.

(ఇరాక్కతర్ వాழిలఙ్గై) దుర్వర్గమ్ కళిత్తు వర్తిక్కుమ్ దేశమ్. పుఱమ్బే పోయ్ పరహింసై పణ్ణి, కుழవిక్కూడుపోలే తిరణ్డు, కడలైయుమ్ మతిళైయుమ్ అరణాక్కి, అమణక్కూత్తు అడిక్కుమ్ దేశమెన్ఱై.

(ఇలఙ్గై పాழాళాక) లఙ్కైయిల్ ఆళ్ పాழామ్బడియాక. ఇలఙ్గైతాన్ విభీషణవిధేయమిఱే. ఇని, "న నమేయమ్" ఎన్ఱ రావణనైయుమ్, అవనుడైయ అతిక్రమత్తుక్కు త్తుణైయాన రాక్షసరైయు మழియచ్చెయ్తు, "శ్మశానసదృశీ భవేత్" ఎన్ఱు పిరాట్టి అరుళిచ్చెయ్తపడియే అవ్వూరై మూలైయడియే పోమ్బడిపణ్ణినాన్.

(పడై పొరుతానుక్కు) ఇప్పడి శెయ్తతు ఈశ్వరత్వప్పిడారాన సఙ్కల్పత్తా లన్ఱిక్కే, ఎతిరికళముు మార్విలే తైక్కుమ్బడి పొరుతవనుక్కు.

(పల్లాణ్డు కూఱుతుమే) అప్పోతు కైయుమ్ విల్లుమాయ్ చ్చీఱి చ్చివన్దు ఎతిరికళ్మేలే వ్యాపరిక్కుమ్బోతై ఆకర్షకమాన వడివழకుక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణిప్పోరువోమ్ శిలర్ కాణ్ నాఙ్గళ్ - ఎన్గిఱార్. "రాఘవార్థే పరాక్రాన్తాः న ప్రాణే కురుతే దయామ్" ఎన్గిఱపడియే అక్కాలత్తిల్ ముతలికళుక్కు అముుక్కు ఇఱాయ్క్క ప్పణి పోరుకైయాలే అక్కాలత్తిలే మఙ్గళాశాసనమ్ పణ్ణువారై ప్పెన్ఱోన్ఱ తిఱై; "పిరాట్టి పిరిన్దపోతే నమ్ కుడియిరుప్పు ప్పెన్ఱోమ్" ఎన్గిఱ ప్రీతియాలే బ్రహ్మాదికళ్ అన్యపరరానార్కళ్. అక్కాలత్తిల్ మఙ్గళాశాసనమ్ పణ్ణప్పెఱాత కుఱై తీర ఇన్ఱు ఇరున్దు మఙ్గళాశాసనమ్ పణ్ణువోమ్ శిలర్ కాణ్ నాఙ్గళ్ - ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(వాழాళ్)** ఈ పదం అంతు లేని సుఖమే మూర్తీభవించిన వృత్తిని (కార్యాన్ని- కైంకర్యాన్ని) తెల్పుతున్నది. భగవానుని తప్ప మిగిలిన విషయాలకు (వ్యక్తులకు) సేవచేయడం సులభంగా చేయదగినది కాదు- అయినందువల్ల,

చాలా కఠినమైనందువల్ల, దానివల్ల కలిగే ఫలంకూడా చాలా పరిమితమైనది అయినందువల్ల అది దుఃఖరూపంగానే ఉంటుంది. **"సర్వం పరవశం దుఃఖమ్"** (ఇతరులకు వశమై ఉండడం అంతా దుఃఖమయమే'') (మనుస్మృతి-4-160) అని, **"సేవా శ్వవృత్తి రాఖ్యాతా తస్మాత్తాం పరివర్జయేత్"** (ఇతరులకు సేవచేయడం కుక్క చేసే పనివంటిది- అని చెప్పబడింది. అందువల్ల దానిని విడచిపెట్టాలి) అని చెప్పబడింది కదా ! భగవానునకు కైంకర్యం చేసేటపుడు కూడా అన్యప్రయోజనసిద్ధికోసం కైంకర్యం చేస్తే, అందువల్ల కలిగే ఫలం మనలను ఈలౌకిక జీవనంలోనే కట్టిపడవేయడానికి కారణమవుతుంది. అంతేకాక, అన్యప్రయోజనాన్ని ఆశించనివారివలె (ఉపాసకులవలె) వీరుకూడా భగవానుని నిరంతరం భావించడం, మరణకాలంలో భగవానునే స్మరించడంవంటివానిని అవశ్యం చేయవలసి ఉంటుంది. ఈ కారణాలవల్ల (అన్యప్రయోజనసిద్ధికోసం భగవానునకు సేవ చేయడంకూడా) దుఃఖప్రాయంగానే ఉంటుంది. భగవానుని కరుణను పురస్కరించుకొని అతనిని పొందగోరకుండా, తమ ప్రయత్నంతోనే అతనిని పొందగోరేవారికి కూడా తమ ప్రయత్నాలను క్లేశపడి చేయవలసి వస్తుంది కనుక, అవి దుఃఖమే కల్గిస్తాయి. ఈ కొఱతలు ఏమీ లేకుండా, భగవానునకు మంగళా శాసనాన్ని చేసేవారు, తమకోసం దేనినీ ఆశించకుండా, తమకు ప్రాప్తశేషి అయిన భగవానునకు మంగళం కలగాలని ఆశాసిస్తే, దేనినీ ప్రతికృతిగా ఎదురు చూడని భగవానుడు కూడా దీనిని చూచి- "వీరికి నాపై ఎంత ప్రేమ!" అని ఆనందాన్ని పొందుతాడు. ఆ ఆనందమేకదా మంగళాశాసనాన్ని చేసేవానికి పురుషార్థం.

(పట్టు) ఈ పదం "ఉప్పు సముద్రంలో ముత్యం లభించింది'' అని అనడం వంటిది (దుర్లభమైనది దొరికింది- అని అనడం వంటిది) అంటే- ప్రతిఒక్కరు "నాకు, నాది'' అని కోరే ఈ లోకంలో భగవానునకు మంగళాన్ని కోరేవారిని కొందఱిని పొందడం చాలా దుర్లభం- అనే భావం స్ఫుటించేటట్లుగా ఆళ్వార్లు **"పట్టు"** అని అంటున్నారు.

(నిన్నీర్) గాలిలో ఎగిరే గడ్డిపఱకవలె, కర్మఫలంవల్ల పరతంత్రుడై తిరిగే సంసారి జీవునకు యాదృచ్ఛికంగా భగవత్‌జ్ఞానపూర్వకంగా ఆ స్వామికి మంగళాశాసనం చేయాలి- అనే భావంకూడా కల్గితే కదా స్థితి (స్థైర్యం) కల్గుతుంది.

(ఉళ్ళీరేల్) - ఉజ్జీవించాలనే ఆశను కలవారు ఎవరైనా ఉన్నట్లయితే - అని అంటున్నారు. **"బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే, వాసుదేవస్సర్వ**

మితి స మహాత్మా సుదుర్లభః" (పలు జన్మల తరువాత జ్ఞాని వాసుదేవుడే నాకు సమస్తం- అనే భావనతో ఉపాసిస్తాడు. అటువంటి జ్ఞాని దొరకడం చాలా చాలా అరుదు) (గీత-7-19) అని అతడే పల్కిన రీతిలో, భగవానుడే సమస్తం అని భావించేవారు లభించడం అరుదు - అని సర్వేశ్వరుడే ఆశ వదలిన (చేయివిడచిన) లోకం కనుక, మంగళాశాసనం చేయడానికి వ్యక్తులను అన్వేషించవలసినట్లుగాకదా ఈలోకం ఉంటుంది. లంకలో సంభవించిన యుద్ధంలో నాగపాశంచేత (నాగపాశ సందర్భంలో అందఱు మోహాన్ని పొందలేదు కనుక, బ్రహ్మాస్త్రంచేత - అని అరుంబద వివరణం) కట్టుబడి, అందఱు మోహాన్ని పొందినపుడు, "ఎవరైనా ప్రాణాలతో మిగిలి ఉన్నారా?" అని హనుమంతుడు, విభీషణుడు వెదకినట్లుగా, ఈ లోకంలో యథార్థజ్ఞానంతో మంగళాశాసనాన్ని చేసేవారిని అన్వేషించి పట్టుకోవలసిన స్థితికదా ఉన్నది. **"ఉళ్ళీరేల్"** అని అన్నందువల్ల, వైష్ణవత్వం ఈ లోకంలో చాలా దుర్లభం- అని తెలుపబడింది.

అనన్యప్రయోజనులైన శ్రీవైష్ణవులు (భగవద్భక్తులు) కూడా "మనలను కోరేవారే కొందఱు ఉన్నారు కదా !" అని తలచి ఆళ్వార్ల దగ్గరకు రాగా,

(పన్ను) - వారి, స్వరూపం, స్వభావం చూడడానికి ముందే వారితో కలసికొని ఉండాలనే త్వరను ఈపదం తెల్పుతున్నది.

(మణ్ణుమ్ మణముమ్ కొణ్మిన్)- అని అంటున్నారు. మన్నుకు, కల్యాణానికి సంబంధించిన దగ్గరివారు భక్తులు (దాసులు) కదా ! దాస్యాన్ని గూర్చి క్రయపత్రం వ్రాసేటపుడు **"మణ్ణుక్కుమ్ మణత్తుక్కుమ్ ఉరియ నాకవేణుమ్"** అనికదా వ్రాస్తారు. **"మణ్"** అంటే- స్వామికి ఏదయినా ఒక శుభం జరిగితే అపుడు అంకురార్పణంకోసం పుట్టమన్ను మోయడం. ఈ మన్నును మోసేవారు యజమానికి చాలా దగ్గరివారైన- ఆంతరంగికులైన సేవకులై ఉంటారు. అందువల్లనే, విష్వక్సేనులు మొదలైనవారు ఈ సేవను చేస్తారు. (అంకురార్పణకు **"ఆళ్వార్ తిరునాళ్"** అని కదా ప్రసిద్ధి- అని అరుంబదవివరణం) ఆ రీతిలోనే మన పెరియాళ్వార్లకు ఇది కృత్యమైనది. **"మణమ్"** అంటే- ఆ శుభకార్యం తనకే జరుగుతున్నట్లుగా ఆనందించడం. ఈ రెండు **("మణ్ణుమ్ - మణముమ్")** అని కైంకర్యాలకు ఉపలక్షణం (గుర్తు). భూమిపై పరుండిన ఏనుగు పైకి మనమే ఎక్కితే, అది మనలను కిందకు పడదోసే ప్రమాదం ఉన్నది. ఆ విధంగా కాకుండా ఏనుగు అంగీకారంతో దానిపైకి ఎక్కడంకదా తగినది. అదే రీతిలో కైంకర్యం

కూడా- కొందఱిచే నియమింపబడి దానిని మనం పొందాలి- అనే విషయం, ఆ రీతిలో నియమించేవారుకూడా "మీకైంకర్యాన్ని మీరే పొందండి" అని తగిన రీతిలో ఇవ్వాలి- అనే శాస్త్రార్థం. **"కొణ్మిన్"** (గ్రహించండి) అనే ప్రయోగంద్వారా వ్యక్తం చేయబడింది.

(కూళ్ళాళ్ పట్టు నిన్ఱీర్ కళైఎఙ్గళ్ కుళువినిల్ పుకుదలొట్టోమ్)- పెరియాళ్వార్లు ఆహ్వానించినది. అన్యప్రయోజనాలను ఆశించనివారిని మాత్రమే- అనే వ్యత్యాసం తెలియకుండా, అన్యప్రయోజనాన్ని ఆశించేవారు అందఱు వచ్చి వారితో కలువడానికి ప్రయత్నించారు. అపుడు వారిని ఆళ్వార్లు అడ్డుకొంటున్నారు. **"కూళ్ళాళ్"** అనే పదం కూడుకోసం తనను ఎవరికైనా అమ్ముకొన్నవానిని తెల్పుతుంది. అన్యప్రయోజనాలను ఆశించేవారినికూడా ఇది తెల్పుతుంది. భగవానునకు కైంకర్యం చేయడమే ఫలంగా కలవాడు తాను- అనే విషయాన్ని తెలియకుండా, అన్యప్రయోజనాలకోసం భగవానుని అర్థించేవారుకదా వీరు !- **"కూళ్ళాళ్"** అనేపదం అన్యప్రయోజనాలను ఆశించనివారివలె భగవానునివద్దకు వచ్చి, తరువాత అన్యప్రయోజనాలను ప్రార్థించేవారిని **("ఇరుకైయర్")** తెల్పుతున్నదనికూడా చెప్పవచ్చు. **"కూళ్ళాళ్ పట్టు"** అనేటపుడు **"కూళ్ళాళ్"**అనే పదం "చిక్కుకొని" అనే అర్థాన్ని ఇస్తుంది. అంటే- కూడులోని ఆశ జీవాత్మను ఈ లౌకికజీవనంలో కట్టి పడవేస్తుంది కనుక, జీవాత్మయొక్క స్వభావానికి తగనిదై, చెడ్డను కల్గిస్తుంది - కనుక **"శోన్ఱిన్ ఆశైయిల్- అకప్పట్టు"** (కూడులోని ఆశలో చిక్కుకొని) - అని చెప్పబడింది.

(నిన్ఱీర్కళై) - **"నిన్ఱీర్కళ్"** (ఉన్నవారు) అని అంటూ బహువచనంలో ప్రయోగించినందువల్ల, పూర్వం **"ఉళ్ళీరేల్"** అన్యప్రయోజనాన్ని ఆశించనివారిని అన్వేషించినట్లుగా, అన్వేషించనక్కరలేకుండా, చూచిన చోట అంతా అన్యప్రయోజనాలను కోరేవారే నిండి ఉన్న రీతి తెలుపబడింది. **"ఎఙ్గళ్ కుళు"**- (మా సమూహం) అని అంటూ మిగిలిన వారికంటే తమ సమూహానికి ఉండే వైలక్షణ్యం స్ఫురించేటట్లుగా ఆళ్వార్లు అనుగ్రహిస్తున్నారు. దేహాన్నే ఆత్మగా భావించేవారు, అన్యదైవాలను కొలిచేవారు, భగవానునివద్దకు వచ్చినా, అన్యప్రయోజనాలను అర్థించేవారు, భగవానుని పొందడానికి అతని కరుణనే ఉపాయంగా గ్రహించకుండా వేఱు సాధనాల ద్వారా భగవానుని పొందాలని కోరేవారువంటి అందఱి సమూహాల కంటే భిన్నమైనదిగా వీరి సమూహం ఉంటుంది కదా- అని అంటున్నారు.

(పుకుదల్ ఒట్టోమ్) - "ఎవరైనా మా సమూహంలోనికి చేరుతున్నారా?"

అని కోరే వీరు జాలిలేనివారివలె "చేరనివ్వము" **(పుకుదల్ ఒట్టోమ్")** అని ఎందుకు అంటున్నారు? అని అంటే, వశిష్ఠుడు చాలా దయను కలవాడైనా, తాను చేసే యాగకార్యాలలో యోగ్యత లేనివారిని అనుమతించడుకదా! కనుక, అనన్య ప్రయోజనులకు, అన్యప్రయోజనాలను కోరేవారితో సంబంధం సహించరానిది- అనే విషయం తెలుపబడింది.

"మా సమూహంకంటే లోకంలోని సమూహానికి ఉండే వైలక్షణ్యం ఏమి?" అని అంటే-

(ఏళ్గాట్కాలుమ్ పళ్ళిప్పిలోమ్ నాజ్గళ్) - అని అంటున్నారు. **"ఏళ్గాళ్"** అని, తమకు ముందు మూడు తరాలు, పైన మూడు తరాలు, తాము కలసి ఏడు తరాలను ప్రస్తావిస్తున్నారు. ఈ సముదాయాన్నిగూర్చి శాస్త్రాలు కూడా **"సప్త సప్త చ సప్త చ"** అని అంటూ ఈ ఏడు తరాలు, దీనికి ముందు ఏడు తరాలు, తరువాత ఏడు తరాలు- మొత్తం ఇరవై ఒక్క తరాలను చెబుతున్నది. **"దశ పూర్వాన్ దశ పరాన్ ఆత్మానం చైకవింశతిం పంక్తిం చ పునాతి"** (తనకు ముందు పదిమంది, తనకు తరువాత పదిమంది, తాను - మొత్తం ఇరవై ఒక్కమందిని పావనం చేస్తున్నాడు) **(బోధాయన గృహ్యసూత్రమ్)** అని ఈ అర్థాన్నే వేఱు రీతిలో శాస్త్రం తెల్పుతున్నది. **"ఏళ్గాట్కాలుమ్"** అనే పదంతో ఇంత అర్థం చెప్పబడుతున్నది. దీనిచేత ఒక కులంలో ఒకడు అన్యప్రయోజనాన్ని ఆశించనివాడైతే, తన్మూలంగా భగవానుని కరుణ అతనితో సంబంధాన్ని కల్గిన అందఱివద్దకు- కిందవారికి, పైవారికి అందఱి వద్దకు ప్రవహిస్తుంది- అనే విషయం తెలుపబడింది.

(పళ్ళిప్పిలోమ్) - లౌకికవిషయాలలోని ప్రావణ్యం (ఆసక్తి), అన్యదేవతా సమాశ్రయణం- అనేవి ఇతఃపూర్వమే నిరసింపబడిన విషయాలు కనుక, వాటిని ఇపుడు దోషాలని అనడం చెత్త కుప్పను చేర్చి పారబోసినట్లవుతుంది. అందువల్ల ఇపుడు అవి చెప్పబడడంలేదు. అనన్యప్రయోజనులై ఉండేవారికి గల దోషం ఏమంటే- అన్యప్రయోజనాలను ఆశించడం, అన్యసాధనాలను పరిగ్రహించడమే- అటువంటివానిని కల్గినవారము కాము- అని అంటున్నారు.

(నాజ్గళ్) - "ఎజ్గళ్ కుఱు" (మా సమూహం) అని పల్కినపుడు గర్వంతో పలికేటట్లే, భగవానుని దయను పొందినదువల్ల కల్గిన గర్వంతో **"నాజ్గళ్"** అని అంటున్నారు.

"మీ స్వభావాలనుగూర్చి మీరు పలుకగానే మేము నమ్మబోము. మీరు చేసే

పనులను బట్టి మేము మిమ్ములనుగూర్చి తెలిసికోవాలి'' అని భగవానుడు అనగా, దానికి పెరియాళ్వార్లు, "అది మీరు తెలియలేనిది. ఎందుకు ? అంటే, ఒక ప్రయోజనాన్నిగూర్చి ప్రయత్నించేటపుడు సంభవించే అమంగళాలు పోవాలి- అని కాని, లేక, లేని మంగళాలు కలగాలి- అని కాని మంగళాశాసనం చేయడమే మీరు తెలియగలరు. మేము అయితే, గడచిన కార్యాలనుగూర్చికూడా ఇపుడు భావించి అస్థానే భయ శంకను పొంది, మంగళాశాసనం చేసేవారి సమూహం కదా మాది'' అని అంటున్నారు.

(ఇరాక్కదర్ వాళ్ ఇలఙ్గై) దుష్టులైన రాక్షసులు, గర్వంతో నివసించే దేశం. కందిరీగగూడులోని కందిరీగలు ఇతరులను బాధించి, తన గూడులో రక్షణగా దాగుకొని (మఱుగుపడి) ఉండేటట్లుగా, వారు (రాక్షసులు) బయట సంచరిస్తూ, ఇతరులను బాధించి తమకు రక్షణగా నివసించే దేశం లంక. ఇతరులు లోపలకు ప్రవేశించడానికి వీలుండేటట్లుగా సముద్రాన్ని, పర్వతాన్ని రక్షణగా చేసికొని, లజ్జలేకుండా వారు నగ్న నృత్యాన్ని ఆడే చోటు - అని భావం.

(ఇలఙ్గై పాళ్ ఆళాక) - లంకలో ఉండేవారు పాడయేటట్లు- అని అర్థం. లంకను విభీషణునకు ఇచ్చినందువల్ల, ఆ దేశాన్ని పాడుచేయకుండా, అందులో ఉండే జనాలను (వ్యక్తులను) మాత్రం పాడుచేసి -అని భావం. అంటే - **"ద్విధా భజ్యేయమప్యేవం న నమేయం తు కస్యచిత్"** (నన్ను రెండుగా చీల్చినా ఎవరికీ నమస్కరించను) (రామా-యు-36-11) అనే రావణుని, అతని దుష్కార్యాలకు సహాయంగా ఉండే రాక్షసులను నశింపజేసి. **"చితా ధూమాకులవతా గృధ్రమండల సంకులా, అచిరేణ తు లంకేయం శ్మశానసదృశీ భవేత్"** (రామా-సుంద-26-26) (చితులతో, ధూమంతో కూడిన దారులను కల్గినది, గద్దల గుంపుతో నిండినది అయిన ఈ లంక త్వరలో శ్మశానంతో సమానం కాగలదు) అని సీతాదేవి పల్కినట్లే, ఆ ఊరు పూర్తిగా నశించేటట్లుగా చేశాడు.

(పడై పొరుతానుక్కు) - ఈవిధంగా చేయడం తనయొక్క గొప్పతనం అయిన పరత్వానికి తగిన భావనతో కాకుండా, శత్రువులు ప్రయోగించిన బాణాలు తన వక్షస్సులో నాటుకొనేటట్లు (సాక్షాత్తు) యుద్ధం చేసినవానికి.

(పల్లాణ్డు కూఱుతుమే) యుద్ధం చేసేటపుడు శ్రీహస్తంలో వింటిని కలవాడై, కోపించి, కన్నులు ఎఱ్ఱబడి, శత్రువులపై వ్యాపించేటపుడు మనస్సును హరించే రూపసౌందర్యంతో ఉండే శ్రీరామునకు మంగళాశాసనం చేసేవారం మేము- అని అంటున్నారు. **"రాఘవావార్దే పరాక్రాంతాః న ప్రాణే కురుతే దయామ్"** (రామా-

యుద్ధ-27-1) (రామునికోసం యుద్ధం చేసే వానరవీరులు, తమ ప్రాణాలనుగూర్చి లెక్కించలేదు) అని చెప్పడినందువల్ల, యుద్ధం చేసేటపుడు బాణాలు తాకని రీతిలో తప్పించుకోవడానికే సమయం చాలనందువల్ల, వానరులు శ్రీరామునకు మంగళాశాసనం చేయలేదు. సీతాదేవి విశ్లేషించినపుడే "ఇక రావణుడు నశించాడు; మనం మన రాజ్యాన్ని పొందబోతున్నాము" అనే ఆనందంతో బ్రహ్మ మొదలైన దేవతలు మంగళాశాసనం చేయడం మఱచిపోయారు. అందువల్ల, ఆకాలంలో ఎవరూ మంగళాశాసనం చేయని కొఱత తీరేటట్లు ఇపుడు మంగళాశాసనం చేసేవారంసుమా మేము! అని అంటున్నారు పెరియాళ్వార్లు.

ఏడు నిలత్తిల్ ఇడువతన్ మున్నమ్ వన్దైఞ్గళ్ కుళామ్ పుకున్ద
కూడు మనముడైయీర్కళ్ వరమ్బుళి వన్దొల్లై క్కూడుమినో
నాడు నకరముమ్ నన్గఱియ నమో నారాయణాయ వెన్ఱు
పాడు మనముడై ప్పత్తరుళ్ళీర్ వన్ద పల్లాణ్డు కూఱుమినే. 4

అవ : నాలామ్బాట్టు. (ఏడిత్యాది) కీళ్ళే - అనన్యప్రయోజనరై యుళ్ళత్తార్. అవర్కళ్ మఙ్గళాశాసనత్తుక్కు ప్రత్యాసన్నరాకైయాలే, నీరిలే నీర్ శేర్న్దాఱ్పోలే శేర్న్దిరుక్కుమిఱే. అవ్వళవిలుమ్ పర్యాప్తి పిఱవామైయాలే, "ఈశ్వరన్ కైపార్త్తిరుక్కు మవర్కళ్" ఎన్నుమివ్వళవైక్కొణ్డు, ఆత్మప్రాప్తికామరైయుమ్, ఐశ్వర్యకామరైయుమ్ అళైక్కు క్కోలి, అతిల్ మున్దుఱ ఆత్మప్రాప్తికామరై యుళ్ళైక్కిఱార్. ఐశ్వర్యత్తిఱ్కాట్టిల్ ఆత్మప్రాప్తి ఉత్కృష్టమెన్నుమ్ నినైవాలే యుళ్ళైక్కిఱారల్లర్; అన్ద మోక్షత్తై ఇవర్ అనర్థమ్ ఎన్ఱిరుక్కైయాలే. ఇని ఎత్తాలే ముఱ్పడ అళైక్కిఱతు? ఎన్నిల్; భగవత్సమ్బన్ధత్తుక్కు ఉపకరణమాన శరీరమోక్షమ్ అణిత్తాకైయాలుమ్, అమ్మోక్షత్తై ప్రాపిత్తాల్ మీళవొణ్ణామై యాలుమ్, ఐశ్వర్యకామనుక్కు క్కాలాన్తరత్తిలే యాకిలుమ్ భగవత్సమ్బన్ధమ్ పణ్ణ యోగ్యతైయుణ్ణాకైయాలుమ్, ఇవనుక్కు అన్ద యోగ్యతైయుమ్ అళికైయాలే దుర్గతియై క్కణ్డు ముఱ్పడ అళైక్కిఱార్. ప్రయోజనాన్తరపరర్, "మఙ్గళాశాసనమ్ పణ్ణ వారుఙ్గోళ్" ఎన్ఱాల్ వరువర్కళో? ఎన్నిల్; భగవత్ప్రాప్తియిన్ ఉత్కర్షత్తైయుమ్, అత్తై ప్పఱ్ఱ కైవల్యత్తినుడైయ నికర్షత్తైయు మఱివిత్తాల్, "విట్టు ప్పఱ్ఱ వేణుమ్" ఎన్నుమ్ ఆత్మగుణోపేతరైయిఱే ఇవర్ అళైక్కిఱతు.

నాల్గవ పాశురం - అవతారిక : గడచిన మూడవ పాశురంలో అన్యప్రయోజనాలను కోరనివారిని (భగవత్కైంకర్యనిష్ఠులను) మొదట ఆహ్వానించారు. వారు మంగళాశాసనానికి చాలా సన్నిహితులు కనుక, వారితో చేరడం నీటితో నీరు

చేరడంవంటిది. అయితే, అంతటితో తృప్తిని పొందకుండా ఇంకా పలువురిని మంగళాశాసనం చేయడానికి పెరియాళ్వార్లు పిలువగోరారు. "భగవానునివద్దకు వచ్చి ప్రార్థిస్తున్నారు" అనే కారణంచేతనే, ఆత్మప్రాప్తిని మాత్రం పొందాలని కోరే కైవల్యార్థులను, సంపదను పొందగోరే ఐశ్వర్యార్థులను ఇందులో పెరియాళ్వార్లు పిలుస్తున్నారు. మొదటగా కైవల్యార్థులను పిలుస్తున్నారు. ఐశ్వర్యంకంటే కైవల్యం చాలా ఉన్నతమైనది- అనే భావనతో కేవలులను, మొదట పిలువడంలేదు. మఱి ఎందువల్ల ఐశ్వర్యార్థులకంటే వారిని ముందు ఆహ్వానించారు? అని అంటే, **"విచిత్రా దేహసంపత్తి రీశ్వరాయ నివేదితుమ్"** (విచిత్రమైన దేహమనే సంపద భగవానుని కైంకర్యం కోసం) అని చెప్పబడిన రీతిలో భగవత్సంబంధానికి సాధనమైన శరీరం యొక్క విమోచనం సన్నిహితమైనది కనుక; ఆ మోక్షాన్ని (వైఫల్యాన్ని) పొందితే పునరావృత్తి లేనందువల్ల, ఐశ్వర్యాన్ని కోరేవానికి వేఱొక కాలంలో అయినా భగవత్ సంబంధాన్ని పొందే యోగ్యత ఉన్నందువల్ల, కేవలునకు ఆ యోగ్యత పూర్తిగా పోయినందువల్ల, కేవలుని ఇటువంటి దుర్గతిని గమనించి, అతనిని ముందుగా ఆహ్వానిస్తున్నారు. ప్రయోజనాంతరపరులను "భగవన్మంగళాశాసనాన్ని చేయడం కోసం రండి" అని పిలిస్తే వస్తారా?" అని అంటే, భగవత్ప్రాప్తియొక్క ఉత్కర్షను, దానికంటే కైవల్యం యొక్క తక్కువదనాన్నిగూర్చి తెలియజేస్తే "నీచమైనదానిని విడచిపెట్టి, ఉన్నతమైనదానిని ఆశ్రయించాలి" అని తలచే ఉన్నతగుణాన్ని కలవారిని కదా వీరు పిలుస్తున్నారు. కనుక తప్పక వస్తారు.

వ్యా : (ఏడు నిలత్తిల్ ఇడువతన్ మున్నమ్) ఏడు ఎన్బతు- పొల్లాఙ్గు. "ఉఙ్గళై ప్పోల్లా నిలత్తిలే ఇడువతఱ్కు మున్నమ్" ఎన్ఱు పిళ్ళై యముతనార్. **"ఏడు"** ఎన్గిఱతు- సూక్ష్మశరీరత్తై. స్థూలశరీరత్తిఱ్కాట్టిల్ ప్రధానమాయ్, అతినుడైయ ప్రయోజనరూప మాయ్ నిత్తిక్కయాలే, **"పాలిల్ ఏడు"** ఎన్గిఱతు.

(నిలత్తిలిడువతన్ మున్నమ్) స్వకారణమాన మూలప్రకృతియిలే లయిప్ప తఱ్కు మున్నే. ఇతు నిర్వహిత్తు ప్పోరుమ్బుడి - **"ఏడు"** ఎన్ఱు - ఉడమ్బుక్కు ప్పేరాయ్, స్థూలసూక్ష్మరూపమాన శరీరమ్ స్వకారణమాన మూలప్రకృతియిలే లయిప్పతఱ్కు మున్ - ఎన్నవుమామ్. ఇవ్వాక్యన్దాన్ - అవర్కళుడైయ అనర్థత్తై క్కణ్డు అఴైక్కిఱారెన్నుమిడమ్ తోన్ఱ ఇరుక్కిఱతిఱే.

(వన్దు) స్వతన్త్రరాయిరుప్పార్క్కు త్తమ్మిళవిల్ వరుమిడత్తిలుణ్డాన దూరత్తై చ్చొల్లుకిఱతు.

(ఎఙ్గళ్ కుఴామ్ పుకున్దు) కేవలరుమ్ ఒరు సమష్టియాయిఱే యిరుప్పతు;

అతు స్వతన్త్రమాకైయాలే అన్యోన్యమ్ శేర్త్తి యన్ఱిరుక్కుమ్. ఒరుత్తరుడైయ సమ్బద్ధి ఒరుత్తరతాయిత్తే ఇత్తిరళిరుప్పతు. "పరస్పరనీచభావైః" ఎన్నక్కడవతిత్తే.

ఇత్తిరళిల్ పుకువార్క్కు ఎవ్వళవు అధికారమ్ వేణుమ్? ఎన్నిల్,

(కూడుమనముడై యిర్కళ్) "పుకురువోమ్" ఎన్నుమ్ నినైవే వేణ్డువతు. అవిలక్షణజ్ఞాన పురుషార్థజ్ఞరుక్కు పురశ్చరణజ్ఞళ్ కనక్కవేణ్డియిరుక్క, అతిల్ విలక్షణమాన ఇత్తిరళిలే పుకురుకైక్కు ప్పురశ్చరణమ్ వేణ్డాతిరుప్పతెన్? ఎన్నిల్, అవై అప్రాప్తపురుషార్థజ్ఞళాకైయాలే పురశ్చరణాదికళ్ అపేక్షితజ్ఞళాయిరుక్కిఱన; ఇతు స్వరూపప్రాప్తమాకైయాలే వేణ్డా. మాతాపితాక్కళై అనువర్తిక్కైక్కు ఇచ్చైయేయిత్తే వేణ్డువతు.

(ఉడైయార్కళ్) ఇన్ద ఇచ్చైయాల్ వన్ద ప్రయోజనాతిశయత్తాలే "వైశ్రవణన్" ఎన్నుమాపోలే అరుళిచ్చెయ్కిఱార్. కూడ నినైప్పార్క్కు చ్చెయ్యవేణ్డువతు, మున్బు నిన్ఱ శిఱుమైయై క్కుఱైత్తు వరవేణుమ్.

(వరమ్బ్బు ఴ్ఞియన్ద) "వరమ్బ్బు ఴ్ఞియ" ఎన్గిఱ ఇతు "వరమ్బ్బు ఴ్ఞి" ఎన్ఱ కిడక్కిఱతు. సర్వేశ్వరనుక్కు ప్రకారభూతనాయ్, అవనుడైయ స్వరూపరూపగుణ విభూతికళై అనుభవిక్క ఇట్టుప్పిఱన్దవన్, "జరామరణమోక్షాయ" ఎన్ఱ స్వానుభవత్తళవిలే ఒరు వరమ్బ్బై యిట్టుక్కొణ్డానిత్తే. అత్తై యొ ఴ్ఞిన్ద వారుజ్గోళ్ - ఎన్గిఱార్.

(ఒల్లై క్కూడుమినో) పన్ఱుకిఱ పురుషార్థత్తినుడైయ వైలక్షణ్యత్తై అనుసన్ధిత్తాల్ పతటిక్కొణ్డువన్ద విళవేణ్డావో. "ఏడునిలత్తిల్ ఇడువతన్ మున్నమ్" ఎన్ఱతు- శరీరత్తిల్ అన్తైర్యత్తై ప్పన్ఱ, ఇజ్గ "ఒల్లై" ఎన్గిఱతు- పన్ఱుకిఱ విషయత్తినుడైయ వైలక్షణ్యత్తై ప్పన్ఱ. "కూడుమనముడైయిర్కళ్" ఎన్ఱుమ్, "కూడుమినో" ఎన్ఱుమ్ అరుళిచ్చెయ్కిఱారిత్తే యోగ్యత్తైయై ప్పన్ఱ. "అత్తిరళిల్ నిన్ఱుమ్ పిటికతిర్ప్పట్టార్ శిలర్ ఇవర్కళ్" ఎన్ఱ తోన్ఱుమిత్తే స్వరూపమ్ వెళిచ్చెటిత్తక్కాల్.

(నాడు నకరముమ్ నన్గటియ) - ఇత్తిరళిలే పుకురుకైక్కు వేణ్డువన అరుళిచ్చెయ్తార్; ఇతుక్కు మేల్ మజ్గళాశాసనత్తుక్కు వేణ్డువన అరుళిచ్చెయ్కిఱార్. "నాడు" ఎన్ఱు- అవిశేషజ్ఞరై చ్చొల్లుకిఱతు; "నకరమ్" ఎన్ఱు - విశేషజ్ఞరై చ్చొల్లుకిఱతు. రాజావుక్కు ప్రత్యాసన్నరిత్తే నగరస్థర్; నాట్టార్ దూరస్థరిత్తే; ఆకైయాలే అరుళిచ్చెయ్కిఱార్.

(నన్గఱియ) నన్నాక అఱియ. భగవత్ప్రత్యాసత్తియాలే అవిశేషజ్ఞర్ విడుమ్బడియాకవుమ్, అతుతానే హేతువాక విశేషజ్ఞర్ పరిగ్రహిక్కుమ్బడియాకవుమ్.

(నన్గఱియ) ఇన్నైయ్మైయై అఱియ - ఎన్టుమామ్.

(నమో నారాయణాయ వెన్ట) ఇవ్వళవుమ్ పోరాతు; తన్ స్వరూపత్తై ఉళ్ళపడి యఱిన్ద "స్వరూపానురూపమాన కైఙ్కర్యత్తై ప్పెఱవేణుమ్" ఎన్ట- వైష్ణవనాయ్ వరవేణుమెన్ట. "అహమపి న మను, భగవత ఏవాహమస్మి" ఎన్టిఱే నమశ్శబ్దత్తుక్కు అర్థమిరుప్పతు. స్వామిపక్కల్ పణ్ణుమ్ అనుకూలవృత్తియేయిఱే పురుషార్థమావతు.

(పాడు మనముడై ప్పత్తరుళ్వీర్) నినైత్తిరుక్కు మవ్వళవుపోరాతు. ప్రీతిక్కు ప్పోక్కువిట్టు ప్పాడువో మెన్నుమ్ నెఞ్చుణ్డామ్బడియాన ప్రేమత్తై యుడైయీరాకిల్,

(వన్ద పల్లాణ్డు కూఱుమినే) వన్ద తిరుపల్లాణ్డు పాడుమ్మోళ్. ఇత్తిరళిలే పుకురవేణుమెన్ఱిరుప్పీర్! అత్తై చ్చెయ్యుమ్మోళ్; అవ్వళవు పోరాతు, ఉజ్జళుడైయ వృత్తివిశేషముమ్ పెఱవేణుమెన్ఱిరుప్పీర్! తిరుప్పల్లాణ్డు పాడుమ్మోళ్ - ఎన్ట క్రియైయై ఇరణ్డాక్కి నిర్వహిక్కిపుమామ్.

వ్యాఖ్యానమ్ : (ఏడు నిలత్తిల్ ఇడువదన్ మున్నమ్) - "ఏడు"- అంటే చెడ్డ అని అర్థం. "ఉజ్జళై ప్పాల్లాత నిలత్తిలే ఇడువదఱ్కు మున్నమ్" (మిమ్ములను శ్మశానంలో పెట్టడానికి ముందు) అని పిళ్ళై అముదనార్ అనే ఆచార్యులు దీనికి అర్థాన్ని చెప్పారు. లేక, "ఏడు" అనేది సూక్ష్మశరీరాన్ని తెల్పుతుంది. స్థూలశరీరంకంటే ప్రధానమై, దాని ప్రయోజనరూపమైనది సూక్ష్మశరీరం "పాలిల్ ఏడు" (పాలలోని మీగడ) అన్నట్లు అది ఈ పదం ద్వారా తెలుపబడింది.

(నిలత్తిల్ ఇడువదన్ మున్నమ్) - ఆ సూక్ష్మశరీరం తనకు కారణమైన మూల ప్రకృతిలో లయించడానికి ముందే- అని అర్థం. లేక, "ఏడు" అనేది శరీరానికి సామాన్య వాచకంగాగ్రహించి, స్థూల సూక్ష్మరూపమైన శరీరం, తనకు కారణమైన మూలప్రకృతిలో లయించడానికి ముందే- అనే అర్థాన్ని చెప్పవచ్చు. ఈ వాక్యం, "ఈ విధంగా మీ ప్రాణం శరీరాన్ని విడచిపోవడానికి ముందే రండి" అని పిలువడం, "వారికి సంభవించబోయే అనర్థాన్ని చూచి పిలుస్తున్నారు"- అనే విషయాన్ని వ్యక్తం చేస్తుంది. (ఈవిధంగా "ఏడు" - అనేపదానికి శ్మశాన భూమి, స్థూల, సూక్ష్మశరీరాలని మూడు అర్థాలు).

(వన్ద) స్వతంత్రులమని తమను భావించేవారు తమవద్దకు వచ్చే పరిమితిలో ఉండే దూరాన్ని ఈ పదం తెల్పుతున్నది. (అంటే - భగవన్మంగళాశాసనాన్ని

చేయడమే ధ్యేయంగా కల్గిన తమకు, ఆత్మానుభవాన్ని పొందడమే ధ్యేయంగా కల్గిన కేవలులకు మధ్య గల దూరాన్ని ఈ పదం తెల్పుతున్నది).

(ఎఙ్గళ్ కుళామ్ పుకున్దు) - కైవల్యాన్ని కోరేవారుకూడా ఒక గుంపుగా ఉంటారు. అయినా, ఒక్కొక్కరు తమ ఆత్మను మాత్రం అనుభవించాలి- అనే భావనను కలవారు కనుక, ఒకరితో ఇంకొకరు సంబంధం లేకుండా ఉంటారు. కాని, మాగోష్ఠి ఇతరులకు కలిగే శుభాలను చూచి మాకు కల్గినట్లుగానే భావించే గోష్ఠి. **"నిత్యాభివాంఛితపరస్పరనీచభావైః"** (నిత్యసూరులు, ముక్తులు ఎల్లప్పుడు ఒకరికి ఇంకొకరు దాస్యాన్ని చేయాలనే కోరికను కలవారు) (శ్రీవైకుంఠస్తవం-75) అనే నిత్యముక్తులనుగూర్చి కూరేశులు అనుగ్రహించారు కదా!

ఈ సమూహంలో ప్రవేశించే వారికి ఏమి యోగ్యత కావాలి? అని అంటే-

(కూడుమ్ మనముడైయార్కళ్) - "మేము కూడా ఈ గోష్ఠిలో చేరాలి" అనే భావన ఉంటే చాలు. నీచఫలాలను పొందడానికి చేయవలసిన కార్యాలు అధికంగా ఉండగా, చాలా గొప్ప ఫలమైన కైంకర్యాన్ని పొందడానికి కర్తవ్యమేమీ చేయనక్కరలేదు - అని అనడం ఏమి? అని అంటే, అవి స్వరూపవిరుద్ధాలైన ప్రయోజనాలు కనుక, వాటికి చేయవలసిన కర్తవ్యాలుకూడా అధికం. ఇది మన స్వరూపానికి తగినది కనుక, ఏ యోగ్యత ఆవశ్యకం కాదు. మనతో సంబంధం లేనివారిని ఆనందింపజేయాలంటే, అరుదైన పనులను చేయవలసి ఉంటుంది. కాని, తల్లిదండ్రులను అనుసరించడానికి యోగ్యత ఏదీ అక్కరలేదు. కోరిక ఉంటే మాత్రం చాలు.

(ఉడైయార్కళ్) - "కలవాలి" అనే భావనవల్ల కల్గిన ప్రయోజనంలోని గొప్ప తనాన్ని గూర్చి ఈవిధంగా అంటున్నారు.**"ఉడైయార్"** అనే పదం ద్వారా "వైశ్రవణుడు" (సంపదను కలవాడు) అనే రీతిలో ప్రయోజనాన్ని కలవారు - అని అంటున్నారు. "కలవాలి" అని తలచేవారికి చేయవలసినది- ముందున్న నైచ్యాన్ని వదలిపెట్టి రావాలి.

(వరమ్బు ఴి వన్దు)- "వరమ్బు ఴియ" అనే పదం **"వరమ్బు ఴి"** అని అయినది. భగవానునకు ప్రకారభూతుడై (శేషభూతుడై), అతని స్వరూపరూపగుణ విభూతులను అనుభవించడానికి పెట్టిపుట్టినవాడు, వాటిని కోల్పోయి, **"జరా మరణమోక్షాయ మమాశ్రిత్య యతంతి యే"** (ముసలితనం, మరణం, మోక్షాల కోసం ఎవరు నన్ను ఆశ్రయించి ప్రయత్నిస్తున్నారో) (గీత-7-29) అని శ్రీకృష్ణుడు పల్కిన రీతిలో తమ ఆత్మను మాత్రం అనుభవించడం- అనే ఒక పరిమితిని

విధించుకొన్నాడు కదా! "ఆ పరిమితిని దాటి రండి" అని పెరియాళ్వార్లు అంటున్నారు.

(ఒల్లై కూడు మినో)- ఆశ్రయించే పురుషార్థంయొక్క వైలక్షణ్యాన్ని అనుసంధిస్తే, వేగంగా పరుగెత్తిరావద్దా! **"ఏడు నిలత్తిల్ ఇడువదన్ మున్నమ్"** అనే ప్రయోగం శరీరంయొక్క నిలుకడలేనితనాన్నిగూర్చి పలుకబడింది. "ఇక్కడ **"ఒల్లై"** అనేది ఆశ్రయించే విషయంయొక్క వైలక్షణ్యాన్ని ఉద్దేశించి పలుకబడింది. కైవల్యంలోని ఆశను విడచి, తమతో కలవాలి- అనే భావన కలవారి యోగ్యతను మనస్సులో భావించి,**"కూడుమ్ మనమ్ ఉడైయీర్కళ్"** అని, **"కూడుమినో"** అని ఆళ్వార్లు అంటున్నారు. వారు తమ స్వభావాన్ని బాగా తెలిసికొంటే, "కైవల్యానికోరే వారి సమూహాన్ని విడిచి వచ్చినవారు వీరు" అని మిగిలినవారికి బాగా తెలుస్తుంది.

(నాడుమ్ నకరముమ్ నన్గఱియ) - ఇంతవరకు ఈ గోష్ఠిలో ప్రవేశించడానికి ఆవశ్యకమైనవానినిగూర్చి పలికారు. ఇక, మంగళాశాసనానికి ఆవశ్యకమైనవానిని గూర్చి పల్కుతున్నారు. **"నాడు"** అనే పదం "విశిష్టమైన జ్ఞానాన్ని లేనివారిని, **"నకరమ్"** అనే పదం విశిష్టమైన జ్ఞానాన్ని కలవారిని తెల్పుతున్నవి. ప్రభువుకు సమీపంలో ఉండేవారుకదా నగరవాసులు. పల్లెలలోనివారు దూరంగా ఉంటారు కదా ! అందువల్ల **"నాడుమ్, నకరమ్"** అని అంటున్నారు. (నగరవాసులు విశేషజ్ఞులని, గ్రామస్థులు అవిశేషజ్ఞులనే వ్యవహారం లోకసిద్ధం కదా)

(నన్గఱియ) -చక్కగా తెలిసేటట్లు- అని అర్థం. వీరు భగవానునకు శేషభూతులైనందువల్ల, వీరికంటే వేఱయిన, జ్ఞానంలో తక్కువవారైన కేవలులు విడిచిపెట్టేటట్లు, అదే కారణంగా భగవానుని భక్తులు గొప్పజ్ఞానాన్ని కలవారు కనుక, వారు పరిగ్రహించేటట్లు - అని భావం. (ఇక్కడ అవిశేషజ్ఞులు- అంటే కేవలులు. విశేషజ్ఞులంటే - భగవత్ప్రాప్తికాములు)

(నన్గఱియ)- ఈ హితాన్ని బాగా తెలిసి- అనికూడా చెప్పవచ్చు.

(నమో నారాయణాయ ఎన్ఱు) - ఇంతమాత్రం చాలదు. తన స్వరూపాన్ని యథాతథంగా తెలిసికొని, తన స్వరూపానికి తగినది అయిన కైంకర్యాన్ని పొందాలి- అని రావాలి. **"అహమపి న మమ, భగవత ఏవాహమస్మి" (యజుర్వేదమ్)** (నేను నాకు చెందిన సొత్తు కాను. భగవానునకే శేషభూతుడను) అని కదా నమఃశబ్దార్థం చెప్పబడుతున్నది. యజమాని అయిన భగవానుని విషయంలో చేసే కైంకర్యమే కదా పురుషార్థం.

(పాడుమ్ మనముడై పత్తర్ ఉళ్ళీర్) - మనస్సులో భావిడంతో చాలదు. ప్రేమకు పరీవాహరూపంగా (వ్యక్తీకరణరూపంగా) నోరు తెరచి పాడాలి- అనే భావనను పొందే ప్రేమను (భక్తిని) కలవారైతే-

(వన్దు పల్లాణ్డు కూఱుమినో) -వచ్చి మాతో కలసి, తిరుప్పల్లాణ్డును పాడండి. **"కూడుమ్ మనముడైయీర్‌కళ్ వన్దు కూడుమిన్, పాడుమ్ మనముడైయీర్‌కళ్ వన్దు పల్లాణ్డు కూఱుమిన్"** -ఈ గోష్ఠిలోకి వచ్చి కలవారి- అనే భావనను కలవారు వచ్చి కలవండి. అంతమాత్రంతో చాలదు; "మా వృత్తివిశేషాన్ని (కర్తవ్యాన్ని) చేయాలి" అని భావించినవారు, మంగళాశాసనం చేయండి" - అని రెండు రీతులలో క్రియను అన్వయించి అర్థాన్ని చెప్పవచ్చు.

అణ్డక్కుళత్తుక్కతిపతియాకి యశురర్ ఇరాక్కతరై
ఇణ్డక్కుళత్తై యెడుత్తు క్కళైన్ద ఇరుడీకేశట్టనక్కు
త్తొణ్డక్కులత్తిలుళ్ళీర్ వన్గడిత్తొళుతు ఆయిరనామమ్ శొల్లి
ప్పణ్డై క్కులత్తై త్తవిర్న్దు పల్లాణ్డు పల్లాయిత్తాణ్డెన్మినే. 5

అవ : అఱ్ఱైమ్బట్టు - (అణ్ణమిత్యాది) ముప్పడ అనన్యప్రయోజనరై అయ్యైత్తార్. కేవలరుమ్, ఐశ్వర్యాదికళుమ్ ప్రయోజనాన్తరపరరాయిరుక్క చెయ్‌తేయుమ్, కేవలరుడైయ దుర్గతియై క్కణ్డు మున్దుఱ అయ్యైత్తార్. ఇప్పాట్టిలే ఐశ్వర్యాదికళై యయ్యైక్కిఱార్.

అయిదవ పాశురం - అవతారిక :- మూడవ పాశురంలో "భగవానునకు కైంకర్యం చేయడమే కావాలి"- అనే అనన్యప్రయోజనులను పిలిచారు. కైవల్యాన్ని కోరేవారు, ఐశ్వర్యార్థులు -అనే ఇద్దఱు, భగవానుని కోరకుండా (భగవత్ప్రాప్తిని కోకుండా) అన్యప్రయోజనాలను కోరేవారైనా, కైవల్యాన్ని కోరేవారి దుర్గతిని (అంటే- వారు కోరిన కైవల్యాన్ని పొందితే, ఆ తరువాత అక్కడ నుండి పునరావృత్తి సాధ్యం కాదు -అనే ఆపదను) చూచి వారిని ముందుగా పిలిచారు. ఈ పాశురంలో ఐశ్వర్యార్థులను ఆహ్వానిస్తున్నారు.

వ్యా : (అణ్ణక్కుళత్తుక్కతిపతియాకి) దేవతైకళుడైయ ఐశ్వర్యత్తుక్కెల్లామ్ మేలాన అణ్డాధిపత్యమిఱే, ఐశ్వర్యత్తుక్కు మేలెల్లై. అన్ద బ్రహ్మాదికళ్ ఈశ్వరనై ఆశ్రయిక్కుమ్ ప్రకారమ్ శొల్లుకిఱతు. "అణ్డాధిపతయే నమః" ఎన్ఱిఱే ఇప్పద ప్రాప్తిక్కు సాధనమాన మన్త్రమ్. అన్ద అణ్డైశ్వర్యవిశిష్టనాకవిఱే సర్వేశ్వరనై అనుసన్ధిప్పతు. "వ్యాహరన్ మామనుస్మరన్" ఎన్గిఱపడియే ఇమ్మన్త్రత్తై చ్చొల్లవుమ్; నెఞ్చాలే ఐశ్వర్య విశిష్టనాక

అనుసన్ధిక్కువుమాయిత్తే ఆశ్రయణ ప్రకారమిరుప్పతు. అణ్డక్కుళత్తుక్కు అధిపతియాన ప్రకారమేయన్రో ఇశ్శబ్దత్తిలుళ్ళతు; ఆశ్రయణప్రకారమ్ తో**న్ఱ**విరున్ద తిలైయే? ఎన్నిల్; ఉదారనాయిరుప్పానొరువన్ కైయిలే ఎలుమిచ్చమ్బ**ళ**మిరున్దాల్, "ఇతు ఇరున్ద అ**ళ**కెన్!" ఎన్ఱు శొన్నవళవిలే, భావజ్ఞనాయిరుక్కుమవన్ 'కొళ్ళలాకాతో" ఎన్ఱు కరుత్తఱిన్దు కొడుక్కుమిత్తే. అప్పడియే, అణ్డాధిపత్యత్తిలే అపేక్షైయుణ్డెన్ఱు తఙ్గళ్ అపేక్షైయై ఆవిష్కరిక్కిఱార్కళ్. ఇత్తాల్ - ప్రయోజనాన్తరపరరైక్కుఱిత్తు "ఉదారాः" ఎన్నుమవనుడైయ ఔదార్యమ్ ప్రకాశిక్కిఱతు.

(అణ్డక్కుళత్తుక్కు) "అణ్డానాన్తు సహస్రాణామ్" ఎన్ఱు తుడఙ్గి, "కోటికోటి శతాని చ" ఎన్ఱు- అసఙ్ఖ్యతమాన అణ్డఙ్గళుక్కు నిర్వాహకనాకైయాలే అపేక్షిత్తార్ అపేక్షిత్త అణ్డఙ్గళిక్కొడుక్కైక్కు ఉడైమై శొల్లుకిఱతు.

(అతిపతి) ఉభయవిభూతిక్కుమ్ నిర్వాహకనాకై.

(ఆకి) ఆశ్రితర్ తన్నై అనుసన్ధిత్తవళవిలేయాయిరుక్కై. ఐశ్వర్యార్థి, ఐశ్వర్య విశిష్టనాక అనుసన్ధిత్తాల్ అవ్వళవాయిరుక్కుమ్; కైవల్యార్థి అస్పృష్ట సంసారగన్ధనాక అనుసన్ధిత్తాల్ అవ్వళవాయిరుక్కుమ్.

(అశురరిరాక్కతరై) ఇప్పదత్తుక్కు అసురర్కళాలే వేదాపహారాద్యాపత్తుక్కళిల్ కళై యఱుత్తు కొడుక్కైయుమ్ రక్షకనుక్కుభరమిత్తే. "ఆర్తన్" ఎన్ఱుమ్, "అర్థార్థి" ఎన్ఱుమ్ ఐశ్వర్యపురుషార్థమ్ ఇరణ్డు ముఖమాయిత్తే యిరుప్పతు. అతిల్ అర్థార్థియై క్కీ**ళ**్తే శొల్లి, ఇవ్వంశత్తాలే ఆర్తనై చ్చొల్లుకిఱతు. జన్మప్రభృతి పరానర్థమే పణ్ణిప్పోరువతు ఇరణ్డువగ్గమిత్తే. సమ్బన్ధమొత్తిరుక్క నిరసనత్తిలే యి**ళ**ికిఱతు ఆశ్రితవిరోధికళ్ ఎన్ఱిత్తే.

(ఇణ్డక్కుళత్తై) మికవుమ్ నెడుఙ్గిన తిరళై. "ఇణ్డర్" ఎన్ఱ - చణ్డాళర్. ఇవర్కళై చణ్డాళరెన్ఱు శొల్లుకిఱతు నిహీనరెన్నుమ్ నినైవాలే. ఉత్కర్షత్తుక్కు ఎల్లై - పరసమృద్ధ్యేక ప్రయోజననాయిరుక్కై; నికర్షత్తుకు ఎల్లై - పరానర్థమే యాత్తైయాయిరుక్కై. ఇవ్వాపత్తుక్కళిలే "అసురశత్రవే నమः" ఎన్ఱిత్తే ఇవర్కళుడైయ ఆశ్రయణప్రకార మిరుప్పతు.

(ఎడుత్తు క్కళైన్ద) "పొల్లా వరక్కనై క్కిళ్ళి క్కళైన్దానై" ఎన్నుమాపోలే, ఆశ్రితర్ పక్కల్ అ**ళ**ల్ తట్టాపడి నిరసిక్కై. "ఇలఙ్కై పా**ళ**ాళాక" ఎన్ఱతుమ్ విభీషణపరిగ్రహత్తుక్కు ఒరు నోవు వారాతపడియిత్తే. విభీషణగృహత్తుక్కు అ**ళ**ల్ తట్టాతపడియిత్తే లఙ్కాదహనమ్ పణ్ణి**న్ఱ**ాు తిరువడియుమ్.

(ఇరుడీకేశన్) ప్రయోజనాన్తరపరర్క్కు ఐశ్వర్యాదికళిలే కర్మానుకూలమాక రుచియై ప్పిఱప్పిక్కుమ్, తన్బక్కలిలే న్యస్తభరరాయిరుప్పార్క్కు స్వరూపానురూపమాక రుచియై ప్పిఱప్పిక్కుమ్. ఐశ్వర్యార్థమాక అవన్బక్కలిలే కణ్ వైక్కుమ్బోతే అవన్ వడివழகిలే ఉళైక్క వైయుఱ్ఱోళ్. అవన్ "మమేదమ్" ఎన్గిఱ అభిసన్ధియై క్కులైత్తు త్తన్బక్కలిలే రుచియై ప్పిఱప్పిక్కుమ్. అత్తాలే, అపేక్షిత ఐశ్వర్యత్తై విస్మరిత్తు అవన్తన్నైయే పற்றలామ్.

(తనక్కు త్తొణ్డక్కులత్తిలుళ్ళీర్) ఇప్పడి ఐశ్వర్యత్తిల్ ప్రేమమ్ పోయ్, భగవత్ప్రేమయుక్తరుడైయ తిరళిలే యుళరాన నీఙ్గళ్. "తొణ్డక్కులమ్" ఎన్ఱు - తనియే ఒరు సన్తానమ్బోలేకాణుమ్. "దేహమే స్వరూపమ్" ఎన్ఱిరుప్పార్క్కుమ్, "శేషత్వమే స్వరూపమ్" ఎన్ఱిరుప్పార్క్కుమ్ ఇత్తనై వాశి యుణ్డిఱే.

ఇని, అనన్యప్రయోజనరాయిరుప్పార్క్కు కృత్యమ్ ఇన్నతు - ఎన్గిఱార్ మేల్.

(వన్దడి తొழுతు) తిరువడికళే ప్రయోజనమాక వన్దు, అనుకూలవృత్తికళై ప్పణ్ణి. ఐశ్వర్యమే ప్రయోజనమాయ్ విషయానుభవమే యాత్రైయాయిరుక్కై తవిర్న్దు, తిరువడికళే ప్రయోజనమాయ్ అనుకూలవృత్తియే యాత్రైయాయిరుక్కుమ్బడి పారుఱ్ఱోళ్.

(ఆయిరనామమ్ శొల్లి) ఇరణ్డు తిరునామత్తైయే నిరన్తిక్కవేణ్డువతు, "మమేదమ్" ఎన్ఱిరుక్కుమన్ఱిఱే; "తవేదమ్" ఎన్గిఱ బుద్ధి పిఱన్దాల్, భగవదనుభవ చేష్టితఙ్గళుక్కు వాచకమాన తిరునామఙ్గళెల్లామ్ భోగ్యమాయిఱే యిరుప్పతు; అవற்றై వాయార చ్చొల్లి,

(పణ్ణై క్కులత్తై త్తవిర్న్దు) తొణ్డక్కులత్తిలే వన్దు అవ్వయిత్తవాఱే "మమేదమ్" ఎన్ఱిరున్న కాలమ్ జన్మాన్తరమాయ్ త్తోற்றుమిఱే. ఒరు జన్మత్తిలే ద్విజన్మనాకిఱానిఱే. రాజర్షియాన విశ్వామిత్రన్, అన్ద జన్మత్తిలే బ్రహ్మర్షియానానిఱే. అఙ్గు తపస్సాలే వర్ణభేదమ్ పిఱన్దతు. ఇఙ్గు భగవత్ప్రసాదత్తాలే స్వరూపభేదమ్ పిఱన్దతు. "ఉనక్కు నాన్" ఎన్ఱ అనన్తరమ్, మున్బు "నాన్ ఎనక్కు" ఎన్ఱిరున్న ఇతు వ్యతిరేకమాయ్ త్తోற்றుమిఱే.

(పల్లాణ్డు) ఇప్పడి అనన్యప్రయోజనరాన నీఙ్గళ్ మఙ్గళాశాసనమ్ పణ్ణుఱ్ఱోళ్. "ప్రయోజనాన్తరపరనాయ్ ప్పోన్దవన్ నమక్కు సమృద్ధియై ఆశాసిక్కుమిత్తనై పరిపనాకప్పెற்றోమే" ఎన్ఱు అవన్ కుళిర నోక్కుమ్.

(పల్లాయిరత్తాణ్డు ఎన్మిన్) పిన్నై, పల్లాయిరత్తాణ్డు ఎన్నుఱ్ఱోళ్. ఉఙ్గళుక్కు

ఇమ్మాత్రత్తిలే స్వరూపముమ్; అత్తాలే ఈశ్వరునుక్కు సమ్బన్ధియు ముణ్డాక ప్పెర్ర్రాల్ ఆశియిరుక్కిఱతెన్? శడక్కెన మఙ్గళాశాసనమ్ పణ్ణుగ్గోళ్-ఎన్గిఱార్.

వ్యాఖ్యానమ్ :- **(ఆణ్డక్కులత్తుక్కు అదిపతి ఆకి)** దేవతల ఐశ్వర్యాలలో అన్నిటిలో గొప్పది- అండాధిపతియై ఉండడం. అదియే ఐశ్వర్యాలన్నిటిలో గొప్ప ఐశ్వర్యం. ఆ అండాధిపతులుగా ఉండే బ్రహ్మలు భగవానుని వేడేటపుడు పలికే మాటలనే ఇక్కడ పల్కుతున్నారు. అంటే - అండాలకు అధిపతి కావాలని కోరేవారు భగవానుని ఉద్దేశించి **"అణ్డాధిపతయే నమః"** అనే మంత్రాన్నే జపిస్తూ నమస్కరించాలి. "బ్రహ్మాండాలకు అధిపతి భగవానుడు" అని అతనిని భావిస్తూ నమస్కరించాలి. **"వ్యాహరన్ మామనుస్మరన్"** (నన్నుగూర్చి పల్కుతూ, స్మరిస్తూ) (గీత-8-13) అని పల్కిన రీతిలో **"అండాధిపతయే నమః"** అనే మంత్రాన్ని పల్కి, మనస్సుతో భగవానుని ఐశ్వర్యంతో కూడినవానినిగా భావించి, అతనినిగూర్చి అనుసంధించాలి. ఇదే వారు ఆశ్రయించే రీతి. "అండాలకు అతడు అధిపతి"- అనే అర్థం మాత్రమే ఈ మంత్రంలో ఉన్నది తప్ప, "ఈ మంత్రాన్ని జపించేవాడు, తాను అండాలను అధిపతిగా కావాలి" అనే అర్థం ఈ మంత్రంలో చెప్పబడలేదే ? అని అంటే, అతనిని (భగవానుని) **"అండాధిపతి"** అని అంటూ స్తుతించడంద్వారా తనకు ఆ అండాధిపత్యం కావాలి- అనే దానిని అన్యాపదేశంగా తెలుపుతున్నాడు. ఉదారుడైనవాని చేతిలో ఒక నిమ్మకాయ ఉంటే, మఱి ఒకడు అతనివద్దకు వచ్చి, "ఈ పండు ఎంతో అందంగా ఉన్నదే!" అని మాటిమాటికి అంటే, భావజ్ఞుడైన ఆ ఉదారుడు - "ఈ పండును నీవే తీసికో" అని అతనికి ఇస్తాడు కదా! అదే రీతిలో, భగవానుని వద్దకు పోయి **"అండాధిపతీ! అండాధిపతీ'** అని స్తుతిస్తే, భగవానుడు అతనికి అండాధిపత్యాన్ని అనుగ్రహిస్తాడు కదా- అని తలచి, అండాధిపత్యంలో తమకు ఉండే కోరికను తెల్పుతున్నారు. **"ఉదారాస్సర్వ ఏవైతే"** (నన్ను అర్థించేవారు అందఱు ఉదారులు) (గీత-7-18) అని అతడే పల్కిన రీతిలో, అన్యప్రయోజనాలను ఆశించి, తనను ప్రార్థించేవారినికూడా ఉదారులని పల్కిన భగవానుని ఔదార్యం ఇక్కడ ప్రకాశిస్తున్నది.

(అణ్డక్కులత్తిక్కు) - (అణ్డానాం తు సహస్రాణాం సహస్రాణ్యయుతాని చ, ఈ దృశానాం తథా తత్ర కోటికోటి శతానిచ" (ఆ ప్రకృతిలో పలుకోట్ల వందల వేల అండాలు ఉన్నాయి) (విష్ణుపు-2-7-27) అని పల్కినట్లుగా లెక్కకు మించిన అండాలకు నాథుడు కనుక, ప్రార్థించేవారు, తాము వేడిన అండాలను అనుగ్రహించ

డానికి తగినట్లు అండాలను అతడు కల్గి ఉండడం తెలుపబడింది.

(అదిపతి) నిత్యవిభూతి, లీలావిభూతి- అనే రెండు విభూతులకు నాథుడు.

(ఆకి) - భక్తులు తనను ఏవిధంగా ఆరాధిస్తున్నారో, ఆ విధంగానే తనను మలచుకొంటాడు. ఐశ్వర్యాన్ని కోరేవాడు, భగవానుని ఐశ్వర్యవిశిష్టునిగా అనుసంధిస్తే, అతడు కూడా ఆ విధంగా తనను రూపొందించుకుంటాడు. కైవల్యాన్ని కోరేవాడు భగవానుని కైవల్యవిశిష్టునిగా అనుసంధిస్తే, ఆ విధంగానే తనను చేసికొంటాడు.

(అశురర్ ఇరాక్కదరై) - అండాధిపతియైన బ్రహ్మ మొదలైనవారికి అసురులచే వేదాలు అపహరింపబడడంవంటి ఆపదలు సంభవించినపుడు వాటిని పోగొట్టి రక్షించడం, రక్షించే భగవానుని కర్తవ్యం. ఐశ్వర్యాన్ని అర్థించేవారు- ఆర్తులని, అర్థార్థులని (కోల్పోయిన సంపదను పొందగోరేవారు, అపూర్వమైన ఐశ్వర్యాన్ని పొందగోరేవారు- అని) రెండు విధాలుగా ఉన్నారు. **"అణ్డక్కుళత్తుక్కు అదిపతియాకి"** అనే చోట అపూర్వైశ్వర్యకాముడు తెలుపబడగా, **"అశురర్ ఇరాక్కతరై ఎడుత్తు క్కళైన్ద"** అనే చోట భ్రష్టైశ్వర్యకాముడు (కోల్పోయిన సంపదను తిరిగి పొందగోరేవాడు) తెలుపబడ్డాడు. జన్మమొదలు ఇతరులను హింసించడమే దృష్టిగా కలవారు అసురులు, రాక్షసులును. దేవతలకు, రాక్షసులకు భగవానునితో ఉండే సంబంధం సమానమే అయినా, అసురులను మాత్రం భగవానుడు వధింప ప్రయత్నించడం- వారు భక్తులకు విరోధులు- అనే కారణంచేతనే.

(ఇణ్డక్కుళత్తై) చాలా నిబిడమైన సమూహాన్ని- అని అర్థం. **"ఇణ్డర్"** అనే పదం చండాలురను తెల్పుతుంది. అసురులను, రాక్షసులను ఛండాలురని అనడం- వారు చాలా అధములు అనే ఉద్దేశ్యంతో. ఔన్నత్యానికి అవధి- ఇతరుల మంచినే కోరేవాడుగా ఉండడం. అధమత్వానికి అవధి- ఇతరులను హింసించడమే స్వభావంగా ఉండడం. అసురులవల్ల ఆపద వస్తే **"అసురశత్రవే నమః"** అని అంటూ దేవతలు భగవానుని ఆశ్రయిస్తారు.

(ఎడుత్తుక్కళైన్ద) - **"పొల్ల అరక్కనై క్కిళ్ళి క్కళైన్దానై"** (దుష్టుడైన రక్కసుని గిల్లి పారవేసిన వానిని) (తిరుప్పావై-13) అనే రీతిలో, భక్తులపై వేడి సోకకుండా కదా భగవానుడు అసురులను అనాయాసంగా వధిస్తాడు. అందువల్ల **"ఎడుత్తు క్కళైన్ద"** అని అంటున్నారు. **"ఇలఙ్గై పాళ్ళాక"** (లంకను నాశనం అయేటట్లు) అనేది కూడా. విభీషణునకు చెందినవారికి ఏ ఆపద రాకుండాకదా లంకను

నశింపజేశాడు - అనే అర్థాన్ని ఇస్తుంది. హనుమంతుడు లంకను దహించినపుడు కూడా విభీషణుని ఇంటికి వేడి సోకని రీతిలోకదా దహించాడు.

(ఇరుడీకేశన్)- ఇంద్రియాలను నియమించేవాడు- అని దీని అర్థం. అన్య ప్రయోజనాలను కోరేవారికి, వారి కర్మలకు తగినట్లుగా, ఐశ్వర్యం మొదలైన ప్రయోజనాలలో ఆశను కల్గిస్తాడు. తనను శరణు పొందినవారికి వారి స్వభావానికి తగినట్లుగా కైంకర్యంలో రుచిని కల్గిస్తాడు. ఈ విధంగా వారి వారి ఇంద్రియాలను నియమించేవాడు- అని తాత్పర్యం. ఐశ్వర్యం మొదలైన ప్రయోజనాలకోసం అతనిని చూచేటపుడే, అతని తిరుమేని అందంలో దృష్టి పెట్టి చూడండి. అతడు మీ **"మమేదమ్"** (ఇది నాకు) అనే ఆశను పోగొట్టి, తనపట్ల ఆశను కల్గిస్తాడు. అందువల్ల, పూర్వం కోరిన ఐశ్వర్యాన్ని మఱచి అతనినే ఆశ్రయించవచ్చు.

(తనక్కు తొణ్డక్కులత్తిల్ ఉళ్ళీర్) - ఈ విధగా సంపదలో భ్రమ తీరి, భగవానునిపట్ల ప్రేమను కలవారి గోష్ఠిలో చేరి, సత్తను పొందిన మీరు- అని దీని భావం. **"తొణ్డర్కులమ్"** అని ప్రత్యేకంగా ఒక కులం ఉన్నది కాబోలు! "శరీరమే మనకు కావాలి'' (దేహమే స్వరూపం) అని భావించేవారికి **"భగవచ్ఛేషత్వమే స్వరూపం"** (భగవానునకు శేషమై ఉండడమే మనకు కోరదగినది) - అని భావించేవారికి మధ్యలో ఇంత వ్యత్యాసం ఉన్నది కదా!

ఇక, అన్యప్రయోజనాలను ఆశించనివారు చేయవలసిన కర్తవ్యం ఇది- అని తెల్పుతున్నారు.

(వన్దు అడి తొழుతు)- శ్రీచరణాలనే పరమప్రయోజనంగా తలచి వచ్చి, అనుకూల వృత్తులను (కైంకర్యాలను)చేసి- అని అర్థం. ఐశ్వర్యాన్నే ప్రయోజనంగా భావించి ఇంద్రియాలద్వారా అనుభవింపబడే ఆనందాలనే కాలక్షేపంగా కల్గి ఉండడాన్ని విడచి, భగవానుని శ్రీచరణాలనే ప్రయోజనంగా తలచి, కైంకర్యమే కాలక్షేపంగా ఉండేటట్లు చూడండి.

(ఆయిరనామమ్ శొల్లి) - "అండాధిపతయే నమః", "అసురశత్రవే నమః"- అని రెండు తిరునామాలు మాత్రం ఉచ్చరించాలి- అని నిర్బంధించడం- "నాకు'' (మమేదమ్) అని భావించినపుడే. "భగవానుడవైన నీకు నేను శేషభూతుడను'' అనే భావన కల్గితే, భగవానుని కల్యాణగుణాలను, లీలలను తెలిపే తిరునామాలు అన్నీ భోగ్యాలుగానే ఉంటాయి. అందువల్ల సహస్రనామాలను నోరార పల్కి.

(పణ్డై క్కులత్తై త్తవిర్ప్పు) - దాసకులంలో చేరిన వెంటనే, **"మమేదమ్"** అని తలచిన కాలం వేఱొక జన్మగానే తోస్తుంది. ఒక జన్మలోనే వేఱొక జన్మను పొందుతున్నాడు. రాజకులానికి చెందినవాడైన విశ్వామిత్రుడు ఆ జన్మలోనే బ్రాహ్మణకులానికి చెందినవాడుగా మాఱాడు కదా ! అక్కడ అతడు చేసిన తపస్సువల్ల కులం మాఱింది. అయితే, ఇక్కడ భగవానుని దయవల్ల మాఱ్పు కల్గింది. భగవానుని చూచి- "నీకు నేను శేషం" అని అనగానే, దీనికిముందు "నేను నాకు శేషభూతుడను" అని ఉన్న స్థితి వ్యతిరేకంగా కదా తోస్తుంది.

(పల్లాణ్డు) - ఈ రీతిలో అన్యప్రయోజనాన్ని దేనినీ కోరకుండా, భగవానునే కోరే మీరు భగవానునకు మంగళాశాసనం చేయండి. "నిన్నటివరకు అన్యప్రయోజనాలనే కోరినవాడు ఈ నాడు నాకు మంగళాన్ని కోరే అవధిలో నాపట్ల ప్రేమను కలవాడుగా అయినాడు కదా "అని అతడు చల్లగా చూస్తాడు.

(పల్లాయిరత్తాణ్డు ఎన్మిన్) - **"పల్లాయిరత్తాణ్డు"** - అని అనండి. "ఆ చల్లని చూపులు ఏనాటికీ నిత్యంగా కొనసాగాలి" - అని మంగళాశాసనం చేయండి. మీకు దీనివల్ల మాత్రమే మీ స్వరూపం నిలచి, భగవానునకు మంగళం కల్గుతుంది- అంటే, ఇంకా మీరు సహించి ఆలస్యం చేయవచ్చునా! వెంటనే మంగళాశాసనం చేయండి- అని అంటున్నారు.

ఎన్దైతన్దైతన్దై తన్దై తమ్మూత్తప్పన్ ఏழ్పడికాల్ తొడక్కి
వన్దు వழివழి యాట్చెయ్కిన్ఱోమ్ తిరువోణ త్తిరువిழావిల్
అన్దియమ్బోతిల్ అరియురువాకి యరియై యழిత్తవనై
ప్పన్దనై తీర ప్పల్లాణ్డు పల్లాయిరత్తాణ్డెన్ఱు పాడుతుమే. 6

అవ : ఆఱామ్బాట్టు. **(ఎన్దై యిత్యాది)** అనన్యప్రయోజనర్క్కుమ్, ప్రయోజనాన్తర పరర్క్కుముణ్డాన నెడు వాశి అఱిన్దిరుక్కచ్చెయ్తేయుమ్, అనన్య ప్రయోజనరై అழిత్త సమనన్తరమ్ ఇవర్కళై యழైక్కైక్కుడి - "ఉదారా స్పర్వ ఏవైతే" ఎన్నుమవన్ శీలత్తాలుమ్, అవనోడు ఇవర్కళుక్కుణ్డాన అవర్జనీయ సమ్బన్ధత్తాలుమ్. ఇవర్కళుక్కుమ్ అవన్ఱైయే నినైత్తు త్తేఱ్ఱాతే పుకురలామ్బుడి యాయిఱే యిరుప్పతు. ఆకైయాలే అనన్యప్రయోజనరై అழిత్తవోపాతి ఇవర్ కళైయుమ్ అழిత్తారాయ్నిన్ఱార్- కీழ్; ఇతిల్, వాழాళిల్ అழిత్త అనన్యప్రయోజనర్ తఙ్గళ్ స్వరూపత్తైయుమ్, స్వరూపానురూపమాన వృత్తియైయుమ్ శొల్లిక్కొణ్డు వన్దు పుకుర, అవర్కళై క్కూట్టిక్కొళ్ళుకిఱార్. "ఏழాట్కాలుమ్ పழిప్పిలోమ్" ఎన్ఱు ప్రయోజనాన్తరపరరై

క్కుఱిత్తు త్తామరుళిచ్చెయ్‌త తమ్ముడైయ తిరళుక్కుణ్డాన ఏఱ్ఱత్తై, పుకురుకిఱవర్‌కళ్, తఙ్గళుక్కుణ్డాక చ్చొల్లిక్కొణ్డువన్దు పుకురుకిఱార్‌కళ్. తన్దామ్ ఏఱ్ఱమ్ శొల్లిక్కొణ్డు వన్దు పుకురుకై సాత్త్వికర్‌క్కు యుక్తమో? ఎన్నిల్, ఆళ్వార్‌కళుడైయ తిరువుళ్ళమ్ భయమ్ కెడుక్కైక్కాక చ్చొల్లుకిఱార్‌కళాకైయాలే యుక్తమ్. "పన్నగాశన మాకాశే పతన్తం పక్షిసేవితే, వైనతేయ మహం శక్తః పరిగన్తుం సహస్రశః" ఎన్ఱ తిరువడి స్వశక్తియై చ్చొన్నానితే; ముతలికళుడైయ భయమ్ శమిక్కైక్కాక.

ఆఱవ పాశురం -అవతారిక :- (ఎన్నై ఇత్యాది) - భగవానుని కైంకర్యం మాత్రమే ప్రయోజనంగా ఆశించే అనన్యప్రయోజనులకు, ప్రయోజనాంతరపరులకు మధ్యలో గల చాలా వ్యత్యాసాన్ని బాగా తెలిసినవారు పెరియాళ్వార్లు. అయినా, ఆ అనన్యప్రయోజనులను పిలిచిన తరువాత, ప్రయోజనాంతరపరులైన కైవల్యార్థులను, ఐశ్వర్యార్థులను పిలిచారు. దానికి కారణాలు అనేకం. **"ఉదారా స్సర్వ ఏవైతే"** (నావద్దకు వచ్చి దేనినైనా కోరేవారు ఉదారులు) (గీత-7-18) అని అతడే పల్కినట్లుగా, అన్యప్రయోజనాలను కోరి, తన వద్దకు వచ్చి వానిని అర్థించేవారు ఉదారులు- అని పల్కిన అతని ఔదార్యాన్ని మనస్సులో భావించి, భగవానునితో వీరికి గల విడదీయరాని సంబంధాన్ని పురస్కరించుకొని, వారిని పిలిచారు. అన్యప్రయోజనాలను కోరేవారుకూడా జంకకుండా ఆశ్రయించ గలిగే రీతిలోకదా అతడు ఉంటాడు. కనుక, అనన్యప్రయోజనులను పిలిచేటప్పే, మిగిలినవారినికూడా ఆహ్వానించారు- గడచిన రెండు పాశురాలలో. ఈ పాశురంలో- **"వాళ్గాళ్"** అని ప్రారంభమవుతున్న మూడవ పాశురంలో పిలువబడిన అనన్యప్రయోజనులు తమ స్వభావాన్ని, దానికి తగిన వృత్తినిగూర్చి పల్కుతూ వచ్చి చేరగా, వారిని కలుపుకొంటున్నారు, పెరియాళ్వార్లు. అన్యప్రయోజనాలను కోరేవారిని చూచి **"ఏళ్గాట్కాలుమ్ పళ్గిప్పిలోమ్ నాఙ్గళ్"** అని తమ గోష్ఠియొక్క గొప్పతనాన్ని గూర్చి పలికారు కదా ! అదే గొప్పతనం తమకు కూడా ఉన్నది- అని అంటూ అనన్యప్రయోజనులు వచ్చి చేరారు. తమ గొప్పతనాన్నిగూర్చి తామే పల్కడం సాత్త్వికులకు తగునా ? అని అంటే, "మంగళాశాసనం చేయడానికి ఎవరూ లేరే!" అని ఆళ్వార్ల మనస్సులో గల భయం పోగొట్టడంకోసం ఆవిధంగా పల్కుతూ వస్తున్నారు. కనుక తగినదే సీతాదేవిని అన్వేషించడంకోసం సముద్రాన్ని దాటగల్గిన సామర్థ్యం ఎవరికీ లేదే!- అని భీతిల్లిన వానరవీరుల భయాన్ని పోగొట్టడంకోసం హనుమంతుడు, **"పన్నగాశనమాకాశే పతంతం పక్షిసేవితే, వైనతేయ మహం శక్తః పరిగంతుం సహస్రశః"** (సర్పాలను ఆహారంగా కల్గిన గరుత్మంతుడు పక్షులు

సంచరించే ఆకాశంలో పక్షులతో కూడినవాడై ఎగురుతున్నపుడు, అతనికి వేయి మార్లు ప్రదక్షిణం చేయగలను) అని తన శక్తిని గూర్చి పలికాడు కదా!

వ్యా : (ఎన్దై) తానుమ్ తమప్పనుమాక ఇరువర్. (తన్దై తన్దై తన్దై) ఎన్ట - ఒరు మూవర్. (తమ్మూత్తప్పన్) - "తమ్" ఎన్ట ముడిన్దవనై అనుభాషిక్కిఱతు.

(మ్మూత్తప్పన్) "అప్పన్" ఎన్ట- తమప్పనార్, "మూత్తప్పన్' ఎన్ట - పాట్టనార్, ఆకైయాలే అజ్గే యిరువర్; ఆక, ఎழுవరైయుమ్ శొల్లుకిఱతు. ఆழ్వార్ "ఏழాట్కాలుమ్ పழిప్పిలోమ్" ఎన్ట తిరళ అరుళిచ్చెయ్తార్; ఇవర్కళుమ్. "ఏழ్ పడికాల్" ఎన్ట తిరళ చ్చొల్లానిన్ఱార్కళ్. పిరిత్తు చ్చొల్లుకిఱ ఇతుక్కు ఫలమెన్? ఎన్నిల్, స్వసన్తానత్తిల్ మజ్గళాశాసనమ్ పణ్ణిప్పోన్దవర్కళ్పక్కలుణ్డాన ప్రీత్యతి శయత్తాలే శొల్లుకిఱార్కళ్. "స హి విద్యాత స్తం జనయతి తచ్ఛ్రేష్ఠం జన్మ", "గరీయాన్ బ్రహ్మదః పితా" ఎన్ట విద్యాసన్తానత్తై క్కొణ్డాడుమాపోలే, "పితరం మాతరం దారాన్" ఎన్ట త్యాజ్యమాన యోనిసన్తానత్తై క్కొణ్డాడుకై యుక్తమో? ఎన్నిల్; యుక్తమ్; కొణ్డాడు వైక్కు ప్రయోజకమ్ భగవత్సమ్బన్ధమా కైయాలే. విద్యాసన్తానత్తిలుమ్ భగవద్విముఖన్ త్యాజ్యనల్లవో.

(ఏழ్ పడికాల్ తొడజ్గి) అర్థక్రమత్తాలే ఏழైయుమ్ శొల్లచ్చెయ్తేయుమ్ తిరళ చ్చొల్లుకిఱతు- స్వసన్తానత్తిలుణ్డాన ఆదరాతిశయత్తాలే.

(వన్దు) మజ్గళాశాసనమ్ పణ్ణుకైక్కు యోగ్యమాన దశైకళిలే వన్దు.

(వழివழి యాట్చెయ్కిన్ఱోమ్) ముఱై ముఱైయాక త్తప్పామే అడిమై శెయ్కిఱోమ్. ఇత్తాల్- ఇన్సన్తానత్తుక్కు మజ్గళాశాసనవిచ్ఛేదమ్ పిఱన్దతిల్లై- ఎన్ఱ. యాజ్ఞికసన్తానత్తుక్కు త్రిపురుషవిచ్ఛిత్తియాలే అబ్రాహ్మణ్యమ్ శొల్లుమాపోలే, మజ్గళాశాసనవిచ్ఛిత్తియాల్ వైష్ణవత్వహాని శొల్లుమ్ కుఱై ఎజ్గళ్ సన్తానత్తిల్ ఇల్లై ఎన్గిఱార్కళ్. "యస్య వేదశ్చ వేదీ చ విచ్ఛిద్యేతే త్రిపూరుషమ్, స వై దుర్బ్రాహ్మణో జ్ఞేయ స్సర్వకర్మబహిష్కృతః" ఎన్నక్కడవతిఱే. "వழి వழి" ఎన్ట - శాస్త్రమార్గత్తాలుమ్, శిష్టాచారత్తాలుమెన్ఱుమామ్. "శాన్తిశ్శాన్తిశ్శాన్తిః" ఎన్ఱుమ్, "పశ్యేమ శరదశ్శతమ్" ఎన్ఱుమ్, "సర్వాన్ దేవాన్ నమస్యన్తి" ఎన్ఱుమ్, "మజ్గళాని ప్రయుఞ్జానాః" ఎన్ఱుమ్ శొల్లక్కడవతిఱే.

(ఆళ్ శెయ్కిన్ఱోమ్) ఆళ్ శెయ్కై యావతు- తిరుప్పల్లాణ్డు పాడుకైయిఱే. మేల్ "పన్దనై తీర ప్పల్లాణ్డు" ఎన్ఱత్తై వృత్తియాక చ్చొల్లుకైయాలే.

ఇతుక్కు క్కీళ్ - తజ్గళుడైయ సన్తానత్తిల్ ఏఱ్ఱమ్ శొన్నార్కళాయ్, మేల్-తజ్గళుడైయ వృత్తివిశేషమ్ శొల్లుకిఱార్కళ్.

(తిరువోణ త్తిరువిళవిల్) విశేషిత్తు త్తిరునక్షత్రమ్ శొల్లాత విడత్తుక్కెల్లామ్ ఇతువే తిరునక్షత్రమాకక్కడవతు. "తిరువోణమ్" ఎన్గిఱతు జన్మనక్షత్రమెన్నిల్ ఉకవాతారఱిన్దు అభిచరిప్పర్కళెన్ఱు అఞ్జి, తిరువోణ మెన్గిఱ తిరునాళిలే - ఎన్ఱు మైత్తు చ్చొల్లుకిఱార్.

(అన్దియమ్పోతిల్) దేవర్కళుక్కు బలమ్ క్షీణమాయ్ అసురర్క్కు బలమ్ వర్ధిక్కుమ్ సమయత్తిలే.

(అరియురువాకి) ఒరు కాలవిశేషమ్ వేణ్డాతే సర్వకాలముమ్ మజ్గళాశాసనమ్ పణ్ణవేణ్డుమ్బడియాన వడివైయుడైయనాయ్. "నారసింహవపుశ్శ్రీమాన్" ఎన్ఱుమ్, "అళకియాన్తానే యరియురువన్తానే" ఎన్ఱుమ్, "నరజ్గలన్ద శిజ్గమాయ్" ఎన్ఱుమ్ శొల్లక్కడవతిఱే.

(అరిమై యళిత్తవనై) "అరి" ఎన్ఱ- శత్రు. సహజశత్రువాన హిరణ్యనై క్కుఱ్ఱియిరాక్కివిడాతే ఉరువళిత్తవనై. "శుకిర్వైజ్గుమ్ శిన్ద ప్పిళన్ద" ఎన్నక్కడ వతిఱే. అవనై యళియచ్చెయ్తతు భయస్థానమాకిఱతు - పిన్బుళ్ళార్ పకై కొణ్డాడువర్ ఎన్నుమత్తాలే.

(పన్దనై తీర) దుష్ప్రకృతియాన హిరణ్యనుడలై క్కీణ్డు పొకడుకైయాల్ వన్ద అనుక్కమ్ తీర. తిరువవతరిత్త దివసత్తిలుణ్డాన అపదానమాకైయాలే "అనుక్కమ్" ఎన్గిఱతిఱే.

(పల్లాణ్డు) అనుకూలర్వాయాలే ఒరుకాల్ మజ్గళాశాసనమ్ పణ్ణ, అవ్వస్తు వినుడైయ అనుక్కమ్ పోయ్, నిత్యమాయ్ చ్చెల్లుమెన్ఱిటే ఇవర్కళ్ నినైవు.

(పల్లాయిరత్తాణ్డెన్ఱు పాడుతుమే) ఒరు కాల్ "పల్లాణ్డు" ఎన్ఱత్తాల్ పర్యాప్తి పిఱవామైయాలే కాలతత్త్వముళ్ళతనైయుమ్ నిత్యమాయ్ చ్చెల్లవేణుమెన్ఱు మజ్గళాశాసనమ్ పణ్ణుకైయే ఎజ్గళుక్కు వృత్తి - ఎన్గిఱార్కళ్.

వ్యాఖ్యానమ్ :- (ఎన్దై) - నా తండ్రి -అని దీని అర్థం. అందువల్ల తాను, తన తండ్రి - అనే ఇద్దరు. (తన్దై తన్దై తన్దై) అతని తండ్రి, అతని తండ్రి, అతని తండ్రి- అని ముగ్గురు. (తమ్ మూత్తప్పన్) - "తమ్" అనే పదం మూడవ తండ్రిని తెల్పుతున్నది.

(మూత్తప్పన్) - "అప్పన్" అంటే తండ్రి. "మూత్తప్పన్" అంటే తాత. అందువల్ల అక్కడ ఇద్దఱు. ఈ విధంగా ఏడుమంది చెప్పబడ్డారు. ఆళ్వార్లు "ఏళాట్కాలుమ్

పళ్ళిప్పిలోమ్" అని కలిపి అనుగ్రహించినట్లే వీరు కూడా **"ఏళ్ పడికాల్"** అని కలిపి పల్కుతున్నారు. అయినా, **"ఎన్నై తన్నై తన్నై తమ్మూత్తప్పన్"** అని ఏడు తరాలవరకు ప్రత్యేక ప్రత్యేకంగా పల్కడంలో ఉద్దేశ్యం ఏమి? అని అంటే, తమవరకు పరంపరగా వచ్చిన అందఱు మంగళాశాసనాన్ని చేస్తూ వచ్చారు- అనే ప్రేమాతిశయంచేత పల్కుతున్నారు. **"స హి విద్యాత స్తం జనయతి తచ్ఛ్రేష్ఠం జన్మ"** (ఆచార్యుడే విద్యద్వారా శిష్యుని జన్మింపజేస్తున్నాడు. ఆ జన్మయే శ్రేష్ఠమైన జన్మ)- (ఆపస్తంబసూత్రం-1-1-6) అని, **"గరీయాన్ బ్రహ్మదః పితా"** (వేదాన్ని అధ్యాపనం చేసిన గురువు గొప్పవాడు) (మను-2-146) అని పల్కిన రీతిలో బ్రహ్మవిద్యయొక్క పరంపర ప్రశంసింపబడుతున్నది. అయితే **"పితరం మాతరం దారాన్ పుత్రాన్ బంధూన్ సఖీన్ గురూన్, రత్నాని ధనధాన్యాని క్షేత్రాణి చ గృహాణి చ, సర్వధర్మాంశ్చ సంత్యజ్య సర్వకామాంశ్చ సాక్షరాన్, లోక విక్రాంతచరణౌ శరణం తేఽవ్రజం విభో!"** (తండ్రిని, తల్లిని, భార్యను, పుత్రులను, బంధువులను, స్నేహితులను, గురువులను, రత్నాలను, ధనధాన్యాలను, క్షేత్రాలను, గృహాలను అన్ని ధర్మాలను అన్ని కోరికలను, కైవల్యాన్ని విడచిపెట్టి, ఓ స్వామీ ! లోకాలను కొలిచిన నీ పాదాలను శరణు వేడుతున్నాను) (విహగేశ్వర సంహిత-22) అని పల్కిన రీతిలో విడువదగినవి అయిన వంశ సంతానాన్ని (పరంపరను) కీర్తించడం తగునా? అని అంటే, తగినదే. ఆ విధంగా ప్రశంసించడంలోని ప్రయోజనం భగవానుని భగవానునితో గల సంబంధాన్ని ప్రశంసించడంకోసమే కనుక తగినదే. బ్రహ్మవిద్యా పరంపరలోకూడా భగవానుని ద్వేషించేవారిని విడువడం ముఖ్యంకదా!

(ఏళ్పడికాల్ తొడఙ్గి) - "ఎన్నై తన్నై తన్నై తమ్మూత్తప్పన్" అని ప్రత్యేక ప్రత్యేకంగా ఏడు తరాలనుగూర్చి ప్రస్తావించినా, తమ వంశ పరంపరపై గల ప్రేమాధిక్యంచేత మళ్ళీ **"ఏళ్పడికాల్"** అని అంటున్నారు.

(వన్దు) మంగళాశాసనం చేయడానికి తగిన స్థితులలో వచ్చి,

(వళి వళి ఆట్చెయ్కిన్ఱోమ్) - పరంపరాక్రమం తప్పకుండా దాస్యాన్ని చేస్తున్నాము - అని అర్థం. దీనివల్ల, తమ పరంపరలో, ఏడు తరాలలోను నిరవచ్ఛిన్నంగా మంగళాశాసనాన్ని చేయడం తెలుపబడింది. మూడు తరాలపాటు విచ్ఛేదం లేకుండా వేదాన్ని అభ్యసించనివారైతే వారు బ్రాహ్మణులు కారని, వారికి యాగాలను చేసే అధికారం లేదు - అని శాస్త్రాలు పల్కుతున్నాయి. అదే రీతిలో, విచ్ఛేదం లేకుండా కొన్ని తరాలపాటు భగవానునకు మంగళాశాసనం చేయకుండా

ఉంటే, ఆ తరాలకు చెందినవారు శ్రీవైష్ణవులు కారు - అనే దోషం మా పరంపరకు లేదు- అని అంటున్నారు. **"యస్య వేదశ్చ వేదీ చ విచ్ఛిద్యేతే త్రిపూరుషమ్, స వై దుర్బ్రాహ్మణో జ్ఞేయ స్సర్వకర్మబహిష్కృతః"** (ఎవనికి వేదాధ్యయనం, యాగవేది విషయంలో మూడు తరాలపాటు విచ్ఛేదం కల్గుతున్నదో, అతడు చెడ్డ బ్రాహ్మణుడు- అని, ఏవిధమైన వైదికకర్మలకు యోగ్యత అతనికి లేదు- అని తెలియాలి) అని తెలుపబడుతున్నది కదా! **"వళి వళి"** అనే రెండుమార్లు మంగళాశాసనం చేయడాన్నిగూర్చి శాస్త్రాలో తెలుపబడ్డ మార్గాలనుగూర్చి, పెద్దలు అనుసరించిన మార్గాలనుగూర్చి తెలుపబడింది. **"శాంతిః శాంతిః శాంతిః"** (తైత్తి.శీక్షా-1) (ఆధ్యాత్మికశాంతి, ఆధిభౌతిక శాంతి, ఆధిదైవిక శాంతి కలగాలి) అని. **"పశ్యేమ శరద శ్శతమ్"** (నూఱు సంవత్సరాలకాలం చూస్తాము) అని శాస్త్రాలలో మంగళాశాసనాన్నిగూర్చి సూచింపబడింది. **"స్త్రియో వృద్ధాస్తరుణ్యశ్చ సాయం ప్రాతస్సమాహితాః, సర్వాన్ దేవాన్ నమస్యంతి రామస్యార్థే యశస్వినః"** (స్త్రీలు, వృద్ధురాండ్రు, యువతులు, పగలు-రాత్రి కలిసి కీర్తిని కల శ్రీరామునకు మంగళం కలగాలని అందఱు దేవతలను నమస్కరిస్తున్నారు) (శ్రీరామా-అయో-2-52) అని **"తే తం సోమమివోద్యంతం దృష్ట్వా వై ధర్మచారిణః, మంగళాని ప్రయుంజనాః ప్రత్యగృహ్ణన్ దృఢవ్రతాః"** (ధర్మాన్ని అనుసరించేవారు, దృఢమైన వ్రతాన్ని కలవారు అయిన ఆ దండకారణ్యమునులు, ఉదయించే చంద్రునివంటి శ్రీరాముని చూచి, మంగళాశాసనాన్ని చేసి, స్వాగతం పల్కుతున్నారు) (శ్రీరామా-ఆర-1-11) అని పల్కిన రీతిలో పూర్వులు మంగళాశాసనం చేశారు- అనే ఆధారం దీనికి ఉన్నది.

(ఆట్చెయ్‌కిన్ఱోమ్) - "ఆట్చెయ్‌కై"- (కైంకర్యం చేయడం) అనేది తిరుప్ప ల్లాణ్డును పాడడాన్ని లక్షిస్తుంది. ఎందుకంటే, **"పన్దనై తీర ప్పల్లాణ్డు"** అని తిరుప్పల్లాణ్డు పాడడాన్నే తమ వృత్తిగా వీరు ముందు చెప్పినందువల్ల.

దీనికి ముందు తమ పరంపరలోని గొప్పతనాన్నిగూర్చి పలికారు. ఇక, తమ యొక్క వృత్తిలోని విశిష్టతనుగూర్చి పల్కుతున్నారు.

(తిరువోణత్తిరువిళవిల్) - నృసింహస్వామికి మంగళాశాసనం చేయాలని ప్రయత్నించేవారు అతని నక్షత్రమైన స్వాతీ నక్షత్రాన్నిగూర్చి ప్రస్తావించకుండా, శ్రవణం అని పల్కడానికి కారణం ఏమి ? అని అంటే, ప్రస్తావింపబడని

అవతారాలకు అన్నిటికీ శ్రవణమే నక్షత్రంగా గ్రహించవచ్చు- అనే ఉద్దేశ్యంతో ఆ విధంగా పల్కుతున్నారు. (శ్రవణం అనేది విష్ణుదేవతాక నక్షత్రం కదా) అంతేకాక, నక్షత్రం అని అనకుండా, **"తిరువిళ్ళవిల్"** (తిరునాళ్) అని అనడానికి కారణం ఏమి? అంటే , విరోధులు ఎవరైన అభిచారకర్మను చేయాలని తలిస్తే, దానికి "ఈ నక్షత్రంలో జన్మించినవానికి అమంగళం కలగాలి" అని సంకల్పించి అభిచారకర్మను చేయాలి. శ్రవణం- అనేది అతని జన్మనక్షత్రం- అని నోటితో పల్కితే, విరోధులు దానిని తెలిసికొని, అతనికి అమంగళం కల్గించాలని తలచి, అభిచారం చేస్తారో? ఏమో!- అని భయపడి అస్థానే భయశంకతో దానిని మఱుగుపరచి, నక్షత్రం అని అనకుండా **"తిరునాళ్"** అని అంటున్నారు.

(అన్దియమ్పొదిల్) - దేవతలకు బలం తగ్గి, అసురులకు బలం అధికంగా ఉండే సాయంసంధ్యాకాలంలో - అని అర్థం.

(అరియురువాకి) - ఒక నిర్దేశించిన కాలం అని కాకుండా, అన్ని కాలాలలోను ప్రేమతో మంగళాశాసనం చేయవలసిన రీతిలోని అందమైన నృసింహరూపాన్ని కలవాడై- అని అర్థం. **"నారసింహవపుః శ్రీమాన్"** (నృసింహ రూపాన్ని కలవాడు, చాలా అందమైనవాడు) (విష్ణుసహస్రనామం) అని, **"అళగియాన్ తానే అరియురువన్తానే"** (అందమైనవాడు తానే, నృసింహుడు తానే) (నాన్ముకన్ తిరు-22) అని, **"నరమ్ కలన్ద శిఙ్గమాయ్"** (నరుడు కలిసిన సింహమై) (ఇరణ్డామ్ తిరు-84) అని పల్కిన రీతిలో అతని తిరుమేని చాలా అందమైనది కదా !

(అరియై అళిత్తవనై) - జన్మనుండి విరోధిగా వర్తించిన హిరణ్యుని అల్పాయుష్కునిగా చేయకుండా సంహరించినవానిని - అని అర్థం. **"శుకిర్వైజ్ఞమ్ శినై పిళన్ద"** (మూన్ఱామ్ తిరు-95) అని అనుగ్రహింపబడింది కదా! హిరణ్యుని విడచివేయకుండా సంహరించడం భయం కల్గడానికి కారణం కావడం ఏమి? అని అంటే, హిరణ్యునకు చెందినవారు దానివల్ల పగను పొందుతారు- అని భయపడుతున్నారు ఆళ్వార్లు.

(పన్దనై తీర)- చెడ్డ స్వభావాన్ని కల్గిన హిరణ్యుని శరీరాన్ని చీల్చివేసినందువల్ల కల్గిన శ్రమ తీరేటట్లు- అని అర్థం. నృసింహస్వామిగా అవతరించిన తరువాత సంభవించిన సంఘటన కనుక **"అణుక్కమ్"** (అలసట) అని అంటున్నారు. **("అణుక్కమ్"**- అంటే బిడ్డ జన్మించిన తరువాత దానికి కలిగే ఒక విధమైన అలసట. నృసింహస్వామి స్తంభంనుండి ఆవిర్భవించిన మఱుక్షణమే హిరణ్యునితో

పోరాడాడు. కనుక ఆ స్వామికి కల్గిన అలసట తీరడానికి ముందే హిరణ్యునితో పోరాడుతున్నాడే ! అతనికి ఏ ఆపద రాకుండా ఉండాలి- అని అస్థానే భయశంకతో మంగళాశాసనం చేయబడుతున్నది.)

(పల్లాణ్డు) - భక్తులు తాము నోటితో ఒక పర్యాయం మంగళాశాసనం చేస్తే దానివల్ల అతని అలసట తీరి, ఏ కొఱత లేకుండా నిత్యంగా ఉంటుంది- అనికదా వీరి భావన!

(పల్లాయిరత్తాణ్డు) - ఒకసారి మంగళాశాసనం చేసినమాత్రంతో తృప్తి కలుగనందువల్ల, కాలం ఉన్నంతవరకు భగవానునకు ఏ అమంగళం కలుగకుండా నిత్యంగా వర్ధిల్లాలి- అని నిరంతరం మంగళాశాసనం చేయడమే మా కార్యం- అని అంటున్నారు.

తీయిఱ్పొలికిన్ఱ శెఞ్చుడరాழி తికழ్ తిరుచ్చక్కరత్తిన్
కోయిల్ పాటియాలే ఒన్ఱుణ్డు నిన్ను కుడికుడి యాట్చెయ్‌కిన్ఱోమ్
మాయప్పోరుపడై వాణనై యాయిరన్దోళుమ్ పాழி కురుది
పాయ చ్చుழన్ఱిడియ ఆழివల్లానుక్కు ప్పల్లాణ్డు కూఱుతుమే. 7

అవ : ఏழామ్బాట్టు. (తీయిల్ పొలికిన్ఱ) ఏడునిలత్తిలే ఇవరాలే ఆహూతరాన కైవల్యార్థికళ్, తఙ్గళ్ స్వభావత్తై చ్చొల్లిక్కొణ్డు వర, అవర్‌కళోడే సఙ్గతరాకిఱార్. ఇవర్‌కళై అழైత్తపోతు, "వరమ్బుழి వన్దాళై క్కూడుమినో" ఎన్ఱు- నీఙ్గళ్ పన్ఱిన పురుషార్థత్తై విట్టు వారుఙ్గోళ్ - ఎన్ఱుమ్, "నమో నారాయణాయ" ఎన్ఱ - అనన్య - ప్రయోజనరాయ్ వారుఙ్గోళ్ఎన్ఱుమ్, "నాడు నకరముమ్ నన్గిడియ" ఎన్ఱ - విశేషఙ్గర్ పరిగ్రహిక్కుమ్బడియాకవుమ్, అవిశేషఙ్గర్ ఉపేక్షిక్కుమ్బడియాకవుమ్ వారుఙ్గోళ్- ఎన్ఱమిత్తే అవర్‌కళై యழైత్తతు. అతిల్, క్షుద్రపురుషార్థత్తై విడుకైయుమ్, అనన్య ప్రయోజనరాకైయుమ్ నమ్ముడైయకృత్యమ్; అనుకూలర్ పరిగ్రహిక్కైక్కుమ్, ప్రతికూలర్ కైవిడుకైక్కుమ్ శెయ్యవడుప్పతెన్? ఎన్ఱ పార్త్తు, వైష్ణవచిహ్నమాన తిరువిలచ్చినైయై ధరిక్కవే త్యాగోపాదానఙ్గళిరణ్డుమ్ సిద్ధిక్కుమెన్ఱ పార్త్తు, అత్తై ధరిత్తుక్కొణ్డు వన్దోమ్ ఎన్గిఱార్‌కళ్.

ఏడవ పాశురం -అవతారిక :- (తీయిఱ్పొలికిన్ఱ ఇత్యాది) - "ఏడు నిలత్తిల్" అని ప్రారంభమవుతున్న నాల్గవ పాశురంలో పెరియాழ్వార్లచే పిలువబడ్డ కైవల్యార్థులు తమ స్వభావాన్నిగూర్చి పల్కుతూ రాగా, వారితో కలుస్తున్నారు- ఈ పాశురంలో. వారిని పిలిచినపుడు "వరమ్బుழి వన్దాళై క్కూడుమినో !" అని, "మీరు కోరిన

ప్రయోజనమైన కైవల్యాన్ని విడచిపెట్టి రండి'' అని, **"నమో నారాయణాయ"** అని, "భగవానునకు కైంకర్యం చేయడం తప్ప అన్యఫలాలను కోరనివారై రండి'' అని, **"నాడుమ్ నకరముమ్ నన్గఱియ"** అని "విశేషజ్ఞులు మిమ్ములను అంగీకరించేటట్లు, జ్ఞానహీనులు మిమ్ములను విడచిపెట్టేటట్లు రండి'' అని కదా పిలిచారు. దానిని వినిన కైవల్యార్థులు "నీచఫలమైన కైవల్యాన్ని విడువడం, ఉన్నత ప్రయోజనమైన కైంకర్యాన్ని గ్రహించడం మనం చేయదగిన కార్యం. అయితే, భగవానుని భక్తులు మనలను గ్రహించడానికి, మిగిలినవారు మనలను చేయివిడువడానికి తగినట్లుగా మనం చేయదగినది ఏది ? అని యోచించారు. శ్రీవైష్ణవచిహ్నమైన శంఖచక్రలాంఛనాన్ని ధరిస్తే, శ్రీవైష్ణవులు "వీరు మనవారు'' అని స్వీకరించడానికి, మిగిలినవారు "వీడు మనవాడు కాడు'' అని చేయి విడువడానికి తగినట్లుగా ఉంటుంది- అని నిర్ణయించుకొని, "శంఖచక్రలాంఛనా లను ధరించి వచ్చాము'' అని అంటున్నారు.

వ్యా: (తీయిల్ పొలికిన్ఱ శెఞ్చుడరా*ళి*) ఎన్ఱు వైష్ణవగోష్ఠియిలే పుకుర ప్పణ్ణిన ఉపకారస్మృతియాలే ఆ*ళ్వా*నై క్కొణ్డాడుకిఱార్కళ్.

(తీయిఱ్పొలికిన్ఱ) "తీ" ఎన్గిఱ శబ్దమ్ చన్ద్రాదిత్యాది తేజఃపదార్థజ్ఞళెల్లా వ*ర్ఱు*క్కుమ్ ఉపలక్షణమ్. **(అతిఱ్కాట్టిల్ తేజస్సు వర్ధిక్కైయాకిఱతు)** "అత్యర్కానలదీప్తం తత్ స్థానమ్" ఎన్గిఱ పరమపదత్తిల్ తేజస్సు మిక్కిరుక్కక్కడవతు, ఆదిత్యాది తేజస్సుకళిఱ్కాట్టిల్. అతిఱ్కాట్టిల్, అవనుడైయ దివ్యమఙ్గళవిగ్రహ తేజస్సు మిక్కిరుక్కక్కడవతు. అతుక్కుమ్ ప్రకాశకమాయిఱే తిరువా*ళి*యా*ళ్వా*నుడైయ తేజస్సిరుప్పతు. "వడివార్ శోతి వలత్తుఱైయుమ్ శుడరా*ళి*" ఎన్నక్కడవతిఱే.

"తస్య భాసా సర్వమిదం విభాతి" ఎన్గిఱపడియే, అవనుడైయ తేజస్సాలే సర్వముమ్ విళఙ్గానిన్ఱతెన్నా నిఱ్క, దివ్యమఙ్గళవిగ్రహత్తుక్కు ఇవన్ ప్రకాశక నామ్బడిఎన్? ఎన్గిల్,

(శెఞ్చుడర్) కాళమేఘనిభశ్యామమాన వడివుక్కు. ఇరుట్టుఱైయిల్ విళక్కేఱ్ఱి నాఱ్పోలే పరభాగరూపత్తాలే వన్ద ప్రకాశకత్వత్తై చ్చొల్లుకిఱతు.

(ఆ*ళి* తిక*ళ్* తిరుచ్చక్కరమ్) ఇట్టళత్తిల్ పెరువెళ్ళమ్పోలే పుఱమ్బు పోక్కఱ్ఱు, తన్నిలే మణ్డలాకారమాయ్ క్కొణ్డు విళఙ్గానిన్ఱుళ్ళ తిరువా*ళి* యా*ళ్వా*న్ ఎన్గై.

(శక్కరత్తిన్ కోయిల్) ఆళ్వాన్ ఎళున్దరుళియిరుక్కిఱ మణ్డలాకారమాన వాసస్థానమ్.

(పొటియాలే ఒన్ఱుణ్డు నిన్ఱు) అతాకిఱతు - చిహ్నాత్తాలే చిహ్నితరాయ్ నిన్ఱు. తిరువిలచ్చినైయై ధరిత్తిపిన్బిఱే, ఇవన్ జన్మాన్తరత్తిల్పోకాతే మోక్షాన్తరత్తిల్పోకాతే సుస్థిరనాక పెఱ్ఱిరుక్కిఱతు. భగవదఙ్గీకారమ్ ఇతు ఉణ్డానాలిఱే అతిశయిప్పతు. శ్రీమద్వారకైయిల్ నిన్ఱుమ్ ఆశ్రితవిరోధినిరసనార్థమాక ఎళున్దరుళికిఱపోతు తిరువాశల్ కాక్కిన్ఱ ముతలికళ్, "మీణ్డు ఎళున్దరుళుమళవుమ్ ఇఙ్గు పుకురక్కడవార్ ఆర్? అల్లాతార్ ఆర్?" ఎన్ఱు విణ్ణప్పమ్ శెయ్య. "చక్రాఙ్కితాः ప్రవేష్టవ్యాः యావదాగమనం మమ, నాముద్రితాः ప్రవేష్టవ్యాः యావదాగమనం మమ" ఎన్ఱ - ఇన్ద లక్షణముడైయార్ యావర్ శిలర్, అవర్కళ్ నిశ్శఙ్కమాక పుకురక్కడవర్కళ్; అల్లాతారై భావపరీక్షై పణ్ణి పుకుర విడక్కడవతు - ఎన్బానిఱే కృష్ణన్. ఇతుతాన్ ఈశ్వరాఙ్గీకారత్తుక్కుముడలాయ్, ఇతుతానుమ్ "నామ్ అవనుడైమై" ఎన్ఱ నిర్భరనాయిరుక్కైక్కుముడలాయ్, ఇవన్ పణ్ణిన పాపత్తై అనుసన్దిత్త క్రూరమాక ప్పార్క్కక్కడవ యమాదికళుమ్ అఞ్ఞబ్బడియా యిరుప్ప తొన్ఱిఱే. "చక్రాదిధారణం పుంసాం పరసమ్బన్ధవేదనమ్, పతివ్రతానామిత్తం హి వలయాదివిభూషణమ్" ఎన్ఱ భగవత్సమ్బన్ధత్తుక్కు జ్ఞాపకమాయిఱే యిరుప్పతు.

(కుడికుడి యాట్చెయ్కిన్ఱోమ్) "సపుత్రపౌత్రస్సగణः" ఎన్గిఱపడియే - సన్తానమాక అడిమై శెయ్యక్కడవోమాయ్ వన్దోమ్. ఇప్పడి అనన్యార్హరాయిరుప్పార్ శెయ్యుమ్ అడిమైయావతు- తిరుప్పల్లాణ్డు పాడుకైయిఱే.

ఎన్ద అపదానత్తుక్కు నీఙ్గళ్ మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱతు? ఎన్గిల్,

(మాయ ప్పారుపడై యిత్యాది) ఎఙ్గళై పుకురనిఱుత్తిన ఆళ్వానుడైయ వీరప్రకాశకమాన తుఱైయిలే తిరుప్పల్లాణ్డు పాడక్కడవోమ్ - ఎన్గిఱార్కళ్.

(మాయప్పారుపడై వాణనై) ఆశ్చర్యమాకప్పారుమ్ సేనైయైయుడైయ వాణన్ ఎన్ఱతల్; ఆశ్చర్యమాకప్పారుమ్ ఆయుధత్తై యుడైయ వాణన్ - ఎన్ఱతల్. "మాయమ్" ఎన్ఱ - కృత్రిమమాయ్, కృత్రిమమాన యుద్ధత్తై యుడైయవన్ - ఎన్నవుమామ్.

(ఆయిరమ్ తోళుమ్ పొళి కురుతి పాయ) ఆయిరమ్ తోళ్కళాలుమ్ మతకు తిఱన్దాఱ్పోలే రక్తవెళ్ళమ్ కుతికొణ్డు భూమిప్పరప్పడైయ ప్పరమ్బ్బుబడి. (పొళితల్ - శొరితల్) ఇతుక్కు ఇవన్ పణ్ణిన వ్యాపారత్తు అళవేతు? ఎన్గిల్,

(శుళన్ఱియ) తిరువాళియై వీశవేణ్డిన్ఱిలై; శుళన్ఱిన విత్తై. అవన్ ఒరుకాల్ తిరువాళియై చ్చుళన్ఱ, వాణనుడైయ తోళ్కళాయిరముమ్ ఒరుకాలే మలైక్కొడుముడికళ్ పోలే ముఱిన్దు విళున్దన. వాణనుడైయ తలైయై అఱుత్తిళన్దతు - కుఱ్ఱమ్ పోరామైయస్తు; ఉపై పిత్తహైనై యాకామైక్కాకపుమ్, "దేవతాన్తర భజనమ్ పణ్ణువార్క్కు ఫలమితు" ఎన్ను మిడత్తుక్కు మచ్చమాకపుమ్. అతావతు- "పరివిట్టివాణనై క్కాత్తుమ్" ఎన్ఱ ప్రతిజ్ఞై పణ్ణి, యుద్ధత్తిలే ఇవనై క్కాట్టిక్కొడుత్తు, సపరికరనాయ్క్కొణ్డు ముతుకుకాట్టి ప్పోనాన్ రక్షకన్; రక్ష్యభూతన్ తోళ్ తుణియుణ్డాన్. "ఉన్నై రక్షిక్కప్పుక్కు నాన్ పట్టతో!" ఎన్ఱుమ్, "ఉన్నై యాశ్రయిత్తు నాన్ పట్టతో!" ఎన్ఱుమ్ ఇరువరుమ్ కూడ క్కట్టిక్కొణ్డు కతఱుకైయిలే ఫలమాయ్ విట్టతు.

(ఆళివల్లానుక్కు) "విల్వల్లాన్", "వాళ్వల్లాన్". "తోళ్వల్లాన్" ఎన్నుమాపోలే "యస్య సా జనకాత్మజా" ఎన్గిఱపడియే పిరాట్టియై ఎనక్కెన్న ఇట్టుప్పిఱత్తల్, తిరువడితోళిలే నల్ తరిక్కవిరుత్తల్, కైపేరామల్ తిరువాళియై ప్పిడిత్తల్ శెయ్యుమ తాయ్త్తు సర్వాధికత్వత్తుక్కు లక్షణమ్.

(పల్లాణ్డు కూఱుతుమే) అద్దశైయిలే అడిమై శెయ్త ఆళ్వానుడైయ వీరశ్రీక్కుమ్, అడిమైకొణ్డ కృష్ణనుడైయ వీరశ్రీక్కుమ్ మఙ్గళాశాసనమ్ పణ్ణువారై ప్పెఱ్ఱతిలై. అవ్విళువు తీర ఇట్టిరున్ద తిరుప్పల్లాణ్డు పాడుకిఱోమ్- ఎన్గిఱార్కళ్.

వ్యాఖ్యానమ్ :- **(తీయిఱ్ఱొలిగిన్ఱ శెఞ్చుడరాళి)** అని అంటూ, తమను శ్రీవైష్ణవగోష్ఠిలో ప్రవేశించేట్లు చేసిన ఉపకారాన్ని తలచి, తిరువాళి ఆళ్వాన్‌ను (శ్రీసుదర్శనాన్ని) స్తుతిస్తున్నారు.

(తీయిల్ పొలిగిన్ఱ) - "తీ" అనేపదం చంద్రుని, సూర్యునివంటి తేజఃపదార్థాలను అన్నిటిని తెలుపుతున్నది. దానికంటే తేజస్సు వర్ధిల్లడం - అంటే **"అత్యర్కానలదీప్తం తత్ స్థానం విష్ణోర్మహాత్మనః"**, (మహాత్ముడైన విష్ణువుయొక్క ఆ చోటు సూర్యుని యొక్క, అగ్నియొక్క కాంతిని మించిన కాంతిని కల్గినది) అని చెప్పబడిన రీతిలో పరమపదంలోని కాంతి, సూర్యుడు మొదలైనవారి కాంతికంటే చాలా అధికమైనది. ఆ పరమపదంయొక్క కాంతికంటే భగవానుని తిరుమేనికి కూడా కాంతి చాలా చాలా అధికమైనది. ఆ తిరుమేని కాంతిని కల్గించే (ప్రకాశింపజేసే) రీతిలోకదా శ్రీసుదర్శనంయొక్క గొప్ప కాంతి ఉంటుంది. **"వడివార్ శోది వలత్తుత్తైయుమ్ శుడరాళి"** అని ఈ ఆళ్వార్లే పలికారు కదా!

"న తత్ర సూర్యో భాతి న చంద్ర తారకమ్, నేమా విద్యుతో భాంతి కుతోఽ యమగ్నిః, తమేవ భాంత మనుభాతి సర్వం తస్య భాసా సర్వమిదం విభాతి" (ఆ పరమపురుషుని దగ్గర సూర్యుడు ప్రకాశించడు. చంద్రుడు ప్రకాశించడు. ఈ విద్యుత్తు కూడా ప్రకాశించదు. అగ్ని ప్రకాశించదు - అని ఇక చెప్పవలసి ఉన్నదా? ప్రకాశించే ఆ పరమపురుషుని అనుసరించియే అన్నీ ప్రకాశిస్తాయి. అతని కాంతితోనే ఇవి అన్నీ ప్రకాశిస్తున్నాయి.) (కఠోప-2-5) అనే రీతిలో అతని కాంతితోనే అన్ని ప్రకాశిస్తాయి చెప్పబడినపుడు, ఆ భగవానుని తిరుమేనికి శ్రీసుదర్శనమే ప్రకాశాన్ని కల్గిస్తున్నాడు- అనేది ఏ రీతిలో పొసగుతుంది?- అని అంటే,

(శెఞ్చుడర్) - మేఘంవలె నల్లని తిరుమేనిని కల భగవానునియొక్క రూపానికి, పరభాగంగా ఉండే బంగారు వర్ణాన్ని కల శ్రీసుదర్శనం, చీకటిగదిలో దీపం వెలిగించినట్లుగా ప్రకాశాన్ని కల్గించడాన్ని ఈపదం తెల్పుతున్నది.

(ఆழி తికழ్ తిరుచ్చక్కరమ్) - **"ఆழி"** వృత్తం. (గుండ్రంగా ఉన్నది) ఇరుకైన చోట గల ప్రవాహంవలె, వేఱు చోటుకు పోవడానికి దారిలేక, తనలోనే గుండ్రంగా పరిభ్రమిస్తూ ప్రకాశించే శ్రీసుదర్శనం- అని భావం.

(శక్కరత్తిన్ కోయిల్)- శ్రీసుదర్శనం వేంచేసి ఉండే గుండ్రని నివాసస్థానం.

(పొఱియాలే ఒర్ నీర్ ముణ్డు) - దీని అర్థం ఏమంటే- శ్రీసుదర్శనం అనే చిహ్నాన్ని తమ బాహువులపై తప్తం చేసి ముద్రించుకొని- అని. ఈ చిహ్నాన్ని తప్తం చేసి ముద్రించుకొంటేనే ఇతడు జన్మాంతరాలను పొందకుండా, వేఱు మోక్షాన్ని (అంటే- కైవల్యాన్ని) పొందకుండా స్థిరంగా ఉండగలడు. భగవానుని అంగీకారంకూడా ఈ చిహ్నాన్ని కలవారికే లభిస్తుంది. శ్రీకృష్ణుడు ఒకపర్యాయం భక్తుల విరోధులను నశింపజేయడంకోసం ద్వారకనుండి బయటకు వెళ్ళేటపుడు ద్వారపాలకులు అతనిని చూచి-"మీరు తిరిగి వచ్చేవరకు ఎవరిని లోపలకు వెళ్ళడానికి అనుమతించ కూడదో- అని తెలియజేయాలి" అని వేడగా, దాని శ్రీకృష్ణుడు **"చక్రాంకితాః ప్రవేష్టవ్యాః యావదాగమనం మమ, నాముద్రితాః ప్రవేష్టవ్యాః యావదాగమనం మమ"** (చక్రాన్ని తప్తలాంఛనం చేసికొన్నవారే నేను తిరిగి వచ్చేవరకు లోపలకు అనుమతించదగినవారు. చక్రలాంఛనంతో ముద్రింపబడనివారు నేను తిరిగి వచ్చేవరకు లోపలకు అనుమతింపబడకూడనివారు) (హరివంశం- భవిష్యపర్వం- 27-24) అని "ఈ గుర్తు కలవారు ఎవరో వారే ఏసందేహం, భయం లేకుండా లోపలకు అనుమతించదగినవారు. మిగిలినవారి మనస్సును శోధించి, ఆ

తరువాతనే లోపలకు ప్రవేశించనీయాలి'' అని అన్నాడు కదా! ఈ లాంఛనమే భగవానుడు మనలను అంగీకరించడానికి కారణమై, "మనం అతని సొత్తు'' అనే నిర్భరులమై ఉండడానికి తగినదై, ఇతడు (జీవుడు) చేసిన పాపకర్మలను తలచి, చాలా కఠినంగా చూచే యముడు మొదలైనవారుకూడా దగ్గరకు రావడానికి తగిన రీతిలో అద్వితీయమై ఉంటుంది కదా ! **"చక్రాదిధారణం పుంసాం పరసంబంధ వేదనమ్, పతివ్రతానిమిత్తం హి వలయాదివిభూషణమ్"** (చక్రం మొదలైనవానిని ధరించడం పరమాత్మతో గల సంబంధాన్ని సూచిస్తుంది. వలయాలు (గాజులు) మొదలైన ఆభరణాలు పతివ్రతకు గుర్తులు కదా !) (కూర్మపురాణం) అని పల్కినట్లుగా, భగవానునితో మనకు కల సంబంధాన్ని స్మరింపజేసేటట్లుగా కదా ఈ చిహ్నం ఉంటుంది.

(కుడికుడి ఆట్చెయ్‌కిన్ట్రోమ్) - "ఏదదాఖ్యాన మాయుష్యం పఠన్ రామాయణం నరః, సపుత్రపౌత్ర స్సగణః ప్రేత్య స్వర్గే మహీయతే" (ఆయుస్సును వృద్ధి చేసే ఈరామాయణమనే ఇతిహాసాన్ని పఠించే మానవుడు, మరణించిన తర్వాత తన పుత్రులతో పౌత్రులతో, పరివారంతో కూడినవాడై స్వర్గంలో విరాజిల్లుతాడు) (రామా-బాల-1-99) అని పల్కిన రీతిలో పరంపరగా దాస్యాన్ని చేయడంకోసం వచ్చాము. ఈవిధంగా వేఱు ప్రయోజనాన్ని భావించనివారు చేసే కైంకర్యం (దాస్యం) తిరుప్పల్లాణ్డు పాడడమే కదా !

ఏ చరిత్రకు మీరు మంగళాశాసనం చేయబోతున్నారు ? -అని అంటే-

(మాయ ప్పారుపడై వాణనై ఆయిరమ్ తోళుమ్ పొళి కురుది పాయ శుళ్గన్ఱియ ఆళివల్లానైక్కు) మేము ఈ గోష్ఠిలో ప్రవేశించేటట్లు చేసిన శ్రీసుదర్శనుని వీర్యాన్ని వ్యక్తం చేసే (బాణాసురవధ) వృత్తాంతాన్ని గూర్చి మేము మంగళాశాసనాన్ని పాడగలము- అని అంటున్నారు.

(మాయ ప్పారుపడై వాణనై)- మాయతో (ఆశ్చర్యకరంగా) పోరాడే **("పడై")** సేవను కల బాణుడు కదా. ఆశ్చర్యంగా పోరాడే **"పడై"**ను (ఆయుధాన్ని) కల్గిన బాణుడు- అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు. **"మాయమ్"** అనే పదం తంత్రాన్ని సూచిస్తున్నదని గ్రహిస్తే, ఉపాయంగా యుద్ధం చేసే బాణుడు- అనే అర్థాన్ని గ్రహించవచ్చు.

(ఆయిరమ్ తోళుమ్ పొళి కురుతి పాయ) - కట్టలు తెంచుకొన్నట్లుగా

బాణుని వేయి బాహువులనుండి రక్తప్రవాహం ఉబికి బయటకు వస్తూ, భూమి విస్తీర్ణంలో అంతట వ్యాపించేటట్లుగా చేశాడు. దానికి భగవానుడు చేసిన కార్యంలోని అవధి ఎంతవరకు? (ప్రయత్నం ఎటువంటిది ?) అని అంటే -

(శుళనిరియ) - శ్రీసుదర్శనాన్ని ఎత్తి విసరి ప్రయోగించనక్కరలేదు. తిప్పాడు- అంతమాత్రమే. ఒకసారి శ్రీసుదర్శనాన్ని తిప్పగానే, బాణుని వేయి బాహువులు ఒకే సమయంలో పర్వతశిఖరాలు విరిగి కూలినట్లుగా కూలిపోయాయి. బాణుని తలను ఖండించకుండా వదలి పెట్టడం- అతడు చేసిన దోషం వధించడానికి చాలదు- అని కాదు; తన మనుమడు అనిరుద్ధుని భార్య అయిన ఉష తండ్రి లేనిదిగా కాకూడదు- అనే భావనతోనే. తనను ఆశ్రయించకుండా ఇతర దేవతలను ఆశ్రయించేవారికి లభించే ఫలం ఇదేసుమా!-అని తెలిసికోవడానికి గుర్తుగా కూడా బాణుని తలను ఖండించకుండా, బాహువులను మాత్రం ఖండించాడు. అంటే- **"పరివిట్టి వాణనై క్కాత్తుమ్"** (తిరువాయ్ -3-10-4) అని ప్రతిజ్ఞను చేసి, యుద్ధంలో బాణుని చూపించి, తన పరివారంతో పాటు వెన్ను చూపి పారిపోయాడు, అతనిని నేను కాపాడతాను-అని పల్కిన శివుడు. అతనిచే రక్షింపబడేవాడుగా తనను భావించిన బాణుని బాహువులు ఖండింపబడ్డాయి. "నిన్ను కాపాడాలని తలచి, నేను పడిన పాట్లు ఎన్ని!" అని శివుడు, "నిన్ను ఆశ్రయించి నేను పడిన పాట్లు ఎన్ని?" అని బాణుడు- ఒకరిని ఇంకొకరు పట్టుకొని ఆక్రందించడమే చివరకు లభించిన ఫలం. ఈ విధంగా పట్టుకొని (కొగలించుకొని ఆక్రందించడం కోసమే బాణునకు చివరగా రెండు బాహువులను మాత్రం ఖండించకుండా విడచిపెట్టినట్లున్నాడు, స్వామి)

(ఆళి వల్లానుక్కు) - **"విల్‌వల్లాన్", "వాళ్‌వల్లాన్", "తోళ్‌వల్లాన్"** అనేటట్లుగా **"ఆళివల్లాన్"** అని అంటున్నారు. **"అప్రమేయం హి తత్తేజః యస్య సా జనకాత్మజా"** (ఆ జనకుని కుమార్తె అయిన సీతాదేవి ఎవరికి చెందినదో, ఆ శ్రీరాముని తేజస్సు ఇంత అని లెక్కకట్టలేనిది) (శ్రీరామా-ఆరణ్య-37-18) అని పల్కినట్లుగా సీతాదేవిని (లక్ష్మీదేవిని) తనకోసమే కల్గి ఉండడం, గరుడుని భుజాలపై పొందికగా వేంచేసి ఉండడం, ఎల్లప్పుడు శ్రీసుదర్శనాన్ని పట్టుకోవడం - మొదలైనవానిని చేయడమే పరతత్వానికి తగిన గుర్తులు.

(పల్లాణ్డు కూఱుదుమే)- బాణుని బాహువులను ఖండించి, అపుడు శేషవృత్తిని చేసిన శ్రీసుదర్శనంయొక్క వీర్యానికి, అతనిని శేషభూతునిగా చేసికొన్న శ్రీకృష్ణుని

వీర్యానికి ఎవరూ మంగళాశాసనం చేయలేదు. ఆ కొఱత తీరేటట్లుగా ఇపుడు మేము ఆ చరిత్రకు పల్లాణ్డు పాడుతున్నాము- అని అంటున్నారు.

నెయ్యిడై నల్లతోర్ శోరుమ్ నియతము మత్తాణిచ్చేవకముమ్
కైయడైక్కాయుమ్ కళుత్తుక్కు పూణొడు కాతుక్కు క్కుణ్డలముమ్
మెయ్యిడ నల్లతోర్ శాన్దముమ్ తన్దైన్నై వెళ్లయిరాక్కవల్ల
పైయుడైనాక ప్పకైక్కొడియానుక్కు ప్పల్లాణ్డు కూఱువనే. 8

అవ : ఎట్టామ్బాట్టు. (నెయ్యిడై యిత్యాది) అణ్డక్కులత్తిలే అళైత్త ఐశ్వర్యార్థి కళ్ ఇశైన్దు వర అవర్కళై క్కూట్టిక్కొళ్ళుకిఱార్. వాళ్గాళిల్ అళైత్త అనన్యప్రయోజనర్ తఙ్గళ్ ఏన్ఱత్తై చ్చొల్లిక్కొణ్డు పుకున్దార్కళ్ - ఎన్నై తన్నై తన్నైయిలే, ఏడునిలత్తిల్ అళైత్త కైవల్యార్థికళ్ తాఙ్గళ్ తిరున్ది ప్పుకున్దమై శొన్నార్కళ్ - తీయిఱ్ఱొలికిన్ఱవిలే. ఇవర్కళ్ తాఙ్గళ్ క్షుద్రపురుషార్థత్తై అపేక్షిక్క, అనన్యప్రయోజనర్క్కు ముకమ్ కొడుత్తాఱ్ఱోలే ముకమ్ తన్ద, అన్ద ఐశ్వర్యత్తై త్తన్ద ఔదార్యత్తుక్కు త్తోన్ఱు, ఐశ్వర్యత్తై విట్టు, శుద్ధస్వభావరాయ్ ఇవ్వుదారనై మఙ్గళాశాసనమ్ పణ్ణువో మెన్ఱు పుకురుకిఱార్కళ్. అణ్డక్కులత్తిలే - అణ్డాధ్యక్షత్వమ్ ఐశ్వర్యత్తుక్కు మేలెల్లైయాక ప్పేశిన్ఱు. అవ్వైశ్వర్యార్థికళ్ పేచ్చాన ఇన్ద ప్పాట్టిలే- శరీరత్తుక్కు ధారకపోషకభోగ్యఙ్గళై ఇరన్దార్కళాయ్, అత్తై అవన్ తన్దానాక ప్పేశిన్ఱు. ఇతుక్కు నిబన్ధనమ్- ఇన్ఱు స్వరూపజ్ఞానమ్ పిఱన్దు పుకురుకిఱవర్కళాకైయాలే అతినుడైయ క్షుద్రత్తై తోన్ఱు ప్పేశుకిఱార్కళ్. అణ్డాధ్యక్షనాన బ్రహ్మాపుక్కుమ్ ధారకపోషకభోగ్యఙ్గళేయిత్తే ప్రయోజనమ్. అతుక్కు మేఱ్ఱట్టు భగవద్విభూతియై "ఎనక్కు" ఎన్గిఱ అభిమానత్తాల్ వన్ద స్వరూపహానియేయిత్తే ఫలమ్.

ఎనిమిదవ పాశురం- అవతారిక :- (నెయ్యిడై ఇత్యాది) "అణ్డక్కులత్తుక్కు" అనే అయిదవ పాశురంలో పిలువబడిన ఐశ్వర్యార్థులు మంగళాశాసనం చేయడానికి ఇష్టపడి రాగా, వారిని చేర్చుకొంటున్నారు, ఈ పాశురంలో. "వాళ్గాళ్ పట్టు" అనే మూడవ పాశురంలో పిలువబడిన అనన్యప్రయోజనులు "ఎన్నై తన్నై తన్నై" అనే పాశురంలో "వళ్ది వళ్ది ఆట్చెయ్కిన్ఱోమ్" అని తమ వైలక్షణ్యాన్నిగూర్చి పల్కుతూ వచ్చి చేరారు. "ఏడు నిలత్తిల్" అనే పాశురంలో ఆహ్వానింపబడిన కేవలులు "తీయిఱ్ఱొలిగిన్ఱ" అనే ఏడవ పాశురంలో వచ్చి చేరారు. ఇక, ఈ పాశురంలో, ఐశ్వర్యార్థులు, తాము చాలా నీచఫలం అయిన ఐశ్వర్యాన్ని కోరితే, భగవానుడు అనన్య ప్రయోజనులకు దర్శనమిచ్చేటట్లుగా, తమకు దర్శనమిచ్చిన అతని ఔదా

ర్యానికి జితులై, ఐశ్వర్యంలో ఆశను విడచి, పరిశుద్ధస్వభావాన్ని కలవారై, "ఉదారులైన భగవానునకు మంగళాశాసనం చేద్దాం'' అని ప్రవేశిస్తున్నారు. **"అణ్డక్కుళత్తుక్కు"** అనే పాశురంలో- అండాలకు అధిపతిగా ఉండడమే చాలా గొప్ప ఐశ్వర్యం -అని తెలుపబడింది. ఆ ఐశ్వర్యార్థి పలికే పాశురం కనుక, ఇందులో శరీరానికి ధారకం, పోషకం, భోగ్యం మొదలైనవానిని తాము ప్రార్థించగా, వాటిని అతడు అనుగ్రహించాడు- అని అంటున్నారు. దీనికి కారణం- ఇపుడు యథార్థజ్ఞానాన్ని పొందినవారు కనుక, వాటి నైచ్యం స్ఫురించేటట్లుగా పల్కుతున్నారు. అండాల సమూహానికి అంతటికి అధిపతిగా ఉండే బ్రహ్మకుకూడా ధారక, పోషకభోగ్యాలేకదా ఆశింపబడే ప్రయోజనాలు ! అంతేకాక, భగవానుని (సంపద) ఐశ్వర్యం అయిన అండాలను ''నాకు'' అని కోరడంవల్ల వచ్చిన స్వరూపహాని (జీవాత్మ స్వరూపమైన శేషత్వాన్ని కోల్పోవడం) కదా ఫలంగా పర్యవసించింది.

వ్యా : (నెయ్యిడై) "ఇడై" ఎన్ఱు - నిత్తైయాయ్, నెయ్యోడొత్త శోఱు - ఎన్ఱతల్. "ఇడై" ఎన్ఱు- నడువాయ్, నెయ్యినిడైయిలే శిల శోఱు ముణ్డెన్ఱుతల్. ఇత్తాల్ - పోషకప్రచురమాన ధారకద్రవ్యత్తై త్తరు మెన్ఱై.

(నల్లతోర్ శోఱుమ్) శోర్ఱ్ఱుక్కు నన్మైయావతు- ఇట్టవన్ "ఇట్టోమ్" ఎన్ఱిరుత్తల్, ఉణ్డవన్ "ఇతుక్కెన్ శెయ్వోమ్?" ఎన్ఱిరుత్తల్ శెయ్యాత శోఱు. అతావతు- తాయ్ ఇడ, పుత్రనుణ్ణుమ్ శోర్**ఱ్ఱు**క్కు ఇవ్విరణ్డు మిల్లైయిఱే.

(ఓర్ శోఱు) ఇబ్భావశుద్ధియేయన్ఱిక్కే, విలక్షణరసోపేత మాయిరుక్కై.; అఙ్గనన్ఱిక్కే, శేషభూతన్ శేషిక్కు ఇడుమ్ శోఱుపోలే యిరుక్కై.. అతాకిఱతు- అహఙ్కారోపేతమన్ఱిక్కే భక్ష్యుపహృతమాయిరుక్కై.. ఈశ్వరనుమ్, "భక్తానామ్" ఎన్గిఱ నినైవాలేయుమ్, వత్సలనాయుమిఱే యిడువతు. అనన్యప్రయోజనన్ స్వామివిషయత్తిలిడుమ్ శోఱు ఎఙ్గనే యిరుక్కుమ్? ఎన్గిల్; "విదురాన్నాని బుభుజే శుచీని గుణవన్తి చ" ఎన్నుమ్బడి పావనముమాయ్, భోగ్యముమాయిరుక్కై.. "శుచీని" ఎన్ఱతు- శుద్ధజ్ఞానాయిరుక్కై.. శోర్**ఱ్ఱు**క్కు శుద్ధియావతు - దుర్యోధనన్, తన్ ఐశ్వర్యత్తై ప్ప**ర్ఱ్ఱ** అభిమానిత్తాన్. భీష్మన్, జ్ఞానాధికనెన్ఱు అభిమానిత్తాన్, ద్రోణన్, వర్ణత్తాల్ అధికనెన్ఱు అభిమానిత్తాన్, ఇవై యొన్ఱు మిన్ఱిక్కే భక్ష్యుపహృతమాయిరుక్కై..

(నియతముమ్) అతాకిఱతు- ఐశ్వర్యమ్ ఈశ్వరనే కొడుక్కిలుమ్ అస్థిర మాయిరుక్కక్కడవతు; అతు అళ్**ళి**న్దవన్ఱుమ్ అవ్వైశ్వర్యత్తై సమాధానమ్ పణ్ణి క్కొడుక్కుమవనాకైయాలే "నియతముమ్" ఎన్గిఱతు. ఇత్తాలేయిఱే "అర్థార్థి" ఎన్ఱుమ్,

"ఆర్తన్" ఎన్నుమ్, ఐశ్వర్యత్తుక్కు ఇరణ్డువకై శొల్లిన్ఱ్రు. అజ్ఞనన్నిక్కే, దేవతాన్తరజ్ఞళై ప్పర్ఱి ఈశ్వరనై ఇల్లై శెయ్యుమన్నుమ్ తన్మేన శోతిడుమవన్ - ఎన్ఱె. సర్వేశ్వరనిట్ట శోర్ఱై త్తిన్ను అవనై యిల్లై శెయ్యుమ్ కృతఘ్నరిఱే సంసారికళ్; తన్నై ఇల్లైశెయ్యు మన్నుమ్ ఉదారనిఱే సర్వేశ్వరన్.

(అత్తాణిచ్చేవకముమ్) "అత్తాణి" ఎన్ను- పిరియామై. "శేవకమ్" ఎన్ను- సేవై. ఐశ్వర్యార్థిక్కుమ్ అనవరతభావనైయుమ్, అన్తిమస్మృతియుమ్, అనన్యప్రయోజననో పాది కర్తవ్యమిఱే. ఆనాల్ ఐశ్వర్యసాధనత్తైయుమ్, "తన్దు" ఎన్ను ప్రయోజనత్తోడొక్క చ్చొల్లువానెన్? ఎన్నిల్; వెళ్ళయిరాన పిన్బు శొల్లుకిఱార్కళాకైయాలే, అన్ద సాధనముమ్ స్వయమ్ప్రయోజనమాయిఱే యిరుప్పతు. అనన్యప్రయోజనరుక్కు స్వయమ్ప్రయోజనమాన సేవై సాధనమాక క్కిడేర్ క్షుద్రమాన ఐశ్వర్యత్తై త్తన్దతెన్ఱె.

(కైయడై క్కాయుమ్) ధారకపోషకజ్గళ్ కీళ్ శొల్లిన్ఱ్రాయ్, మేల్ - భోగ్య పదార్థజ్గళై త్తన్దపడి శొల్లుకిఱతు. తిరుక్కైయాలేయిట్ట వెర్ఱిలై ప్పాక్కెన్ను ఇవర్కళ్ పక్కల్ గౌరవత్తాలే ఇట్ట శీర్మైయై చ్చొల్లుకిఱతు. శేషభూతన్ శేషియై క్కుఱిత్తు ఇడుమ్ ప్రకారత్తాలేయిఱే శేషియానవన్ శేషభూతనుక్కు ఇడువతు.

(కళ్ళుత్తుక్కు ప్పూణొడు కాతుక్కు క్కుణ్డలముమ్) దేహత్తై ఉద్దేశ్యమ్ ఎన్ఱిరుక్కుమవనాకైయాలే తన్నుడమ్బై అలజ్కరిత్తు, అత్తై అనుభవిత్తిరుక్కుమవనిఱే ఐశ్వర్యార్థి. భగవత్పరనాయ్ ఈశ్వరనై అలజ్కరిత్తు, సదా దర్శనమ్ పణ్ణియిరుక్కిఱానల్లవే! స్వరూపత్తై యుణర్న్దు జ్ఞానవైరాగ్యభక్తికళ్ స్వరూపత్తుక్కు ఆభరణమాక నినైత్తిరుక్కిఱానల్లనే!

"కళ్ళుత్తుక్కు ప్పూణొడు కాతుక్కు క్కుణ్డలముమ్" ఎన్ను విశేషిప్పానెన్? ఎన్నిల్; తన్ కణ్ణుక్కు అవిషయమాయ్, నాట్టార్ కొణ్డాడుమతువే తనక్కు ప్రయోజనమాయిరుక్కైయాలే. అవయవాన్తరజ్గళిలే అజ్గలీయకాద్యాభరణజ్గళ్ తన్ కణ్ణుక్కు విషయమాయిరుక్కు మిఱే.

పెరుమాళ్ మీణ్డెళున్దరుళినవళవిలే ఇన్దన్ వరక్కాట్టిన హారత్తై ప్పిరాట్టియుమ్ తాముమిరున్దు తిరువడిక్కు ప్పూట్టినాళ్పోలే, ఈశ్వరన్ పరిన్దు "ఇతు కళ్ళుత్తు క్కామ్; ఇతు కాతుక్కామ్" ఎన్ను తిరుక్కైయాలే పూట్టిన ఆభరణముమ్. "ప్రదేహి! సుభగే హారం యస్య తుష్టాసి భామిని!" ఎన్గిఱపడియే ఇన్ద్రన్ కొడుత్త వరక్కాట్టిన హారత్తై ప్పెరుమాళ్ వాజ్గి ప్పార్త్తరుళి, పిరాట్టిక్కు క్కొడుక్కిఱపోతు, అత్తై వాజ్గు కిఱవళ్, పెరుమాళై ఒరు తిరుక్కణ్ణాలుమ్, తిరువడియై ఒరు తిరుక్కణ్ణాలుమ్

పార్త్తు వాఙ్గినాళ్. "ప్రేక్షితజ్ఞాస్తు కోసలాः" ఎన్ఱ - పార్వ్వైయిల్ కరుత్తఱియుమవరాకైయాలే, "అవనుక్కు క్కొడుక్కలాకాతో!" ఎన్ఱరుళినార్. (సుభగే) "అడియారేన్ఱ మఱిన్ద కొణ్డుకై క్కీడాన సౌభాగ్యముళ్ళతు ఉనక్కేయన్ఱో"- ఎన్న; "ఉమ్ముడైయ తిరువుళ్ళత్తాలేయన్ఱో నాన్ కొడుక్కిఱతు" ఎన్ఱ పిరాట్టి విణ్ణప్పమ్ శెయ్య, "నాన్ ముఱ్పాడనాక పెఱామైయాలే, ఉన్నుడైయ ఉకప్పిన్ కార్యత్తై క్కొడుక్కలాకాతో" ఎన్ఱార్. ఇప్పడి అనన్యప్రయోజననుక్కు ఆదరిత్తు పూట్టినాట్పోలేయాయ్తు క్షుద్రనాన ఎన్నై ఆదరిత్తు పూట్టిన్ఱనుమ్.

(మెయ్యిడ) తిరువడికళ్ రుచి పిఱన్దపిన్బాకైయాలే "ఉడమ్బు త్యాజ్యమ్" ఎన్గిఱ నినైవు తోన్ఱ కుత్సిత్తు చ్చొల్లుకిఱపడి.

(నల్లతోర్ శాన్దముమ్) శాన్దుతాన్ ఇతుక్కుత్తరమాక పెన్ఱతో! "సర్వగన్ధः" ఎన్గిఱ వడివుక్కు సదృశమాక, కుబ్జై ఆదరిత్తు చ్చాత్తిన శాన్దుపోలే యిరుక్కుమ్ శాన్దైయన్ఱో ఎనక్కిట్టతు.

(సుగన్ధమేతత్) కుబ్జై, కంసనుక్కు ప్పరణియోడే శాన్దు కొణ్డు పోకానిఱ్క, "వారిర్ పెణ్ పిళ్ళాయ్! నమక్కుమ్, నమ్మణ్ణనుక్కుమ్ శాన్దిడవల్లీరో!" ఎన్న; అవ్వడివైయుమ్ విరుప్పైయుఙ్గణ్డు, స్త్రీత్వప్రయుక్తమాన చాపల్యత్తాలే మఱుక్క మాట్టిన్ఱిలళ్ "ఇవర్కళ్ ఇడైప్పిళ్ళైకళ్; శాన్దిన్ వాశి యఱియమాట్టార్కళ్" ఎన్ఱు అక్కనా యిరుప్పతొన్ఱై యిట్టాళ్. అత్తై ప్పార్త్తు, "నాన్ఱుమ్ కొళుత్తినపడి అళగియతు; తరమళగితన్ఱు" ఎన్న; అతుక్కు మేలే ఒరు శాన్దై యిడ, (రాజార్హమ్) ఇతు కంసనుక్కు చ్చెరుక్కిలే పూశలామిత్తనై; వాశి యఱిన్ద పూశువార్క్కు సదృశమల్ల. అట్టియే, వళక్కనాన శాన్దు - ఎన్నవుమామ్. (రుచిరమ్) సౌగన్ధ్యమ్ కిడక్క, నిఱమళగియతాయిరున్దతు ఎన్న; "ఇవర్కళ్ ఇడైప్పిళ్ళైకళ్ ఎట్టిరున్దోమ్. శాన్దిన్ అఱిన్ద పడి యెన్!" ఎన్ఱు ఆదరిత్తు ప్పార్క్క, (రుచిరాననే) "ఉన్ ముకత్తిల్ ఆదరత్తుక్కు సదృశమాయిరుక్కవేణ్డావో నీ యిడుమ్ శాన్దుమ్" - ఎన్న; అవళుమ్ తలైయాన శాన్దై యిడ. (ఆవయోర్గాత్రసదృశమ్) "ఎఙ్గళుడమ్బుక్కు సదృశమాన మేదకవస్తువై యిట్టు మర్దిత్తు త్తా" ఎన్తాన్. అతావతు - "పూశుమ్ శాన్దు- ఎన్గిఱపడియే ఉన్నుడైయ ఆదరత్తాలే సంస్కృతమాక్కిత్తా"- ఎన్ఱపడి. ఇప్పడి ఇవళ్ ఆదరిత్తు చ్చాత్తిన మాళికైచ్చాన్దైక్కిడీర్ తమ్ తిరుక్కైయాలే ఎన్నుడమ్బిలే పూశిన్ఱు.

(తన్దు) తన్దపోతై త్తిరుముకత్తిల్ గౌరవత్తిలుమ్, ఔదార్యత్తిలుమ్ తోన్ఱు ఐశ్వర్యత్తై విట్టు, అవన్తానే యమైయుమ్ ఎన్నుమ్బడియాయ్తు త్తన్దతు.

(ఎన్నై వెళ్ళుయిరాక్కవల్ల) "చోరేణాత్మాపహారిణా" ఎన్గిఱపడియే ఆత్మా పహారమ్ పణ్ణి, అతినాలే క్షుద్రప్రయోజనకామనాయ్ సంసారియాయ్ ప్పోన్ద ఎన్నై.

(వెళ్ళుయిరాక్క వల్ల) మున్బు క్షుద్రనాయ్ ప్పోన్దానొరువన్ శుద్ధస్వభావనా నానెన్ఱు తెరియాతపడి "అప్పుష్టసంసారగన్ధరిలే ఒరువన్" ఎన్నలామ్బడియాయ్త్తు విషయీకరిత్తతు.

(వల్ల) తన్నతొరుస్వభావ విశేషత్తాలే వస్తువై వస్త్వన్తరమాక్క శక్తన్ - ఎన్దై.

(పైయుడై యిత్యాది) మఙ్గళాశాసనత్తుక్కు విషయమేతు? ఎన్న, అవ్విషయత్తై చ్చొల్లుకిఱార్. తన్నోట్టై స్పర్శసుఖత్తాలే వికసితఫణమాన నాగత్తినుడైయ పడైయుణ్డు-పెరియతిరువడి, అవనై క్కొడియాక ఉడైయవనుక్కు. అనన్తశాయియాయ్, గరుడ ధ్వజనానవనుక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱేన్ - ఎన్దై. తకట్టిల్ అழుత్తిన మాణిక్క మ్బోలే తిరువనన్దాழ్వానోట్టై చ్చేర్త్తియాల్ వరుమ్ అழకు నిత్యశ్రీయాక వేణు మెన్ఱుమ్, ఏతేనుమొన్ఱై యపేక్షిత్తు వన్దవర్కళైయుమ్ ఎనక్కాక్కిక్కొళ్ళవల్లేన్- ఎన్ఱ కొడికట్టి యిరుక్కిఱ శక్తి నిత్యశ్రీయాయ్ చ్చెల్లవేణుమెన్ఱుమ్ తిరుప్పల్లాణ్డుపాడు కిఱేన్ - ఎన్గిఱార్. అనన్యప్రయోజనరుమ్, కైవల్యార్థికళుమ్ సఙ్గతరాకిఱవిడత్తిల్ సమూహమాక ప్పేశినార్; ఇతిల్ ఐశ్వర్యార్థియై ఏకవచనత్తాలే పేశువాన్ ఎన్? ఎన్నిల్; అవర్కళ్ తిరళ్ పరిచ్ఛిన్నమాయ్, ఐశ్వర్యార్థికళ్తిరళ్ అపరిచ్ఛిన్నమాకైయాలే, ఓరూరుక్కు ఒరుత్తన్ వార్తై శొల్లుమాపోలే శొల్లుకిఱార్.

వ్యాఖ్యానమ్ :- (నెయ్యిడై) - "ఇడై" అనేది "ఎడై" (సమం) అనే అర్థాన్ని సూచిస్తున్నట్లుగా గ్రహించి, నేతితో సమానమైన అన్నం- అనే అర్థాన్ని గ్రహించవచ్చు. "ఇడై" అనేదానికి - మధ్యలో - అనే అర్థాన్ని గ్రహిస్తే, నేతి మధ్యలో కొంచెం అన్నం ఉన్నది - అనే అర్థాన్ని చెప్పవచ్చు. దీనివల్ల పోషకం (నేయి) చాలా అధికంగా ఉండే ధారకపదార్థాన్ని (అన్నాన్ని) భగవానుడు అనుగ్రహిస్తాడు- అనే విషయం తెలుపబడుతున్నది.

(నల్లదోర్ శోఱు)- ఇక్కడ అన్నానికి మంచిదనం ఏమి ? అని అంటే, అన్నాన్ని పెట్టినవాడు, "నేను అన్నాన్ని పెట్టాను" అని భావించకుండా ఉండడం, అతని దగ్గర అన్నాన్ని గ్రహించి భుజించినవాడు, "ఈ విధంగా అనాన్ని పెట్టినవానికి మనం ఏమి ప్రత్యుపకారాన్ని చేయగలం?" అని భావించకపోవడమే. అంటే- తల్లి కుమారునకు పెట్టే అన్నానికి ఈ రెండు ఉండవు కదా.

(ఓర్ శోఱు)- మనస్సులో ఉండే ఈ శుద్ధిమాత్రమే కాకుండా, విలక్షణమైన

రుచని కల్గినదై ఉండే అన్నం - అని అర్థం. లేక- భక్తుడు (దాసుడు) భగవానునకు పెట్టే అన్నంవలె ఉండడం. అంటే - "మేము పెట్టాము" అనే అహంకారంతో కూడినదిగా ఉండకుండా, భక్తితో కూడినదై పెట్టబడే అన్నం (ఈ పాశురంలో భగవానుడు అనుగ్రహించే అన్నాన్నిగూర్చి చెప్పబడినందువల్ల, తల్లి పెట్టే అన్నంవలె, భక్తుడు భగవానునకు పెట్టే అన్నంవలె, అతడు అన్నాన్ని పెడతాడా ? అని అంటే, భగవానుడు కల్గి ఉన్నది అంతా భక్తుల కోసమే కదా !) - **"న తే రూపం నాచాకారో నాయుధాని న చాస్పదమ్, తథాఽపి పురుషాకారో భక్తానాం త్వం ప్రకాశసే"** (జితంతే-1-4) (నీ స్వరూపం నీకోసం కాదు, నీ తిరుమేని నీకోసం కాదు, దివ్యాయుధాలు నీకోసం కాదు, ఉండేచోటు నీకోసం కాదు. ఇవి అన్నీ నీ భక్తులకోసమే ఉన్నాయి. ఇటువంటి వీటిని కలవాడవై ప్రకాశిస్తున్నావు) అని పల్కినట్లుగా "భక్తులకోసమే" -అని భావనతో అతడు ప్రేమతో ఇస్తాడు. అన్యప్రయోజనం కోరనివాడు భగవానునకు పెట్టే అన్నం ఏవిధంగా ఉంటుంది ? అని అంటే, విదురుడు శ్రీకృష్ణునకు పెట్టిన అన్నంవలె ఉంటుంది. **"విదురాన్నాని బుభుజే శుచీని గుణవంతి చ"** (పరిశుద్ధమైనది, భోగ్యమైనది అయిన విదురుని అన్నాన్ని శ్రీకృష్ణుడు భుజించాడు) (భారత-ఉద్యోగ-74) అనే రీతిలో పరిశుద్ధంగా, భోగ్యంగా ఉంటుంది. **"శుచీని"** అంటే- పరిశుద్ధమైనవి- అని భావం. అన్నానికి పవిత్రత ఏమంటే- భక్తితో కూడినదై ఉండడం. దుర్యోధనుడు తన సంపదవల్ల అహంకారాన్ని కలవాడు. భీష్ముడు, తాను చాలా గొప్ప జ్ఞానాన్ని కలవాడననే అహంకారాన్ని కలవాడు. ద్రోణుడు, తాను, చాలా గొప్ప కులంలో పుట్టినవాడననే అహంకారాన్ని కలవాడు. ఈ అహంకారాలను వేనినీ లేకుండా ఉండే విదురుడు భక్తితో పెట్టిన అన్నమే పరిశుద్ధమైనది. అటువంటి అన్నమే ఇక్కడ **"ఓర్ శోఱు"** అని నిర్దేశింపబడింది.

(నియతముమ్) - ఎల్లప్పుడు - అని అర్థం. సంపదను భగవానుడే ఇచ్చినా, అది అస్థిరమైనది. ఆ సంపద నశించినా, కోల్పోయిన సంపదను తిరిగి ఇస్తాడు, భగవానుడు. కనుక, **"నియతముమ్"** అని అనబడింది. అందువల్లనే ఐశ్వర్యాన్ని కోరేవాడు **"ఆర్తుడు"**, **"అర్థార్థి"** (అపూర్వమైన ఐశ్వర్యాన్ని తిరిగి పొందగోరేవాడు) అని రెండు విధాలుగా చెప్పబడుతున్నాడు. ఆ విధంగా కాకుండా, **"నియతముమ్"** అనే దానికి ఇంకొక అర్థాన్ని కూడా గ్రహించవచ్చు. అన్యదేవతలను ఆశ్రయించి, "ఈశ్వరుడు లేడు" అని వాదించేవారికి ఆ దేవతల మూలంగానే అన్నాన్ని ఇస్తాడు, అనే అర్థాన్ని కూడా గ్రహించవచ్చు. భగవానుడు పెట్టిన అన్నాన్ని తిని, అతనినే

లేడని అనే అవధిలో కృతఘ్నుడు సంసారులు భగవానుడు లేడని అనేటపుడు కూడా, వారిని రక్షించే ఉదారుడు, భగవానుడు.

(అత్తాణి చ్చేవకముమ్) - "అత్తాణి" అని అంటూ విశ్లేషించకుండా ఉండే స్థితి తెలుపబడింది. **"శేవకమ్"**అని అంటూ కైంకర్యం చేయడం తెలుపబడుతున్నది. ఐశ్వర్యార్థికి కూడా భగవానునిగూర్చిన నిరంతరమైన భావన, అంత్యకాలంలో అతనిని గూర్చిన స్మరణ, అన్యప్రయోజనాన్ని భావించని ఉపాసకులవలె చేయవలసి ఉన్నది. అయితే, ఐశ్వర్యాన్ని పొందాడానికి సాధనంగా ఇతడు చేసే అంతరంగ కైంకర్యాన్ని **"తన్దు"** అని గొప్ప ప్రయోజనంవలె పల్కడానికి కారణం ఏమి ? శుద్ధస్వభావాన్ని కలవారినిగా సంస్కరించిన తరువాత దీనిని పల్కుతున్నందువల్ల, మొదట సంపదను పొందడానికి సాధనంగా చేసిన కైంకర్యం ఇపుడు చాలా ఆశించదగినది అయినది. అన్యప్రయోజనాలను ఆశించనివారు స్వయం ప్రయోజనంగా చేసే కైంకర్యాన్ని సాధనంగా గ్రహించి, నీచఫలమైన ఐశ్వర్యాన్ని భగవానుడు అనుగ్రహించడం తెలుపబడుతున్నది.

(కైయుడైక్కాయుమ్) - ధారకం, పోషకం -మొదలైనవానినిగూర్చి ఇతఃపూర్వమే చెప్పబడింది. ఇకపై, భోగ్యవస్తువులను అనుగ్రహించడంగూర్చి తెలుపబడుతున్నది. వీరిపట్ల భగవానునకు కల గౌరవం కారణంగా భగవానుడు స్వయంగా తన చేతులతో ఇచ్చిన తాంబూలంయొక్క గొప్పతనం తెలుపబడుతున్నది. శేష భూతుడు భగవానునకు ఏవిధంగా ఇస్తాడో, ఆ విధంగానే కదా భగవానుడు కూడా శేషభూతునకు (ప్రేమతో) ఇస్తాడు.

(కழుత్తుక్కు పూణొడు కాదుక్కు క్కుణ్డలముమ్) - శరీరాన్నే అభిమానించి ఉండేవాడు కనుక, తన శరీరాన్ని అలంకరించుకొని, దానిని అనుభవించేవాడు ఐశ్వర్యార్థి. భగవానునకు శేషభూతుడై, అతనికి అలంకారం చేసి, ఎల్లప్పుడు సేవిస్తూ ఉండేవాడు కాడు ఇతడు. తన స్వభావాన్ని యథాతథంగా తెలిసికొని జ్ఞానం, భక్తి, వైరాగ్యం -అనే వీటిని తన స్వరూపానికి ఆభరణాలుగా తలచేవాడు కాడు. కనుక, తన దేహానికి అలంకారమైన ఆభరణాలను ఉద్దేశించి పల్కుతున్నాడు.

"కழుత్తుక్కు పూణొడు కాతుక్కు క్కుణ్డలముమ్" - "పూణ్" అని, **"కుణ్డలమ్"** అని అంటేనే చాలి ఉండగా, **"కழుత్తుక్కు పూణ్"** అని, **"కాదుక్కు క్కుణ్డలమ్"** అని విశేషించి పల్కడానికి కారణం ఏమి? అని అంటే, కంఠంలోను, చెవులలోను అలంకరించుకొనే ఆభరణాలు తన కంటికి తెలియకపోయినా,

చూచినవారు పొగడడమే తనకు ప్రయోజనంగా భావించేవారు కనుక, ఆ విధంగా పల్కుతున్నారు. మిగిలిన అవయవాలలో అలంకరించుకొనదగిన అంగుళీయకం మొదలైన ఆభరణాలు తన కంటికి తెలియదగినవిగా ఉన్నా, వానినిగూర్చి పలుకలేదు. (అందువల్ల ఇతరులు తనను పొగడడమే తనకు ప్రయోజనంగా భావిస్తున్నారు)

శ్రీరాముడు వనవాసం గడపి, అయోధ్యకు తిరిగి వచ్చి, పట్టాభిషేకాన్ని స్వీకరించినపుడు సీతాదేవి, శ్రీరాముడు కలసి హనుమానునకు అలంకరించిన ఆభరణంవలె, "ఇది కంఠానికి", "ఇవి కర్ణాలకు" అని ప్రేమతో తన చేతులతో అలంకరించిన ఆభరణాలు తెలుపబడుతున్నవి. **"తామింగితజ్ఞః సంప్రేష్య బభాషే జనకాత్మజామ్, ప్రదేహి సుభగే! హారం యస్య తుష్టాసి భామిని!"** (రామా-యుద్ధ-131-80) (ఇంగితాన్ని తెలిసిన శ్రీరాముడు జనకుని పుత్రిక అయిన సీతను చూచి, సౌభాగ్యవతీ! ఎవనికి ఈ హారాన్ని ఇవ్వాలని నీకు అభిమతమో, అతనికి ఇత్తువు గాక!- అని అన్నాడు) అని శ్రీరామాయణంలో చెప్పబడిన రీతిలో ఇంద్రుడు పంపిన హారాన్ని శ్రీరాముడు తీసికొని చూచి, సీతాదేవికి ఇచ్చినపుడు, దానిని ఆమె శ్రీరాముని ఒక కంటితో హనుమానుని వేఱొక కంటితో చూస్తూ స్వీకరించింది. **"ప్రేక్షితజ్ఞాస్తు కోసలాః"** (కోసలదేశరాసులు చూపులలోని అర్థాన్ని తెలియగలవారు) అని పల్కిన రీతిలో సీతాదేవి చూపులోని అర్థాన్ని గ్రహించినవాడు కనుక శ్రీరాముడు "ఈ హారాన్ని హనుమానునకు ఇవ్వకూడదా !" అని అన్నాడు. **(సుభగే)-** దాసుల గొప్పతనాన్ని తెలిసి ప్రశంసించే సౌభాగ్యం ఉన్నది. నీవే కదా!- అని శ్రీరాముడు అనగా, "మీ అభిప్రాయానుసారమేకదా దీనిని నేను ఇస్తున్నాను. "అని పిరాట్టి అన్నది. "హనుమానునకు ఇవ్వాలి" అని మొదట తోచినది నీకే కదా! అందువల్ల నీ ఆనందానికి తగిన కార్యాన్ని నీవే కదా చేయాలి" "అని శ్రీరాముడు అన్నాడు. ఈ విధంగా అన్యప్రయోజనాన్ని ఆశించిన హనుమానునకు భగవానుడు, పిరాట్టి (శ్రీరాముడు, సీతాదేవి) సంతోషంతో ఆభరణాన్ని అలంకరించినట్లుగాకదా! అధముడనైన నాకుకూడా ఆదరంతో ఆభరణాన్ని అలంకరిస్తారు.

(మెయ్యిడ) - (తన దేహానికి పూసికొనేటట్లుగా చందనపంకాన్ని అనుగ్రహించిన రీతి దీని ద్వారా తెలుపబడుతున్నది) భగవానుని శ్రీచరణాలలో కైంకర్యం చేయాలి - అనే అభినివేశం కల్గిన తరువాత పలికే మాట కనుక, "త్యాజ్యమైన ఈ శరీరానికి కదా చందనాన్ని ఇచ్చాడు" అని చాలా ఏహ్యభావంతో (వెగటుతో) పల్కి గ్రహిస్తున్నాడు.

(నల్లదోర్ శాన్దనమ్ తన్దు) - మంచిది, సాటి లేనిది అయిన చందనాన్ని ఇచ్చి- అని అర్థం. **"సర్వగంధః"** (అన్ని సుగంధాలను కలవాడు) (ఛాందోగ్యం-3-14-2) అని తెలుపబడినవాని రూపానికి తగినట్లు, గూని చాలా ప్రేమతో అలంకరించిన (ఇచ్చిన) చందనంవంటిది అయిన ఒక చందనాన్నికదా నాకు ఇచ్చాడు. గూని ఇచ్చిన చందనం ఎటువంటిది? - అని అంటే -

శ్రీకృష్ణుడు కుబ్జను చూచి **"సుగంధమేతత్ రాజార్హం రుచిరం రుచిరాననే!, ఆవయోర్గాత్రసదృశం దీయతామనులేపనమ్"** (విష్ణు.పు-5-20-6) (ఈ చందనం గొప్ప పరిమళాన్ని కల్గినది. ఇది ప్రభువైన కంసునకు తగినది. అందమైన ముఖాన్ని కల్గినదానా! మా ఇద్దఱి శరీరాలకు తగిన చందనాన్ని ఇవ్వాలి)- అని అన్నాడు. (ఈ శ్లోకభావం వివరింపబడుతున్నది) "ఓ యువతీ! నాకు, నా అగ్రజుడైన బలరామునకు చందనం ఇవ్వవచ్చుకదా !" అని శ్రీకృష్ణుడు అనగా, అతని అందాన్ని, చందనంపై అతనికి గల ఆశను చూచిన గూని, స్త్రీలకే తగిన స్వభావం కారణంచేత ఆ మాటను కాదనలేకపోయింది. "వీరు గోపాలబాలకులు. అందువల్ల చందనంలోని తారతమ్యాలను తెలియలేరులే" అని భావించి ఒక మంచి చందనాన్ని వారికి ఇచ్చింది. దానిని చూచిన శ్రీకృష్ణుడు- **"సుగంధమేతత్"** (ఇది సువాసనను కల్గినది) దీని సువాసన చక్కగా ఉన్నది. అయినా, ఇది గొప్ప చందనం కాదు- అని అన్నాడు. గూని దానికంటే ఉన్నతమైన చందనాన్ని ఇవ్వగా, **"రాజార్హమ్"** (ప్రభువుకు తగినది) "ఇది కంసుడు దర్పంతో గర్వంతో ఉండేటపుడు పూసికొనదగినది. అంతే. చందనంలోని తారతమ్యాన్ని పూసికొనేవారికి ఇది తగినది కాదు. అందువల్ల ఇదికూడా గొప్ప చందనం కాదు" అని అన్నాడు. లేక, "ఇతరులకు ఇవ్వదగిన చందనమే తప్ప, స్వీయానుభవానికి తగినది కాదు"- అని దీనికి అర్థాన్ని గ్రహించవచ్చు. అపుడు కుబ్జ ఇంకొక గొప్ప చందనాన్ని ఇచ్చింది. **(రుచిరమ్)** (అందమైనది) - "సువాసన ఉండనీ. దీని రంగు చాలా బాగున్నది" అని శ్రీకృష్ణుడు అన్నాడు. "వీరు గోపబాలకులు- అని భావించానే ! చందనంలోని తారతమ్యాలను వీరు తెలిసిన రీతి ఏమి ఆశ్చర్యం ! అని అభినివేశంతో గూని వారిని చూచింది. **(రుచిరాననే)** - "(అందమైన ముఖాన్ని కల్గినదానా!) నీ అందమైన ముఖంలోని వైలక్షణ్యానికి తగినట్లుగా ఉండవద్దా!, నీవు ఇచ్చే చందనం!" అని అన్నాడు. ఆమెకూడా గొప్ప ఉన్నతమైన చందనాన్ని ఇవ్వగా, **"ఆవయోః గాత్రసదృశమ్"** (మా ఇద్దఱి శరీరాలకు తగినట్లు పచ్చకర్పూరం, కుంకుమపూవు మొదలైన ద్రవ్యాలను కలిపి ఇవ్వాలి)- అని అన్నాడు. అంటే- "నీ అభినివేశాన్ని రంగరించి,

"పూశుమ్ శాన్దు" అనే రీతిలో చక్కగా సిద్ధం చేసి ఇవ్వు'' అని అన్నాడు. (నమ్మాళ్వార్లు **"పూశుమ్ శాన్దు ఎన్ నెఞ్జమే"** (తిరువాయ్‌మొళి- 4-3-2) అని భగవానునిపై గల అంతులేని ప్రేమను కల్గిన తమ మనస్సునే భగవానునకు పూసికొనే చందనంగా పలికారు. ఆవిధంగానే నీవు కూడా నీ అభినివేశంతో కూడిన మనస్సుతో కలిపి ఇస్తావు గాక!- అని భావం) ఈవిధంగా గూని అభినివేశంతో సమర్పించిన చందనంవంటి ఉన్నతమైన చందనాన్నికదా భగవానుడు తన చేతులతో నా శరీరంపై పూశాడు- అని అంటున్నాడు ఐశ్వర్యార్థి.

(తన్దు) - గంధాన్ని ఇచ్చినపుడు అతని ముఖంలో తోచిన ఆదరణలో, ఔదార్యంలో జితులై, తాను కోరిన ఐశ్వర్యంలోని ఆశను వీడి, అతనిని ఆశ్రయించడమే మంచిది- అని భావించే రీతిలో కదా అతడు ఇచ్చాడు.

(ఎన్నై వెళ్ళుయిరాక్కవల్ల) "యోఽన్యథా సంతమాత్మాన మన్యథా ప్రతిపద్యతే, కిం తేన న కృతం పాపం చోరేణాత్మాపహారిణా" (భగవానునకు సొత్తుగా ఉండే ఆత్మను ఎవడు తనకు స్వంతంగా భావిస్తున్నాడో, ఆత్మను అపహరించేవాడైన ఆ దొంగచేత చేయబడని పాపం ఏది ?) (భార-ఉద్యో-42-35) అని పల్కిన రీతిలో భగవానుని సొత్తు అయిన ఆత్మను "నాది'' అని భావించి అపహరించి, నీచఫలమైన ఐశ్వర్యాన్ని ఆశించి, సంసారియైన నన్నుకదా సంస్కరించాడు.

(వెళ్ళుయిరాక్కవల్ల) - పూర్వం క్షుద్రుడనై ఉన్నవాడనైన నన్ను ఇపుడు "శుద్ధమైన స్వభావాన్ని కలవానినిగా చేశాడు''- అని తెలియని రీతిలో (అంటే- నాకు పూర్వం ఉండే నైచ్యం తెలియని రీతిలో) చేశాడు. "సంసారంయొక్క వాసనయే లేని నిత్యసూరులలో ఒకడు ఇతడు''- అని ఇతరులు నన్ను తలచే రీతిలో కదా అనుగ్రహించాడు.

(వల్ల) - తనకు గల ఒక స్వభావవిశేషంచేత ఒక వస్తువును ఇంకొక వస్తువుగా చేయగల్గిన శక్తిని కలవాడు భగవానుడు- అనేది దీనిచేత తెలుపబడుతున్నది.

(పైయుడైనాక ప్పత్తై క్కొడియానుక్కు) - "దేనినిగూర్చి మీరు మంగళాశాసనం చేయబోతున్నారు !'' అని అంటే, దానిని తెల్పుతున్నారు. భగవానునితో కూడి ఉండడంచేత కల్గిన ఆనందంవల్ల, విరిసిన పడగలను కలవాడు ఆదిశేషుడు. సర్పాలకు విరోధి అయిన గరుడుని ధ్వజంగా కలవాడు భగవానుడు. (లోకంలో పరస్పరం శత్రువులుగా కన్పించే) సర్పాన్ని శయనంగాను, గరుడుని ధ్వజంగాను

కల్గిన భగవానునకు మంగళాశాసనం చేస్తున్నాను- అని అంటున్నారు. బంగారు తగడిలో (వెండితో చేయబడిన ఆభరణ విశేషం) పొదిగిన మాణిక్యంవలె ఆదిశేషునితో కలిసి ఉండే భగవానుని అందం నిత్యంగా వర్ధిల్లాలి అని, ఐశ్వర్యంవంటి ప్రయోజనాంతరాలను కోరే నావంటివారిని "నాకు శేషభూతులుగా చేసికోగలను" అని ధ్వజాన్ని కట్టి ఎగురవేయగల భగవానుని శక్తి నిత్యంగా కొనసాగాలి- అని మంగళాశాసనాన్ని చేస్తున్నాను- అని అంటున్నారు. అనన్యప్రయోజనులు, కైవల్యార్థులు కలసినట్లుగా పలికే ఈ పాశురాలలో **"పాడుదుమ్"** అని, **"కూఱుతుమ్"** అని సమూహంగా (బహువచనంలో) పల్కుతున్నారు. అయితే, ఐశ్వర్యార్థియొక్క పాశురమైన ఇందులో **"కూఱువనే"** అని ఏకవచనంలో పల్కడానికి గల కారణం ఏమి? అని అంటే, అనన్యప్రయోజనులు, కైవల్యార్థులు సంఖ్యలో తక్కువ కనుక, వారు అందఱు చేరి గోష్ఠిగా పల్కుతున్నట్లు పలికారు. కాని, ఐశ్వర్యార్థుల సమూహాలు అంతు లేనివి కనుక, ఒక ఊరికి అంతటికి ఒకడు ప్రతినిధిగా పలికేటట్లు ఏకవచనంలో పల్కుతున్నారు.

ఉడుత్తు క్కళైన్ద నిన్పీతకవాడై యుడుత్తు క్కలత్తుణ్డు
తొడుత్త తుళాయ్మలర్ శూడి క్కళైన్దన శూడుమిత్తొణ్డర్కళోమ్
విడుత్తి తిశై క్కరుమన్దిరుత్తి త్తిరువోణ త్తిరువిళావిల్
పడుత్త పైన్నాకణై ప్పళ్ళికొణ్డానుక్కు ప్పల్లాణ్డు కూఱుతుమే. 9

అవ : ఒప్పతామ్బాట్టు. (ఉడుత్తిత్యాది) వాళాళిలే యుళైత్తు ఎన్నైతన్నైయిలే వన్దు కూడిన అనన్యప్రయోజనర్ పాశురత్తాలే అవర్కళోడే కూడి త్తిరుప్పల్లాణ్డు పాడుకిఱార్ - ఇతిల్.

తొమ్మిదవ పాశురం - అవతారిక :- (ఉడుత్త ఇత్యాది) **"వాళాళ్"** అనే మూడవ పాశురంలో పిలువబడి, **"ఎన్నై తన్నై తన్నై"** అనే ఆఱవ పాశురంలో వచ్చి కలిసిన అనన్యప్రయోజనులతో చేరి, వారి మాటలతో మంగళాశాసనం పాడు తున్నారు ఆళ్వార్లు, ఈ పాశురంలో.

వ్యా : (ఉడుత్తు) తిరువరైయిలే సుసజ్జతమాక చ్చాత్తుకైయాలుమ్, తిరువరై యిలే ముశిక్కైయాలుమ్, తత్సమ్బన్ధమ్ తోన్ఱుమ్బడి ఒన్ఱుమఱ్ఱాలుమ్, మాళికైచ్చాన్దాలుమ్ చిహ్నితమామ్బడి యుడుత్తు. ఇవై ఇత్తనైయుమ్ ప్రార్థనీయ మామ్బడి యిరుప్పార్ శిలర్ నాజ్గళ్. శేషిక్కు మజ్గళావహమాకైయుమ్, తత్సమ్బన్ధజ్గళ్ తోన్ఱిన చిహ్నజ్గళై యుడైత్తాకైయుమ్ శేషభూతనుక్కు స్మృతివిషయమాయ్ క్కొణ్డు సర్వకాలముమ్ ప్రియకరమాయిఱే యిరుప్పతు.

(కళైన్ద) ఆసనభేదత్తిలే కழిత్తాల్ పొకడుమ్ స్థలమ్ తఙ్గళ్తలైయామ్బడి యిరుక్కై. ఇతువుమ్ శేషభూతనుక్కు ప్రార్థనీయమిదే.

ఇఙ్గన్ ప్రార్థనీయమాకవేణ్డుకిఱతుక్కు హేతు శొల్లుకిఱతు మేల్.

(నిన్ పీతక వాడై) వకుత్త శేషియతాకైయాలే శాత్తుమ్ తిరుప్పరియట్టమడైయ, త్తిరుప్పీతామ్బరత్తినుడైయ ఆవేశావతారమాకై.

(నిన్ పీతకవాడై) "ప్రగ్వస్త్రాభరణైర్యుక్తం స్వానురూపైరనూపమైः, చిన్మయైస్స్వ ప్రకాశైశ్చ అన్యోన్యరుచిరఙ్గితైः" ఎన్ఱ చేతనకోటియిలేయిదే తిరుప్పీతామ్బరత్తై చ్చొల్లుకిఱతు.

(ఉడుత్తు) ఇతిదే అనన్యప్రయోజనర్క్కు ఆభరణమ్. అఙ్గనన్ఱియే, "భక్తానామ్" ఎన్ఱిరుక్కుమవనాకైయాలే, ఇతుతాన్ శేషియళవిలే వన్దవాదే ప్రతిపత్తి వేఱుపట్టిరుక్కుమ్. రాజాక్కళుక్కు ఇరట్టై ప్పిడిత్తు, క్కొడుక్కుమవర్కళ్ వాక్కాక ప్పిడిత్తు త్తఙ్గళరైయిలే యుడుత్తిరున్దు యోగ్యమామ్బడి పణ్ణిక్కొడుప్పర్కళ్; అతువాయ్త్తు ఇవనుక్కు నినైవు.

(కలత్తుణ్డు) అముతు శెయ్తు కైవాఙ్గిన తళికై మా൯్ఱినాల్ ప్రసాదమ్ భోజ్యమ్. "త్వదీయభుక్తోజ్ఝితశేషభోజినా" ఎన్నక్కడవతిదే. ప్రసాదమే ధారక మాయిరుప్పార్ శిలర్ నాఙ్గళ్. "గురోరుచ్ఛిష్టం భుఞ్జీత" ఎన్ఱ విధిప్రేరిరాయ్ క్కొణ్డు ప్రతిపత్తి పణ్ణువర్కళ్ స్వరూపజ్ఞాన మిల్లాతార్; స్వరూపజ్ఞాన ముడైయార్ - తత్సిద్ధ్యర్థమాక ప్రతిపత్తిపణ్ణువర్కళ్; భగవత్ప్రేమయుక్తర్ - స్వయంప్రయోజన మెన్ఱిరుప్పర్కళ్. ఇశ్శేషత్వకాష్ఠైయాన తదీయరుడైయ ప్రసాదమ్ "తరువరేల్" ఎన్ఱిఱపడియే అధికృతాధికారమాయిరుక్కుమ్, సర్వసాధారణనతాకైయాలే, ప్రయోజనాన్తరపరనుక్కుమ్ యోగ్యమాయిదే భగవత్ప్రసాధమిరుప్పతు.

(తొడుత్త విత్యాది) తిరుత్తుழాయ్ పఱిక్కుమ్బోతుమ్, తొడుక్కుమ్బోతుమ్ "అవన్ శాత్తి యరుళప్పుకుకిఱాన్" ఎన్నుమ్ ఆదరత్తాలే సంస్కృతమాయ్ చ్చాత్తిక్కழిత్తాల్ శూడుమతు ఎఙ్గళుక్కు ఉద్దేశ్యమ్. శువడర్ పూచ్చూడుమ్బోతు పுழுకిలే తోయ్త్తు చ్చూడుమాపోలే, తత్ స్పర్శత్తాలే విలక్షణమాయిరుక్కుమెన్ఱై. అవన్తానుమ్, శిలర్ శూడిక్కొడుత్త మాలైయిన్ శువడఱియుమవనాకైయాలే శూడిక్కొడుక్కిఱానిదే.

(ఇత్తొణ్డర్కళోమ్) ఇప్పడిప్పట్ట అడియార్కళిదే నాఙ్గళ్. ఎమక్కెన్ఱు ఉడుత్తల్, జీవిత్తల్, శూడుతల్ శెయ్యుమవర్కళన్ఱిక్కే, అవన్ కழిత్తవై కొణ్డు దేహయాత్రై

యామ్బడి యిరుక్కుమవర్‌కళిత్తే నాఙ్గళ్.

స్వరూపసిద్ధ్యర్థమాక అత్తలైయిల్ ఉచ్చిష్టఙ్గళై ఆకాంక్షిత్తు, "పుకైయిలుణ్బాన్" ఎన్దిరుక్కుమత్తనైయో? ఎన్నిల్,

(విడుత్త విత్యాది) స్వామిసన్దేశకారికళాయ్‌క్కొణ్డు, ఇప్పడి దేహయాత్తై నడత్తుమవర్‌కళిత్తే నాఙ్గళ్.

(విడుత్త తిరై క్కరుమమ్ తిరుత్తి) "క్రియతామ్" ఎన్గిఱ సన్దేశమే ధారకమాక ఏవిన కార్యత్తై చ్చెయ్‌తు తలైక్కట్టువై. తిరై క్కరుమన్దిరుత్తువై యావతు- అద్దిక్కుక్కు వేఱొరువరై ఏవవేణ్డాతపడి శెయ్‌తు తలైక్కట్టువై. స్వామి యేవిన కార్యత్తై క్కుఱైయ చ్చెయ్యుమవన్ అధమన్; అత్తై క్కుఱైయామల్ తలైక్కట్టుమవన్ మధ్యమన్; అతుక్కు మేలే, అతుక్కు అవిరుద్ధ మాన కార్యఙ్గళైయుమ్ విచారిత్తు చ్చెయ్‌తు తలైక్కట్టుమవన్ ఉత్తమన్. "కార్యే కర్మణి నిర్దిష్టే యో బహూన్యపి సాధయేత్, పూర్వకార్యావిరోధేన స కార్యం కర్తు మర్హతి" ఎన్గిఱ తిరువడియిఱే అవనాకిఱాన్. "పిరాట్టి యిరున్ద విడమఱిన్దు వా" ఎన్ఱు విడ, ఇరున్ద విడము మఱిన్దు, "అవన్ బలమిరున్ద పడి యెన్?" ఎన్ఱు పెరుమాళ్ కేట్టరుళినాల్, "అఱిన్దిలేన్ ఎన్నవొణ్ణాతు" ఎన్ఱు అత్తలైయిల్ బలపరీక్షైయుమ్ పణ్ణి, ఊరిలరణ్గైయుమ్ తలైయళిత్తు, మూలైయడియే పోమ్బడి పణ్ణివన్దానిఱే.

(తిరువోణ త్తిరువిళవిల్) ఏవిన కార్యత్తై క్కుఱైయఱ చ్చెయ్‌తవళవిలుమ్ పర్యాప్తి పిఱవామైయాలే, తిరువవతరిత్తరుళిన తిరువోణమాకిఱ మఙ్గళదివసత్తిలే, ఎన్న తీఙ్గు వరుకిఱతో! ఎన్ఱు మఙ్గళాశాసనమ్ పణ్ణి వర్తిక్కుమవర్‌కళ్.

(పడుత్త విత్యాది) అత్తాలుమ్ పర్యాప్తి పిఱవామైయాలే తిరువనన్దాళ్వాన్‌మేలే శాయ్న్దపోతై అళకుక్కు క్కణ్ణిచ్చిల్ వారామైక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్‌కళ్. పడుక్కప్పట్టు స్వసంశ్లేషత్తాలే వికసితమాకానిన్ఱుళ్ళ ఫణత్తై యుడైయనాయ్, మెన్మై, కుళిర్త్తి, నాన్ఱ్రమ్ - ఎన్గిఱవన్ఱ్రై ప్రకృతియాకవుడైయ తిరువనన్దాళ్వానాకిఱ పడుక్కైయిలే కణ్‌వళర్న్దరుళుకిఱ అళకుక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱోమ్. స్వతస్సర్వజ్ఞనైయుమ్ మయఙ్గప్పణ్ణుమ్ పడుక్కై. అవన్ స్వస్వరూపత్తాలే వికృతనాక ప్పణ్ణుమ్. ఇవనుడైయ వడివుమ్. అవనుడైయ వడివుమ్. "కిడన్దతోర్ కిడక్కై" ఎన్గిఱపడియే పరిచ్ఛేదిక్కవొణ్ణాత అళకిఱే. కణ్‌వళర్న్దరుళుకిఱపోతై అళకు ఒరు వెళ్ళిమలైయిలే కాళమేఘమ్ శాయ్న్దాఱ్పోలే, కణ్‌వళర్న్దరుళుకిఱపోతై పరభాగరసత్తై అనుసన్ధిత్తాల్ మఙ్గళాశాసనమెళియచ్చెల్లుమో? ఎన్గిఱార్‌కళ్.

ఎన్నాళ్ ఎమ్బెరుమాన్ ఉన్తనక్కడియోమెస్టు*మ్*తుప్పట్ట
వన్నాళే యడియోఙ్గళడిక్కుడిల్ వీడు పె*ఱ్ఱు*య్న్దతు కాణ్
శెన్నాళ్ తో*ఱ్ఱి* త్తిరుమతురైయుళ్ శిలై కునిత్తు ఐన్దలైయ
పైన్నాకత్తలై ప్పాయ్న్దవనే ఉన్నై ప్పల్లాణ్డు కూఱుతుమే. 10

అవ : పత్తామ్బాట్టు. (ఎన్నాళిత్యాది) కీ*ళ్*పాట్టిల్ పుకున్ద అనన్యప్రయోజనర్, దేహయాత్రైయిలుమ్ తఙ్గళ్ పారతన్త్ర్యమే స్వరూపమాయిరుక్కిఱ ఏ*ఱ్ఱ*త్తై చ్చొల్లిక్కొణ్డు పుకున్దార్కళ్. ఇతిల్, ప్రయోజనాన్తరపరర్ పుకురుకిఱార్కళాకైయాల్, తఙ్గళ్ పక్కల్ అఙ్గనిరుప్పతు ఓరే*ఱ్ఱ*మ్కాణ విరకిల్లామైయాలే, భగవత్ప్రభావత్తాల్ తఙ్గళుక్కు ప్పిఱన్ద ఏ*ఱ్ఱ*త్తై చ్చొల్లిక్కొణ్డువన్ద పుకురుకిఱార్కళ్. ఐశ్వర్యార్థియుమ్ సఙ్గతనాకిఱపోతు, "శాన్దముమ్ తన్దెన్నై వెళ్ళియిరాక్కవల్ల" ఎన్ఱు భగత్ప్రభావత్తై చ్చొల్లిక్కొణ్డు వన్దిత్తే పుకున్దతు. అవన్తాన్,"నానపేక్షిత్త క్షుద్రపురుషార్థత్తై త్తన్ద వైత్తు ఎన్నై శుద్ధస్వభావనాక్కినాన్"- ఎన్ఱు ఆశ్చర్యపట్టాన్; కైవల్యార్థికళ్, తఙ్గళ్ క్షుద్రపురుషార్థసమ్బన్ధమ్ యావదాత్మభావి వినాశకరమాకైయాలే ఆశ్రయణవేళైయిలే మీట్ట ఆశ్చర్యత్తై క్కొణ్డాడుకిఱార్కళ్.

పదవ పాశురం- అవతారిక :- గడచిన పాశురంలో వచ్చి చేరిన అనన్యప్రయోజనులు, దేహయాత్రలోకూడా భగవానునకే శేషభూతులై ఉండే తమ వైలక్షణ్యాన్నిగూర్చి పల్కుతూ వచ్చి చేరారు. ఈ పాశురంలో వచ్చి చేరేవారు ప్రయోజనాంతరాన్ని (కైవల్యాన్ని) కోరేవారు కనుక, తమవద్ద అటువంటి గొప్పతనం ఏదీ ఉన్నట్లు చెప్పుకొనే అవకాశం లేనందువల్ల, భగవానుని దయతో తమకు కల్గిన గొప్పతనాన్నిగూర్చి పల్కుతూ వచ్చి, చేరుతున్నారు. ఐశ్వర్యార్థి వచ్చి చేరేటపుడు "శాన్దముమ్ తన్దు ఎన్నై వెళ్ళియిరాక్కవల్ల" అని భగవానుని గొప్పతనాన్ని గూర్చి పల్కుతూకదా వచ్చి చేరారు. "నేను కోరిన ఫలం చాలా అధమమైనది అయినా, దానినికూడా ఇచ్చి, నన్ను పరిశుద్ధస్వభావునిగా చేశాడు"- అని ఆశ్చర్యపడ్డాడు. కైవల్యార్థులు, తాము కోరిన అధమప్రయోజనమైన కైవల్యంతో సంబంధం కల్గినా, అది ఆత్మ ఉన్నంతవరకు (నిరంతరంగా) వినాశం కల్గుతుంది కనుక, భగవానుని ఆశ్రయించేటపుడు కైవల్యంలోని ఆశను తీర్చి, తమను దానినుండి నివర్తింపజేసిన ఆశ్చర్యాన్ని ప్రశంసిస్తున్నారు.

వ్యా : (ఎన్నాళ్) "అన్నాళ్" ఎన్న అమైన్దిరుక్క, "ఎన్నాళ్" ఎన్గిఱతు, వకుత్త శేషిపక్కలిలే క్షుద్రపురుషార్థత్తై అపేక్షిత్తకాలమాయిరుక్కచ్చెయ్తేయుమ్, "సుప్రభాతా

చ మే నిశా" ఎన్గిఱపడియే మఙ్గళాశాసనమ్ పణ్ణుగైక్కు యోగ్యమామ్బడి పుకుర నిఱుత్తిన దివసమెన్ఱు అన్నాళై క్కొణ్డుకిళార్కళ్. భగవత్ప్రభావన్దాన్. విషయీకరిత్త దివసత్తైయుమ్ కొణ్డుమ్బడియా యిరుక్కుమిఱే. అవతారత్తిల్ ఏ*ఱ్ఱ*మ్ శొల్లుకిఱవళవిల్ తజ్జన్మదివస మెన్ఱు అన్నాళుమ్ కొణ్డాడప్పట్టతిఱే.

ప్రయోజనాన్తరత్తై అపేక్షిత్తు వన్దవన్, అతు వొ*ళ్ళి*న్ద అనన్యప్రయోజననాగైక్కు అడి యెన్? ఎన్నిల్,

(ఎమ్బెరుమాన్) క్షుద్రప్రయోజనత్తై అపేక్షిత్తు నిరుపాధికశేషియాన ఉన్ పక్కలిలే వరుగైయాలే స్వరూపప్రాప్తమాయ్ వన్ద శేషత్వమే ఫలిత్తువిట్టతు. వకుత్త శేషియానాలుమ్ అపేక్షితఙ్గళై యొ*ళ్ళి*య పురుషార్థాన్తరఙ్గళై క్కొడుక్కుమ్బోతు, అర్థిపక్కలిలే ఒరు కైమ్ముతల్ వేణ్డావో? ఎన్నిల్,

(ఉట్టనక్కడియోమ్ ఎన్ఱె*ళు*త్తుప్పట్ట) "అడియోమ్" ఎన్గిఱ అర్థత్తుక్కు వాచక మాన శబ్దత్తిలే ఎఙ్గళుక్కు అన్వయముణ్డు; నెఞ్జిలిన్ఱిక్కే యిరుక్కిలుమ్ వాయిలుణ్డాన మాత్రఙ్గొణ్డు తరవల్ల శక్తియుణ్డిఱే ఉనక్కు. అడిమైక్కు వాచకమాన శబ్దమ్ కైవల్యార్థియుడైయ ఉపాసనత్తిలే యుణ్డిఱే. "ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్" ఎన్నక్కడవతిఱే. అథవా, ఆరేనుమ్ పక్కలిలే ఏతేను మొన్ఱై వేణ్డిచ్చెల్లిలుమ్ నమశ్శబ్దప్రయోగమ్ పణ్ణక్కడవతాయిఱేయిరుప్పతు; అతువుమ్ ఆత్మయాథాత్మ్యవాచకమిఱే. అతువే ఎఙ్గళ్ పక్కల్ కైమ్ముతల్ - ఎన్గిఱార్కళ్. "ఎమ్బెరుమాన్" ఎన్గిఱ ప్రాప్తియాలుమ్, "ఉట్టనక్కు" ఎన్గిఱ శక్తి యాలుమ్, "ఎ*ళు*త్తుప్పట్ట" ఎన్గిఱ శబ్దమాత్రత్తాలుమ్ ఫలిక్కక్కణ్డో మెన్గిఱార్కళ్. "పట్ట" ఎన్గిఱతు - "ముత్తుప్పట్ట" ఎన్గిఱాప్పోలే. "వా*ళు*ట్పట్టు" ఎన్గిఱ విడత్తిలే అర్థత్తిను డైయ దుర్లభత్వమ్ శొల్లి*ఱ్ఱు*. వాచకశబ్దత్తినుడైయ దుర్లభత్వమ్ శొల్లు కిఱతు, ఇఙ్గు. అహఙ్కారగ్రస్తమాన సంసారత్తుక్కుళ్ళే దాస్యప్రకాశమ్ అలభ్యలాభ మానా ట్పోలే, బహుజల్పమ్ పణ్ణిప్పోరుకిఱ వాయిలే నమశ్శబ్దముణ్డాగై అలభ్యలాభ మిఱే.

(అన్నాళ్) "ఎమ్బెరుమాన్ ఉట్టనక్కడియో మెన్ఱు ఎ*ళు*త్తుప్పట్ట నాళ్, ఎన్నాళ్- అన్నాళ్" ఎన్ఱ అన్వయమ్. "అన్నాళే" ఎన్గిఱ అవధారణత్తాలే - "అతొ*ళ్ళి*య ఎఙ్గళ్ పక్కల్ ఆనుకూల్యలేశము మిల్లై"- ఎన్ఱ కరుత్తు.

అత్తాల్ పె*ఱ్ఱ*తు ఎన్? ఎన్న; తాఙ్గళ్ పె*ఱ్ఱ* ప్రయోజనపరమ్బురైకళై చ్చొల్లుకిఱార్కళ్.

(అడియోఙ్గళ్ ఇత్యాది) అడియోఙ్గళాక పె*ఱ్ఱు*మ్; కుడిలుమ్ అడిక్కుడిలాక

ప్పెర్ఱతు; వీట్టై లభిక్కప్పెర్ఱోమ్; ఉజ్జీవిక్కప్పెర్ఱోమ్.

(అడియోఙ్గళ్) ఎన్గిఱార్కళ్ - అహఙ్కార గ్రస్తరాయ్, తదనుకూలమాన క్షుద్ర పురుషార్థత్తై అపేక్షిత్తు ఉణ్డిరువడికళిలే వన్దు ఒతుఙ్గిన నాఙ్గళ్, అతు పోయ్ దాస్యైకరసరాక ప్పెర్ఱోమ్.

(అడిక్కుడిల్) "కుడిల్" ఎన్ఱ - గృహమ్. అత్తాలే- గృహస్థరాన పుత్రపౌత్రాది కళుమ్ అడియారాకప్పెర్ఱోమ్. "నల్లపదత్తాల్ మనై వాళ్వార్" ఎన్నక్కడవతిఱే. ఎళుత్తుప్పట్టతు తఙ్గళళవిలేయాకిల్ పుత్రపౌత్రాదికళళవిల్ స్వరూపజ్ఞానమ్ పిఱన్దపడి యెన్? ఎన్ఱిల్, ముత్తుప్పట్ట తుళైయై క్కావలిడుమవన్ అశల్ తుళైయై యుమ్ కావలిడుమాపోలే, సమ్బన్ధిసమ్బన్ధికళళవుమ్ అహఙ్కారమమకారఙ్గళ్ పుకురాతపడి విషయీకరిత్తాన్- ఎన్ఱె. ఇవర్కళ్ సఙ్గతరాకిఱ ప్పాట్టిలుమ్, "కుడి కుడి యాట్చెయ్కిన్ఱోమ్" ఎన్ఱార్కళిఱే. శేషిసన్నిధియిలే శేషభూతర్ గృహత్తై 'కుడిల్ వళైక్క" ఎన్ఱ శొల్లక్కడవతిఱే.

(వీడు పెర్ఱు) వీట్టై లభిత్తు, అతాకిఱతు- అహఙ్కారమమకారకార్యమాన ఐశ్వర్య కైవల్యఙ్గళాకిఱ త్యాజ్యఙ్గళై విడప్పెర్ఱు. ప్రాప్యసిద్ధియోపాతి త్యాగసిద్ధి యుమ్ ప్రాప్యాన్తర్గతమిఱే.

(ఉయ్న్దతు కాణ్) దాస్యమ్ - ఎన్ఱమ్, ఉజ్జీవనమ్ - ఎన్ఱమ్ పర్యాయమ్బోలే కాణుమ్. "ఉయ్న్దతుకాణ్" ఎన్ఱ- అడియాతారై అటివిప్పారైప్పోలే శొల్లుకిఱ ఇతుక్కక్కరుత్తెన్? ఎన్ఱిల్; "ఉపకరిత్తు విస్మరిత్తుప్పోవతు నీ; నీ పణ్ణిన ఉపకారమ్ నాఙ్గళుపదేశిక్క క్కేళాయ్" - ఎన్గిఱార్కళ్.

(శెన్ఱాళిత్యాది) ప్రయోజనాన్తరఙ్గళై క్కైవిట్టు అనన్యప్రయోజనరానికోళాకిలే ఇని కృత్యమెన్? ఎన్ఱిల్, ఉనక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకైయే కృత్యమెన్గిఱార్కళ్; విషయమేతు? ఎన్న.

(శెమ్ నాళ్) అవతారత్తుక్కు ఏకాన్తమాన నాళాకైయాలే, అళగియ నాళ్ - ఎన్గిఱార్కళ్.

(తోర్ఱి) అతీన్ద్రియమాన విగ్రహత్తై "సకలమనుజనయనవిషయతాఙ్గతః" ఎన్గిఱపడియే ఉకవాతార్ కణ్ణుక్కుమ్ విషయమామ్బడి తోర్ఱు విత్తు.

(తిరుమతురైయుళ్) అతుతానుమ్ నిర్భయమాన అయోధ్యైయిలన్ఱిక్కే, శత్రువాన కంసన్ వర్తిక్కిఱ వూరిలే.

(శిలై కునిత్తు) అవ్వూరిల్ తజ్గవొణ్ణామైయాలే తిరువాయ్ప్పాడియిలే పోయ్ మఱైయ వళరుకిఱ నీ, మఱిత్తుమ్ అవ్వూరిలే పుకున్ద కంసనుడైయ ఆయుధ శాలైయిలే పుక్కు విల్లై ముఱిత్తు ప్పూశలై విళైత్తాయ్. అనుకూలరడైయ "ఎన్ వరుకిఱతో!"ఎన్ఱు వయిఱు పిడిక్కవేణ్డుమ్బడియాన దశైయిలే కంసనుక్కు మఱమ్ పిఱక్కుమ్బడి శిలుకు పడుత్తువతే!

(ఐన్దలైయ ఇత్యాది) అతు కిడక్క, నిర్భయమాయ్ వర్తిక్కిఱకాలత్తిలే పిఱన్ద ప్రమాదమే పోరాతో వయిఱెరికైక్కు! ఎన్గిఱార్కళ్.

(ఐన్దలైయ పైన్నాకత్తలై ప్పాయ్న్దవనే) కడిక్కైక్కు అఞ్జు వాయై యుడైత్తాయ్, క్రోధత్తాలే విస్తృతమాన ఫణత్తై యుడైత్తాన సర్పాస్యత్తిలేయన్ఱో పుక్కతు. "ఏకదాతు వినా రామం కృష్ణో బృన్దావనం యయౌ" ఎన్ఱు- తమైయన్ ఒరు నాళ్ పేర నిఱ్క ప్పామ్బిన్ వాయిలే పుకుమ్బడియిఱే తీమ్బు. "కృష్ణావతారమెన్దాల్, ఆళ్వార్ కళైల్లారుమ్ ఒక్క ప్పరివరాయిరుప్పర్కళ్, ఇతుక్కడి ఎన్?" ఎన్ఱ జీయర్ భట్టరై క్కేట్క, "రామావతారత్తిల్ పిళ్ళైకళ్ తాఙ్గళ్ మిడుక్కరాయ్, గుణాధికరుమాయ్, పితా శమ్బరాన్తకనుమాయ్, మన్త్రికళ్ వసిష్ఠాదికళుమాయ్, ఊర్ అయోధ్యైయు మాయ్, కాలమ్ నల్లకాలముమాయిరుక్కైయాలే అఞ్జుత్తైక్కు ఒరు భయమిల్లై; ఇఙ్గ వన్దు పిఱన్ద విడమ్ శత్రుగృహమాయ్, కంసన్ ఇడమ్ పార్త్తు నలియుమ్ దుష్ప్రకృతికళై వరక్కాట్టుమ్ క్రూరనుమాయ్, తమప్పన్ ఇడైయనుమాయ్, ఊర్ ఇడైచ్చేరియుమాయ్, పిళ్ళైకళ్ తాఙ్గళ్ తీమ్బరుమాయ్, కాలమ్ కలికాలత్తోడు తోళ్తీణ్డియా యిరుక్కైయాలే ఎన్ వరుకిఱతో! ఎన్ఱ పరికైక్కు ఆళ్వార్కళల్ల తిల్లైకాణుమ్" ఎన్ఱరుళిచ్చెయ్తార్.

(ఉన్నై ప్పల్లాణ్డు కూఱుతుమే) ఇప్పడిప్పట్ట ఉన్నై అనుసన్ధిత్తాల్ మఙ్గళాశాసన మొళియ ధరిక్క విరకుణ్డో? ఎన్గిఱార్కళ్.

వ్యాఖ్యానమ్ :- (ఎన్నాళ్) "అన్నాళ్" అని అనడమే సరిపోతూ ఉండగా, "ఎన్నాళ్" అని అనడం - ప్రాప్తశేషి అయిన భగవానుని వద్దకు చేరి, అధమ ఫలమైన కైవల్యాన్ని ఆశించిన దినమై ఉన్నా, తమను మంగళాశాసనం చేయడానికి యోగ్యతను కలవారినిగా చేసిన దివసం కనుక, "అద్య మే సఫలం జన్మ సుప్రభాతా చ మే నిశా, యదున్నిద్రాబ్జపత్రాక్షం విష్ణోర్ద్రక్ష్యామ్యహం ముఖమ్" (ఈ నాడే నాజన్మ సఫలమైనది. ఈ నాడే నా రాత్రికి సుప్రభాతమైనది. వికసించిన తామరపూవు దళంవంటి తిరునేత్రాలను కల విష్ణువుయొక్క ముఖాన్ని నేను చూడగలిగాను కదా) (విష్ణు.పు-5-17-3) అని అక్రూరుడు పొగడినట్లుగా, దినాన్ని పొగడుతున్నారు.

భగవానుని గొప్పతనం, అతడు మనలను అనుగ్రహించిన దినాన్ని కూడా పొగడేటట్లుగాకదా ఉంటుంది. అతని అవతారంయొక్క మహిమకారణంగా అతడు అవతరించిన దినంకూడా ప్రశంసింపబడుతున్నది కదా !

ప్రయోజనాంతరాలను ఆశించి వచ్చినవాడు, వాటిని గర్హించి అనన్యప్రయోజనుడు కావడానికి ఏమి కారణం ? అని అంటే-

(ఎమ్బెరుమాన్) - అధమఫలమైన కైవల్యాన్ని కోరినా, దానిని పొందడం కోసం ప్రాప్తశేషివి అయిన నీ వద్దకు వచ్చినందువల్ల, ఆత్మయొక్క సహజ స్వభావమైన శేషత్వమే ఫలించింది. భగవానుడు ప్రాప్తశేషి అయినా, ఇతడు అడిగినదానిని కాక వేఱొక ఫలాన్ని ఇచ్చేటపుడు, అడిగినవారినుండి ఏవిధమైన సాధనానుష్ఠానం అక్కరలేదా? అని అంటే-

(ఉట్టనక్కు అడియోమ్ ఎన్ఱ ఎళుత్తుప్పట్ట) - **"అడియోమ్"** అనే అర్థాన్ని తెలుపుతున్న పదంలో మాత్రమే మాకు సంబంధం ఉన్నది. (దాని అర్థంలో మాత్రం లేదు) మనస్సులో లేక పోయినా, నోటిలో **"అడియోమ్"** అనే మాట ఉన్నంత మాత్రంలోనే ఫలాన్ని ఇవ్వగల్గిన శక్తి నీకు ఉన్నదికదా ! **"అడియోమ్"** అనే మాటను కైవల్యార్థి పల్కుతాడా ? అని అంటే, అతడు ఉపాసించేటపుడు పలికే మంత్రం **"ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్"** (పరబ్రహ్మవాచకమైన **"ఓమ్"** అనే ఓకాక్షరాన్ని ఉచ్చరిస్తూ, నన్ను స్మరిస్తూ) (గీత-8-13) చెప్పబడిన రీతిలో **"ఓమ్"** అనే ప్రణవమే. (భగవానునకే జీవాత్మ శేషభూతుడు- అనే అర్థాన్ని కల్గినది ప్రణవం. అందువల్ల శేషత్వవాచకమైన మాటను కైవల్యార్థికూడా పల్కుతున్నాడు) లేక, ఎవరివద్ద అయినా, ఏదైనా ఒక విషయాన్ని ప్రార్థించేటపుడు **"నమః"** అనే పదాన్ని పలికి తీరాలి. అది కూడా ఆత్మయొక్క యథార్థ స్వరూపమైన శేషత్వాన్ని తెలిపే పదం. ఆ పదాన్ని పల్కడమే మావద్ద గల సాధనానుష్ఠానం- అని అంటున్నారు. **"ఎమ్బెరుమాన్'** అని అన్నందువల్ల అతనితో తమకు ఉండే సంబంధక్రమం తెలుపబడింది. **"ఉట్టనక్కు"** అని ఉన్నందువల్ల అతని సామర్థ్యం తెలుపబడింది. ఇటువంటివానికి **"ఎళుత్తుప్పట్ట"** అనే పదాన్ని పల్కినందువల్ల తాము కోరిన ఫలం లభించింది- అని అంటున్నారు. **"పట్ట"** అనేది **"ముత్తుప్పట్ట"** (ముత్యాలు దొరికిన) అనే ప్రయోగంలోవలె "లభించడం చాలా దుర్లభం''- అనే అర్థంలో ప్రయోగింపబడింది. **"వాళ్గాళ్ పట్టు"** అనేచోట యథార్థంగా "వర్ధిల్లాలి'' అని పలికేవారు (దాస్యం చేసేవారు) లభించడం చాలా అరుదు - అని అర్థంలో ఉండే దౌర్లభ్యం తెలుపబడింది. ఇక్కడ శబ్దాన్ని పల్కడం కూడా అరుదు- అనేది

తెలుప బడుతున్నది. అహంకారంలో మునిగిన ఈ లోకంలో, శేషత్వ స్వభావాన్ని గూర్చి పలికేవారు దుర్లభమైనట్లే, (అలభ్యలాభమైనట్లే), పలు పలు విషయాలను ప్రలాపిస్తూ తిరిగేవారినోటిలో **"నమః"** అనే పదం రావడం చాలా చాలా అరుదు కదా !

(అన్నాళ్) - "ఎమ్బెరుమాన్ ! ఉన్తనక్కు అడియోమ్ ఎన్ఱు ఎఴుత్తుప్పట్ట నాళ్ ఎన్నాళ్- అన్నాళ్" అని అన్వయం. **"అన్నాళే"** అనేపదంలోని ఏకారం ద్వారా ఆ ఒక్కటి తప్ప మావద్ద ఏవిధమైన సాధనానుష్ఠానం **("కైమ్ముదల్")** లేదు- అనే భావం తెలుపబడుతున్నది. దీనివల్ల మీకు లభించిన ఫలం ఏమి? అని అంటే, తాము పొందిన ప్రయోజనాలనుగూర్చి పల్కుతున్నారు.

(అడియోఙ్గళ్ అడిక్కుడిల్) - శేషభూతులము కాగలిగాము. ఉజ్జీవనాన్ని పొందాము. మా వంశం దాసకులం కాగల్గింది. (పరమపదాన్ని పొందగలిగాము) మోక్షాన్ని పొందగలిగాము.

(అడియోఙ్గళ్) - అహంకారగ్రస్తుడై, దానిని అనుగుణంగా క్షుద్రపురుషార్థాన్ని కోరి, నీ శ్రీచరణాలవద్దకు చేరిన మేము ఈనాడు దానిని పోగొట్టుకొని, దాస్యంలో మాత్రమే రుచిని కల్గిన తెలిసినవారం కాగలిగాము- అనే అర్థాన్ని తెలిపే రీతిలో **"అడియోఙ్గళ్"** అని అంటున్నారు.

(అడిక్కుడిల్) - "కుడిల్" - అంటే గృహం. దీనిద్వారా ఇంటిలో ఉండేవారైన పుత్రపౌత్రాదులు సైతం దాసులుగా అయిన భాగ్యాన్ని పొందాము. **"నల్లపదత్తాల్ మనైవాఴ్వర్ కొణ్డపెణ్డిర్ మక్కళే"** (భార్యబిడ్డలతో భాగవతశేషత్వసంపదతో జీవిస్తారు) (తిరువాయ్- 8-10-11) అని నమ్మాఴ్వార్లు కూడా అనుగ్రహించారు కదా! **"అడియోమ్"** అని దాస్యపత్రంలో లిఖించబడినది తాము మాత్రమే అయినా, దానిని చేయని పుత్రపౌత్రాదులకుకూడా యథార్థజ్ఞానం ఏవిధంగా కల్గింది? అని అంటే, ఒక రేవులో ముత్యాలు దొరికితే, దాని చుట్టూ ఉండే రేవులలో కూడా ముత్యాలు లభిస్తాయి- అని వాటికి కూడా కావలిని పెట్టేటట్లే, తమతో సంబంధం ఉన్న అందఱికి అహంకార - మమకారాలు ఏర్పడని రీతిలో అనుగ్రహించారు- అని అంటున్నారు. వీరు వచ్చి చేరిన **"తీయిల్ పొలిగిన్ఱ"** అనే పాశురంలో కూడా **"కుడి కుడి ఆట్చెయ్కిన్ఱోమ్"** అని అన్నారు కదా ! యజమాని ముందే దాసులు తమ ఇంటిని **"కుడిల్ వళైక్క"** అని అంటున్నారు.

(వీడు పెఱ్ఱు) మోక్షాన్ని పొందగల్గి - అని అర్థం. అంటే - అహంకార-మమకారాలు కలిగే ఐశ్వర్యం. కైవల్యం మొదలైన క్షుద్రఫలాలను విడువగల్గి -

అని అర్థం. పొందబడే ప్రయోజనంవలె, క్షుద్రఫలాలను విడువడం - అనేది పొందవలసినవానిలో ఒకటి.

(ఉయ్యన్దరు కాణ్) - దాస్యం అని, ఉజ్జీవనం- అని పర్యాయపదాలు. అంటే- ఒకే అర్థాన్ని ఇచ్చే పదాలు. **"ఉయ్యన్దరుకాణ్"** అని తెలియని వారికి తెలిసేటట్లుగా భగవానుని చూచి **"కాణ్"** అని పల్కడంలోని భావం ఏమి? అని అంటే, "మాకు ఉపకారాన్ని చేసి, దానిని మఱచిపోయేవాడవు నీవు. నీవు చేసిన ఉపకారాన్ని గూర్చి మేము నీకు ఉపదేశించగా నీవు ఆలకించు" అని అతనినే ఉద్దేశించి అంటున్నారు.

(శెన్నాళ్ తోన్ఱి) - "ప్రయోజనాంతరాలను గూర్చి వినడం మాని, భగవానుని ఆశ్రయించడమే ఫలంగా గ్రహించినవారైతే, ఇక మీరు చేయబోయేది ఏమి ?" అని అంటే "నీకు మంగళాశాసనాన్ని చేయడమే మా వృత్తి"- అని అంటున్నారు. "ఏ విషయాన్ని ఉద్దేశించి మంగళాశాసనం చేయబోతున్నారు మీరు ?" అని అంటే,

(శెన్నాళ్) - నీవు అవతరించిన దినాన్ని పొగడబోతున్నాము- అని అంటున్నారు. అతని అవతారంకోసం అని ఏర్పడిన దినం కనుక, **"శెన్నాళ్"**- అందమైన దివసం- అని అంటున్నారు.

(తోన్ఱి) - ఇంద్రియాలకు సాక్షాత్కరించేటట్లు ఉండని తిరుమేనిని **"సకల మనుజనయనవిషయతాం గతః"** (గీతాభాష్యం -అవతారిక) (మానవులందఱి కంటికి లక్ష్యమైనాడు) అని చెప్పబడిన రీతిలో, తనను ఆశపడనివారి కన్నులకు కూడా లక్ష్యం అయేటట్లుగా తనను అవతరింపజేసికొని,

(తిరుమదురైయుళ్) - అదికూడా భయం ఏమీ లేని అయోధ్యలో కాదు; శత్రువు అయిన కంసుడు ఉండే ఊరు అయిన మధురలో,

(శిలై కునిత్తు) - ఆ ఊరిలో నిలచి ఉండలేనందువల్ల రేపల్లెలో రహస్యంగా పెరిగిన నీవు తిరిగి మధురలో ప్రవేశించి, కంసుని ఆయుధశాలకు పోయి, ధనుస్సును విఱిచి, యుద్ధాన్ని చేశావు. (యుద్ధం జరిగేటట్లు చేశావు) అనుకూలురు అందఱు "శ్రీకృష్ణునకు ఏమి హాని కల్గుతుందో ?ఏమో !" అని అతిశంకను పొందవలసిన దశలో కంసునకు కోపం వచ్చేటట్లుగా యుద్ధం చేశావు కదా!.

(ఐన్దలైయ పైన్నాక త్తలై ప్పాయ్న్దవనే) - అది ఉండ నివ్వండి. భయం లేకుండా రేపల్లెలో ఉండే దినాలో ఏర్పడిన ప్రమాదమే చాలదా? అతిశంకను పొందడానికి! (నీకు ఏమి వస్తుందో! అని భయపడడానికి) అని అంటున్నారు.

(ఐన్దలైయ పైన్నాకత్తై ప్పాయ్న్దవనే) నిన్ను కఱువడంకోసం అయిదు నోళ్ళను కల్గినది, కోపంతో విచ్చుకొన్న పడగలను కల్గినది అయిన కాళియుడనే సర్పం నోటిలో కదా నీవు ప్రవేశించావు ! **"ఏకదా తు వినా రామం కృష్ణో బృందావనం యయౌ"** (విష్ణు-పు-5-7-) (ఒకనాడు బలరాముడు లేకుండానే శ్రీకృష్ణుడు బృందావనానికి వెళ్ళాడు) అని పల్కిన రీతిలో అగ్రజుడైన బలరాముడు వెంట రాకపోతే, సర్పం నోటిలో ప్రవేశించేటట్లుగా కదా శ్రీకృష్ణుని ఆగడాలు ఉన్నాయి.

"శ్రీకృష్ణావతారంలో ఆళ్వార్లు అందఱు చాలా అభినివేశాన్ని కల్గి ఉంటారు కదా! (శ్రీరామావతారంలో ఇంతటి అభినివేశాన్ని కల్గి ఉన్నట్లు కన్పించదే?)" అని నంజీయర్ భట్టర్‌ను ప్రశ్నించగా, దానికి భట్టర్, "శ్రీరామావతారంలో పుత్రులు నల్గురు బలాన్ని కలవారు, గుణాధికులు. తండ్రి దశరథుడు శంబరాసురుని సైతం వధించిన గొప్ప వీరుడు. అక్కడ మంత్రులు వశిష్ఠుడు మొదలైన బ్రహ్మర్షులు. ఊరు శత్రువులు ప్రవేశించలేని పట్టణమైన అయోధ్య. కాలం కూడా మంచి కాలమైన త్రేతాయుగం. ఈ విధంగా ఆ అవతారంలో అంతా మంచిగా కుదిరింది. శ్రీకృష్ణావతారంలో అంతా తలక్రిందులుగా అయినది. శ్రీకృష్ణుడు జన్మించిన చోటు శత్రువుల చోటు. కంసుడు సమయం చూచి హాని కలుగజేయగల అసురులను పంపే అవధికి క్రూరుడు. తండ్రి నందగోపాలుడు సాధువైన గొల్లవాడు. ఊరు రేపల్లె. పుత్రులు చాలా అల్లరివాళ్ళు. కాలం కలికాలంతో అత్యంతం దగ్గర అయిన ద్వాపరాంతకాలం. ఈ విధంగా అంతా శ్రీకృష్ణావతారంలో భయాన్ని కలుగజేసేటట్లు ఉన్నందువల్ల శ్రీరామావతారంలో కంటే శ్రీకృష్ణావతారంలోనే ఆళ్వార్లు చాలా అభినివేశాన్ని పొందుతున్నారు" అని బదులిచ్చారు.

(ఉన్నై ప్పల్లాణ్డు కూఱుతుమ్) - ఇటువంటి నిన్ను అనుసంధిస్తే మంగళాశాసనం చేయడం తప్ప, జీవించే ఇంకొక దారి ఉన్నదా ? అని అంటున్నారు.

అల్వళక్కొన్ఱు మిల్లా అణికోట్టియర్‌కోన్ అభిమాన తుఙ్గన్
శెల్వనై ప్పోల త్తిరుమాలే నానుమునక్కు ప్పళవడియేన్
నల్వకైయాల్ నమో నారాయణా వెన్ఱు నామమ్ పల పరవి
ప్పల్వకైయాలుమ్ పవిత్తిరనే! ఉన్నై ప్పల్లాణ్డు కూఱువనే. **11**

అవ : పతినోరామ్బాట్టు. (అల్ వళక్కిత్యాది) అణ్డక్కులత్తిలే ఆహూతరాయ్, "నెయ్యిడై" ఎన్గిఱ పాట్టిలే సఙ్గతరాన ఐశ్వర్యార్థికళ్ పాశురత్తాలే తిరుప్పల్లాణ్డు పాడుకిఱార్.

పదకొండవ పాశురం - అవతారిక :- (అల్‌వళ్ళక్కు ఇత్యాది) - "అణ్డక్కు లత్తుక్కు" అనే అయిదవ పాశురంలో పిలువబడి, "నెయ్యిడై" అనే ఎనిమిదవ పాశురంలో వచ్చి చేరిన ఐశ్వర్యార్థులు పలికే రీతిలో మంగళాశాసనం చేస్తున్నారు.

వ్యా : (అల్ వళ్ళక్కొన్రుమిల్లా) వళ్ళక్కల్లాతవై అనేకమిటే. దేహత్తిలే ఆత్మ బుద్ధిపణ్ణుకై వళ్ళక్కల్ల; ప్రకృతేः పరమాన ఆత్మవస్తువై స్వతన్త్రమెన్ను అనుసన్ధిక్కై వళ్ళక్కల్ల; దేవతాన్తరజ్ఞళిలే పరత్వబుద్ధిపణ్ణుకై వళ్ళక్కల్ల; భగవద్భజనత్తుక్కు ఫలమ్ ప్రయోజనాన్తరమెన్రిరుక్కై వళ్ళక్కల్ల; అనన్యప్రయోజననానాలుమ్ ఉపాయాన్తర సాధ్యమెన్రిరుక్కై వళ్ళక్కల్ల; భగవదనుభవత్తై "మమేదమ్" ఎన్రిరుక్కై వళ్ళక్కల్ల; ఇని, "వళ్ళక్కావతు - శేషిక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుకై" ఎన్రితే ఇవరిరుప్పతు.

(అణి కోట్టియర్‌కోన్) ఇవైయొన్రు మిన్రిక్కే, "అత్తలైక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణుమతొన్రుమే వళ్ళక్కు" ఎన్రాయిత్తు అవ్వూరిలుళ్ళార్ ఇరుప్పతు; "ఇతుక్కడి ఇవర్", ఎన్ను తఙ్గళుక్కు నిర్వాహకరాకవాయిత్తు నినైత్తిరుప్పతు. "అణి" ఎన్ను- ఆభరణమాయ్, సంసారత్తుక్కు ఆభరణమాన ఊర్ - ఎన్ను.

(అబిమాన తుఙ్గన్) అభిమానమ్ శేషత్వవిరోధియాయిరుక్క, అత్తాల్ మిక్కిరుప్పర్ ఎన్రానెన్? ఎన్నిల్, కర్మత్తాల్ వన్ద దుర్మానమాయ్త్తు త్యాజ్యమ్; "దాసోఽహమ్" ఎన్గిఱ వైష్ణవాభిమానమ్ ఉపాదేయమాకైయాలే, అత్తాల్ పూర్ణరాయిరుప్పరెన్గిఱతు. అతాకిఱతు - ఉకన్దరుళిన నిలఙ్గళిలుణ్డాన కుఱైవు నిఱైవుకళుమ్, శ్రీవైష్ణవర్కళుడైయ దేహయాత్రైయిల్ కుఱైవు నిఱైవుకళుమ్ తమ్మతాయిరుక్కై. "శెల్వన్" ఎన్ను- స్వరూపప్రాప్తమాన ఐశ్వర్యత్తాల్ కుఱైవన్ఱిరవర్ - ఎన్ను. అతాకిఱతు- జ్ఞానభక్తివైరాగ్యఙ్గళాల్ కుఱైవన్ఱిరుప్పర్- ఎన్రెయుమ్, "లక్ష్మణో లక్ష్మిసమ్పన్నः" ఎన్గిఱపడియే "అహం సర్వం కరిష్యామి" ఎన్రిరుక్కైయుమ్.

(పోల) "ఉపమాన మశేషాణాం సాధూనామ్" ఎన్గిఱపడియే సాత్త్వికర్క్కు ఉపమానభూమియా యిరుక్కుమవర్. ఇవరై దృష్టాన్తమాక్కిక్కొణ్డు. "పళ్ళ వడియేన్" ఎన్ను - మున్ను ఐశ్వర్యార్థియాయ్, ఇన్ను స్వరూపజ్ఞానమ్ పిఱన్దవన్ శొల్లుకై అనుపపన్నమన్రో? ఎన్నిల్, కర్మత్తాల్ వన్ద అహఙ్కారమ్ పోనాల్ దాస్యమ్ సర్వాత్మాక్కళుక్కుమ్ సత్తాప్రయుక్తమాకైయాలే శొల్లుకిఱార్కళ్. అథవా, నైసర్గికమాన జ్ఞానముడైయార్క్కుమ్, ఇన్ను ఆశ్రయిక్కుమవనుక్కుమ్ వాశి వైయాతే విషయీకరిక్కుమ్ ఈశ్వరాభిపాయత్తాలే శొల్లువుమామ్.

(తిరుమలై) "ఇవ్వాత్మవస్తు ఒరు మిథునశేషమ్" ఎన్ను శేషత్వప్రతిసమ్బన్ధియై చ్చొల్లుకిఱార్కళ్. ఇత్తాల్ - మాతాపితృశేషత్వముమ్, దేవతాన్తరశేషత్వముమ్

కర్మోపాధికమెన్తె. అథవా, దేవరీరుక్కు ప్పిరాట్టి నిరూపకభూతైయాయిరుక్కిఱాప్పోలే, ఎఙ్గళుక్కుమ్ దాస్యమ్ నిరూపకమెన్గిఱార్కళ్ - ఎన్నుమామ్.

(నానుమ్) ప్రయోజనాన్తరపరతైయాలే అనాదికాలమ్ అన్యార్హనాయ్ప్పోన్ద నానుమ్. శేషిపక్కలిలే ప్రయోజనాన్తరత్తై అపేక్షిక్కైయావతు - పతివ్రతై భర్తావిన్ పక్కలిలే వ్యభిచారత్తై అపేక్షిత్తవోపాతియిఱే.

(ఉనక్కు ప్పళవడియేన్) ఉనక్కు శేషిత్వమ్ అనాదియానవోపాతి ఎనక్కు శేషత్వముమ్ అనాది - ఎన్తె.

(ఉనక్కు) ప్రయోజనాన్తరత్తై అపేక్షిత్తు త్తిరువడికళిలే కిట్టినతువే హేతువాక అనన్యప్రయోజననాక్కవల్ల ఉనక్కు.

ఇన్ద స్వరూపజ్ఞానమ్ ఎవ్వళ్ళియాలే పిఱన్దతు? ఎన్నిల్; సకలవేదాన్తతాత్పర్య మాన మన్త్రరహస్యత్తాలే పిఱన్దతు- ఎన్గిఱార్ మేల్.

(నల్పవైయాల్ నమో నారాయణా వెన్ఱు) నారాయణనుక్కే యురియేన్; ఎనక్కురియేనల్లే - ఎన్తె.

(నల్ పవైయాల్) మున్ను అర్థవిధురమాక జపహోమాదిముఖత్తాలే పిఱన్ద అన్వయమడైయ త్తీవినై ఎన్ఱిరుక్కిఱార్కళ్; ఇతుతాన్ సర్వార్థసాధకమిఱే. "నమో నారాయణాయేతి మన్త్రస్సర్వార్థసాధకః" ఎన్నక్కడవతిఱే.

(నామమ్ పలపరవి) ఇవర్ ఇవర్కళై యుళ్ళిక్కిఱపోతు, "అడితొళుతు ఆయిర నామమ్ శొల్లి" ఎన్ఱారిఱే. అత్తైయిఱే ఇవర్కళుమ్ శొల్లుకిఱతు.

(పరవి) అక్రమమాక చ్చొల్లి. సాధనమానపోతిఱే క్రమాపేక్షై యుళ్ళతు. మున్ను "మమేదమ్" ఎన్ఱిరున్దవర్కళుక్కు మఙ్గళాశాసనయోగ్యరామ్బడి పుకురనిత్తైక్కుక్కు ఇశైవే వేణ్డువతు.

(పల్పవైయాలుమ్ పవిత్తిరనే) ప్రయోజనాన్తరపరనాన అశుద్ధియైప్పోక్కి, అతుక్కడియాన అహఙ్కార మమకారఙ్గళాకిఱ అశుద్ధియై ప్పోక్కి, శేషత్వన్దన్నిలుమ్, మాతాపితృశేషత్వమెన్న, దేవతాన్తరశేషత్వమెన్న, ఇవ్వై అశుద్ధియై ప్పోక్కి పుకుర నిఱుత్తినవనే! స్వరూపరూపగుణవిభూతికళై ప్పార్త్తాలుమ్ పాపహరన్- ఎన్నపుమామ్.

(ఉన్నై ప్పల్లాణ్డు కూఱువనే) సౌన్దర్యాదిగుణయుక్తనాన ఉన్నై మఙ్గళా శాసనమ్ పణ్ణుకిఱేన్. ఏకవచనత్తాలే - కీళ్ శొన్న పురుషార్థికళ్ మూవర్ ముఖత్తాలుమ్ తామే తిరుప్పల్లాణ్డు పాడుకిఱార్ ఎన్నుమిడమ్ తోన్ఱుకిఱతు.

ఐశ్వర్యార్థి సజ్గతనాకిఱవళ విలుమ్ఏకవచనమాకైయాలే ఇజ్గుమ్ అతువేయాకిఱతు-ఎన్నపుమామ్.

వ్యాఖ్యానమ్ : (అల్వళ్ళుక్కు ఒట్టు మిల్లా) -సంప్రదాయం కానివి అనేకం ఉన్నాయి. దేహమే ఆత్మ- అని భావించడం సరి అయిన సంప్రదాయం కాదు. ప్రకృతికంటే విలక్షణమైన ఆత్మ స్వతంత్రమని భావించడం సరి అయిన సంప్రదాయం కాదు. దేవతాంతరాలను పరదేవతగా లెక్కించడం సంప్రదాయం కాదు. భగవానుని మంగళాశాసనం చేయడంద్వారా ప్రయోజనాంతరాలను పొందాలని భావించడం సంప్రదాయం కాదు. ప్రయోజనాంతరాలను ఆశించని వాడైనా ఉపాయాంతరాలతో భగవానుని పొందాలని భావించడం సంప్రదాయం కాదు. భగవానుని అనుభవించడంకూడా తనకోసం- అని భావించడం సంప్రదాయం కాదు. ఇక సత్సంప్రదాయం ఏమంటే- శేషి అయిన భగవానునకు మంగళాశాసనం చేయడమే- అని కదా పెరియళ్వార్లు తలచినది.

(అణి కోట్టియర్కోన్) - తగని (చెడ్డ) సంప్రదాయాలను వేనినీ లేనివారై, భగవన్మంగళాశాసనం చేయడమే సంప్రదాయం -అని ఆ ఊరిలో (తిరుక్కోట్టియూర్‌లో) ఉండేవారు భావిస్తారు. దీనికి కారణం శెల్వనమ్బిని తమకు నిర్వాహకులుగా వారు భావించడమే. **"అణి"** అనే దానికి ఆభరణమని అర్థం. అందువల్ల "అణికోట్టియర్" అంటే సంసారమండలానికి ఆభరణంవంటిది అని తాత్పర్యం.

(అభిమానతుజ్గన్) - **"అభిమానమ్"** (అహంకారం) శేషత్వానికి విరోధి అయినపుడు, శెల్వనమ్బిని అభిమానంచేత గొప్పవారు- అని అనడం ఏమి ? అని అంటే, కర్మఫలనిబంధనంగా కలిగే దురభిమానం త్యాజ్యం. **"దాసోఽహమ్"** (నేను భగవానునకు దాసుడను) అనే వైష్ణవాభిమానం ఉపాదేయం (పొందదగినది). అందువల్ల, అటువంటి అభిమానంతో నిండినవారు శెల్వనంబి- అని అర్థం. అంటే- భగవానుడు అభిమానించి వేంచేసి ఉండే దివ్యదేశాలకు ఏర్పడే కొఱతలను, శ్రీవైష్ణవులకు ఏర్పడే కొఱతలను తమకు కల్గినట్లుగా భావిస్తారు- అని భావం. **"శెల్వన్"** అని అన్నందువల్ల తమ స్వరూపానికి తగిన సంపదలలో లోటు లేనివారు- అని భావం. అంటే- జ్ఞానం, భక్తి, వైరాగ్యాలలో లోటు లేనివారు- అని భావం. **"సర్వప్రియకరస్తస్య రామస్యాపి శరీరతః, లక్ష్మణో లక్ష్మిసంపన్నః బహిఃప్రాణ ఇవాపరః"** (కైంకర్యమనే సంపదను కల లక్ష్మణుడు శ్రీరామునకు శరీరంతో అన్ని ప్రియాలను చేసేవాడుగా, బయట ఉండే ఇంకొక ప్రాణంగా ప్రకాశిస్తున్నాడు) (రామా-బాల-18-28) అని చెప్పబడిన లక్ష్మణుడు, **"అహం సర్వం కరిష్యామి జాగ్రతః స్వపతశ్చ**

తే" (నీవు మేల్కొని ఉన్నపుడు, నిద్రించేటపుడు నీకు అన్ని కైంకర్యాలను చేస్తాను'' (రామా.అయో-31-25) అని పల్కి, అన్ని కైంకర్యాలను చేసినట్లే, శెల్వనంబికూడా అన్ని రీతులలో భగవత్కైంకర్యాన్ని చేస్తారని భావం.

(పోల)- "ఉపమానమశేషాణాం సాధూనాం య స్సదాభవత్" (ఏ ప్రహ్లాదుడు ఎల్లప్పుడు సత్పురుషులందఱికి ఉపమానం అయినాడో) (విష్ణు.పు-1-15-157) అని చెప్పబడిన ప్రహ్లాదునివలె సాధువులందఱికి ఉదాహరణంగా శెల్వనంబి. ప్రకాశిస్తారు. ఇటువంటి శెల్వనంబిని ఉదాహరణంగా చేసికొని, ఇంతవరకు ఐశ్వర్యాన్ని కోరి, ఈనాడే యథార్థజ్ఞానాన్ని పొందినవాడు శెల్వనంబివలె **"నానుమ్ పళ్ళివడియేన్"** (నేను కూడా అనాదిగా దాసుడను) అని అనడం పొసగనిది కదా!- అని అంటే, కర్మఫలం కారణంగా కలిగే అహంకారం తొలగిపోతే, ఆత్మలన్నిటికి శేషత్వం అనేది సహజం కనుక, ఆ విధంగా అంటున్నారు- అని భావం. లేక, ఎల్లప్పుడూ ఈ స్వరూపజ్ఞానాన్ని కలవారికి ఇపుడే స్వరూపజ్ఞానాన్ని పొందినవారికి మధ్యలో ఏవ్యత్యాసం లేకుండా అనుగ్రహించే భగవానుని భావాన్ని మనస్సులో ఉంచుకొని తమను **"పళ్ళివడియేన్"** అని నిర్దేశించుకొంటున్నారని చెప్పవచ్చు.

(తిరుమాలే) - జీవాత్మ, భగవానుడు, పిరాట్టి అనే ఇద్దఱికి శేషభూతమైనది- అనే విషయాన్ని తెల్పుతున్నారు. (జీవుని శేషత్వానికి ప్రతిసంబంధి ఒక మిథునం. అంటే- భగవానుడు, లక్ష్మీదేవి- అనే మిథునం) దీనివల్ల, తల్లిదండ్రులకు శేషమై ఉండడం, దేవతాంతరాలకు శేషమై ఉండడం- అనేవి కర్మఫలంగా ఏర్పడినవి- అనే విషయం తెలుపబడింది. లేక, "నీకు పిరాట్టి నిరూపక అయినట్లుగా, మాకు దాస్యం నిరూపకం- అని తెల్పుతున్నారని కూడా చెప్పవచ్చు.

(నానుమ్) - ప్రయోజనంతారాలను ఆశించినందువల్ల చిరకాలం తగని చోట్ల దాస్యాన్ని చేసి దాసుడనై పడి ఉండే నేను - అని అర్థం. భగవానుని వద్దకు వచ్చి, అతనికి దాస్యం చేసే ప్రయోజనాన్ని కోరకుండా, ప్రయోజనాంతరాలను అనుగ్రహించమని కోరడం, భర్తవద్దకు పోయి అన్యపురుషులతో తనకు సంబంధం కల్గించమని భార్య వేడడంవంటిదే కాగలదు.

(ఉనక్కు ప్పళ్ళివడియేన్) - నీకు చాలా ప్రాచీనమైన (అనాదిఅయిన) శేషభూతుడను. నీకు శేషిత్వం అనాదిగా ఉన్నట్లే, నాకు శేషత్వం అనాదిగా ఉన్నది- అని అంటున్నారు.

(ఉనక్కు) - ప్రయోజనాంతరాలను కోరి, నీ శ్రీచరణాలను చేరడమే

కారణంగా చేసికొని, నిన్ను తప్ప వేఱు ప్రయోజనాన్ని కోరని అనన్యప్రయోజనులుగా చేయగల్గిన నీకు- అని భావం.

ఈ యథార్థజ్ఞానం దేనివల్ల కలిగింది? అని అంటే, అన్ని వేదాలకు సారం అయిన తిరుమంత్రం అనే రహస్యంవల్ల కలిగింది -అని అంటున్నారు, ఇకపై.

(నల్‌వకైయాల్ నమో నారాయణా వెన్ఱు) - నారాయణునకే నేను చెందినవాడను; నాకు చెందినవాడను కాను- అని భావం.

(నల్‌వకైయాల్) - దీనికి ముందు మంత్రంయొక్క అర్థాన్ని తెలిసికోకుండా, దానితో చేసిన జపం, హోమం మొదలైనవానిని తగని ప్రకారాలని భావిస్తున్నారు. అన్ని ప్రయోజనాలను ఇవ్వగలిగినది కదా తిరుమంత్రం. **"నమో నారాయణాయేతి మంత్రః సర్వార్థసాధకః"** (నారదీయం -1-41) (నమో నారాయణాయ- అనే మంత్రం అని ఫలాలను సాధిస్తుంది) అని తెలుపబడింది కదా !

(నానుమ్ పల పరవి) - పెరియాళ్వార్లు ఐశ్వర్యార్థులను పిలిచినపుడు **"అడి తొళుతు ఆయిరనామమ్ శొల్లి"** అనికదా పిలిచారు. దానినే వీరుకూడా ఇపుడు పల్కుతున్నారు.

(పరవి) - క్రమం అనేది ఏదీ లేకుండా పల్కు- అని అర్థం. ఒక ప్రయోజనాన్ని ఆశించి, సాధనంగా భావించి పలికేటపుడే క్రమాలను అనుసరించాలి. తిరునామాన్ని అనుసంధించడమే ప్రయోజనంగా భావించి పలికేటపుడు క్రమాలు ఏవీ ఆవశ్యకం కావు. పూర్వం "ఇవి నాకోసం'' **(మమేదమ్)** అని భావించినవారికి భగవానుని మంగళాశాసనం చేసే యోగ్యత కల్గడానికి క్రమం ఏమీ ఆవశ్యకం కాదు. మంగళాశాసనం చేయాలి- అనే ఆశ, అంగీకారం ఒకటే చాలు.

(పల్‌వకైయాలుమ్ పవిత్తిరనే) - పలు రీతులలో మాకు కల్గిన అపవిత్రతలను పోగొట్టినవాడా ! అని అర్థం. ప్రయోజనాంతరాలను కోరినవాడు- అనే అపవిత్రతను పోగొట్టి, దానికి కారణమైన అహంకారం, మమకారం మొదలైనవానిని పోగొట్టి, శేషత్వం తెలిసేటట్లు చేసి, అందులోను (కర్మమూలకంగా ఏర్పడిన) తల్లిదండ్రులకు శేషమై ఉండడం, దేవతాంతరాలకు శేషమై ఉండడం- మొదలైన అపవిత్రతలను పోగొట్టి, నీవద్దకు వచ్చి చేరేటట్లు చేసినవాడా! - అని భావం. **"పల్ వకైయాలుమ్"** అనే దానికి భగవానుడు తనయొక్క స్వరూపం, తిరుమేని, గుణాలు- అనే వీటితో పాపాలను పోగొడతాడు- అని తెలుపబడినట్లుగా కూడా చెప్పవచ్చు.

(ఉన్నై ప్పల్లాణ్డు కూఱువనే) - సౌందర్యాదిగుణాలతో కూడినవాడవైన నీకు మంగళాశాసనాన్ని చేస్తున్నాను - అని అర్థం. **"కూఱువనే"** అనే ఏకవచనంద్వారా పూర్వం తెలుపబడిన అనన్యప్రయోజనులు, కైవల్యార్థులు, ఐశ్వర్యార్థులు - అనే ముగ్గురి రూపంలో పెరియాళ్వార్లు తామే పల్లాణ్డు పాడారు- అని స్ఫురిస్తున్నది. లేక, ఐశ్వర్యార్థి వచ్చి చేరినపుడు ఏకవచనంలో పల్కినందువల్ల, ఇక్కడ కూడా ఆవిధంగానే ఏకవచనంలో పలుకబడింది - అనికూడా చెప్పవచ్చు.

పల్లాణ్డెన్ఱు పవిత్తిరనై ప్పరమేట్టియై చ్చార్ఙ మెన్నుమ్
విల్లాణ్డాన్ఱన్నై విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ విరుమ్బియ శొల్
నల్లాణ్డెన్ఱు నవిన్ఱురైప్పార్ నమో నారాయణా వెన్ఱు
పల్లాణ్డుమ్ పరమాత్మనై చ్చూళ్న్దిరున్దేత్తువర్ పల్లాణ్డే. **12**

అవ : నిగమమ్. (పల్లాణ్డెన్ఱు ఇత్యాది) ఇప్రబన్ధత్తై అధికరిత్తార్క్కు ఫలమ్ శొల్లుకిఱతాయ్, ప్రేమపరవశరాయ్క్కొణ్డు మఙ్గళాశాసనమ్ పణ్ణుకిఱార్. అనన్య ప్రయోజనర్క్కుమ్ తమ్మోపాతి భగవత్ప్రత్యాసత్తి యుణ్డాకైయాలే అవర్కళై యుళ్ళై త్తార్; ఐశ్వర్యకైవల్యఙ్గళై ప్పఱ్ఱి ఆశ్రయిత్తవర్కళుమ్ భగవత్ప్రభావత్తాలే మఙ్గళా శాసనత్తుక్కాళావరెన్ఱు అవర్కళై యుళ్ళైత్తార్; అవ్వళవుమిల్లాత సంసారికళుమ్ తమ్ముడైయ పాశురత్తిలే యిళ్ళియవే యావదాత్మభావి మఙ్గళాశాసనార్హరావర్కళ్ ఎన్ఱు ఇప్రబన్ధత్తిన్ వైభవత్తై అరుళిచ్చెయ్కిఱార్.

పన్నెండవ పాశురం -అవతారిక :- (పల్లాణ్డు ఎన్ఱు పవిత్తిరనై) - తిరుప్పల్లాణ్డు అనే ఈ ప్రబంధాన్ని అభ్యసించేవారికి కలిగే ఫలాన్ని గూర్చి అనుగ్రహించే రీతిలో, ప్రేమ (భగవద్భక్తి) పరవశులై ఈ పాశురంలో మంగళాశాసనం చేస్తున్నారు. ప్రయోజనాంతరాలను కోరేవారికికూడా తమవలెనే భగవానునితో దగ్గరి సంబంధం ఉన్నందువల్ల భగవన్మంగళాశాసనంకోసం వారిని పిలిచారు. ఐశ్వర్యకైవల్యార్థులు కూడా (ఐశ్వర్యాన్ని కైవల్యాన్ని కోరి భగవదాశ్రయణాన్ని చేసేవారుకూడా) భగవానుని మహిమచేత మంగళాశాసనాన్ని చేసేవారుగా కాగలరు- అని వారిని పిలిచారు. ఇంతమాత్రంకూడా లేని సంసారులు తాము అనుగ్రహించిన పాశురాలను అనుసంధిస్తే వారు యావదాత్మభావిగా (ఆత్మ ఉన్నంతవరకు) మంగళాశాసనం చేయడానికి తగిన యోగ్యతను కలవారుగా కాగలరు- అని ఈ ప్రబంధవైభవాన్ని గూర్చి పల్కుతున్నారు.

వ్యా: (పవిత్తిరనై) ఓరుపాధియాలన్టిక్కే స్వతశ్శుద్ధనానవనై. "శాశ్వతం శివమ్" ఎన్నక్కడవతిఱే. ఇత్తాల్ - అశుచిపదార్థసంయోగత్తాలే తద్గతదోషైరసంస్పృష్ట నాకైయుమ్, స్వసమ్బన్ధత్తాలే అశుద్ధన్ శుద్ధనాకైయుమాకిఱ పరమపావనత్వమ్ శొల్లుకిఱతు. అతాకిఱతు - చేతనాచేతనఙ్గళిల్ వ్యాపిత్తాలుమ్ తద్గతదోషమ్ స్పర్శియాతొళ్ళికైయుమ్, నిర్హేతుకమాక నిత్యసంసారియై నిత్యసూరికళోడే ఒరు కోవైయాక్కుకైయుమ్.

(పరమేట్టియై) పరమే స్థానే స్థితనానవనై.

(శార్ఙ్గమెన్నుమిత్యాది) ఇతు మహిషీభూషణాయుధపరిజనఙ్గళుక్కు ముపలక్షణమ్. అఙ్గళ్వారై యిట్టు తన్నై నిరూపిక్కవేణ్డుమ్బడియిఱే అవర్కళుక్కు త్తన్నోడుణ్డాన ప్రత్యాసత్తి.

(శార్ఙ్గ మెన్నుమ్ విల్లాణ్డాన్టన్నై) శార్ఙ్గమెన్నుమ్ విల్లైత్తేయాయ్త్తు అతుక్కు ప్రసిద్ధి; మత్తగజత్తై యాళుమవనెన్నుమాపోలే, అత్తై యాళుమవనెన్టాయ్త్తు ఇవనుక్కే*నిన్ఱ*మ్. "ఆలిఖన్తమివాకాశ మవష్టభ్య మహద్ధనుః" ఎన్నక్కడవతిఱే. ఇత్తాల్- "మల్లాణ్ట తిణ్తోళ్ మణివణ్ణా!" ఎన్గిఱవిడత్తిలే పవిత్రత్తైయై నినైత్తు "పరమేట్టియై" ఇత్యాదియాలే- ఇరణ్డామ్ పాట్టిల్ శొన్న నిత్యవిభూతియోగత్తై నినైక్కిఱతు.

(విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ - పల్లాణ్డెన్ఱు - విరుమ్బియ శొల్) ఇప్పోతు భగవత్ప్రాప్తికామర్, ప్రయోజనాన్తరపరర్ - ఎన్ఱు అడైవడైవే వన్దు నిన్దారిల్లైయిఱే; అవ్వవరుడైయ పాశురఙ్గళాలే తామే అరుళిచ్చెయ్తారెన్నుమిడమ్ తో*నిన్ఱు*కిఱతిఱే; తమ్ముడైయ వార్తైయాక త్తామ్ తలైక్కట్టుకైయాలే. అవర్కళ్ పాశురమాక అఙ్గు చ్చొల్లి*నిన్ఱు*, ప్రయోజనాన్తరపరర్క్కుమ్ భగవత్ప్రభావత్తాలే మఙ్గళాశాసనమ్ పణ్ణుకైక్కు యోగ్యతైయుణ్డెన్ను మివ్యర్థత్తినుడైయ స్థైర్యత్తుక్కాకవుమ్, మఙ్గళా శాసనత్తిల్ తమక్కుణ్డాన ఆదరాతిశయమ్ తో*నిన్ఱు*కైక్కాకవుమ్.

(విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్) అవ్వారిల్ పిఱప్పాలేయాయ్త్తు భగవత్ప్రత్యాసత్తి; భగవత్ప్రత్యాసత్తియాలేయాయ్త్తు మఙ్గళాశాసనయోగ్యమాన ప్రేమాతిశయమ్. "విట్టుశిత్తన్" ఎన్గిఱ తిరునామముణ్డాయ్త్తు- ఆళ్వార్ విడిలుమ్ తాన్ విడమాట్టాతే తన్ పేఱాక ఇవర్ తిరువుళ్ళత్తై విడమాట్టామైయాలే. "విట్టుశిత్తన్ మనత్తే కోయిల్ కొణ్ణ కోవలన్" ఎన్నక్కడవతిఱే.

(నల్లాణ్డెన్ఱు) ఇప్పాశురమ్ శొల్లుకైక్కు ఏకాన్తమాన కాలమెన్ఱు కాలత్తై క్కొణ్డాడి. "అద్య మే సఫలం జన్మ" ఎన్నక్కడవతిఱే. కణ్డతడైయ "మమేదమ్" ఎన్ఱు పోన్ద

అనాదికాలమ్నొలన్టిక్కే, భగవత్సమ్బన్ధిక్కు మఙ్గళాశాసనమ్ పణ్ణక్కడవతామ్బడి వన్దతు ఒరుకాలమ్ చేతనునుక్కు సుదుర్లభమిఱే.

(నవిన్మరైప్పార్) నవిలుకై- పయిలుకై. ఇడైవిడాతే యురైక్కై.

(నమో నారాయణాయ వెన్ఱు) అనాదికాలమ్ "మమేదమ్" ఎన్ఱతై త్తవిరు కైయుమ్, "తవేదమ్" ఎన్ఱైయుమ్. ఇత్తాల్ - మఙ్గళాశాసనయోగ్యతై శొల్లుకిఱతు.

(పల్లాణ్డుమ్) కాలమెల్లామ్. యావదాత్మభావి ఎన్గిఱతు. కాలకృతపరిణామ మిల్లాత దేశత్తిల్ ఆణ్డైయిట్టు చ్చొల్లుకిఱతు - అన్ద పరిణామముళ్ళ దేశత్తిల్ వర్తిక్కిఱవరాకైయాలే.

(పరమాత్మనై) తనక్కు మేలిట్టిక్కే, తన్నై యొళిన్దారడఙ్గ స్వాధీనమామ్బడి యిరుక్కిఱవనై. ఇత్తాల్ - అమఙ్గళఙ్గళుక్కు అవకాశమిట్టిక్కే యిరుక్కైయాలే, ఒరువనుడైయ మఙ్గళాశాసనత్తాల్ ఓరేర్ఱ్రముణ్డాకవేణ్డాతే యిరుక్కుమవనై.

(శూழ్న్దిరున్దేత్తువర్) "నమః పురస్తాదథ పృష్ఠత స్తే నమోఽస్తు తే" ఎన్గిఱపడియే- మున్బే నిల్లా ముఱువలై అనుభవిత్తు అతిలే యీడుపడుమ్. పిన్బే నిల్లా పిన్నుమ్ పిఱకువాళియుమాన అழகై అనుభవిత్తు అతిలే యీడుపడుమ్. ఇప్పడి శుழி యాఱుపడా నిఱ్కచ్చెయ్తే, కాల్ వాఙ్గవొణ్ణాత వడివழகు అతిశయిక్కైయై విళైత్తు మఙ్గళాశాసనత్తిలే మూట్టు మెన్గై.

"పవిత్తిరనై ప్పరమేట్టియై, చ్చార్ఙ్గ మెన్నుమ్, విల్లాణ్డాన్నై విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్, పల్లాణ్డెన్ఱు, నమో నారాయణాయ వెన్ఱు, పరమాత్మనై, శూழ్న్దిరున్దు, పల్లాణ్డుమ్ పల్లాణ్డెన్ఱు, ఏత్తువర్ - ఎన్ఱ అన్వయమ్.

పెరియవాచ్చాన్ పిళ్ళై అరుళిచ్చెయ్ద
తిరుప్పల్లాణ్డు వ్యాఖ్యానమ్ ముర్ర్తిర్ర్రు

వ్యాఖ్యానమ్ :- **(పవిత్తిరనై)** ఏదో ఒక కారణంతో కాకుండా సహజంగానే పరిశుద్ధమైన వానిని - అని అర్థం. **"శాశ్వతం శివమ్"** (స్థిరమైన మంగళాన్ని కలవాడు) అని చెప్పబడింది కదా! దీనివల్ల, భగవానుడు అశుద్ధిని కలవానితో సంబంధాన్ని కల్గి ఉంటే, వాటి అశుద్ధివల్ల అతనికి దోషం కలుగదు- తన సంబంధంతో అశుద్ధిని కలవారిని, శుద్ధంగా చేయగలవాడనే పరమపావనత్వం చెప్పబడుతున్నది. అంటే- చేతనాచేతనాలలో అంతర్యామిగా వ్యాపించినా వాటి

దోషాలను భగవానుడు పొందడం లేదు- అని, ఏ కారణం లేకుండా నిత్యసంసారిని సైతం నిత్యసూరుల (వరుసలో చేర్చేవాడు)తో సమానంగా చేసేవాడు-అని తెలుపబడింది.

(పరమేట్టియై)- గొప్పదైన స్థానంలో ఉండేవాడు.

(శార్ఙ్గమెన్నుమ్ విల్లాణ్డాన్తన్నై)- శార్ఙ్గమనబడే వింటిని పాలించేవాడు. ఇక్కడ శార్ఙ్గనిర్దేశంచేత దివ్యదేవేరులు, దివ్యాభరణాలు, దివ్యాయుధాలు, పరిజనాలు లక్షింపబడతాయి. పరమపదంలో ఉండేవారిని పురస్కరించుకొనే అతనిని నిరూపించవలసి ఉండే రీతిలోకదా వారికి భగవానునితో దగ్గర సంబంధం ఉన్నది.

(శార్ఙ్గమెన్నుమ్ విల్లాణ్డాన్ తన్నై) - "శార్ఙ్గమెన్నుమ్ విల్" అనియే ఆ వింటికి ప్రసిద్ధి. మదపుటేనుగును లోబరచుకొని పాలించగలవాడు- అనే రీతిలో, ఆ వింటిని పాలించేవాడు -అనేదే ఇతనికి (భగవానునకు) గొప్పతనం (వైలక్షణ్యం.) **"ఆలిఖంత మివాకాశ మవష్టభ్య మహద్ధనుః"** (రామా-యుద్ధ-100-12) (ఆకాశాన్ని తాకుతూ ఉండే రీతిలో గొప్ప వింటిని అదిమిపట్టి నిలచి ఉన్నవాడు) అని అంటూ శ్రీరామునిగూర్చి చెప్పబడింది కదా! మొదటి పాశురంలో **"మల్లాణ్ణ తిణ్తోళ్ మణివణ్ణా!"** అనేచోట విరోధినిరసనశీలత్వాన్ని (విరోధులను నాశనం చేసే స్వభావం), నీలమణి అశుద్ధద్రవ్యాలతో చేరినా తాను అశుద్ధిని పొందనట్లుగా ఉండే పరమపావనత్వం చెప్పబడినందున,) భగవానుని పవిత్రత చెప్పబడింది. దానినే ఇక్కడ తలచి **"పవిత్తిరనై"** అని అంటున్నారు. రెండవ పాశురంలో దివ్యదేవేరులు, ఆయుధాలు- మొదలైనవారిని చెప్పినందువల్ల, అతడు (నిత్యవిభూతిని కల్గి ఉండడం) తెలుపబడింది. ఆ అర్థాన్ని ఇక్కడ **"పరమేట్టియై"** అనే పదంద్వారా స్మరింపజేస్తున్నారు.

(విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్ పల్లాణ్డు ఎన్ను విరుమ్బియు శొల్) - ఇపుడు భగవానుని పొందగోరినవారు, ఫలాంతరాలను కోరేవారు - అని వరుసగా వచ్చి నిలువలేదు. పెరియాళ్వార్లు తమ మాటగానే ఈ ప్రబంధాన్ని ముగిస్తున్నందున వారు చెప్పే మాటలుగానే పెరియాళ్వార్లే పాశురాలను స్వయంగా అనుగ్రహించారు- అనే విషయం స్ఫుటమవుతున్నది. ప్రయోజనాంతరకాములకు (వేఱు ప్రయోజనాలను కోరేవారికి) కూడా భగవన్మంగళాశాసనం చేయడానికి యోగ్యత ఉన్నది- అనే అర్థాన్ని సుస్థాపించడంకోసం, మంగళాశాసనం చేయడంలో

తమకు ఉండే అభినివేశాన్ని ప్రదర్శించడంకోసం (వ్యక్తం చేయడంకోసం) ఆ పాశురాలను వారు పల్కుతున్నట్లుగా అక్కడ ఆళ్వార్లు అనుగ్రహించారు.

(విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్) - శ్రీవిల్లిపుత్తూర్‌లో జన్మించినందువల్లనే పెరియాళ్వార్లకు భగవానునిపట్ల ఇటువంటి అభినివేశం కలిగింది. ఆ అభినివేశం వల్లనే మంగళాశాసనం చేయడానికి తగిన యోగ్యత అయిన ప్రేమ కల్గింది. (**"విట్టుశిత్తన్"** అనే దానికి విష్ణువును చిత్తంలో కలవాడు- అనేది అర్థం) ఆళ్వార్లు తనను విడచినా, తాను ఆళ్వార్లను విడువకుండా, వీరి హృదయంలో వేంచేసి ఉండడం తనకు పరమప్రయోజనంగా భగవానుడు తలచినందువల్లనే వీరికి **"విట్టుశిత్తన్"** అనే పేరు కల్గింది. **"విట్టుశిత్తన్‌మనత్తే కోయిల్ కొణ్ణ కోవలనై"** (పెరియాళ్వార్ తిరు 5-4-11) అని పెరియాళ్వార్లు స్వయంగా అనుగ్రహించారు కదా!

(నల్లాణ్డిట్టు) - ఈ ప్రబంధాన్ని అనుసంధించడానికి ఏకాంతమైన కాలం ఇది -అని కాలాన్ని పొగడి -అని అర్థం. **"అద్య మే సఫలం జన్మ సుప్రభాతా చ మే నిశా"** (విష్ణు-పు-5-17-3) (ఈనాడే నా జన్మ సఫలమైనది. నా రాత్రి తెల్లవారి సుప్రభాతమైనది) అని అంటూ శ్రీకృష్ణుని దర్శించడానికి తనకు లభించిన కాలాన్ని అక్రూరుడు పొగడాడుకదా! కన్పించినది అంతా "నాకు" **("మమేదమ్")** అని భావించిన అనాదికాలంవలె కాకుండా, భగవానుని మంచికోసం మంగళాశాసనం చేసే రీతిలో ఏర్పడిన మంచి కాలాన్ని పొందడం చేతనునకు చాలా దుర్లభంకదా!

(నవిన్రుపాడువార్) - అభ్యసించేవారు- అని అర్థం. **"నవిల్"** అభ్యసించడం. అంటే- నిరంతరం అనుసంధించడం.

(నమో నారాయణాయ ఎన్ఱు) - అనాది కాలంగా **'మమేదమ్"** (ఇది నాకు) అనే స్థితి పోవడం, **"తవేదమ్"** (ఇది నీకు -శేషిభూతుడవైన నీకు) అనేది కల్గడం. (**"నమః"** అనే పదంతో) చెప్పబడింది. దీనివల్ల మంగళాశాసనం చేయడానికి తగిన యోగ్యత తెలుపబడింది.

(పల్లాణ్డుమ్) -అన్ని కాలాలలోను అని, ఆత్మ ఉన్నంతవరకు- అని అర్థం. కాలానికి అనుగుణమైన పరిణామాలను లేని దేశంలో కూడా **"ఆణ్డు"** అని కాల విభాగాన్ని పురస్కరించుకొని ఆళ్వార్లు పల్కుతున్నారు. ఎందుకు ? అంటే, కాలానికి తగిన పరిణామాలను పొందే ఈ విభూతిలో ఉన్నారు కదా ఆళ్వార్లు.

(పరమాత్మనై) - తనకు మించినవానిని ఎవనిని లేనివానిని, తనకంటే మిగిలిన అందఱు తనకు స్వాధీనులై ఉండేవానిని - అని అర్థం. దీనివల్ల, అమంగళాలు కలుగడానికి అవకాశం లేనివాడు- అనేది తెలుస్తున్నది. అందువల్ల ఒకడు చేసే మంగళాశాసనంవల్ల తనకు ఇక కొత్తగా ఏ గొప్పతనం కలుగనవసరం లేనివానిని- అని అర్థం స్ఫురిస్తుంది.

(శూழ்న్దిరున్దేత్తువర్) - "నమః పురస్తాదథ పృష్ఠతస్తే నమోఽస్తు తే సర్వత ఏవ సర్వ!" (గీత-11-40) (విశ్వరూపుడా! అన్నిటిని శరీరంగా కలవాడా! నీకు మందు వెనుక నమస్కారం. నీకు అన్ని వైపుల నమస్కారం) (అని విశ్వరూపాన్ని దర్శించగానే అర్జునుడు శ్రీకృష్ణుని చూచి పల్కినట్లుగా), పరమపదంలో భగవానుని ముందు నిలిస్తే, అతని మందహాసాన్ని దర్శించి అనుభవించి, దానిలో అభినివేశాన్ని పొందుతారు. వెనుక వైపు నిలిస్తే వెనుక గల అందాన్ని **"పిఱకువాళి"** అనే ఆభరణాన్ని అలంకరించుకొన్న అందాన్ని చూచి, అందులో అభినివేశాన్ని పొందుతారు. ఈ విధంగా చుట్టి పరిభ్రమించి వచ్చి, నదిలోని సుడిగుండంలో చిక్కుకొని గిరగిరా తిరిగేటట్లు భగవానుని సౌందర్య ప్రవాహంలోని సుడులలో చిక్కుకొని ఉన్నపుడు భగవానుని అనుభవించడంనుండి వెనుకంజ వేయలేని (నివర్తించలేని) ఆ సౌందర్యానికి "ఏమి కీడు వస్తుందో !" అనే అతిశంక కలిగి, "ఈ అందానికి ఏ హాని కలుగకూడదు" అని మంగళాశాసనం చేయడంలోనే నిమగ్నులు అయేటట్లు చేస్తుంది.

"పవిత్తిరనై, పరమేట్టియై, శార్ఙ్గమ్ ఎన్నుమ్ విల్లాణ్డాన్ తన్నై, విల్లిపుత్తూర్ విట్టుశిత్తన్, పల్లాణ్డెన్ఱు విరుమ్బియ శొల్, నల్లాణ్డు ఎన్ఱు నవిన్ఱు ఉరైప్పార్, నమో నారాయణాయ ఎన్ఱు, పరమాత్మనై శూழ్న్దిరున్దు, పల్లాణ్డుమ్, పల్లాణ్డుమ్ ఎన్ఱు ఏత్తువర్" అనే అన్వయాన్ని పాశురంలో గ్రహించాలి.

,,,,,,,,,,